1

శ్రీ రస్తు

శతకంఠరావణాయణంబు

అను నామాంతరముగల

సీతాపరిణయము

మర్దనకవిప్రణీతము.



416383
RANI BOOK CENTRE.
PONDY BAZAAR.
R, MADRAS-600 017.
894.8271
S45

విల్లి రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్:
వారిచే ప్రకటిత ము.
1954

[Rs. 2—0—0
Rights Reserved.]
Location
RAMAYANA

ద్వ్యకావ్యము

		రూ.	అ.
ఆధ్యాత్మరామాయణము	...	0	1
ఆపస్తంబసిద్ధాంతము (భండోదర్పణము)	..	2	0
అనిరుద్ధచరిత్ర	...	2	0
అన్యాపదేశోపాఖ్యానము, ద్వీపద, లఘుటీక	...	0	8
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	12
అప్పకవీయము, క్రొత్తకూర్పు	...	0	8
అప్పకవీయవిమర్శ, శ్రీగిడుగురామమూర్తిగారిది	...	5	0
ఆనందగరాట్ఛందము	...	0	12
ఆంధ్రకుమారసంభవము - ఆదిభట్ల సోమనాథరాయ	...	1	8
ఆముక్తమాల్యద, (నిష్టచిత్తీయము)	...	0	12
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	8	8
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు	...	0	4
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...	15	0
,, టీక, పాతప్రతి	...	1	8
ఆంధ్రభారతము, పద్యకావ్యము:	...	8	0
ఆది సభాపర్వములు గలసంపుటము	...	4	0
ఆరణ్యపర్వము	...	4	0
విరాటోద్యోగపర్వములు	...	4	0
భీష్మద్రోణపర్వములు	...	4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	4	0
శాంతిపర్వము	...	4	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మూసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	4	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	11	4
భద్రపంచకము, స్త్రీపర్వము	...	7	8

శతకంఠరావ్

అను నామాంతము

సీతావిజయము

మర్దనకవిప్రణీతము.



Phone: 446383
RANI BOOK CENTRE.
62, PONDY BAZAAR,
T. NAGAR, MADRAS-600 017.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్

వారిచే ప్రకటితము.

1954

All Rights Reserved.

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
at the 'VAVILLA' PRESS
MADRAS.—1954.

pvozB 3e.

పీఠిక

సీతావిజయము, శతముఖ రామాయణము, శతకంధర రామాయణమునను మూఁడుపేరులుగల యీరామాయణము మూఁడుప్రతులనుబట్టి సిద్ధము చేయఁబడినది. అందు మొదటిది ఆంధ్రపరిషత్పుస్తక భాండాగారములోని కాగితపుప్రతి. రెండవది తాళపత్రప్రతి. మూఁడవది విశాఖపట్టణపు ముద్రితప్రతి. పరిషత్ప్రతి, గోదావరి మండలములోని, అమలాపురము తాలూకాలోని అల్లవరములో గుబ్బల సుబ్బారాయుఁడుగారు 1903 సంవత్సరమున వ్రాసినది. రెండవతాళపత్రప్రతి హేవిళంబి సం॥ఫాల్గున బఁర లగాయితు విలంబి సం॥ చైత్ర శు ౧౫ వఱకు పఠ్యే పిచ్చెయ్యగారు వ్రాసినది. మూఁడవది 1904 సం॥ నచ్చుపడినది. ఈగ్రంథముయొక్క కర్తలనామములను గుఱించి కొంతవివాదమున్నది. తాళపత్రప్రతిలో, ముద్రితప్రతిలో, దొరతనమువారి పుస్తకభాండాగారములోని S/ఏ-2-19 లోను మధ్యయకవియనియు, పరిషత్ప్రతిలోను, దొరతనమువారి పుస్తక భాండాగారములోని K. 1-44లోను లింగకవియనియు నున్నది. మఱియు నందేకల 12-1-37 లింగయ్య రంగయ్య కవులచే రచియింపఁబడినదని ముద్రితపట్టికలో నున్నది. కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగము పంతులుగారి కవులచరిత్రములో లింగకవి గంగ కవి యను నిరువురుకవులు రచించినట్లుగలదు. కవులచరిత్రము నివాక్యము లీక్రింద నిచ్చుచున్నారము.

"ఈయిరువురు కవులునుంజేరి సీతావిజయమను నామాంగముగల శతముఖ రామాయణమును రచించిరి. ఈయిరువురు

కవులు వేదాద్రిపురనివాసులు. వీరిలో నీలకంఠోపాసకుఁడైన లింగకవి తాను రచించిన మొదటి మూఁడాశ్వాసములను చిన్నా రెడ్డి పుత్రుఁడగు పోచన్నపాలున కంకితముచేసెను. నృసింహో పాసకుఁడగు గంగకవి తానురచించిన నాలవయాశ్వాసమును భోగన్నపాలుని కంకితముచేసెను. ఈయిరువుర కవిత్వమును మొత్తముమీఁద రసవంతమై నిర్దుష్టమై హృదయంగమముగా నున్నది. ఈకవు లిన్నూఱుసంవత్సరములకు ముందున్నట్లు తెలియవచ్చుచున్నది." అని.

మూఁడు వ్రాతప్రతులలో మర్దనకవి యనియుండుటచే నెక్కుడు ప్రతులలోనున్నదని యాపేరేయుంచినారము. ఈ చిక్కున కింతకును గారణము పీఠిక కృత్యాదిపద్యములొక్క ప్రతిలోను లేకుండుటయే కావున, వాస్తవముతేలదు. ఎంత వఱకు లింగనకవిత్వమో యెంతవఱకు గంగనదో, రంగనదో విడఁదీయుటకు వలనుగాలేదు. అన్నిటి పోచన్నపాలునికిఁ గృతి యెంతవఱకో భోగన్నపాలున కెంతవఱకో బొత్తిగాఁ దెలియ వచ్చుటలేదు. ద్విపదకావ్య మొక్కటి లింగకవిది పరిషత్పుస్తక భాండాగారములోనున్నది. విషయనిర్ధారణము పీఠికపద్యములు చదివినవేత్తలు చేయవలయును. మనయాంధ్రకవులు గృత్యాది నిష్టదేవతావందనములు కృతిపతికృతికర్తల వంశావళులు వర్ణిం చుటలో నెంతపట్టుదలగలవారో, యట్లే మనవ్రాయసకాండ్రును పీఠిక పద్యములను దొలఁగించి ప్రతులువ్రాయుటలో నంతపట్టు దలగలవారు. చారిత్రక విషయమునందు బొత్తిగా విముఖులగ టకుఁ జింతిల్లుచున్నారము.

ఈగ్రంథమునందలి కవనధోరణినిబట్టి మాత్రము పలు వురు రచించినట్లూహింపఁదగును. కవులచరిత్రము వాడుకప్ర కా రము "మొత్తముమీఁద రసవంతమైనదని" చెప్పినను గద్య ములోఁగవి తానుస్వాయముగఁ, బ్రతిభాశాలినని ప్రాసికొన్నను, అంతమంచిధోరణి గలదిగా నగపడదు. ఔచిత్యము, సందర్భము తక్కువగానున్న భాగములు కొన్నిగలవు. అప్రయోగములు "అలక్కతో, కొన్నబ్దములకు, వెక్కసై సొక్కఁ, ముఖతీక్ష్ణాస్త్ర వివిధాశుగము, డ్డీరాబ్ధి దాఁటవ్వలఁ, నీకు గొబ్బునన్నిత్తుమ్, చిత్రగంధిట్లనియెఁ, భూమంతటఁ, బలసూత్రింజనుంచేర, రత్నోరమణుఁ రథంబు, నిల్చికురించె మహాస్త్రవ్వ ముఁ, దనుజాఁ డొనర్చు బాణములు" మొదలైనవిగలవు. పురపురంధ్రీజనులు సీతను స్తుతించుట పారిజాతాపహరణములోని స్వర్గస్త్రీల వర్ణ నమువలెఁ గనఁబడుచున్నది. కొన్ని పద్యములు సంస్కృత జటిల ములైయున్నవి. నిరర్థపదభూయిష్ఠములుగాఁ గొన్నిగలవు. పాఠకులు గ్రహింపఁగలరు.

ఇందు సేనలకు వెల్వాలను ప్రయోగముగలదు. వెల్లువలని కావచ్చును. ద్వితీయాశ్వాసములో—సీ. శతకోటిలక్షలు శైల చరావళుల్ గదిసిన మొన యనఁగాను బరఁగు-అనుపద్యములో వెల్వాయనుసంఖ్య యింతయని చెప్పఁబడినది. శ్రీరామునిసేన డెబ్బదిరెండు వెల్వాలని వాడుకగలదు. ఈవిషయమై పెద్దలు చదువు రెండుపద్యములున్నవి. ఈవెల్వా యఱోహిణివంటిది.

కు. "మది నూహింకుఁగ స్వామికన్న నిఁక సామంతుండు లేఁ డెందు డెబ్బది రెం డ్వెల్వ్వలసేన చుట్టుఁ గొలువఁ బాహాబలుండయ్యుఁ దాఁదుదిమై రావణుచేతఁ జిక్కువడె..."

సీ. "కోఁతు లెనుబదికోట్లు కొమరొప్ప నొకగంతు
గంతులు వేయి నిక్కంపుగమియు
గమికోటి కోటియుఁ గలయంగ మొత్తంబు
మొత్త మర్వదికోట్లు మొనసి వీడు
వీడు లక్షణ్ణోణి వెలయంగ నొకసాదు
సాదు డెబ్బదిరెండు సకలమూఁక
మూఁకలు శతకోటి ముదమతో సంగడ
సంగడమే వేయి సరగధట్ట
ధట్ట మర్వదికోట్లు శ్రగిలింప నొకమొన
మొనలు మున్నూటికి మొనయుఁ దోయ
ఇట్టి తోయలు నారైన గట్టి యూథ
ఇట్టి యూథలు నారైన నెసఁగు వెల్వ
ఇట్టి వెల్వలు డెబ్బదిరెంటితోను
రామచంద్రుండు వేంచేసె లంకమీఁద." అని.

ఈపద్యములం దీయఁబడిన లెక్కకును మనగ్రంథములోఁ జెప్పఁబడిన లెక్కకును సరిపడుట లేదు. పరిషత్ప్రతిని బట్టి యిందు విశేషపద్యములు చేర్పఁబడినవి. అందుఁ గొన్నివచనములకుఁ బద్యములు గలవు. ఒకపద్యమునకు వేఱొకపద్యములో నా యర్థమే చెప్పఁబడియున్నది. పలువురు పాఠకులకోరికపైనన్నియు నొక్కగ్రంథములోఁ గనఁబడునట్లు శ్రమపడి యీ ప్రస్తుతప్రతిని సిద్ధము చేసినారము. కాని పాఠకులనిమిత్తమై యతిశీఘ్రముగా ముద్రించుటచే నక్కడక్కడఁ గొన్నిలోపము లుండవచ్చును. పాఠకులు మాశ్రమకుఁ దగినఫలము గలుగునట్లు ప్రోత్సహింతురు గాకయని కోరుచున్నారము.

తండయా వేంకటరామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
చెన్నపట్నము. } ఇట్లు,

శ్రీరస్తు

శతకంఠరామాయణము

ప్రథమాశ్వాసము

ఉ. భాసురలీల శంభుఁడు కృపారస ముప్పతిలంగఁ జూరుకై
లాసమునందుఁ బార్వతికి రాముకథల్ వివరింప నందుచే
వాసిగ సంతసిల్లి నిజవల్లభుపైఁ దనచూడ్కి నిల్పి యో
దాసజనావనాత్మక ! సదాశివ ! యింకొకటానతియ్యవే. 1

మ. శతకంఠుం డనుఘోరదైత్యుఁడు రఘుస్వామిన్ రణంబందు నే
గతిమ్మోఁ దల్లడిలంగఁజేసె ? నటఁ దత్కాంతాలలామంబె య
ల్లతొ వీక్షించి పెనంగెనెట్లు?మఱి తత్ప్రాండప్రచండక్రియల్
మృతుఁడై యేవిధిఁగూలె?వాతఁడదిపేర్మిం దెల్పుమా వేఁడెదన్. 2

గీ. ఎవ్వఁ డా [1]రామచంద్రుని నిచ్చఁదలఁచు
నెవ్వఁ డాసీతమహిమంబు లెఱుఁగఁగోరు
నాయురారోగ్యములు వాని కతిశయిల్లుఁ
దాండవంబాడులక్ష్మి యాతనిగృహమున. 3

క. ఈచరిత రాఘవునిదఁట
యీచేతను బుట్టి నారి యీమహిమ మెఱిఁ
నీచేతఁ బలుకఁబడెనఁట
చూచిన వ్రాసినను విన్న శుభమింపొందున్. 4

---

1. రాఘవేంద్రుని.

వ. అనినవిని సర్వజ్ఞుండగు మహాదేవుండు సమ్మతించి పులస్త్య ప్రకారంబును [1]తత్పులవిశ్రవసాశ్రములవిధంబును రావణ కుంభకర్ణవిభీషణాదులజననంబును అన్నకొడుకులం జూచి యశ్రమండు వగచుటయు, తపంబు సేయుటయు, తత్ప్రభావంబున నూఁఱుశిరంబులు నిన్నూఱుకరంబులుంగల మహాదానవుం గనుటయు, నతండు రామునిచేఁ దెగిన రావణాద్యఖిలదనుజప్రళయంబును వినుటయు, నప్పగ య్యాఁగఁ గోరుటయు, తపంబు సేయుటయు, నజుండు పొడచూపుటయు, నతనివలన దుర్లభంబు లగు వరంబులు గొనుటయు, మునుల బాధించుటయు, నమ్మునులు రామచంద్రునిపాలికిం జని శరణు చొచ్చుటయు, వారికి నభయహస్తంబు లిచ్చుటయు, శతకంఠునిం జంపఁ బ్రతిజ్ఞ సేయుటయు, మునులఁ బంపుటయు, వెనుక నమ్మహాదనుజుని విక్రమంబు [2]దలఁచి బలసామగ్రి చాలదని వగచుటయు, లక్ష్మణుండు తమతమ పరాక్రమంబులు దెలుపుటయు, విభీషణుని రాఁదలఁచుటయు, నతనివలనఁ గొన్నివివరంబు లెఱుంగుటయు, [3]హనుమంతునిఁ దలంచుటయు, నతనికిఁ దద్వృత్తాంతంబు నెప్పుటయు, నక్కపికులోత్తముండు తన మహారూపంబు సూపుటయు, సకలమనుజదనుజవనచరబలంబుల రప్పించుటయు, తన్నుఁ గొని చనుమని సీతవేఁడుటయు, రాఘవుం డనుమతించుటయు, దండు వెడలుటయు, నందఱి నొక్క పెట్టుగ హనుమంతుండు తనశరీరంబునం దాల్చుటయు, దేవతల

---

1. తత్పాదచక్రపరాక్రమవిభవంబును. 2. విని. 3. వాయుజుని రప్పించి యతనికిఁ దద్వృత్తాంతంబు.

సన్నుతించి పుష్పవర్షంబు గురియించుటయు, నందులకు మిగుల నుత్సహించి పవనజుండు తనవాలంబుననఖిలదళంబుల సముద్రంబులు దాఁటించుటయు, లగ్గపట్టుటయు, హనుమద్రాయభారంబును, చిత్రగంధినీతియు, ద్వంద్వయుద్ధ ప్రకారంబును, సకలబలప్రళయంబును, రామునుండును శతముఖుండునుం దలపడి ఘోరయుద్ధంబు సలుపుటయు, నందులకు రాఘవుండు కళవళించుటయు, సీత విల్లందుటయు, దనుజబలసంహరణంబును, శతకంధరుపరాభవంబును, మునినాఁడరుదెంచుటయు, నారదాగమనంబును, హితోపదేశంబును, బ్రహ్మాస్త్రప్రయోగంబును, శతముఖుమరణంబును, చిత్రగంధివిలాపంబును, నీలకేతను పట్టాభిషేకంబును, హనుమంతుండు మరల జలధులు బలంబులు దాఁటించుటయు, పురంబుచేరుటయు, రాజ్యంబు పాలించుటయు మొదలుగా నంతయుఁ దలపోసి మందస్మితముఖారవిందుండై యిందుశేఖరుండు పార్వతీదేవి కిట్లనియె. 5

క. రావణుఁ డురుసంగరవి
ద్రావణుఁ డాభీలబాహుదండజితోగ్రై
రావణుఁడు సేయునురుదు
ర్భావపరాభవము లాత్మ భావించి సుకల్. 6

గీ. క్షీరవారాశికడకేగి శ్రీరమాధి
నాథుఁ [1]బొడగని కదిసి వందనము లొసఁగి
తమపరాభవ మెఱిఁగింపఁ గమలనాభుఁ
డభయకరమిడి పనిచెఁ గొన్నబ్దములకు. 7

---

1. బొడగాంచి వినయ దండనతు లొసఁగి.

గీ. దేవతలఁ బ్రోవ నాత్మఁ జింతించి పం_క్తి
రథ మహోగర్భదుగ్ధాంబురాశియందు
నొనగ సత్సంతతికి మోద మొదవ రామ
చంద్రుఁ డుదయించెఁ బూర్ణిమాచంద్రు పగిది. ౯

వ. ఇట్లుదయించి.

సీ. ధరణీ[1]ధరాటకఁ దాటకఁబడనేసి
జన్నంబు బన్నంబు చక్కఁజేసి
ఖ్యాతిగా రాతిని నాతిగాఁ గావించి
భవునిచాపంబు రూపంబు మాపి
సీతను భాగ్యసమేతను బెండ్లాడి
కైకవాక్యమున కైక్యంబునొంది
గుహుని సద్గర్హ్యద్రుహుని సంభావించి
రాష్ట్రాపరాధు విరాధుఁ [2]గొట్టి
గీ. ఘనులమునులను మన్నించి కడుఖరాఖ్య
దూషణుని భీషణాంబకాదులను గూల్చి
యొక్కరక్కసి వెక్కసై సొక్కుదాని
ముక్కు సెవులకుఁ గలనిక్కు చక్కుచేసి. ౧౦

శా. మారీచుం బడనేసి వాయుజుని [3]సన్మానించి కిష్కింధకున్
నీరేజా_ప్తజు రాజుఁజేసి [4]యలకంధింబూని బంధించి బల్
నారాచంబులఁ బం_క్తికంఠఘటకర్ణశ్రేణి [5]హింసించి లం-
కారాజ్యంబున నవ్విభీషణుని భాగ్యప్రాప్తుగా నిల్పుచున్.

---

1. ధరాధిక 2. గిట్టి. 3. సంభావించి. 4. జలధి న్నిక్కంబుగా దాఁ
5. దూలించి.

ఉ. వారిధి వానరాళిగొలువంగను గ్రమ్మఱి దాఁటి సీతయుం
దానును లక్ష్మణుండు నవధానవిమానము నెక్కి వేల్పులున్
బోరునఁ బుష్పముల్ గురియఁ బొంగుచు వైరివిదారధీరగం
భీరమనస్కులై చనిరి పెల్లుగఁ దల్లులఁ జూచువేడుకన్. 12

క. పురజనులు సంతసిల్లఁగ
నిరుపమసతీకృతిలక్ష్మి నెగడగ సద్భా
సురులు నుతింప నయోధ్యా
పురమున కేతెంచి రధికపురుషవరేణ్యుల్. 13

వ. ఇట్లు చనిచని నిరంతరకుసుమఫలభరిత తరునిచయారామం
బులును, విమలకమలకల్హారషండమండిత జలాశయంబులును,
అభేద్య పరిఖాప్రాకారద్వార కవాటమణితోరణ విరాజిత
సౌధాగ్రబంధబంధుర శాతకుంభ సముదయంబులును, హాట
కవిరచిత నూత్నరత్నదీప్తి ధగద్ధగాయమాన రాజప్రాసాద
ప్రాంగణరంగసంగత కనకమంటపావరణ విచిత్రకుడ్య గవాక్ష
సంశోభితంబులును, వీరకుమార సుందరమందిర పశ్చిమభాగ
సంస్థితకేళికాకుథరనిత్యనివాస కీరమయూరశారికా పిక ప్రకట
కోలాహలంబులును, అనవరతమదజలపంకసంకలిత గండ
మండల శుండాల [1]జాలంబులును, జవవిజితపవనమనోవేగ
రంగత్తుంగతురంగంబులును, ఆవక్రమణి చక్రాగణిత
ఘంటికాఘణఘణారవాభ్రంకషధ్వజ సకలసాధనాయుత రథ
నిచయంబులును, సంగరాభంగ వీరాలాపప్రతాప భటకవం
బంబులును, రంభాసంభోగారంభ విజృంభమాణవిభవగంభీర
వారవనితా సంఘుంబులును, సమస్తరాగోపరాగతానమానా

---

1. తండంబులును.

వధాన మంగళపాఠక మహిమంబులును అభ్రంకష గోపుర
ప్రాకార చతుర్ద్వార పవనతగళిత వృషభకేతన నానాభూప
ధూమఘుమఘుమాయమాన వాసనావాసిత దేవాలయంబు
లును, భేరీమృదంగశంఖకాహళపణవఢక్కాముఖానేకవాద్య
ఘోషంబులును, ప్రజ్ఞావిశేషనిర్జిత శేషభాషాధీశులగు విప్ర
వర్గంబులును, సమరపరిచ్ఛేదితోరస్థలనిమ్నకృతభూషణ
భూషితక్షత్రియకుమార వారంబులును, ధనకనకవస్తువాహన
ప్రవర్ధమాన వ్యవహారహసిత ధనదాదులగు వర్తకులును,
అక్షుద్రభద్రతర శాశ్వతైశ్వర్య తిరస్కృత సముద్రులగు
శూద్రులును గలుగు సాకేతనగరంబు ప్రవేశించి, అనర్గళ సం
భ్రమాయత్తచిత్తుండై రఘువరుండు మక్కువ నొక్కనాఁడు
శుభముహూర్తంబున ననుజపరివృతుండై మునిజన పురో
హితామాత్య జననీత్రయానుమతంబున జానకీసమేతుండై :

క. పట్టాభిషిక్తుఁ డయ్యెను
నెట్టన భువనములఁ గలుగు నృపతులు మెచ్చ
భ్రాట్టప్రాభాకరశా
స్త్రోట్టంకితు లైనసుకవు లొనర నుతింపన్. 15

గీ. ఇట్లు పట్టాభిషిక్తుఁడై యేపు మిఱుసి
దనుజవిదళనబిరుదపద్యములు వినుచు
నెలజనములు ముదమొంద నేలుచుండెఁ
దల్లి దండ్రియు దైవంబుఁ దానెయనఁగ. 16

సీ. ధర్మంబు నాల్గుపాదంబుల వర్తిల్లు
వాంఛించినప్పుడే వానగురియుఁ

---

1. దల్లియును దండ్రియును దాత.

దరువు లేవేళ నుద్ధతిమీఱి ఘళియించుఁ
బైరులు మున్నక పండుచుండుఁ
దిరిపంబువిరస మేదిక్కుఁననొదవదు
మొదవులు పిదుకకమున్నె పిదుకు
వ్యాధులు నఘములు వలసలై దూరించుఁ
జింతింపఁ గోర్కులు సిద్ధినొందు

గీ. రాజపరమేశ్వరుఁడు ధైత్యరాజహరుఁడు
రాజసింహుండు దశరథరాజసుతుఁడు
[1]రాజసదృశకళాంగుఁడు రాఘవుండు
ఘనతతోడుతఁ బాలించుకాలమునను. 17

గీ. గట్టిధాన్యంబు పోఁకకుఁ బుట్టఁడేసి
యట్టిపోఁకలు రూకకు ననికెఁడేసి
యట్టిరూకలు మాడకు నలువదేసి
యట్టిమూడలు నింటింట నగణితములు. 18

గీ. సకలజనములు సేవించి సన్నుతింపఁ
బ్రకటముగ రాజ్యసౌఖ్యంబుఁ బాలనంబు
సల్పుచుండెను రఘురామచంద్రుఁ డవనిఁ
గీర్తి వర్ధిల్ల సద్గుణస్ఫూర్తి దనర. 19

క. మేఘశ్యామలదేహుండు
రాఘవుఁ డీరీతి భూసురస్ఫుటభాషా
మోఘాశీర్వాదమహో
ద్గ్లాఘామతి నేలుచుండు సమయమునందున్. 20

---

1. రాజసవ్యతికాంగుండు; రాజసదృశకరాంగుఁడు.

చ. శతముఖనామధేయుఁ డొకచండనిశాచరలోకనాథుఁ డు
గ్రత నలపం క్తికంఠఘటకర్ణపురంధరజిత్ప్రిహా స్తు లీ
తీఁబడుటంతయుఁ హితులచేవిని రామునిమీఁద నాదటఁ
ఘృతయుతపావకాకృతిని గెంటకమండుచుహుంకరించుచున్.

గీ. మెఱసి బ్రహ్మాండమెల్లను మ్రింగ నట్టి
హాస మొనరించి వక్త్రగహ్వారముఁ దెఱచెఁ
దెఱవ నురవడి నక్కుండు లెరువుదప్పి
యురవుగాదని మేఘునిమఱుఁవుచొచ్చె. 22

ఉ. అగ్గలమయ్యె మ్రోఁత [1]జగదంతరమందునఁ దద్భయంబుచే
చిగ్గఱపం క్తి ద్రెళ్లె [2]మఱితేఁకువలేక సమ స్తజీవముల్
మ్రగ్గెఁ బయోనిధుల్ గలఁగె మ్రాన్పడె నబ్జభవుండు నాసుధా
భుగ్గణమెల్ల భీతిలెను బోరున రామజయంబు గోరుచున్. 23

వ. మఱియు నయోధ్యాదిపట్టణంబుల మహోత్పాతంబు లుద్భవించె; *శతముఖుండును డెందంబున నందంద విచారించి రాముండను నొక్కనరునిమాత్రంబునకు సకల లోకంబులు పరిమార్పనేల? వానికి గోబ్రాహ్మణదేవతాదులు ప్రియంబులనివిందు నటుగానఁ దత్ప్రిహరణంబులు గావించెద; రాముం డనువాఁడుందుకు నడ్డపడవచ్చెనేని పగదీర్చుకొనెదఁ గాక యని. 24

---

1. హారిదంతచయంబుల నద్భుతంబుగా. 2. మది తెప్పిరలేక.

* చ. శతముఖుఁడు న్మనంబున విచారముచేసెను రామభద్రుపై
మతిచెడి లోకమెల్లఁ బరిమార్పఁగ నేటికి రాముకోసమై
హితవుగ నున్న వేల్పుల మహీసురులన్ వధియింప నప్పు డే
కతమునవచ్చి యడ్డపడఁ గైకొని రాముని సంహరించెదన్.

గీ. మదినిఁ బొదలుచు ఋష్యాశ్రమములు సొచ్చి
డాసి మఱియును హోమగుండములు పూఁజ్చి
యాగధేనువులను ద్రుంచి పూగముఖ్య
భూజములు ద్రోసి కాసారములు గలంచి. 25
మునిసతులఁ జెఱలుగొని యా
మునివరులను దునుమఁ జిత్తమున రోసి తుదిక్
వనలతల మునులకరములు
ఘనముగ బంధించు విక్రతకఠినముఖుండై. 26

గీ. నెపమేమియు లేకయె తన
[1]రపమై తము బాధపఱుప రాక్షసుమీఁదం
గుపితాత్ములయ్యఁ దపసులు
శపియింపఁగఁ జాలరైరి జలజజుమహిమన్. 27

ఒ. ఒకమునివరుఁ బట్టి యూర్ధ్వపుండ్రము నాకు
[2]నొకవిప్రజంబెంబు లొడిసి త్రెంచు
నొకమానిపైఁ జల్లు నుర్వీపరాగంబు
నొక్కతాపసునోరు [2]నొక్కి మూయు
నొకఋషీశ్వరుపిల్లసిక పెల్లగిలఁదీయు
నొక్కయోగీంద్రుని యక్కుఁ జదుము
[3]నొకమహీసురుమీఁద నుమియును మత్తుచే
నొక్కదిగంబరు నొలయఁ దన్ను
గీ. [4]నొకతపోధనుఁ డేతెంచి వికలమతిని
పెక్కుమాఱులు శతముఖుపేరు నొడివి

---

1. దపమై దముబాధపఱుప ధార్ష్ట్యముమీఱి. 2. ముక్కు.మూయుం.
3. నొకదిగంబరుఁబట్టి సికలాగుమిన్నంద నొక్కయతీంద్రుని నొడిసి కక్కు.
4. ఒకతపోధనుపైఁబడి యంటెమికొట్టి.

పాహి పాహి [1]యనుచు సాగఁబడిన నతని
కాలు [2]గొనియీడ్చుఁదుదఁదానె కాలుపగిది. 28

ఉ. భూసుర లిండ్లకేగి పటుభూరిభయంకరరూపుదాల్చి తా
బాసయొనర్చి వేదములు బొగవచించెడువిప్రవత్సలం
గాసరకూసుచేసి పరకాంతల ధర్మములెల్ల నంటుచుఁ
మోసముపుచ్చి పండితులమోరలుదన్నుచు ధిక్కరించుచున్. 29

సీ. దిక్కుంభికుంభముల్ ప్రక్కలు గావించు
నుక్కునఁ జెలరేఁగి యొక్కనాఁడు
తనబాహుకండూతి దప్పఁ గులాద్రుల
నుంకించి పెకలించు నొక్కనాఁడు
తపియింపఁజేసె నాతపమున సని భానుఁ
నొడయఁగా నూహించు నొక్కనాఁడు
పొలయరాదని పూని మలయమారుతమును
నుప్పున నెగనూఁదు నొక్కనాఁడు

తే. ఉరగులనుబట్టి దండించు నొక్కనాఁడు
ఉగ్రుఁడై నిర్జరులఁ ద్రోలు నొక్కనాఁడు
ఉదరి మానవులను మ్రింగు నొక్కనాఁడు
ఉబ్బి లోకంబు గాలించు నొక్కనాఁడు. 30

క. ఈవిధిని లోకభయదము
గావించినఁ జిత్తములను గళవళపడి యా
దేవతలు మునులు ధరణీ
దేవతలునుగూడి జాలిఁ దేలుచు [3]లోనన్. 31

---

1. యటన్నఁ ద్వా బాపమనక. 2. వట్టీడ్చు. 3. నొకటన్.

ప్రథమాశ్వాసము

క. ఎవ్వండు మనకు దిక్కౌక
నెవ్వం డీబాధమాన్పు నిల యెవ్వనిచే
[1]నివ్వికృతుఁ డీల్గు నెవ్వని
మవ్వపుఁగరుణారసమున మనులోకంబుల్. 13

వ. అనుచు దుశ్చింతాసముద్రంబున మునింగి యపరిమితదోలాం
దోళితమానసుఁలై క్రమ్మఱి ధైర్యంబులు పురికొల్పుకొనఁ జని
సురలు మునివరుల కిట్లనిరి. 14

క. కోసలదేశమునందున
భాసురముగ నొప్పు నొక్కపట్టణమందుఁ.
వాసిగ నుండు నయోధ్యా
వాసుఁడు శ్రీరాముఁ డుండె వాసవునీఁడై. 15

క. మును మనకొఱకై దానవ
హననమునకు విష్ణుఁ డవని నలరి దశస్యం
దనునకుఁ బుట్టి దఘూద్వహుఁ
డన నిపు డున్నాఁడుగాదె యధికు లెలుంగన్. 16

గీ. అట్టిరాఘవుఁ డఖిలరాజాధిరాజ
చారుకోటీరమాణిక్యచాకచక్య
సారమండితసత్పదాంభోరుహద్వ
యుండె మనకిఁకదిక్కుగా కొండు గలఁడె? 17

ఉ. శ్రీరఘురామమూర్తి సరసీరుహనేత్రుఁడ మేఘ[illegible]ఁడుం
జారుయశోవిశాలఘనసారమరాళతుషారహీ

---

1. నివ్వివరీతదైత్యుఁడు, డెవ్వనిచే నీల్గు మనల

లాయమానమానసులై.

రూపారపటీరహారహిమభూధరశారదచంద్రచంద్రికా
తారనిభస్ఫుటస్ఫురవితానశుభాంగుఁడు దిక్కుగావుతన్. 37

మ. దశదిగ్భాగములం బ్రతాపమహిమల్ దట్టంబుగా నిండ న
ద్దశకంఠస్ఫుటకంఠపంక్తి సమరోద్దండాగ్రహాభీలక
ర్కశభల్లంబుల సంహరించి మనలం గాపాడఁడే? యట్టి [1]వీ
రశిరోత్తంసమె దిక్కు దీనికి విచారం బేల యూహింపఁగన్.

సీ. తనభక్తుఁ డొంటిఁబోఁ దలఁపఁ దమ్ముఁడుఁ దాను
దోడయ్యె రామచంద్రుండుగాఁడె
కులహీనుఁ డనక మక్కువమీఱ నొకకిరా
తుని బ్రోచె రామచంద్రుండుగాఁడె
మర్కటుండనక నయ్యర్కజుఁ బట్టిభ
ద్రునిఁజేసె రామచంద్రుండుగాఁడె
[2]తనశత్రుఁ డనక నాద్వైత్యతమ్మునిఁగాచె
రూఢిగా రామచంద్రుండుగాఁడె

గీ. యట్టికరుణాపయోనిధి కట్టిసుకృతి
[3]కెలమి మీఱంగ మనలను నేలు కొంత?
తడయ కచ్చోటి కేగుఁడీ తపసులార
రంగ నేటికి? సభ్యులార. 39

---

[1] రోత్తంసమె. 2. తనశత్రుఁ డనక వైత్యతనయుఁ గాచెను:
[3] యతతప్పకను దొడ్డదొరఁజేసె రామచంద్రుండుగాఁడె.
సల్ల టొంక.

వ. *ఏమును దివినుండి పొడమూపెనని చెప్పి సురలు నాకంబున కరిగి రంత. 40

శా. †శాండిల్యుండును జహ్నివరుండుఁ జాబాలియుం గౌత్సుండుం, గౌండిన్యుండును గాలవుండును మహాకణ్వుండు మైత్రేయుండుఁ, మాండవ్యుండును మంకపాలుండును సన్నాహ ప్రభావుండు మా, ర్కండేయుండును గూడివచ్చి రతిశీఘ్రంబోప్ప రాముం గనన్. 41

వ. ఇట్లు రయంబున వచ్చివచ్చి. 42

క. అతతముగఁ గాంచిరి సా
కేతము వసన్నపతిజవనికేత్రప మఱిపి

---

*గీ. ఏము దివినుండి పొడసూపినాము మీకు
సర్వబుషులును శ్రీరామచంద్ర కడకుఁ
బోయి యీబాధ యతనితోఁ బొసఁగఁజెప్ప
నెమ్మిమీఱంగ నుండ్రు ముసీంద్రులార.

వ. అనిచెప్పి దివిజులు నాకంబున కేగిరంత.

†సీ. శాండిల్య కౌండిన్య జహ్నులు జాబాలి కణ్వుండుఁ గోశ్యపకౌశికులును
గౌతమ గాంగేయ కపిల మార్కండేయు లాత్రేయతుల్యులు నత్రివామ
వాలఖిల్య వసిష్ఠ వామన బుషభులు భరతుండు సాంఖ్యవిభాండకులును
మైత్రేయ యజ్ఞులు మంద పాలుఁడు యాజ్ఞవల్క్య కరడ్వాజ వామదేవ

గీ. రోమహర్షులు వృశ్చికరోమకాని
మొదలుగాఁగల ముని పుంక్తి మోదమలర
రమ్యచారిత్రు, దశరథరాజపుత్రు

ఖ్యాతము నీప్సితవస్తు
వ్రాతము నసమానవైభవసమేతంబున్. 43

ఉ. కాంచి తదీయదివ్యపరిఖావిశదత్వముఁ గోటవాటమున్
గాంచన గేహపంక్తియును గంధగజాశ్వరథోష్ట్రవారమున్
మించిన వేడ్కఁ జూచుచును మెల్లన వీడొకొ? ని తత్పురీంద్రమ
ధ్యాంచితసీమనొక్కకనకాయతసౌధముగాంచి మెచ్చుచున్. 44

క. ఆమందిరమధ్యంబునఁ
గోమలచకచకలఁ దనరు గురుమణిగణశో
భామయ మగుసింహాసన
మా మనుపుంగవులు గనిరి యతిహర్షమునన్. 45

సి. కలితపుణ్యచరిత్రుఁ గంజాతనిభనేత్రు
జలధరదేహు నాజానుబాహుఁ
గరుణాకటాక్షు శృంగారసుందరవక్షు
సత్యసంశీలు విశాలఫాలు
స్మితముఖాంభోజు నాశ్రితజనసురభూజు
హరకేయూరు [1]వికారదూరు
రవికోటిసంకాశు రాక్షసేంద్రవినాశు
భువనప్రశస్తు నద్భుతగృహస్థు
గీ. సమరతలభీము బుధజనకుముదసోము
వినుతసుత్రామఁ ద్రిలోకీవిమలనామ
జానకీరాము నృపకులసార్వభౌమఁ
గనిరి మానులు కన్నులకఱవుదీఱ. 46

ఉ. వీడఁటే కృపమీఱి వేల్పులఱొజుకునై
మహిమీఁదఁ బుట్టినమాయలాఁడు
వీడఁటే దశరథోర్వీ[1]భర్తకు మిగుల
సుద్దుల నుబ్బించుముద్దులాఁడు
వీడఁటే పిన్ననాఁ డేడాసివెక్కసి
రక్కసీఁ జెక్కినరట్టుకాఁడు
వీడఁటే గాధేయు విమలతరాటోప
యజ్ఞంబు రక్షించుయజ్ఞభోక్త

గీ. వీడఁటే శౌర్యములకెల్ల వీడుపట్టు
వీడఁటే ధర్మముల కెల్లఁ దోడఁబుట్టు
వీడె సాకేతకారించిన విష్ణుమూర్తి
వీనిఁ గనుగంటె శుభములు వేఱుకలవె. 47

వ. అని మునీంద్రులు సాంద్రకరుణారస పరిచ్ఛన్నహృదయులై
వివిధాశీర్వాదము ల్రాఁగుతవిన్యస్తప్రశస్తహస్తంబు లెత్తి
భక్తితోఁ గదిసి యిట్లనిరి. 48

ఉ. శ్రీవస్తు ధరణీజాశ్లిష్టభుజాదండ
చండ కృపాప్రచండ
వనవిఖ్యాతచారిత్ర
పవిత్రగాత్ర
ఇందార

గీ. అనుచు నాశీర్వదించి [1]మంత్రాక్షతప్ర
సూనశోభలాజముఖ్యస్తువు లొసంగి
భయముఁ బ్రియమును జయమును రయము నయముఁ
బెనఁగొనఁగ నిల్చి రారామముఁ [2]బ్రేమఁ గనుచు.

వ. రాఘవేశ్వరుండును ప్రత్యుత్థానాభివందనము లందఱికిని వేఱువేఱ నాచరించి అర్ఘ్యపాద్యాదివిధులం బూజించి ఉచితపీఠంబున నుండ నియమించి మందస్మిత ముఖారవిందుండై యానంద మందంద సందడింప నంబంబుగా మెల్లన మునివరుల కిట్లనియె. 50

శా. అయ్యా మావిభవంబు లెల్ల భవదుద్యత్పాదాంబుజా
శ్రయ్యాలోకనచింతనంబునఁగదా జానొప్ప నీడేఱు మీ
రెయ్యేతావుల కేగుదెంతు రెటమీరిక్కుంతు రింపొందఁగా
నయ్యాతావులువృద్ధిబొందిమను లేమాశ్చర్యమూహింపఁగన్. 51

శా. క్షేమంబేకద మీకు మీపరిజనుల్ శిష్యుల్ విడంబింతురే
నేమం బొప్పఁగ ధేనువుల్ పితుకునే నిత్యోత్సవక్రీడలన్
వేమాఱున్ ఫలియించునే తరువు లుర్వీ [3]ధర్మములన్
ప్రేమన్ వర్ధిలునే నిరంతరమఖాభీష్టంబు 52

శా. ధైర్యం బేమియు లేక మీకహ
ద్వ్యాసంబున నేలఁగంటి
సన్యాసత్వమఁ
నన్యాయ

ప్రథమాశ్వాసము

క. ఏపని పనిచినఁ జేసెద
మీపాదములాన తెలియ మెల్లనఁ జెప్పుఁడా
దాపరము సేయనేటికిఁ
బాపసవరులార మీకు దాసునియొడలన్. 54

క. నావిని మునివరులెల్లన్
భావంబుల సంతసిల్లి బహుపైఖరులన్
దీవించి రాఘవేంద్రుని
తో విను మని యిట్టు లనిరి తోఁడిఁబడుకరుణన్. 55

ఉ. శ్రీరఘురామ శత్రుముఖజీవనజస్ఫుటసోమ భూరిక
ఠోరణభీమ చారుతనుసుందర నిర్జితకామ విస్ఫుర
త్సారసహస్రధామ భవదుఃఖవిరామ పవిత్రనామ వి
స్తారయశోభిరామ శుభధామరఘూద్వహహృద్వహోర్ధవా. 56

గీ. అలిగి రావణకుంభకర్ణాదిఘోర
రాక్షసావలినెల్లను రణములోన
బాణములపాలుచేసి మా బాధమాన్పి
తింతకంటెను శుభము మా కేది చెప్పుమ. 57

చ. తతభుజదండనిర్జితకృశాంతనిలింపవరేణ్య యక్షరా
డతులితసిద్ధసాధ్యగరుడాహిసమస్తచరాచరుఁ డుగ్ర
దృతభువనైకకంటకుని దానవనాయకుఁ బంక్తికంఠునిఁ
దీతిఁ బడనేయ నెవ్వరికిఁ జెల్లు దలంపఁగ రాఘవేశ్వరా. 58

శా. నిద్రాసక్తి యొకింతమానిన బొమల్ నిక్కించి చేచాచి యు
గ్రప్రాకాశధరాపరీతములు దా శోధించి యేమబ్బినఁ
రౌద్రాకారతవక్త్రగహ్వరముఁ జేరం దెచ్చి భక్షించు నా
పోద్రేకాత్మునిఁ గుంభకర్ణనురుదేహం గూల్పఁగా శక్తుఁడే.

శా. జంభారాతిని నూఱుమాఱు లనిలో సాధించి లంకాపురిఁ
శుంభద్విక్రముఁడై తదీయసతులఁ స్రుక్కం జెఱల్ వెట్టి దో
స్తంభానర్గళుఁడై [1]మహోగ్రరణకాంక్షన్ సంచరించుం దదు
ద్దండప్రౌఢతుఁ డింద్రజిత్తు ఘనయుద్ధక్రీడకున్ సాధ్యుఁడే.

ఉ. దోయిటిఁ బట్టనేర్చు నలతోయధులన్నియు నొక్కఁ బెట్టునన్
[2]వాయువు నిల్పనేర్చు శిఖివాతనుబడ్డను వెల్లనేర్చు మా
యాయుతవిక్రముం డతని [3]నన్యనృపాళికి శక్యమే మృతుం
జేయఁగ మేటిరక్కసి వజీకుని నయ్యతికాయు నుర్వరన్. 61

గీ. [4]పిన్నయప్పుడె యముఁబట్టి పీచమణఁచె
నెడయెఱుఁగి వేలుపులనెల్ల నేపుమాపెఁ
[5]త్రిభువనాజేయు ననిచాల ధిక్కరించె
నస్మదీయకాయు నెదిరింప నలవియగునె. 62

గీ. వినకయుందురె మీరును వెసమహేంద్రు
నొక్కఁబ్రేల్మిడి నెగమిూటునుక్కు గలిగి
యప్రతిద్వంద్వసాహసు లైనయట్టి
కంపనాకంపనులతోడఁ గడఁగఁదర మెం. 63

ఉ. ఆంత మొనప్పనేర్తురు కృతాంతునినైనఁ గడంగిరేని మె
ప్పింతురు రావణాసురుని భీమగదారణకౌశలంబులఁ
వింతగ వారిఁగన్న నలవిశ్వపుఁడైనను భీతినొందు దే
వాంతకు నన్నరాంతకుని నాహవమం దెదిరింపవచ్చునే. 64

---

1. మహారణముకాంక్షఁ సల్పుచో గెల్వఁగా. 2. వాయువుఁబట్టి కట్టు శిఖివాతఁ బడైనను. 3. నన్యనృపావళి యోర్వలేదు. 4. తలఁచినప్పుడె యముఁ బట్టి తటిమికొట్టు. 5. త్రిభువనంబెల్ల సాధించి.

వ. మఱియు నదియునుంగాక దేవదానవసంగ్రామరంగనిరోధుం డగుమహోదరుండును, సకలదిగంత దంతావళ దంతాగ్ర సంఘాతక్షతనిమ్నోన్నత వక్షస్థలప్రశస్తుం డగు ప్రహా స్తుండును, క్రోధావలోకనమాత్ర చంచలాయమానవిశ్వుం డగు మహాపార్శ్వుండును, నిఖిలశత్రుభీముం డగు ఖడ్గరో ముండును, ప్రళయసమయ కనదనలసదృశ థామముండగు సర్పరోముండును, హాలహాలప్రతిమాన విషరోమస్తోముం డగువృశ్చికరోముండును, శమనసమవిక్రమక్రమవిమర్దోద్గ ద్రుహో గ్రాహిసుపర్ణుండగు నగ్నివర్ణుండును మొదలుగాఁ గల దానవు లపారబలపరాక్రమవంతులు గారె వారినెల్ల నల్లన సంహరింపవే? అదియునుంగాక దుష్టనిగ్రహ శిష్టపరి పాలకుండును, జగదేకవిక్రముండు ననుఁ బిరుదులు నీకుఁజెల్లు ననియెండియు నమ్మునీంద్రులు [1]రామచంద్రున కిట్లనిరి. 65

గీ. అనఘ నీశౌర్యమునఁజేసి యఖిలజనులు
పరిణమించియు నిప్పటిబాధవలనఁ
బరిణమింపకయున్నారు పార్థివేంద్ర
యెట్లు చెప్పుదు మవ్వాళ్ల లేము కడఁగి. 66

గీ. శతముఖుండను ఘోరరాక్షసవరేణ్యుఁ
డప్రతివ్యంద్వాదోర్బలుఁడై సరోజ
గర్భవరములఁజేసి లోకములు గలఁచెఁ
గావరుండు ప్రతాపలంకావరుండు.

క. మును దశకంఠునిబాధకె
మనఁజాలక యొక్కభంగి మంటిమి యిపుడో

---

1. రాజేంద్రున.

జనవల్లభ శతకంఠుం
డొనరించెడి ఘోరబాధ కోర్వంగలమే. 68

గీ. వారె దివిఁ జూడు దేవతావర్గమెల్ల
నద్దురాత్ముఁడు గావించునాపదలకు
వరుస నిల్చినవారు నీశరణు చొరఁగ
ననుఁడు రాముండు వీక్షించె నభ్రతలము. 69

వ. ఇట్లు వీక్షించిన దేవతలును బొడచూపి పారిజాతప్రసూనంబు లానృపసూనునిపైఁ గురియించి యంతర్ధానంబునొందిరి; రామచంద్రుఁడును విషణ్ణహృదయుండై చింతించి పదితలల రక్కసు నుక్కణంగింపనోపక సీతావియోగుండనై యక్కారణంబున వాలిం ద్రుంచి క్రోతులమఱున్న చొచ్చి, యనేక ప్రయాసంబుల వైరంబు చక్కఁబెట్టి లోకంబు లుద్ధరించితి నది యట్లుండె; నూఱుతలలును, గరశతద్వాయంబునుం గల శతకంఠు నెట్లుసంహరింప నేర్తునని యుల్లంబున మెల్లన వగచి వెండియు నమ్మునీంద్రులతో నిట్లనియె. 70

క. ఎవ్వానికిఁ బుట్టె నాబలుఁ
డెవ్వారికొఱ కింత సేసె నిట్టిదురాత్ముం
డెవ్విధిఁ గోరె వరంబులు
మవ్వంబునఁ బద్మభవుఁడు మఱి యొట్లొసఁగెన్. 71

శిఁగింపుఁ డిపుడు సన్ముని
గ భయంబునొంది వనగఁగనేలా
ని మీపంపునఁ
ర రింతు దివిజులు పొగడన్. 72

క. అన విని మునివరులెల్లన్
మనముల హర్షించి మృదులమధురతరోక్తుల్
పెనఁగొనఁగ రామభద్రునిఁ
గనుగొని యిట్లనిరి భయవికారముదోఁపన్. 73

క. విశ్రాంతి దనరు సుగృహా
శ్రమమును యగుపులస్త్యుఁ డనుసుకృతునకున్
విశ్రవసుం డనువాఁడును
నశ్రమముఁ డనువాఁడు నిరుప్రకట్లుదయింపన్. 74

వ. అందు విశ్రవసుఁ డనువాఁడు కైకేశి యనుదానిం బాణి
గ్రహణంబుగావించి దానివలనం గ్రమంబున రావణకుంభ
కర్ణాదు లగుజగదేకప్రతాపులఁ గాంచె; అశ్రముండును
చిత్రగంధి యనుగంధర్వవధూటిం దగులుకొని సంతానంబు
గానక కతిపయదినంబులు చింతించి, దశకంధర ఘటకర్ణ విభీ
షణప్రముఖులగు విశ్రవసునికొడుకులు సమరప్రచండు లని
లజ్జించి తనమనంబున నిట్లనియె. 75

చ. తనయులు లేనిధామమును ద్విజనివాసము లేనిగ్రామమున్
వినయము లేనివిద్యయు వివేకము నూలినయట్టివైద్యమున్
జనపతి లేనిరాజ్యమును సౌఖ్యవిరోధక మైనభోజ్యముం
గనకము లేనిభాగ్యమును గన్నొన నిన్నియు వ్యర్థకార్యముల్.

ఉ. కావునఁ బూని యేను దశకంఠునికంటెఁ బ్రతాపశాలిగా
వావిరి నాత్మఁగోరి యొకవంకతపం బొనరించి యందుచే
నావల నూఱుమోములను హస్తశతద్వయముం గలట్టి స
ద్భావుని ఘోరశాత్రవవిఘాలునిఁ బుత్రునిఁ గందు వేడుకన్.

1. విదారుని.

*చ. అని చని యశ్రమం డొకవనాంతరమందున మూఁడుమూ
ర్తులఁ, మనమున నిల్పి చండరవిమధ్యమునం దనచూడ్కి
నిల్పి య్యిమ్మునఁ దపమాచరింపఁగఁ ద్రిమూర్తులు దా నగుటం
జెలంగి యా, యినుఁడు ప్రసన్నుఁడై తనయు నిచ్చె - జగ
ద్భయదప్రతాపునిన్. 78

వ. ఇట్లు భండనోద్దండశతద్వ్యయభుజాదండుం డగుపుత్రునిం
బడసి మఱియును లంకకంటె సహస్రగుణాతిశయం బగు
ప్రతాపలంక యనునొక్కపట్టణంబు సముద్రమధ్యంబున
విశ్వకర్మచే నిర్మింపఁజేసి యందు శతకంఠునికిం బట్టంబు గట్టి
వెండియుఁ దపంబున కరిగె నంత. 79

---

*వ. అని యశ్రమం డొకసాఁడు వనాంతరంబున కేగి యశ్వత్థతరుమూలం
బున వేదిక నియమించి యందుఁ గుశాసనం బుంచి యందుపై బిల్వ
పత్రంబులు పఱిచి తిలాక్షతోదకంబులు చల్లి భూశుద్ధి గావించి యందుఁ
గూర్చుండి భూతశుద్ధిం జేసి యంతర్మాతృకల బహిర్మాతృకలుగాఁ జేసి యమ
నియమప్రత్యాహారధ్యానధారణసమాధ్యష్టాంగయోగంబుఁ బూని భూమి
ధ్యంబునఁ బున్నమచంద్రుని వనచూడ్కిని నిల్పి నిరీక్షణంబులు నంత
ర్దృష్యంబులుగాఁ జేసి త్రిమూర్త్యాత్మకుం డైనభానుం దలంచి తపం
బటువదివేలేండ్లు గావించిన భానుండు ప్రసన్నుండై జగద్భయదప్రతా
పశాలి యగు నొక్కపుత్రుని దయచేసి యిచ్చుం డంచర్కుండయ్యె నంత
భండనోద్దండశతద్వ్యయభుజార్గళుఁ డగుతనయునిఁ బడసి మఱియుం లంక
కంటె సహస్రగుణాతిశయం బగు ప్రతాపలంకాపట్టణంబును సురసముద్రం
బున విశ్వకర్మచే నిర్మితంబుచేసి యందుఁ దొమ్మిదికోట్లనీళ్ళులును బదునెని
మిదికోట్ల శివాలయంబులును సహస్రయోజనవిస్తీర్ణంబును దశసహస్రయో
జనోన్నతంబును గలపట్టణ' మున శతకంఠుని బట్టంబుగట్టి వెండియుఁ దపం
బున కరిగె నంత.

క. మీరును రావణముఖ్యక్రూరాసురవరులఁ జంపి కువలయ మెల్లన్
గౌరవమున రక్షించితి
రారూఢిగ వేల్పులును నహో యసి పొగడన్. 80

గీ. శతముఖుండును రావణాఖ్యయముఁ గుంభ
కర్ణమరణంబు నింద్రజిత్కాయభగ్న
మంతయును విన్చి విలయకాలాగ్నిపగిది
మండి దండిగ నూహించె మనసులోన. 81

గీ. నరులు వానరు లన నెంత నాకుఁ బ్రాణము
జగతిఁ దక్కినవారిచేఁ జావకుండ
నిమ్ము వర మని యలభారతీశుఁ గోరెఁ
గాని రావణుఁ డేష్యంబు గానఁడయ్యె. 82

వ. కావ్రనఁ బరపురుషులచే నెవ్వరివలనం జావ్రలేకుండ విరించిని వరంబు గోరి యటమీఁద రాముని సంహరించి తనయగ్రజుల పగ యీఁగెవ నని ప్రతాపలంకాపురిపాలనంబునకు నాప్తులగు మంత్రులం బ్రతిష్ఠించి, మాణిక్యకనకరజతతామ్రలోహాది నవప్రాకారరక్షకు లగురాక్షసుల నాదరించి, యొకమహా రణ్యంబునకుం జని యందుఁ గృతస్నానుండై భారతీరమణు నుద్దేశించి,జగదద్భుతంబుగాఁ బంచాగ్నిమధ్యంబున నచ్చోట [1]బొటమనవ్రేలూఁతగొని నిక్క హస్తంబు లెత్తి మహోష్ణ చండమధ్యాహ్నమార్తాండమండలంబుఁ జూచుచు నిరా హారుండై వెయ్యేండ్లు తపంబుగావించె నంత. 83

1. మొనవ్రేలు.

చ. జగములు తల్లడిల్లె రవిచంద్రులు గన్పడరైరి పెల్లుగా
దిగిభము లెల్ల మ్రొగ్గె జలధివ్రజ మింకె సమస్తజీవముల్
వగచెసు రేంద్రుఁడుఁ బెదరె వాయువణంగె హిరణ్యగర్భుఁడుఁ
మొగినరు దెంచి నిల్చె నతిమోహము తో శతకంఠు నుండటన్.
వ. ఇవ్విధంబున నవ్వారించి సుప్రసన్నుండై కరుణారసంబు
పెల్లుబ్బనబ్బురంబుగా ని ట్లనియె. 85

శా. అన్నా యో యిశతాస్య యుశ్రమతనూజా యుష్మదుద్భ
త్తపో, తౌన్నత్యంబున కీచ్ఛ మెచ్చితి వరం బూహింపుమా
యిచ్చెదం, గన్ను ల్విప్పుము నన్నుఁ జూడు మనుచుం
గారుణ్యాపాథోధియై, చెన్నారం దను నాదరింపఁ బ్రమేష్ఠిం
జూచి పూర్ణాత్ముఁడై. 86

చ. కరముల్ మోడ్చి విరించికిఁ శతనమస్కారంబు [1]లందంద యు
త్కరమా భక్తి నొనర్చి లేచి తనవక్త్రంబుల్ విడంబించి యో
హరినాభీకమలోద్భవా నిగమవిన్యాసప్రశస్తానసా
కరుణాసాగర నీకు మ్రొక్కెదను మత్కార్యంబు లీడేర్పవే.
వ. అని మఱియు బహువిధంబులఁ గైవారంబుఁ జేసిన విని వనజ
సంభవుండు పరమప్రీతుండై యొక్కవరంబు వేఁడు మొసఁ
గెద ననుడు శతముఖుండును సంతసిల్లి, అయ్యా నీయ్యం
బున వరంబులు గరంబు నొసంగుతలంపు మీ కుండెనేని
యట్టిరాక్షస గరుడగంధర్వసిద్ధవిద్యాధర క్ష్మానకింపురుష
సురనరవానరాదు లగుపురుషులవలనను, మృగాండజ భుజం
గమలోకంబులవలనను, మీనకర్కట మకరకచ్ఛపాది జల
చరసముదయంబువలనను మరణంబు లేకుండని మ్మనిన నప్పుడ

---

1. లందంద నిద్ధరఁ జై.

మేష్ఠియుఁ దప్పక దయచేసి మఱియు నొక్కవరంబు వేఁడు మనిన దనుజేంద్రుండు హర్షించి, రణంబునేయునెడఁ బ్రనశరీరంబునం గలశోణితకణం బెచటం దొఱంగు నచట నూర్ధ్వశతముఖులు జనించునట్లుగా [1]ననుగ్రహింపుమనుడు జలజాసనుండును నట్లేఁగునకు సమ్మతించి, నీతపోమహిమంబునకు మూఁడులోకంబులందు సరియొఱుంగము గావున నింకొక్కవరం బడుగు మని సుప్రసన్నుండైనం గని జయమును, శ్రమయును, పరితాపంబును, భయంబును, దైన్యంబును నెన్నండును దన్నుం బొగయకుండ వరంబొసఁగు మనవుడు విచించియట్లగుంగాక యని దీవించి యంతర్ధానంబు నొందె శతముఖుండును ప్రతాపలంకాభిముఖుండై చనునెడ. 53

క. మెండుకొన భయము ధరణీ
మండల మది తల్లడిల్లె మూఁగుడుదిశలఁ
నిండుకొనె నిర్జరేంద్రుఁడు
గుండియ జల్లనఁగఁ జేతికులిశము వైచెన్. 54

వ. శతముఖుండును గమలసంభవవరప్రాప్త వరప్రభావ ధురంధరుండై తనపురంబు ప్రవేశించి, తనజ్ఞాతు లగు రావణకుంభకర్ణుల పగయిూఁగి రామునిం దునిమెద నతం డగుపడుదనుకను దత్ప్రియంబు లగు గోబ్రాహ్మణమునిదేవతాసంఘంబుల హాననంబు గావించెద నని ప్రధానులును దండనాయకులును దన్నుం గొలువ సకలదిక్కులును ప్రక్కలు గావించి, దేవతలపురంబునకు దాడివెట్టి, దివిజులం బాఱఁదోలి మఱలి మాయాశ్రమంబులు చూఱలాడి, కొంపలు

---

1. ప్రసాదింపు.

మునులం జంపి, పతివ్రత లగుతరుణులఁ జెఱలుగొని, హోమ
ధేనువులం దునిమి, యుపవి మొదలుగాఁ గల యనేకహింసలు
గావింపఁ దొడంగె నని వెండియుఁ రామచంద్రున కిట్లనిరి.90

ఆ. ఈవు దప్ప మాకు నెవ్వారు దిక్కులే
రట్లుగాన భీతి నమరవరులు
వెలయ మిమ్ముఁ జేరి వేఁడుకొం డని పంప
వచ్చినార మభయమిచ్చి బ్రోవ. 91

ఆ. అనుచు బాష్పధార లఱుల దొరలఁగా
నతిభయాత్తు లగుచు నమ్మునీంద్ర
లున్నవారి నుడుప నూహించి రాఘవా
వరుఁడు పలికె మధురవాక్యములను. 92

ఆ. తెగువ నింతసేయు దేవతాద్రోహిని
సంహరించి మిమ్ము సకలసురల:
గాతుఁ గరుణమీఱఁ గావఁగా లేకున్నఁ
బ్రాణ మేల [1]యీక్షణాన మేల. 93

ఆ. అనుచు వారి కభయమా స్తంబు లిడి పంచె
నఘవిదూరుఁ డైనరఘువరుండు
చనిరి మునివరులును సంతోషభరితులై
మగిడి తత్తదాశ్రమంబులకును. 94

గీ. చనినఁబిమ్మట నేకాంతశోధమందు
రాఘవుఁడు భూరితరశక్తిలాఘవుండు
మహిమతోడుతసావిత్రిమేలి పెఱుయఁ
జేరికొలువంగఁ గూర్చుండి చిత్రమునను. 95

---

1. యింక బాణమేల.

క. శతముఖుని [1]జన్మమహిమయు
జతనంబుగ నతఁడు తపము సలిపినధైర్య
స్థితియును వరములు గొనుటయు
మతిలోఁ దలపోసి దీనమానసుఁ డయ్యెన్. 96

క. తా నసురాంతకుఁడయ్యును
మానవుఁడై యుంటఁజేసి మహిమలు తెలియం
గానోపక పలుమాఱును
వానిపరాక్రమముఁ దలఁచి వనగఁ దొడఁగెన్, 97

వ. ఇట్లు తలంకుచుఁ దదనంతరం బాసుమంత్రాదిమంత్రుల నటకు రావించి, వారు వినంగ లక్ష్మణుమొగంబై యిట్లనియె. 98

సీ. కెరలేడి దధిఘృతక్షీరసురాసము
ద్రంబు లేవిధమున దాఁటవచ్చు
దాఁటెబో పూని విధాత్రుఁడిచ్చినవర
గర్వ మెట్లౌఱుఁగునఁ గడవవచ్చుఁ
గడచెబో నపవరిఖాయుతప్రాకార
పట్టణం బెటు లగ్గపట్టవచ్చుఁ
బట్టెబో కలనిలోఁ బరపురుషాభేద్య
దనుజవల్లభు నెట్లు దునుమవచ్చు

గీ. నేల వచ్చిరి సకలమునీంద్ర లిటకు
నేల ప్రతినలు గావించి తేసు దనుజ
వంశవిభుఁ డెట్టికైవడి వసుధఁ గూలు
నకట తమకించి పలుకుట మానిగాదె. 99

---

1. సంభవంబును.

వ. అని తానును లక్ష్మణుండును దక్కఁ దక్కినబలసామగ్రి చాలకుండుటకును, చతుస్సముద్రలంఘనంబు గావింపఁజాల కుండుటకును నిర్విణ్ణహృదయుండై యూరకుండె మంత్రులు నిట్టిట్టని యూహింపనేరకైరి తత్ప్రకారంబు లీక్షించి కోపా రుణితలోచనుండై సౌమిత్రి రామచంద్రున కిట్లనియె. 100

గీ. శతముఖునియంత రాక్షసచక్రవర్తి
నెట్లు సాధింతు నని విచారింపనేల
తూలికాపర్వతంబును ధూళిచేయ
మిణుఁగు లొంతైన జాలదే మేదినీశ. 101

వ. అట్లుగా విచారింపు మదియునుంగాక. 102

చ. పడిఁ గబళింతునే శశిదివా[1]కరబింబములం గణంకమో
బుడిసిటిలోన నిల్పుదునె భూరిపయోనిధులెల్లఁ బెల్లుగాఁ
బిడుగునుబోలుముష్టిహతిఁ బృథ్వియు నింగియు ధూళిచేతునే
యెడపక నాదుముందటి సహింపుము నీ శతాస్యునిఁ జెప్పనేటికిన్.

శా. చిత్రం బొప్పఁ దపంబుచేసి శివు [2]నత్యుగ్రత్రిశూలం బొగిన్
సుత్రామాదులు మెచ్చఁగైకొని నృపశ్రోభప్రశస్తుల్ బుధా
మిత్రాత్మజ లవణాసురుం దునుమఁడే మీ రెల్ల హర్షింప నా
శత్రుఘ్నుండణుమాత్రుఁడే తలఁపఁగాసంగ్రామరంగంబునన్.

చ. నిరుపమవిక్రమస్థితిని నీసరివచ్చు నపారఘోరసం
గర మగువేళ దుర్వ్యమతఖండనమంత్ర మెఱుంగుఁ గ్రమ్మటిం
బరబల మెత్తివచ్చిన శుభం బొనఁగూర్చుకొనంగ నేర్చు నా
భరతుఁడు కేవలుండె యురుభండనభూమిని రాఘవేశ్వరా.

---

1. కరులం బటుభీమశక్తిచే. 2. మెచ్చించి.

శా. దండిక్ ముస్నుమహోధ్వరాశ్వమునకై దర్పించి మమ్మందఱిక్
గుండెల్ ప్రీలఁగ నేయరే దివిజు లాఘోషింప యుద్ధంబునక్
పెండి నిమ్ములనుం జెనంకి మనరే వేగంబునక్ భండనో
ద్దండుం డాకుశుఁడుర్వ లవుండు ధర నేతన్మాత్రులే భూవరా.

చ. రసికుఁడు విద్వలందుఁ బర రాజభయంకరుఁ డెంచి చూడఁగా
నసిమఃఖతీక్ష్ణాస్త్రవిధాశుగసూచితశౌర్యశాలి వై
1త్ర్యక్షమగమూర్తి శుంభదఘుడారుణగోత్రపవిత్రధార మీ
కుశునికుమారుఁ డుగ్రరణకోవిదుఁ డావిజయుండు బేలయే.

ఉ. అదియట్లుండఁగనిమ్ము వేల్పులు రణోద్యత్ప్రాభవుల్ దన్ను డె
బ్బదిరెండ్వేల్వలుగొల్వ రౌద్రముఖుఁడై భానుప్రభల్ మీ
ఱఁగా, నదనం దన్ను నెవిర్పునఁ బయదవాలాభీలుఁడై మృ
త్యువ్రుఁ, గెదుమంగాఁ గలబాహావిక్రముఁడు సుగ్రీవుండు
సామాన్యుఁడే. 108

శా. ఓష్ఠద్వంద్వము పెల్లుగా నదర రాహుం బోలి మందోదరిఁ
నిష్ఠూరంబుగఁ బట్టితెచ్చుచుఁ గపుల్ నిక్కఁ దశాస్యోగ్రవ్యా
న్నిష్ఠాభంగముఁ జేసి పెంపు గనఁడే నీమ్ముందటిఁ వానరు
శ్రేష్ఠుఁ డంగదుఁ డంతవాఁడు గలుగం జింతింపఁగా నేటికిన్.

శా. తల్లిం దండ్రివినీవె యంచును మదిం బాత్సర్య మొప్పంగమీ
కెల్లం చానె విచారము ల్దెలుపు చెంతే దానవాధీశహృ
ద్భల్లంబై చరియించుభండనమునం బ్రత్యర్థిసూహారుఁ డా
భల్లూకేంద్రుఁడు జాంబవంతుఁడు తలంపం 2గొంచెమే
యెంచఁగన్.

---

1. విశదయశోవిబర్ధనుఁడు వీరపరాక్రమచక్రవర్తిమా, కుశుఁ
డుండుండ మటికుందఁ బనేమి నృపాలశేఖరా. 2. గొం

శా. కేల న్నాలమహీజయుగ్మము రణాంగీకార మొప్పన్మహా
భీలుండై ధరియించి యెల్లదిశలు న్భేదిల్లఁగా నార్చుచుఁ
వాలం బభ్రమునోకఁ జాఁచి రిపుల న్వారించుధీరాత్ముఁ డా
నీలుఁ శౌర్యగుణాలవాలు నెదుర న్రెట్టించువారే రిలన్.

ఉ. కాగ్నికమందెనేని పటుకాండపరంపరచే నరాతులఁ
మర్మము లుచ్చిపోవ నసమానచమత్కృతిసేయ నేర్చు దు
ష్కర్మలఁ గూడఁ డెన్నఁడురుశౌర్యసుధైర్యుఁడు కార్యవేది
జ్యోతిర్ముఖునంతవాఁడు మనదిక్కునఁ గల్గఁగఁ జింతయేటికిన్.

చ. ఖీతిధరవృక్షవర్ష మఱచేతుల నిల్పి కడంగిరేని యా
శితిగళుఁడైన భీతిలు నశేషపరాక్రము లాహవంబునఁ
దితిసుతలోకభూపవనతీవ్రదవానలకీల లుగ్రు లా
శతబలియున్నవాఁడును జాలరె వైత్యున్ని సంహరింపఁగన్.

వ. మఱియు నదియునుంగాక వానరకులోద్ధారకుం డగుతార
కుండును, మహాభుజుం డగు గజుండును, వజ్రధారా ప్రతి
మానకరభుండగు శరభుండును, నమరజయోపమాన స్తేము
లగు గోముఖ, గంధమాదన, ఋషభ, మైంద, ద్వివిద, వేగ
దర్శి, గవయప్రముఖ నిఖిలమహావనచరచమూ[1]నాయకులును
గడంగిరేని చతుర్దశభువనంబులుం బరిమార్పనోపరే అది
యునుంగాక మీరు వెట్టినచెట్టు పిఠీషణుం డిట్టిసమయంబునఁ
దోడు రాకుండునే ఆతం డలిగిన సకలబ్రహ్మాండంబులుం
[2]జూఅలాడఁడే ఇంతబలసామగ్రిగలుగ నసురవరునికొఱకు
సింత వంత నొందఁదగునే యని మహాబలవంతుం డగు

సమ ాఖులు గడంగిరేని. 2. పరిమార్పనోపఁడే.

హా:నుమంతునిం డలంచి చిఱునవ్వునవ్వుచు. లక్ష్మణుండు
వెండియు రామచంద్రున కిట్లనియె. 114

సీ. పుట్టినప్పుడె పట్టి పెట్టిదంబుగ[1]నట్టి
మ్రింగఁడే భానుని నింగి కెగిసి
అసమానజవముచే నలరి కాల్వయుఁబోలె
దాఁటఁడే యలసముద్రంబుఁ గదిసి
లంకాపురము సొచ్చి శంక యించుకలేక
హాతునిఁ గావింపఁడే యక్షుఁ గణఁగి
దీపితాటోపకోపాపారశిఖిశిఖా
తతుల చేఁ గాల్పఁడే తత్పురంబు
తే. [2]అట్టి జగజెట్టి యగు గాడ్పుపట్టి మనకు
నిట్టివేళలఁ గలుగంగ నేల వగవ
నతఁడు గడఁగిన శతకంఠుఁ డనఁగ నెంత
యొక్కవ్రేల్మిడి నెగమిాటు నుర్వియొల్ల. . 115

*వ. మఱుచితిరే నాఁడు మనల నిరువురం గొనిపోయి మహీ
రావణుండు పాతాళంబున భద్రకాళికిఁ బ్రియంబుగా నిచ్చి
త్రుంపం బూనుసమయంబున నొకశతపత్రనాళంబున సూక్ష్మ

---

1. భాను నొడిసి మ్రింగఁడె మింటికడకు నేగి. 2. అట్టి బలుదిట్ట.

* ఈవచనములో మొదటికుండియు...మనకాప్తుండై యున్నవాఁడు. అను వఱకు నొక్కప్రతిలో నీసీసపద్యమున్నది.

నీ. మఱుచితిరే నాఁడు మైరావణుఁడు గొంచుఁబోయి పాతాళంబు పొసఁగమనల
భద్రకాళికిఁ బ్రియంపడఁజెల్ల భేదించుసమయంబునందున సారసంపు
నాళంబునను సూక్ష్మనాళుఁడై తగవచ్చి యచ్చటఁగాపున్న [illegible]
బోరాడి పాతాళవీరావవులఁ గొట్టి మైరావణుని రూప

రూపంబునఁ జొచ్చి అచ్చటఁ గాపున్న మత్స్యావల్లభునితోఁ
బెనంగి అతిరయంబున నిశాసమయంబున నప్పాతాళలంకా
నివాసు లగురాక్షసులనందఱి నిర్మూలంబు గావించి పిదప
మహిరావణుతోఁ బోరాడి సప్తభ్రకుటంబులతోడ వాని
ప్రాణంబులుం గొని మనలను బ్రతికించెఁ గాదె అట్టి ప్రాణ
బంధుండును శౌర్యధురంధరుండు నగు మరున్నందనుండు
మన కాప్తుండై యున్నవాఁ డడియునుంగాక సకలదేశంబుల
వారును సుఖదుఃఖములకు మనలోవారుగాని వెలిగాఁ
బ్రవర్తింపవేర రింతయు విచారించి సంగరంబున కరిగి శత్ర
ముఖుని సంహరించి లోకంబులఁ గావు మనిఁ బెండియు
నిట్లనియె. 116

గీ. డంబుగలభద్రదంతావళంబువోలె
నిన్ను నీ వెఱుఁగవుగాక నీవు రణము
నందు నలిగితివేని బ్రహ్మాండ మెల్ల
నిలిచి భస్మీకరింపవే నిమిషమునను. 117

గీ. అనుచుఁ దమ్ముఁడు బోధింప నలరి రామ
భద్రుఁ డాతయు సత్యంబు పరుల గెలువ
వచ్చు నీచెప్పినట్టి భావముల ననుచు
జనవరేణ్యుండు పిదప లక్ష్మణున కనియె. 118

తే. బ్రదుకఁజేయఁడె మనప్రాణబంధుఁ డగుచు
నితఁడు సామాన్యుఁడే చూడ నితఁడు మనకుఁ
గలుగ సంగరవిజయంబు గలదు వగవ
రా ... గుణసాంద్ర రామచంద్ర.

వ.

గీ. కార్యశిఖ్డమును లన నందుఁ గలవు రెండు
గార్య ముత్తము మది చకఁగాకయున్నఁ
బలువిధంబుల నవ్వలిబల మెఱిఁగి
ఖడ్డ మొనరింప నటమీఁది కర్జమంద్రు. 119

వ. అది గావున మొదట సామదానమాయోపాయ భేదంబుల శత
కంఠుం బరిమార్ప నూహించెద. అట్లొనఁగూడకున్న దండం
బున దండధరునిలోకంబున కనిచెద. వాఁడన నెంత? యింతలో
విభీషణుని రావించి యతనివలన శతాస్యునివర్తనంబు లన్ని
యుం దెలిసికొని యటమీఁద నమ్మహాత్ముండుచెప్పిన ప్రోవం
జనుద మని విభీషణుం దలంచిన నతండును దనమనంబున
హర్షించి యెవ్వరికి నెఱిఁగింపక యతిశీఘ్రగమనంబున. 120

ఉ. అనిలుఁడు నన్నలుండు హరుఁ డాదిగఁగల్గినమం త్రులందఱుం
దనుఁగొలువ న్నముద్రము ముదంబున దాఁటిబలంబు నెకొఁ
నక, వెనుకొని యభ్రవీథిని నవీనజవంబున వచ్చె వచ్చి స
జ్జనమణియైన రాఘవుని సన్నుతిసేయుచుఁ దత్పురంబునన్. 121

క. రామునిఁ గోమలమేఘ
శ్యామునిఁ మునిలోకపతితసంతతవిలస
న్నామునిఁ శాత్రవభీమునిఁ
బ్రేమను వీక్షించె నవ్విభీషణుఁ డెలమిన్. 122

క. వీక్షించి యతనిచరణము
లక్షణదయామనస్కుఁడై తననిటలం
బాక్షితిని సోఁక మ్రొక్కుచు
రాక్షసనాయకుఁడు లేచి [1]ప్రవిమలభక్తిన్. 123

---

1. రసికోత్తముఁడై.

చ. జయజయ మానిహృజ్జలజ[1]చారణ పాపవినాశకారణా
జయజయ దైత్యసంహరణపాయకకామ్యఫలప్రదాయకా
జయజయ పుణ్యగాత్ర యతిసత్యచరిత్ర విచిత్రవిక్రమా
జయజయ రామచంద్ర గుణసాంద్ర సురేంద్ర మునీంద్ర
సన్నుతా. 124

వ. అని యిట్లు పలుతెఱంగుల వినుతింప నమ్మఘురమృదుల
భాషణుండగు విభీషణుఁగ్రుచ్చి గాఢాలింగనంబు గావించి,
ఆనందాశ్రుజలపరంపరలు దొరుఁగ సరసఁ దనదండ నొక్క
యుచితపీఠంబునం గూర్చుండఁ బెట్టి భక్తపరాయణుండగు
రామభద్రుం డతనిసేమంబు వెలిసి మన్నించి మెల్లన
నిట్లనియె. 125

శా. ఆవేళం బవరంబునం బలవధాసాన్నభీలబాణాగ్నిదా
నావిర్భూతమునొంద స్రుక్కి మఱి చేయాడింపఁగాలేనిచో
నీవేచేయఁగ మత్కకర్తతతుల న్నేర్పంగ హింసించితిఁ
నీవం టూహ్యుఁడుభూమిలోనఁగలఁడేనిక్కంబుదైతోత్తమా. 126

గీ. ఓవిభీషణ నీనంటినావఁడేసి
సంగరాం[2]బుధి నటసి యీఁదంగఁ గంటి
నట్టివలనను గడచితి, నంతకంటె
నొక్కప్రళయంబుపాఁకనే ఁడుద్భవించె. 127

గీ. అట్టి వృత్తాంత మెజ్జోగింతు వినుము
నూఱుతలలును నిన్నాఱు ఘోరబాహా
లుండు దైత్యేంద్రుఁ డొక్కఁ డుద్దండుఁ డగుచుఁ
దాపసుల దేవతలఁ గ్రొవ్వి యేపుమీఱె. 128

---

1. షట్పదవిహారిమునీంద్రవిషకా. 2. బోధి నే నీఁది జయముగంటి.

వ. మఱియు ననేకవిధంబుల గోబ్రాహ్మణదేవతాహాననంబును సకల దిశాదారుణతాడనంబును, అఖిలజీవసంక్షోభంబును గావింప నద్దురాత్ముండు చేయు బాధలకుం జాలక మునిదేవతా నివహంబు లరుదెంచి, తమతమ బాధల తెఱుం గంతయు నెఱిం గించి శరణుచొచ్చినం గరుణించి యభయహస్తంబు లిచ్చి పంచితి; ఇటమీఁద నేదియుం దెలియక యద్దానవుని వర్తనంబులన్ని నీచే నెఱుంగుటకు నిన్ను రావించితి ననిన విని విభీషణుండు సజ్జనవరేణ్యుని కరుణావలోకనమహిమంబునకు నిచ్చ నచ్చెరుపడి మచ్చిక నిట్లనియె. 129

సీ. జంభారిగంభీరదంభోళిధాతతో
బర్వతం బొకటి తీవ్రంగఁ గలదె
కఠిన నఖాభీలకంఠీరవంబుతో
భద్రేభ మొకటి దీప్తంగఁ గలదె
సంవర్తసమయప్రచండానలముతోడ
నెఱిశుష్కగహనంబు నిలువఁగలదె
ఝంఝూహ్వాయప్రభంజనమహోగ్రాటితోఁ
గొలఁదిగా మబ్బు మార్కొనఁగఁగలదె

తే. ఎంతవాఁడైన వరముల నెన్నిగొనినఁ
గనలి నీతోడ నెదిరించి మనఁగఁ గలఁడె
పుడమిఁ బటుచూర్ణమై తాన పోకుగాక
[1]రఘుకులాంభోధిచంద్ర శ్రీరామచంద్ర. 130

క. పగవారిని మాయెదుటను
బొగడగరాదైనఁగాని భూమీశ్వర న

---

1. రామణీయకగుణసాంద్ర రాఘవేంద్ర.

న్నొగిన డిగినం దునకు దై
త్యగణాధిపు మస్త మెల్లఁ దగ నెలుఁగింతున్. 131

క. పంకజగర్భుండై నను
శంకామతి నుండుఁ [1]బొగడఁజాలక నేను
ట్టంకింపఁ గలనె సకలా
లంకారము తత్ప్రతాపలంక మహీశా. 132

క. ప్రాకారంబులు తొమ్మిది
భీకర మైయుండు జంభభిన్ముఖ్యసురా
నీకంబులకును దక్కిన
లోకుల నిఁక జెప్పనేల లోకాధీశా. 133

వ. మఱియుఁ బ్రతాపలంకామాహాత్మ్యంబు విన్నవింతు నవధరింపుఁ
డని యవ్విభీషణుండు చెప్పందొడంగెఁ బరిఖాజలప్రమా
ణంబు రసాతలంబునఁ బ్రక్రమించి, బ్రహ్మరుద్రాదులకు నభేద్యంబై
ప్రవర్తిల్లు; దీర్ఘజిహ్వా, శిఖిముఖ, స్థూలకంఠ, యోజనవాస్య,
దుర్ముఖ, శూర్పకర్ణ, రక్తాక్ష, పింగళాక్ష, గజోదర, ప్రము
ఖులను మంత్రులు పదునెనమండ్రు వర్తింతురు; అందు
నొక్కొక్కమంత్రి నేనూఱుకోట్లరాక్షసులు సేవింతురు;
అందు నొక్కొక్కమంత్రి మృత్యువునైనఁ బోరిగొనఁజాలుఁ;
అందఱుం గూడివఁ జతుర్దశభువనంబులనుం జప్పరింతురు;
వారికి నాథుండు శతముఖుండు. పరమేష్ఠిచే సకలపురుషా
భేద్యత్వము మొదలుగాఁగలుగున నేకదుర్లభవరంబులుగొని
విష్ణుశంకరాదులఁ బ్రణీకరించుచు నతండు మనఁబున
మిమ్ము సేవించి మీచేత రావణాదులం దునిమించితి నని

1. బొగడఁజాలండేనుం బొంకింపఁగలను.

జంపఁ దలంచుచుండు; నాకు నతనికి వైరం బెప్పుడునుగలదు;
వాఁడు మీచేతనేకాని మఱియెవ్వరికి నజేయుం డనియె.

గీ. శతముఖునికింకరులు తన్ను హతునిఁజేయ
నకట యెప్పుడు వత్తురో యనుచు దిశలు
చూచుచుండఁగఁ జాల నీమాపు లనుచు
నమరభర్త సహస్రాక్షుఁ డయ్యెఁగాదె. 135

గీ. ఉరుబలాధికుఁడగు శతాస్యుఁడు మదించి
దాడి మనమీఁద నెక్కడఁ దరలి వచ్చు
నొక్కొ యని భీతిమై నేము నుక్కుదక్కి
తారకాచలగహ్వరాంతమున నుందు. 136

వ. అనిన విని పార్వతీదేవి మహాశ్చర్యంబునొంది చిఱునవ్వు
నవ్వుచు శంకరుమొగంబుపైఁ దనచూడ్కి నిల్పి మహాత్మా!
యిట్టి విచిత్రంబగుచరిత్రంబు నెన్నండును వినియును గని
యును నేనెఱుంగ; నీదివ్యకథావిధానంబేపుణ్యాఁడాకర్ణింపఁ
బూను నతనికి నాయురారోగ్యంబులును మహైశ్వర్యం
బును పుత్రపౌత్రలాభంబును సకలబంధునివహానుకూలం
బును నై యాచంద్రతారకంబుగా వర్ధిల్లు నటుగాన నేను
గృతార్థురాల నైతి నటమీఁదివృత్తాంతం బొనరి మ్మనిన
నమ్మహాదేవుం డిట్లనియె ఱట్లు విభీషణుండు శతకంఠుని మహి
మంబు కొఁత వినిపించి రామచంద్రునకు వెండియు నిట్లనియె.

అతులితదోర్బలమునకును
వితతపరాక్రమునకును వివరింపఁగ
శతముఖునకు రావణునకు
మతిలోఁ దలపోయ హస్తిముఖ

క. కావున శతముఖుఁడునుమఁగ
నీ వేకా కొండు గలఁడె నృపవర! వేగ
రావింపుము యుద్ధమునకుఁ
బావనులగు హనుమదాదిబలముల నెల్లన్. 139

సీ. నావుడు విని నరనాథుఁడు చింతించి
యేవిధమున బాఁటు దేసువార్ధి
లెవ్వరిబలమున నేగు దాహవమున
కేవిధమునఁ ద్రుంతు నేను రిపుల
నేలాగు పోషింతు నెల్ల యోగీంద్రుల
నెట్లుద్ధరింతు నే నేమి నేతు
దేవతాభయము లేలెఱుఁగున వారింతు
వడిసై న్యములు మఱవాఁడు నడుపు

గీ. ననుచుఁ దలపోసి తలపోసి యాత్మ యందు
నంతయును జూచి యాహనుమంతుసుండి
కొంతకార్శ్యంబు మఱి నడుకూరు ననుచుఁ
గోరి ధైర్యంబు మదిఁ బురికొల్పి యడుగు. 140

క. హనుమంతునిఁ బటుదోర్బల
ధనవంతుని సకలధరణిదైవతసుత స
ద్ధనశాంతునిఁ గపికాంతునిఁ
జనుదెమ్మని రాఘవుండు చయ్యనఁ దలఁచెన్. 141

ఉ. అగ్గతి నాన్మపాలమణి యాత్మఁ దలంచిన మారుతాత్మజుం
డగ్గలమైనవా ... భయంబును భక్తియును బెనంగఁగా
నచలశ్మాంగము మీఁదిసుండి తా
నరయంబునఁ దత్క్షణంబునన్. 142

వ. ఇట్లు సంభ్రమంబున మనోవేగుండై వచ్చి సాకేతనగరంబు
సొచ్చి యొక్కచక్కని ముహూర్తంబున. 143

ఉ. [1]శీలుని దివ్యనూత్నమణిచేలునిఁ బావనవిస్ఫుటానల
జ్వాలుని ధర్మసద్గుణవిశాలుని ఖండకళానిధిస్ఫుర
ల్లీలుని ఘోరశత్రవవిషాలుని ధీరుని రామభద్ర భూ
పాలునిఁ గాంచి తచ్చరణపద్మములంబడి లేచి నిల్చుచున్.

చ. కరములుమోడ్చి యోదనుజఖండన యోకరుణాసముద్ర యో
సరసవివేక యోకలుషభంజన యోసుగుణరామచంద్ర మీ
చరణసరోజముల్ భజనసల్పఁగ నేర్చుటమూఁడులోకముల్
తరలకవేడ్క నేలుటగదా తలపోయఁగ మానవేశ్వరా. 144

చ. ధరణిసురాధిపాయభుజదండవినిర్జితదానవాయ భా
స్కరకులసంభవాయ జలజాత [2]దళాయతలోచనాయ సం
గరవిజయాయ తాపసనికాయసుఖాయ నతాయ తే నమో
పరమకృపాత్మకే వరదృపాయ సుపూర్ణ రాజసోత్తమా.

ఉ. వీపనికైన నన్ను జగదీశ్వర పంపుము సత్తవార్థులుం
దాపులుపన్ని నైన్యములు దాఁటుగఁజేతునొమృత్యువక్త్రమున్
లోపలిచేత మాయయిదనా డాసి కృతాంతునిఁబట్టి తెత్తునో
భూపకులావతంస వెసఁబూని కులాద్రులు పెల్లగింతునో. 147

వ. అని పెక్కుభంగుల నన్నుతింప వసిష్ఠుండును గరుణామృతలహరులు చెదర నవలోకించి రమ్ము
రమ్మని యొమ్మయొమ్మునఁ గటియు నాలింగనంబు గావించి
కుశలం బడిగి పథిశ్రమంబు దీఱ నొక్కహర్మ్యంబున విడియు

---

1. మేలుగ దివ్యనూత్నమణిమేఖలభూషణధారు భావక జ్వాలుని
2. పలాశవిలోచనాయ.

నియమించి పనిచిన నతండు చనినపిదప విభీషణుం గనుంగొని
యిమ్మహామహానిచేతఁగాని కార్యంబులొనఁగూడవని యిట్లా
లాపంబుల నారేయి గడపి మఱునాఁడు సంధ్యాదిక్రియలు
నిర్వర్తించి, గురు పితృపూజనంబులు గావించి అగ్నిహో
త్రంబులు దర్శించి విప్రసమాస్రంబులకుఁ గర్పూరతాంబూల
పరంపర లొసంగి వారిచే నాయురారోగ్యాశీర్వాదంబులు
గైకొని భరతశత్రుఘ్నలక్ష్మణవిభీషణాదులతోఁగూడ నలం
కృతుండై సుమంత్రాదిమంత్రులుం గొలువనేకాంతశోధంబునం
గూర్చుండి అచ్చటికిహానుమంతునిరప్పించిశతండును దానును
విభీషణుండును రావణకుంభకర్ణదేవాంతక నరాంతక కంప
నాకంపనాతికాయ మహాకాయేంద్రజిత్ప్రీహస్త మహోదర
మహాపార్శ్వ ఖడ్గరోమ సర్పరోమ వృశ్చికరోమాగ్నివర్ణ
ప్రముఖనిఖిలదానవమహోద్దండ భండన ప్రకాండంబు లుగ్గ
డించుచు నెడనెడ మారుతిం గొనియాడుచుఁ గొంతప్రొద్దు
పుచ్చి హానుమంతునికి శతకంఠుని ప్రకారం బెఱిఁగింపు మని
విభీషణునకుఁ గనుసన్న గావింప నమ్మహాత్ముండును సమ్మదం
బున నమ్మరుత్సుతునకుఁ దెలివిపడ శతకంఠునిజన్మంబును తపో
మహిమాసంబును జలజజీవలన వరంబులు గొనినతెఱింగును
మునిదేవకాప్రహారణంబులును చతుస్సముద్రలంఘనప్ర
యాసంబును పరిభావిశేషంబును ప్రాకారప్రకారంబును
ద్వారరక్షక మహాదానవనివహా విక్రమంబులును మంత్రి
ప్రచండత్వంబును గరతలామలకంబుగా నెఱిఁగించిన వి
వనచరవర్యుండు గగనంబు ముట్టి గుప్పించి గంతులిడు

భద్రునిం గొనియాడుచుఁ దనచే నింతయు సాధ్యం
మనంబున నిశ్చయించి రఘువల్లభున కిట్లనియె. 148

రాఘువ నీబంట సున్న వాఁడ
వాఁడైన వాఁడన నెంత మనకు
మీరు బంపిన నేగి యాక్రూరుఁడైన
శతముఖునిఁ జంపి యే లెంతు జతనముగను. 149

కీ. అది యెటువలెనన్న నద్రిజాధీశుని
శక్తి నాయండున సంఘటిల్లు
నరయ జగత్ప్రాణుఁడైన మాతండ్రిచే
జవసత్త్వములు నాకుఁ జాలఁగలుగు
[1]నశ్రమశౌర్యంబు నజరత్వ మమృతియు
నమరులవలన నాయందు నుండు
నదిగాక మీదివ్యహస్తసంస్పర్శచే
మెండుగా వజ్రదేహుండ నైతిఁ
గీ. గాన మీయాజ్ఞఁ దలమోచి కదిసి కడఁగి
యనికిఁ దొడఁగిన శత్రకంయఁ డనగ నెంత
యట్టహాసంబు చేసి కాలాగ్నినైనఁ
బట్టి మ్రింగుదుఁ జలపట్టి పంతమునను. 150
గీ. దాఁటరా దని జలధులు దడయనేల
మెఱసి దాఁటింతు వాలఁబుమీఁద నేనఁ
దవిలి యాత్మస్తవంబుగాఁ దలఁపవలదు
తథ్య మింతయు నీదుపాదంబు లాన. 151

---

1. శ్రమయును ద్వైన్యంబు జననంబు మరణంబు నమరులరీతి నాయందు లేవు.

వ. అని మరుత్సుతుండు వెండియు నిట్లనియె దేవా నమ్మించిన నమ్మక సుగ్రీవుండు మీచే దుండభిక మీటించి సప్తతాళంబుల నొకకోలఁ దునియనేయిఁ మీఁద నాశ్రయించెఁ గాదె; కావున మీరును నా రూపంబు చూపిన వీక్షించినంగాని సమ్మతింప రెల్లి మీపేరఁ జంద్రతారాబలంబులు గలిగియున్నవి. నేనును నాయందుఁ గల బలంబు తేట తెల్లంబు చేసెద నని నృపవరునిచే ననుజ్ఞ వడసి యారేయి తనమనంబున నన్నుంగూర్చి ఘటికాదశ కంబు ధ్యానంబుచేసిన నతండు మదంశసంభవుండు గావున నేనును బ్రీతుండనై ప్రసన్నుండనైతి నప్పవనజుండు నన్ను వీక్షించి యిట్లని స్తుతించె. 152

దండకము. శ్రీమన్మహాదేవ దేవాది దేవస్ఫురచ్చారుకోటీర దేదీప్యమానోల్లసద్రత్నకాంతిచ్ఛటామండితాంఘ్రిద్వయా యద్వితీయా క్రమా విక్రమా చారువాక్తప్రశస్తా బుధ స్తుత్యా సత్యాంగకా సత్యభాషా విశేషాహిభూషా సురా ధ్యక్షా దక్షాధ్వరధ్వంస కంసారిమిత్రా త్రినేత్రా సుగంగా కళత్రా మహాగాత్ర యీశా మహేశా సురేశా ప్రకాశా నిశాటోర్ధ్వజూటా వృషాధీశఘోటా శివా పాపకల్లోలినీ సత్పదాఘోరసంసారదూరా హరా నిర్వికారా మహాకార కారుణ్యపాథోనిధీ ధీనిధీ మారభూతిప్రియా భూతనాథా జగన్నేత మృత్యుంజయా కృత్తివాసా మహోల్లాస పంచా ననా పంచబాణాంతకా బాణపక్షా విపక్షక్షయా యక్షయా యక్షగంధర్వవిద్యాధరానీకసంసేవ్య భవ్యా మహానీలభ్రే భచర్మాంబర ాండవాడంబరా పాండురాటోపశుంభద్వ

శ్రీభూషణా శంకరా శంభు సర్వజ్ఞ సర్వాత్మకా సర్వ సర్వం
సహాదేవతాపారిజాతా యతీతా మృడాఖ్యాతశ్రీకంఠలోకే
శ్వరా శాశ్వతైశ్వర్యసంపన్న యాపన్నలోకావనా పావనా
పాపవారాశిభుగ్బాడబా వేడబాలస్నియున్నాని నీబంటుగాఁ
బూని రక్షింపవే భర్గ సత్పుణ్యమార్గా నమస్తే నమస్తే నమఃఁ.

ఉ. మారుతి యిట్టిరీతిఁ బలుమాటును సన్నుతిచేయ నే నొగ్గ
ధీరత నుత్సహించి యతితీవ్రత డాసి కపీంద్ర మెచ్చితిం
గోరుము దేనినైన నది గొబ్బున నిచ్చెద నిర్వహించెదఁ
బారక నిన్నుఁబోలు గుణవర్ధనుఁ డెచ్చటనైనఁ గల్గునే. 154

వ. అని యనేకప్రకారంబుల మన్నించిన నతండు హరించినాతోఁ
నిట్లనియె. అయ్యా నెయ్యంబు నామోదంగలదేని పూని
ప్రళయకాలంబున మీరు విశ్వరూపంబు దాల్చునెడ మీ
యందు నెట్టిమహిమంబు ప్రవర్తిల్లు నట్టిధుర్నిరీక్షం బగు
తేజంబును విమతశిలీముఖాప్రతిహతత్వంబును దయనొసంగు
మనుడు నేనును సమ్మతించి యట్లకాక యని దీవించి కైలాసం
బునకు వచ్చితి తదనంతరం బాహానుమంతుండు తనతండ్రిని
వాయువుదేవునిఁ దలంచె నతఁడును బుత్రునియొడం బ్రస
న్నుండై యసదృశజవంబును అభేద్యత్వంబును నొసంగి
చనియె నంత. 155

ఉ. సమ్మదమంది రాముఁ డొకకాఫము[1]నం దనరూపుమాడఁ జి
త్తమ్మునఁ గోరి మీఁదటి తనతమ్ములు రావణుతమ్ముఁడుం బ్రమో
దమ్మునఁ గొల్వమంత్ర లుచితంబుగఁ జేరి భజింప నున్నచో
నమ్మరుతాత్మజుం డటకు నల్లనవచ్చె విశేష మేర్పడన్. 156

---

1. మోదమునుండి ప్రేమ చి.

క. ఈరీతి వచ్చి రాఘవు
భూరిపదంబులను వ్రాలి భువి తనమూర్తిన్
వారకచూప ననుజ్ఞలు
భోరునఁ గొని చెలఁగి వాయుపుత్రుం డచటన్. 157

సీ. తనదువాలంబుమార్తాండ ప్రచండ
రథమ్మున కుగ్రకేతనముగాఁగఁ
దనమోము సత్యలోకనివాస జలజాత
భవచతురాస్యచుంబనము నేయఁ
దనపటుదీర్ఘదోర్దండ ప్రభావంబు
దిగ్గజంబుల నెల్ల మ్రొగ్గఁ జేయఁ
దనబర్బరస్థూలతను మహామహిమంబు
నీరజజాండంబు నిండుకొనఁగఁ

గీ. దనదుభారంబునకు మహీతలము వణఁక
భూరిసప్తవ్రములు మొలపూసలుగను
బెరిగి లోకంబులకునెల్ల భీతిగదుర
విలయభైరవ మూర్తియై వెలయుచుండె. 158

చ. మఱియును వక్షమందునను మాధవుఁడుఁ ముఖమందు
నగ్నియుఁ, శిరమున నిర్జరేంద్రుఁడును జెక్కుల నశ్వినులుఁ
మహోజ్జ్వల, చ్చరణతలోరుమధ్యముల సర్వనిలింపులు సిద్ధ
సాధ్య కిన్నరగరుడోరగాదులు ఘనంబుగఁ గన్పడి రొక్క
పెట్టునన్. 159

వ. ఇట్లుపారపారావారగంభీరధీరవిస్తారశరీరుండును అప్రతి
ద్వంద్వశౌర్యుండును వాలప్రచండభుజాదండ సత్త్వతృణీ
కృతాఖిల ఘణుండును దుర్నిరీక్ష తేజస్సంచాదిత

బ్రహ్మాండకోటరుండును, చరణపరాక్రమితభుజంగమవల్లభుండును, తీక్ష్ణరోమాగ్రచుంబితసమస్తనక్షత్రనిచయుండును నిశ్వాసప్రభవ ఝంఝూప్రభంజనోద్భూత విపక్ష రక్షోమేఘపటలుండును నగుమహామహాని నిరీక్షింపఁజాలక సుమంత్ర ప్రముఖమంత్రులను దక్కినదొరలును దలలెత్త వెఱచి భయకంపితదేహులై యుండిరి. లక్ష్మణభరతశత్రుఘ్నులును దదీయమహిమాతిశయంబు గాంచి యిట్టిట్టని వర్ణింపనేరక నిర్విణ్ణమనస్కులై ప్రవర్తిల్లిరి. రామభద్రుండును దదక్షుద్ర రౌద్రరేఖావిశేషంబునకుఁ బరమాశ్చర్యాహృదయుండై యితని సహాయంబున శతముఖుం దునుమవచ్చు సంధియంబులే దని నిశ్చయించి అభంగకృపాపాంగంబుల నమృతంబు చిలుక నవలోకనంబు చేసి మెల్లన నిట్లనియె. 160

ఉ. శాంతవిచారవాయుసుత శత్రుగణాంతక మాయురే హనూ
మంత మహానుభావ యఘమర్దన నీదగురూపు చూడఁగా
నెంతటివారు రాజులు కపీశ్వర నాకును శంకపుట్టి నేఁ
డింతియె చాలు నీ విపుడ యెప్పటిరూపము మాకుఁ జూపవే.

ఉ. నా విని వాయుజుండు నరనాథున కెప్పటిరూపుతోడుతఁ
బావిరివందనంబు లిడి వచ్చి విభీషణుదండ నుండె న
ద్దేవుఁడు రామచంద్రుఁడు నతిప్రియభాషల మాటిమాటికిం
జేవ దలిర్ప సన్మతులు సేయుచునుండె ననేకభంగులన్.

వ. అంత 163

గీ. పవననందను ఘోరరూపంబుఁ జూచి
మునుపు దనుఁ బ్రింగి యందుచేఁ దనివి లేక

---

1. డంతయఁజాలుఁడాలుఁ గరుణాత్మక యెప్పటిరూపుఁ జూపవే.

యప్పటికిఁ దన్ను ఁబ్రింగునో యనుచు భీతి
వేగుకై వడి నపరాబ్ధినిసుఁడు గ్రుంకె. 164

గీ. రాఘవుఁడు తొల్లి లవణవారాశి గట్టి
నిప్పు డిది యేడఁ గట్టునో యిందు నిలువ
బాగు గా దని చని మిన్ను ఁబ్రాకునట్టి
చటులబడబాగ్నిశిఖ లన సంజ వొడమె. 165

గీ. [1]ప్రాగ్వధూమణిదననఖప్రకరములను
విప్పుకొప్పునఁ జీఁకటి వెల్లివిరిసె
నబల వెండియు సవరించునట్టి సొబగు
చూచుదర్పణ మన శశి దోఁచె నపుడు. 166

గీ. అంతకంకెను మున్ను భటాళి గొలువఁ
గొలువు చాలించి యాన్యకుంజరుంపు
వెలయ సంధ్యాద్యనుష్ఠానవిధులు దీర్చి
యనిలజవిభీషణులఁ బిల్చి యాఁతఁణంబ. 167

వ. వారునుం దానును సహోదరత్రయంబును బంక్తిం గలసి మరకతపలాశపత్రంబుల షడ్రసోపేతరుచిరాన్నంబులును మృగపక్షీమాంసంబులును విచిత్రశాకంబులును ఘృతదధిప్లుతంబుగా నానావిధంబు లగునూరుఁగాయలతో నరుచిపరిహారంబుగా నారగించి కర్పూరతాంబూలంబులు గైకొని తదనంతరం బావిభీషణు నవలోకించి మహోత్సాయిష్టిసమయంబునఁ జతురంగబలంబులతో మత్సహాయుండవై యే తద్దుష్కరకార్యం బెట్లైనను దొలఁగించి నిర్వహింపు మని

1. ప్రాగ్వధూమణి తనరఁగఁ బ్రాభవమున, విప్పి కొప్పుకు దీఁపఁజ విడిచె ననఁగ.

యనక మణిమయభూషణంబులు నపారదివ్యాంబరంబులు
నసదృశపరిమళంబులును దోరహాత్తుగా నిచ్చి పనిచె. అతండు
సమ్మతించి రామచంద్రునకు నమస్కరించి లంకాపురంబున
కరిగె పిదప రఘువరుండు హానుమంతు నవలోకించి యనేక
ప్రకారంబుల నాదరించి తనకంఠంబున నొకయు దివ్యరత్న
హారంబు కపివరునిగళంబునం దగిలించి నీవును లక్ష్మణుండును
గిష్కింధానగరంబున కరిగి యేతదవృత్తాంతం బంతయు
సుగ్రీవున కెఱింగించి సకలవానరసహితంబుగాఁ దోడితెమ్మ
నుడు హర్షించి లక్ష్మణుండును వాయుజ సహితుండై తత్పు
రంబున కరిగె మఱియును భరతశత్రుఘ్నుల వీక్షించి
మీరును కాంభోజమలయాళద్రవిళ కర్ణాటలాట కిరాత
కోసల పాంచాల సౌరాష్ట్రాది దేశంబులకుం జని యాయా
రాజులఁ దోడితెం డని పనిచె తానును సీతాసమేతుండై
హంసతూలికాతల్పంబునఁ బత్ప్రికారంబులు వినిపించుచు
విశ్రమించె నంత. 168

గీ. కాలమనుసింహ మాకాశగంధగజముఁ
జేరి తత్కుంభపుధ్వంబుఁ జింప నంచుఁ
దెలివిఁ గన్నఁడు గొప్పము త్తియ మనంగఁ
జొక్కమగునట్టి వేగురుఁజొక్క వొడిచె. 169

గీ. తారకలు దాఁటెఁ గుక్కుటధ్వనులు మీఁటెఁ
గలువ గమిజాటె మదసుని ఘనతదీటెఁ
గంజములు గేరెఁ జల్లగాగాడ్పు సేరె
దీపతతులాటె బలబలఁ దెల్లవాటె. 170

గీ. నెమ్మి నంబర మునియెడుకమ్మరీఁడు
గరిమఁ బ్రాగ్భాగ[1]సాంధ్యరాగంబుకొలిమి
యందుఁ గ్రాఁగినయట్టిలోహంపుముద్ద
వెడలఁజేసెనో యన రవి వొడిచె నపుడు. 171

సీ. ఆవేళరఘురాముఁ డల్లన వల్లకీ
మృదులస్వరంబున మేలుకాంచి
కాలోచితక్రియల్ గ్రక్కునఁ గావించి
మఱియు గురున్నకు నమస్కరించి
విప్రవర్గములకు వెసనర్ఘ్యతాంబూల
తతులిచ్చి మఱిప్రమోదంబు గదుర
మణిభూషణంబులు మహీతాంబరంబులు
గైకొన సన్మంత్రిగణము గొలువ

గీ. సకల వానరరాక్షససైన్యచయము
లెప్పు డరుదెంచు శతముఖు నెపుడు ద్రుంతు
ననుచు సింహాసనంబున నలరి రాముఁ
డుండెఁ జేరోలగము నయనోత్సవముగ. 172

మాలిని.—

సరసిజదళనేత్రా చారునీలాభ్రగాత్రా
గిరిసుతపతిమిత్రా గీష్పతిస్తోత్రపాత్రా
... ... సౌజన్యపాత్రా
నిరుపమగుణసూత్రా నిర్మలారూఢవేత్రా. 173

---

1. సాంధ్యంఁబు కలిమికొలిమి.

ప్రథమాశ్వాసము

గద్యము. ఇది శ్రీమదేయకూర్తినివాస లక్ష్మీనృసింహాకరుణా
కటాక్ష సంప్రాప్త మహాకవిత్వ విద్యాపారీణసుమహితాంధ్ర
గీర్వాణభాషాప్రవీణ సంగీతలక్షణధురీణ సకలవిద్వన్మిత్రా
త్రేయసగోత్రపవిత్ర ధర్మనాచార్య ధర్మనార్యపుత్ర నిఖిల
మహీసురాశీర్వాదప్రవర్ధమానభాగధేయ సకలనృపవిధేయ
వినయవిధేయ మర్దననామధేయ ప్రణీతంబైన సీతావిజయం
బను మహాప్రబంధమునందుఁ ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరస్తు.
శతకంఠరామాయణము

ద్వితీయాశ్వాసము

క. శ్రీకర సద్గుణగణక
త్వాకర కమనీయతరకృపాకరపూర్ణా
భీకరతనురుచివిజితసు
ధాకర [1]పోచమ నృపాల ధర్మవిశాలా. 1

వ. అవధరింపు మత్తైఅంగువ శాంకరిదేవికి వెండియు మహాదేవుండి ట్లనియె. అట్లు సకలబాంధవామాత్యపురోహితసామంత సద్భటవిద్వత్కవిగాయకనాయకసంఘంబులు గొలువ నఖిల నృపసార్వభౌముఁడగు రాముండు వసిష్ఠుండు నీతివచనంబులు నితిహాసంబులు దెలుపఁ బేరోలగం బుండి శతముఖశతద్వయ దోర్దండఖండనాభిలాషుండై విభీషణసుగ్రీవముఖ్యసకలసేనా గమనకాంక్షు నుండె నంత. 2

సీ. ఆవిభీషణుఁడు [2]లంకావరపురికేగి
తనబంధుమిత్రులఁ దవిలి పిలిచి
యిచటివృత్తాంతంబు లెల్ల నెఱింగించి
యిట్టివేళల మన మినకులేంద్రు
నకుఁ దోడుగావలె నిఁకజాగుసేయక
యఖిలసాధనములు నమరఁజేసి

---

1. పోతమ. 2. లంకాపురంబునకేఁగి.

రథములు సవరించి ప్రథనభీకరగంధ
సింధురంబులు నేర్చి చిత్తములకు
గీ. మించువేగంబు గలిగెడు మేటిహారులఁ
బోటుగత్తులఁ దూఁగెడు నీటుభటుల
నాయితంబులు సేయించి యతిరయమున
వరుసఁ దెమ్మని తగఁబడవాళ్ళఁ బనిచె. 3

సీ. పనిచి తోడ్తోడ సంపాతిని నలనీల
సత్ప్రధానుల నెల్ల సరగఁ బిలిచి
వేర్వేర మన్నించి దుర్వారబలులార
మీరు నాకోర్కి లింపార సలిపి
యొక్కొక్కరునివెంట నొక్కొక్కఁ క్షౌహిణి
కొలిచి రా నరుదెంచు బలిమి మెఱసి
దారపుత్రభ్రాంతిఁ దనరినదుగ్ధతుల్
రాకుఁ డిచ్చటనె పరాకు గాకుఁ
గీ. డనుచు నెఱిగింప నమ్మంత్రులాహవమున
కుత్సవంబులుగైకొని మత్సరించి
[1]పరఁగనాయుధములు తమ ప్రాణములుగఁ
జేసి యుద్ధప్రయత్నముల్ చేసి రపుడు. 4

సీ. ఒనర నిత్తెఱఁగున యుద్ధసన్నద్ధులై
కరిరథభటతురంగములు గొలువ
నప్పు డేకైకమహౌక్షౌహిణులతోడ
మఱయుచుఁ బదుగురుమంత్రివరులు

---

1. పరఁగఁ దమసాధనంబులు.

భేరీమృదంగగంభీరభాంకారముల్
జగతీతలము నాకసంబు నిండ
నాహవజయనిష్ఠురాలాపములు మీఱఁ
జనుదెంచి యవ్విభీషణునియెదుట

గీ. గదలు వెసఁజూచి ముసలముల్ ఘనత నూఁచి
ప్రాసములుద్రిప్పి పట్టిసప్రతతిరొప్పి
సాయకము లేర్చి సంగరసరణి నార్చి
నేర్పు సూపిరి దోర్బలనిష్ఠ మెఱసి. ౬౫

వ. ఇ ట్లనేకప్రకారంబుల హరుండును నీలుండును సంపా
తియు నవక్రుండును వక్రజిహ్వుండును శూలాయుధుండును
గ క్తవదనుండును ఏకపదుండును కుటిలకేశుండును ఉలూ
కుండును మహోగర్భుండును విక్రతపార్శ్వుండును నాదిగాఁ
గలయమంత్రులందఱు పొడచూపిన నుత్సహించి అవ్విభీష
ణుండు వారల నాదరించి తానును నిజాభ్యంతరమందిరంబు
నకుం జని సకలబ్రహ్మరాక్షసభాషితానేక శ్రుతీతిహాసంబులు
వినుచున్న తల్లికి నమస్కరించి రణప్రయాణవృత్తాంతం
బంతయు వినిపింప నక్కైకేయియు విజయుండవై మఱలి
రమ్మని దీవించి యక్షత లిచ్చినం గైకొని యచట వీడ్కొని
మహాపతివ్రతాశిరోమణియగు సరమాదేవికిం జెప్పిన నప్పరమ
సుందరియు మందహాసంబు గావించి దూర్వాక్షత తాంబూల
నిచయంబులు దోయిటం గొనివచ్చి యిచ్చి యి ట్లనియె. ౬౬

చ. రమణ దయాత్మ నీతిగుణరత్నమ భండన భూమిలోన మీ
రమణునకుఁ జయంబుగొని రమ్మని పంప విభీషణుం డొగిఁ

సుమహిత రత్న విస్ఫురితపోడశచక్రసహస్రఘోటకో
త్తమశతఘుంటికాయుతరథంబు ముదంబున నెక్కి సారెకున్!
శా. శంఖారావము దంతిబృంహితములున్ సర్వస్ఫుటోష్ట్రీచ్ఛటా
రింఖాఘుట్టనఘోషణంబులును మార్వీనాదముల్ వేగవ [త్తం
తక్రంఖాణోగ్రవిహేషలుం బణవఢక్కాథ్వానముల్ ఘోర
బుంఖీభూతము లై చెలంగె నరయ భూభాగమధ్యంబునన్.
వ. ఈక్రమంబున విక్రమశీలుం డైనవిభీషణుండు సకలసేనాసమ
న్వితుండై లంకానగరంబు వెలువడి దినదినక్రమంబున సము
ద్రంబులును తటాకంబులును మహావనంబులును పర్వతంబు
లును ప్రవాహంబులును దేశంబులును ఘనతరగ్రామంబు
లును గడచి సాకేతపురప్రాంతమునకుం జని తనరాక రాము
చంద్రున కెఱిఁగింపఁ బనిచె నంత. 9
మ. దనుజుండు జని రామఁ గాంచికరుణాదండంబులర్పించియో
జననాథాగ్రణి రామచంద్ర భవదాజ్ఞామార్గమెల్లం దలఁ
ఘనతన్మోచి విభీషణుండు [1]చతురంగద్వాదశాక్షౌహిణుల్
దను సేవింపఁగ వచ్చి నన్నుఁ బనిచెం దద్వార్త విన్నింపఁగన్.
ఉ. నావిని రామభద్రుఁడు రణప్రియ మేర్పడ మిన్నుముట్టిసం
భావనలిచ్చి మంత్రులును బాంధవులుం దనుఁగొల్చి రాఁగ భూ
దైవత [2]కోటిసారెకు ముదంబున దీవనలియ్య జయ్యనఁ
రావణవైరి యొక్కగజరాజము నెక్కి పురంబు వెల్వడెన్. 11
ఉ. ఆరథకోటి భీషణము లామదదంతి[3]మహోన్నతక్రమం
బారయ నిర్జితానిలమహాశ్వసమూహజవప్రభావిధం

---

1. చతురంగంబుల్ దశాక్షౌహిణుల్. 2. భూదేవత లెల్ల సారెకును దీవన లిచ్చుచునుండఁ. 3. మహాతివిక్రమం.

రాక్షణధుర్యసద్భట మహోద్భటవృత్తియు నెల్ల నొయ్యనన్
వాగిక చూచి మెచ్చి జయవర్ధనుఁడై ముదమందుచుండగన్.
ఉ. తోషణుఁడుగ్ర మనోవిగతదూషణుఁ డుజ్జ్వలసూన్నతోల్లస
ద్భాషణుఁ డార్తిరావనవిధానవిభూషణుఁ డుగ్రశత్రుహృ
ద్భీషణుఁ డార్యచక్ర్యుఁడు విభీషణుఁడల్లనవచ్చి మ్రొక్కెఁదు
ర్దోషవనీకుఠారునకు దుష్టవిదారునకుర్వి నయంబునన్. 13

వ. ఇట్లు పరమభక్తుం డగువిభీషణుండును ప్రణమిల్లిన నల్లనఁ దన
భద్రదంతావళకుంభమడ్డంబునకు వాదిగిచి మణిభూషణాం
బరపరంపర లొసంగి గాఢాలింగనంబు గావించి బలంబులు
విడియ నొక్కబాహ్యోపణశైప్రదేశంబు చూపించి అచ్చట
నుండ నియమించి విభీషణునొక్కభర్మహార్మ్యప్రాసాదంబున
నునిచి రాఘవుం డాత్రిజాసవప్రముఖత్రిదశులం బ్రా
ర్థింప బృందారకులంతయు ప్రసన్నులై మహోత్సవం బేమైన
నడుగు మనిన ముదంబంది వినయంబున సుగలం గనుంగొని
నేఁడాదిగ శతముఖుండు మడిచుమనుక సకలమనుజవనుజవన
చరబలంబులనుఁ దృష్ణాహరవాంఛలు వొడమకుండ దయ
చేయుం డనిన నట్లకాక యని కీపించి యంతర్ధానంబు
నొందిరి. రఘూద్వహుండును సుగ్రీవ ప్రముఖనిఖిలధాత్రీ
మృగంబుల రాక కెదురు చూచుచుండె నాసమయంబున. 14

శా. దుష్కర్మస్మృతిభృత్కఠోరకపివంతుష్పాత్తుఁ డెల్లప్పుడున్
నిష్కాటిల్యవిచారుఁ డుత్తమగుణానీకుండు శత్రుచ్ఛటా
శుష్కారణ్యదవానలుండనుఁ కృతస్తోముండు సౌమిత్రియా
కిష్కింధానగరంబుచేరువను సుశ్లోమంబు మై నిల్చుచున్. 15

---

1. భారవిభూషణం.

సీ. అనిలజ నీవేగి యర్కసందనుఁ గాంచి
యటఁ బుట్టినట్టివృత్తాంత మెల్లఁ
జెప్పి నేవచ్చుట చెప్పి రామునియాజ్ఞ
చెప్పి యీడకు నతిశీఘ్రవృత్తి
సకలశాఖామృగసహితంబుగా యుగ
సాధనములతోడ సవిందోడి
తెమ్ము రాకుండిన దిగ్గున నరుగుదె
మ్మటమీఁద నాచేత నౌనుగాని
గీ. యనినఁ బనిపూని హనుమంతుఁ డతిరయమున
నచట వీడ్కొని కిష్కింధ కరిగి యఖిల
వానరులు దన్నెదురొక్కని వందనములు
నేయఁ బట్టణమధ్యంబుఁ జేరి యచట. 16

శా. ఉగ్రారాతిపయోధిబాడబుని విద్యుత్సన్నిభాత్యుగ్ర రణో
దగ్రబాహుబలప్రతాపఘనుమార్తాండాత్మజున్ భూరిసే
మగ్రావప్రతిమానధైర్యు శ్రీరఘురాము శ్రీపదధ్యానుఁ నా
సుగ్రీవుం బొడఁగాంచె నంత నతఁడుం జూచెన్హరున్నంసునన్.

క. కనుఁగొని యెదురుగఁ జని యా
హనుమంతుసిఁ గౌఁగిలించి యలపుచు నర్థా
సనమున నిడి [1]తత్కుశలం
బనుపమకృప నడుగ నిట్టి లంతయుఁ జెప్పెన్. 18

చ. విజయము రామచంద్రునకు వీరపరాక్రమలక్ష్మణాఖ్యకున్
విజయము ముగ్ధరమ్మలకు వీరపతివ్రత భూమిజాతకున్

---

1. రామ శుభంబును దత్కుశలంబు నడుగఁ బొలుపుగఁ మఱియన్న.

విజయము కైకసూనునకు వేడుక శత్రువినాశమూర్తికిఁ
విజయము భానునందన ప్రవీణధురీణ నిరంతరంబుగఁ. 19

వ. అని. 20

సీ. పలుక ఫాలమున నంజలివేడ్కఁ గీలించి
వెండియు నిట్లనె విమలగతిని
నాతండ్రి దశరథనందనుం డారామ
భద్రుఁ డున్నాఁడె సంభ్రము మెలర్ప
భండనోదగ్రప్రభావుఁ డాలక్ష్మణుం
డతని సేవించునే యనుదినంబు
భరతశత్రుఘ్నులు ప్రమదులే మాతల్లి
జానకి కుశలియై సకవి గనునె

గీ. విధవలై యున్న దశరథవిభునిసతులు
కొమరులను జూచియైనను గొంతవగపు
మానియుందురె రాజసన్మానుఁడగుచు
నావసిష్ఠుండు మెలఁగునే యచట ననఘ. 21

గీ. చూచినాఁడవె యీలోనసొంపుగదుర
రఘుకులేంద్రునిఁ దద్ధరారమణుసభల
సరవిఁబుట్టునె యవ్విభీషణునివార్త
వేడ్కఁ దలఁతురె యొక్కొకవేళ మమ్ము. 22

సీ. నావిని చిఱునవ్వు నవ్వి సుగ్రీవుని
మన్నించి యాహానుమంతుఁ డనియె
రామాదిదశరథరాజనందన చతు
ష్టయమును నున్నారు సంభ్రమముల

సీతామహాదేవి చెన్నొంది పతిసేవ
సేయుచు నున్నది సేమమునను
గరిమఁ గౌసల్యాదికాంతలు కొడుకులు
మన్నింప నున్నారు మానవతులు

తే. నవ్యసిష్ణుఁడు నున్న వాఁ డతిముదమునఁ
గడువిభీషణుఁడును రాముకడ నెయున్న
వాఁడు నేనును నటనుండి వచ్చినాఁడ
నిన్ను నెప్పుడు రఘురాముఁ డెన్నుచుండు. 23

వ. అనిన విని యినసుతుం డనిలజు నవలోకించి యిట్లనియె
మహోత్తా విభీషణుండు రాముసికడ నుండుటకు నాశ్చర్యం
బును భయంబునుం బుట్టె నెట్టిచందనంబున నరుదెంచె నేమి
కార్యం బెఱింగింపు మన హనుమంతుం డిట్లనిరియె. 24

సీ. రావణునకంటెఁ బరాక్రమవంతుండు
శత్రుముఖుఁ డనెడురాక్షసవరుండు
గోవిప్రదేవతాక్షోభంబు గావింప
నందుకు రాఘవుం డలిగి మునుల
కభయహస్తము లిచ్చి యాహవంబునకు స
హాయంబు రమ్మని యడుగ నవ్వి
భీషణుం డొడంబడి భీషణశౌర్యుఁడై
చనియె లంకకు రిపుల్ జలదరింప

గీ. నిన్ను రమ్మని నృపు డంప నేను లక్ష్మ
ణుండు వచ్చితి మిటకు నుద్దండగతుల
వాఁడె సౌమిత్రి మనపురద్వారశుంభ
దుపవనంబున నున్నాఁడు తపనతనయ. 25

ఉ. నావిని తల్లడిల్లి దిననాయకసంభనుఁ డుల్కిపాటునం
బావని నుంచి లేచి నిజభర్మగృహంబున కేగి తారతో
నావిధమెల్లఁ జెప్పి కనకాంబరభూషణరత్నవస్తువుల్
వావిరికానుకల్ గొనుచు వచ్చెఁ బురోపవనంబు సేరఁగన్.26

చ. ఇటువలె వాయుజప్రముఖు లేకముగాఁ దనుఁగొల్చిరాఁగ మి
క్కుటమగు భక్తితో నినునికూరిమిపట్టి రఘూద్వహానుజుం
దటుకునఁ గాంచి వందనశతం బొనరించి యనేకభంగుల
స్ఫుటమృదుభాషణంబులను [1]భూషణచేసిముదం బెలర్పఁగన్.

ఉ. కానుక లిచ్చి యోదనుజఖండన యోనరనాథచంద్ర యో
దీనశరణ్య యోవిమలతేజ భవన్నిజభృత్యుఁడం గడుఁ
జేనలతోడ నెద్దియటఁ జెప్పుము వేగ నొనర్తు నన్నఁ గ
ద్భానుతనూజుఁ బిల్చి బహుభంగుల నాదరణంబు సేయుచున్.

*చ. వినుము కపీంద్ర యొక్కయవివేకపురాటునుఁ డిప్పుడుట్టి స
స్తులను గోకదంబముల మూర్ఖతఁ ద్రుంచుచు దేవకోటులఁ
ఘనముగ బాధపెట్టుచును గర్వముచే నెదురెందులేక యే
చిన నదియెల్లఁ దాపసులు చెప్పిన వాకలఁ గాచె వేడుకన్.29

వ. ఇవ్విధంబునంగాచి యమ్మహాదానవుం బరిమార్చుటకుఁ బ్రతిజ్ఞ
సేయువాఁడై పరపురుషాసాధ్యంబులగు వరంబులు పరమేష్ఠి
యొసంగె నందులకు నాలుగుసముద్రములు డాఁటువలయు

---

1. స్తోత్రముచేసి.

* వినుము కపీంద్ర యొక్కని వివేకవిహీనుని రాక్షసాధమున్
మునులను గోకదంబముల మూర్ఖలఁబుచ్చుచు దేవతాదులన్
ఘనమునఁ బాధపెట్టుచును గర్వమునొంద భయాత్తు లైనయా
మునులను గాచెఁ బంక్తిరథపుత్రుఁడు చేకొని వేడ్కమీఱఁగన్.

నని చింతింపనందుల కేనొయ్యన డాసి మీాపంపున నేనొక్క
రుండనే చతుర్దశభువనంబులు భస్మీకరింతు ఒక్కరక్కసి
యేనికై యింతవంత నొంద నేల యని పలికిన నలరి యిందుకు
సందియంబు లే దయినను బెక్కురక్కసులలో నొక్కరము
మెలంగుట తగ దని విభీషణుం దలంప నతఁడు వచ్చి తననేన
లతోఁ జనుదెంచెద నని చనియె ఇంతకు వచ్చునో రాఁగ
లఁడో యెఱుంగము నేనును హనుమంతుఁడును నీతోడఁ
దద్వృత్తాంతంబు చెప్పి నీసహాయంబు గొనవచ్చితి మిటమీాఁద
నీదిభారం బని యూరకుండె. సుగ్రీవుండును ముదంబున
నందుకు సమ్మతించి యిట్లనియె. 30

శా. దేవా వాఁడన నెంత వానరచమూదీప్తప్రతాపాగ్నికీ
లావర్తం బెసఁగించి దానవసముల్లాసాటవిం గాల్చి భూ
దేవాళిం గరుణించెదఁ గదినిఁ జింతింపంగ మీాకేల యీ
నావంటిం బ్రియభృత్యుఁడుండఁగ ధరానాథాగ్రచూడామణీ.

సీ. మలయాచలంబున మాల్యవంతంబున
హేమవంతమునను మహేంద్రమునను
గనకాచలంబున గంధమాదనమున
నీలాద్రినలమలయాళగిరిని
శ్వేతాచలంబున సింహపర్వతమున
మునుమిడి యల ఋశ్యమూకమునను
వనచక్రవర్తుల్ ఘనతతో నున్నారు
వారి రాఁ బనిచెద వచ్చువనుకఁ

గీ. బంచపాత్రము లిటలి సంభ్రమత నుండుఁ
డనుచుఁ బ్రాణిప లక్ష్మణుఁ డనుమతించి

పంపకడ నుండెఁ బవనజ ప్రముఖు లలగ
భానుజుండును ఁాఁబంచె బలమునెల్ల. 32

వ. ఇట్లు సుగ్రీవుండు సకలకుధరగహనతటాకంబులకడకుఁ దన
భృత్యులం బనిచె పనిచిన వారును దత్తత్ప్రదేశంబులకుం
జని రామునిపదంబులమీఁద నానవెట్టి యఖిల భల్లూకవానర
నివహంబులం బిలిచి మరలఁ జనుదెంచి రంత, 33

చ.*మలయనగంబునుండి పలుమాఱును రామునిఁ జేరుకొంచు వె
ల్వలుదశసంఖ్యదన్నుఁగొలువంగరణోచితఘోరవాక్యముల్
సలుపుచు నార్భటంబుల దిశావలయంబులు తల్లడిల్లఁగాఁగన్.
జెలఁగుచువచ్చె నప్పుడు సుషేణుఁడు భానుసుతుండు మెచ్చఁ 34

ఉ. వాలముల న్మహాకుధరవర్గములం బెకలించి మింటికా
భీలతవై చిమ్మినవి బెట్టుగఁ బట్టుచు హుంకరించుచున్
హేలఁ బదాఱువెల్వలపు డెమ్మినిఁ గొల్వఁగ గోముఖుండు న
న్నీలుఁడుఁ గూడివచ్చి రల నీలనగంబుననుండి చెచ్చెరన్. 35

ఉ. భర్మనగంబునుండి చలపాదికపుల్ నవలతొగొల్వఁగా
నర్మిలి వెల్వలై చనుచు నప్రతిమానభుజాబలంబులన్

చ. *విలయనగంబునుండి పదివేలబలంబులు దన్నుఁ గొల్వఁగా
బలువఱుభండనక్రమతపాటలుపాడుచు సంభ్రమంబున
న్నెలఁగుచు రామునిఁ దల్చుచును మేదిని నాకసమంట నార్చుచుం
జెలఁగుచు వచ్చె నప్పుడు సుషేణుఁడు భానుసుతుండు మెచ్చఁగన్.
ఉ. నీలనగంబునుండియును నీలుఁడు గోముఖుఁడున్

... ...

బాలదివాకరాత్మజుని ప్రాపును జేరి మనోవికాసులై.

దుర్మదవృత్తి నార్చుచును దోయధులెల్లఁ గలంగిపొంగ జ్యో
తిర్ముఖుఁ డేగుదెంచె నతితీవ్రప్రభంబున రాముఁ దల్చుచున్.

చ. వివిధపరాక్రమస్థితుల వెల్వాలు తొమ్మిదిగొల్వ నభ్రముఁ
భువియును నిండ నార్చుచును బొంగుచు గంతులువేయుచు
న్నహా, జవమున నిర్జరావళులు సన్నుతిసేయ విరోధిభీములై
గవయుఁడు గంధమాదనుఁడు గ్రక్కునఁ జేరిరి యుక్కు-
మీఱఁగన్. 37

చ. శతబలియుఁ గవాక్షుఁడును శౌర్యధురంధరుఁ డైన
మైందుఁడుఁ, జతనముతోడఁగరాఁ దిశసంఖ్యను వెల్వాలు
దమ్ముఁ గొల్వ నీ, లీతిజము లొక్కటుం బెటికి చేకొని
త్రిప్పుచు గంతువేయుచుఁ, బుతములఁ జేరి రయ్యోడకు
మా ద్రిగరీంద్రమునుండి యు త్తఱిన్. 38

వ. మతియును నదియునుంగాక మూఁడుకోట్లతో ద్వివిదుండును
రెండర్బుదంబులతోఁ బనసుండును ఎనుబదిసహస్రంబులతో
భల్లూకనాయకుండును పేడక్షౌహిణులతో ఋషభుండును
పదునొకండుపద్మంబులతో వేగదర్శి తారక కుముదులును
గూడి నానాపర్వతంబులనుండి చనుదెంచి కవి యెల్లను బండ్రెం
డువెల్వ లయ్యె కిష్కింధను ఋశ్యమూకంబునం గల వానర
బలం బెనిమిదివెల్వ లయ్యె సానాముఖంబులం గల కపిసేన
యొక్కవెల్వ యయ్యె అన్నియును డెబ్బదిరెండువెల్వ లై
ప్రవర్తిల్లె నంత. 39

*సీ. శతకోటిలక్షలు శైలచరావళుల్
గదిసిన మొనయనఁగాను బరఁగు
మొనలయువదిలక్ష లనువుగాఁ గూడిన
నదిలోకమున బారు వనఁగ నొప్పు
నట్టిబారువలు సహస్రంబుమూఁగిన
నజ మహాదళ మన నవనిఁ జెల్లు
దళము లర్బుదమైన దానిపే రంబర
సంఖ్య యందురు మంత్రిజనము లెల్ల

గీ. నట్టి యంబరములు కోటియైన నొక్క
వెల్వ యనఁదగు నటువంటివెల్వ లేడు
పదులు రెండును సేవించు భానుసుతుని
నట్టివెల్లను జేకూఁ ప్రె నద్భుతముగ. 40

సీ. ఎచ్చోటఁ జూచిన నచ్చోటు నేల యీ
నినభంగిఁ గనుపట్టి నిలుచువారుఁ
దతఘూరసింహనాదములనక్ర ముల్
దొరఁగ మిన్నులుముట్టఁ బెరుఁగువాడుఁ
గాలునిబోలిన వాలంబు లంకించి
యాలంబునకు నసియాడువారుఁ
బర్వతంబుల నిమ్మపండ్లచందంబున
నటిచేతులను బంతులాడువారు

---

*మ. శతసాహస్ర మహార్బుదక్షితిపకాసాహస్రకోటీ యుతిం
గతివేధాద్రిహిమాంబుబాణబుషిసంఖ్యానీకమున్వడ్డి యీ
గతినిక్ రెంటి గుణింప వచ్చినమహాబ్ధి బదెం తాయెనో
క్షితినాసద్భుతమై వనేచరు లనేకుల్ వచ్చేఁ గిష్కింధకున్.

గీ. నుతికి సాలమహీజముల్ పెఱికితెచ్చి
తివిరి పలుమాఱు బిఱబిఱఁ ద్రిప్పువాఁడు
నగుచు భూభాగ భూరినభోంతరాళ
మందుఁ గపిమయమ్మై యుండె నట్టియెడను. 41

సీ. సౌమిత్రి యపుడు తచ్ఛాఖామృగాభీల
సైన్యంబు గని మహాశ్చర్య మొంది
పావనిఁ జూచి యోపరమపుణ్యాత్మక
ధరణిలో నీకసాధ్యంబుగలదె
యిన్నియు నొకయెత్తు [1]నింతటికంటె నె
క్కుడు నీవు గావునఁ దొడరవలసె
నెల్లి పుష్యమి యాత్ర కిది లెస్స సుగ్రీవుఁ
బయనంబు సేయింపు రయము మీఱి

గీ. ననుడు సుగ్రీవుఁ డేతెంచె ననిలజుండు
నతఁడు మఱునాఁటియాత్రకు ననుమతించె
రాఘవానుజుఁడును మదిఁ బ్రమదమందెఁ
గపులు నాడాడ విడిసిరి విపులముగను. 42

సీ. అంత సూర్యుఁడు గ్రుంకె నపరాచలంబున
నారేయి లక్ష్మణుం డరసి జూంబ
వంతుని రప్పించి వింతగా నాతని
వలన నదీప్రభావములు గిరుల
మహిమంబులును వినిశ్శలతరుఘనలతల్
దేవదైత్యమహానుభావములును

---

1. ఇంతకంటెను నెక్కుడై నీవు మాకును నడరవలయుఁ.

గపులపుట్టువులును గఠినసంగరవర్త
నములును గడుసముద్రములతెఱఁగు
గీ. ముష్టియుద్ధప్రకారంబు మొనసి పెనఁగు
లాడువిధమును బిదప శతాస్యగతులు
వానిమంత్రుల తెఱఁగును బూనికలును
దెలిసికొనుచుండె నంతటఁ దెల్ల వాఁటె. 43

క. భానూదయకాలంబున
భానుజుఁ డుప్పొంగి రామభద్రానుజునిం
గానంగ వచ్చి యిచ్చెను
దానగజశ్రేష్ఠమొకటి తగఁ గపు లలరన్. 44

వ. ఇచ్చి తానును దారాప్రముఖనిఖిలసతీనిచయంబున కెఱిం
గించి వారిచే ననుజ్ఞలు గొని అంగదముఖానేకపుత్రపౌత్ర
మిత్రామాత్యవర్గంబులు గొలువ వనచరపురంబు వెడలి
వచ్చె లక్ష్మణుండును భానుజవత్తమత్తకరటిఘంటాస్ఫాలన
కరుండై జాంబవత్సుషేణ కుముద నీల గోముఖ జ్యోతిర్ముఖ
శరభ ఋషభ మైంద ద్వివిద పనస శతబలి గజ గవయ
గవాక్ష గంధమాదన హనుమత్ప్రిభృతులు గొలువ నరుగు
దెంచె సకలదళంబులును భూచరఖేచరులై రా దొణంగి
రంత. 45

గీ. ధరణి దిర్దిరఁ దిరిగె భూధరము లదరెఁ
గలఁగె సప్తాంబురాసులు తలఁకె బ్రహ్మ
యగణితా భీల సకలశాఖామృగప్ర
చండదోర్దండభండనోద్దండగతుల. 46

గీ. అమ్మహోత్సవ మరసి రామానుజుండు
కలిగె విభవంబు మాకు నీకతనఁగాదె
యనినఁ బ్రణమిల్లి నీబంట నంతపలుక
నేల యని రవితనయుండు నేగుచుండె. 47

ఉ. వీపున నట్లు భానుసుతుఁ డేగి దళంబులతోడఁ దా నయో
ధ్యాపుర వేష్టితక్షితిధరాఘువనంబులఁ జేర రామథా
త్రీపతి తత్తదాగమనరీతులు చారులచే నెఱింగి యు
ద్దీపితచిత్తుఁడై పనిచెఁ దీవ్రతమంత్రులఁ దానెదురొక్కనన్. 43

ఉ. ఈగతి రామచంద్రుఁడు దినేశ్వరపుత్రు నెదురొక్కనంగఁ దా
వేగన మంత్రులఁ హితులవృద్ధులరాజులఁ బంప నుబ్బి తా
రాగురుభోగవైభవధురంధరుఁ డారవిపుత్రుఁ డందఱిఁ
బాగుగ నాదరించి పతిపజ్జకు లక్ష్మణుఁ గొల్చి వచ్చుచున్. 49

ఉ. రామునిఁ బంక్తికంధరవిరాముని నీలపయోదకోమల
శ్యామముని మౌని హృత్కుముదసంచయసోమునిసత్యభాషణ
స్తోమముని సార్వభౌముని విశుద్ధసుకీర్తిగుణాభిరామునిఁ
ధీమణియైన భానుజుఁడు దిగ్గనఁ గాంచి ముదంబు నెక్కొనన్.

ఉ. కాంచి తదీయదివ్యపదకంజయుగంబుల మీఁదవ్రాలి తా
నంచితభక్తి లేచి దనుజానుజుఁడైన విభీషణుఁ దయా
సంచితవృత్తిఁ గౌఁగిటను జక్కఁగఁబట్టి సుమంత్రముఖ్యులఁ
మించుగ నాదరించి మఱి మెల్లన రామునిఁ జేరి యిట్లనెన్.

సీ. ఇనకులోద్ధరణాయ దనుజసంహరణాయ
రామాయ తే నమో రాఘవాయ
ప్రవిమలసుగుణాయ ప్రణుతమానిగణాయ
రామాయ తే నమో రాఘవాయ

భువనప్రశస్తాయ భవభయహరణాయ
రామాయ తే నమో రాఘవాయ
భండనోద్దండాయ దండితవృజినాయ
రామాయ తే నమో రాఘవాయ
గీ. రసికజనసార్వభౌమాయ రాఘవాయ
రావణాటవీదహనాయ రాఘవాయ
[1]రామణీయకృపాత్మనే రాఘవాయ
రామచంద్రాయ తే నమో రాఘవాయ. 52

వ. అని మఱియు బహుభంగుల వినుతింప సుగ్రీవుండు గ్రుచ్చి యాలింగనంబు గావించి యతండును దానును విభీషణుండును లక్ష్మణుండును సుమంత్రుండును వసిష్ఠుండును వానర బలావలోకనాభిలాషులై భేరీమృదంగవైణిక కాహళ పణవ ఢక్కానేక శంఖ వేణువీణాదినాదంబులు చెలంగ రథంబు లెక్కి వచ్చి దక్షిణగోపురం బెక్కి రప్పుడు. 53

సీ. ఒకకపి నింగికి నుంకించి గిరివైవ
నెగసి యొక్కడు దానిఁ బగులఁ దన్ను
నొకవానరుఁడు రవి నొడియ లంఘించిన
నొక్కడు వానిపై నుమిసి నవ్వ
నొకవనచరుఁ డంత నుర్వీజమును బీక
నది పుచ్చుకొనఁ బీఁకులాడు నొకఁడు
ఒకకోఁతి యిగిలించి యొగిఁ బండ్లు చూపినఁ
గఱచు నొక్కఁడు వానిఁ బఱచు దనుక

---

1. రాజరాజ (రామరమ్యకృపాత్మనే).

తే. నొకఁడు రాఘవ ననుఁ జూడు మొక్కఁ డుండు
శతముఖునిఁ[1] ద్రుంతు నసివచ్చుఁ జొకళించు
దండిగా నేనె యిక్కడనుండివాని
వాలమునఁ దెత్తు నని కూయవచ్చు నొకఁడు. 54

సీ. అక్కపిచుబుకదీర్ఘాభీలరోమము
నలివిమాఱఁ గనుపట్టు నాచుగాఁగ
వనచరవాకదుర్వార శౌర్యంబులు
భాతిగాఁ గనరాని లోఁతుగాఁగ
నొగివానరోద్దండహుంకృతిధ్వానముల్
క్రూరాంబుచరమహాఘోషగాఁగఁ
బద్మాప్తనందనప్రాకటాజ్ఞావిలం
ఘన మది చెలియలికట్టగాఁగఁ

తే. నగచరులకోపములు బడబాగ్ని గాఁగ
నవ్వు లెలుపది విపులఫేనంబుగాఁగ
భాసురం బగు సకలసేనాసముద్ర
మప్పు డీక్షించె రఘురాముఁ డద్భుతముగ. 55

గీ. తనమనంబున హర్షించి యిసజుఁ జూచి
కరుణ మీఱంగ వెండియుఁ గౌఁగిలించి
మెచ్చి యతనికిఁ దెప్పించియిచ్చె నొక య
[2]మూల్యమాణిక్యహారంబు మోదమునను. 56

---

1. జంపి దేతెతు సత్వరమున. 2. మూల్యహారంబు సౌమిత్రి మూలమునకు.

గీ. ఇట్లు మన్నించి వెండియు నినఁజుఁ గనుచు
నేడి *జ్యోతిర్ముఖుఁడు నీలుఁ డేడి యేఁడి
కుముదుఁ డాగవయుఁడు నేఁడి కమలమిత్ర
పుత్ర వేర్వేర నెఱుఁగింపు చిత్రముగను. 57

వ. అనిన నొయ్యనఁ దన నమ్మహీపాలతనయునకుఁ గపులం
జూపి సుగ్రీవుం డిట్లనియె. 58

క. బహుకపిబలములు చుట్టును
రహిమీఱఁగఁ దన్నుఁ గొలువ రాఘవ మిమ్మే
విహితముగఁ జూచుచుండెడు
మహనీయబలుండు గంధమాదనుఁ డధిపా. 59

క. తరుచరులు గంతులిడఁగా
మురియుచు వాలంబు పీఠముగఁ జేసి మహా
గిరిబోలి చలనమొందెడు
గురుతరదోర్బలుఁడు వాఁడె గోముఖుఁడు నృపా. 60

క. ఆర్చుచుఁ గపులాహవములఁ
బేర్చుచు నభ్రములు ముట్టఁ బెరుఁగుచుఁ గొలువం
గార్చిచ్చువోలె నడుమనఁ
గూర్చుండినవాఁడు దేవ కుముదుఁడు సుమ్మా. 61

క. భీమారిశుష్కతరువన
ధూమధ్వజుల ద్రిచరపతులు దనుఁ గొలువం

---

*ఏఁడి జ్యోతిర్ముఖుం డనువాఁడు నీలుఁ, డేఁడి కుముదుఁడు గవయాదులేరి వేగఁ, దమ్ము బాంధవతనయ నేనమ్మఁ జెపుము. గీ. గంధమాదనశరభులు గజముఖుండు, ఋషభమైందులు ద్వివిదుండు రుషముఖుండు, నీలుఁడు నలుండు పనసుండు నీలగళుని, పింగళాక్షులఁ జూపు సుప్రీతి మాకు.

క్రమను నున్నాఁ డురుసం
గ్రామధురంధరుఁడు వాఁడు గవయుఁడు నాథా. 62.

క. భూతలము వణఁక తన యఱి
చేత గిరిత్రయము నేర్పుచే నునిచి రణ
ఖ్యాతి వహించెను గణఁక
జ్యోతిర్ముఖుఁ డల్లవాఁడె చూడుము రమణా. 63

క. [1]వాలము రవిఁ గడియఁగ నా
భీలంబుగఁ జాఁచి కపు లభేద్యాలు గొలువ
ఆలంబున కట్టాడెడు
నీలునిఁ గనుగొంటె సకల నృపలోకమణీ. 64.

క. తనసాహసంబు గనఁబడ
ఘనసాలయుగంబు చేతఁ గడియించి శతా
క్ష్యనిఁ జంపఁ బూని నిలిచెం
బనసుం డ'దె చూడు ధరణిపాలవరేణ్యా. 65

గీ. విపులదోర్బలశౌర్యాలు కపులు గదిసి
నేల యీనినవిధమున నిండికొలువ
[2]నాలమునకుఁ జివాలున వ్రాలఁ దొడఁగె
నాగవాతకునిఁ జూచితే యసురదమన. 66

గీ. ఎపుడు సంగరమబ్బు నా కెపుడు బాహా
దండకండూతి మాను నుద్దండ [3]భండ
నమున నెప్పుడు రిపుదళనం బొనర్తు
ననుచుఁ బలికెడువాఁడు గజాఖ్యుఁ డధిప. 67

---

1. గాలంబునఁ జక్కాడెడు. 2. నాహవమునకు మఱియు నక్కాడఁ దొడఁగె. 3. గతుల నెపుడ రిపుసంఘవిదళనం బే నొనర్తు.

గీ. మును పెటుంగవె పింగళాక్షుని నిమేష
మాత్రమునఁ గూల్చె నప్రతిమానబలుఁడు
కడఁక మిముఁ జూచి దండంబు లిడఁగఁ జొచ్చె
శరభుఁ డదె చూడు రఘురామ సార్వభౌమ. 68

గీ. వితతముగఁ గపు లేనూరు వేలు బలిసి
జతనమునఁ గొల్వ హేమాద్రిచందమునను
మదినిఁ బొదలుచు నున్నాఁడు మానవేంద్ర
శతబలినిఁ జూడు మద్దివృక్షంబు క్రింద. 69

గీ. ఒక్కరుండనె శతముఖు నుక్కణించి
రామభద్రుని మెప్పింతు రణములోన
ననుచు నాభీలవాల మల్లార్పఁ దొడఁగె
వాఁడె వృషభుండు చూచితె వరగుణాఢ్య. 70

గీ. సకల సేనాసమేతుఁడై సమరవిజయ
శాలి యగువాఁడు శతకంఠుఁ జంప నేనె
చాలు దనుచును నుత్సాహశక్తి పనరఁ
గాంచు నాపింగళాక్షమర్కటునిఁ గనవె. 71

వ. అని మఱియును సుగ్రీవుం డందఱి వేర్వేర నెఱిగింపుచు
నుండ రామచంద్రుని చరణారవిందసందర్శన కుతూహలా
యత్తచిత్తులై తమ తమబలంబులతో నిలిచి రాసమయంబున.

ఉ. అభ్రశ్యామసమానదేహుఁడు సముద్యత్కుంభమందారన
చ్ఛభ్రాసోగ్రుఁడు విక్రమప్రకటరోషోగర్భవిచ్ఛేదనో
గ్రభ్రూమండలుఁ డాహవాహితభుజాగర్వప్రహారాతిశౌ
ర్యభ్రాజిష్ణుఁడు జాంబవంతుఁడటమోదాత్ముండు వచ్చెన్వెసన్.

శా. భూషాశ్యాలంకరణస్ఫుటాంగుఁడుదయాంభోరాశిపట్టాచ్ఛస్త్రవై
శేషాశీర్వరజ్ఞుఁడు శత్రుదానవమహాజీమూతవాతూలుఁ డా
యుపశ్యశ్రీహసితాబ్జసంభవుఁడు శౌర్యోగ్రుండు రామాయణ
ప్రేషాశ్యత్తుండు మరుత్సుతుండు తగ నర్థి న్వచ్చె నచ్చోటికిన్.

శా. చండార్కప్రతిమానతేజుఁడు మహోత్సాహుండు యుద్ధ
క్రియా, పాండిత్యం డసమానవిక్రముఁడు శుంభద్వాల
గండూషితా, ఖండాకాశవిధుంతుదుండు ప్రతిషట్ప్రాక
టోదగ్బాహుజా, దండచ్ఛేదనసత్త్వుఁ డాగవయుఁడంత న్వచ్చె
మోదాత్తుఁడై. 75

శా. ధూర్తారాతివిశాలశుష్కవనవాతూలప్రయుక్తోగ్రసం
వర్తాభీలదవానలుండు గిరిరాడ్వక్షుండు [1]రక్షోనిశా
మార్తాండుండు ఘనుండు నీలుఁ డటఁబ్రేమన్వచ్చె నందందనో
యార్తత్రాణపరాయణారఘుపతీయంచున్మహోత్సాహుఁడై.

శా. ఉద్యత్సత్వతృణీకృతాభిసమరస్థోగ్రాసురుం డుజ్జ్వల
ద్విద్యుత్సన్నిభలోచనుండు త్రిజగద్విఖ్యాతశీలుండు దో
స్సదర్పస్సంజనితప్రతాపుఁడు శతాస్యచ్ఛేదనాభీలయు
ద్ధిద్యోగంబునవచ్చె మైందుఁడు ముదం బొప్పన్ వొసల్
మెచ్చఁగన్. 77

శా. గంధర్వామరకిన్నరాదులలితఁ డుద్దాహవోదర్శిదా
సంధానప్రబలప్రవీణుఁ డని యిచ్చన్ మెచ్చ నుప్పొంగి గ
ర్వాంధుండౌ శతకంఠుఁ జంపుటకు రౌద్రావేశుఁడై పచ్చె ను
ద్దండాంగుండగుగంధమాదనుఁడు వేగన్ రాఘవుంజూచుఁగన్.

1. భూరిచ్ఛటా మార్తాండుండు రణార్థి.

శా. వాత్సారమ్మని నన్నుఁ బిల్చి త్రిజగద్వైకల్యనాశాకృసు
మాత్సర్యంబునఁ గూల్చిరమ్మను నొకో మానాథుఁ డట్లైన నే
నుత్సాహంబునఁబోయి మెల్లన శతాస్యుం జంపినొప్పింతుఁగా
హృత్సాకల్యతసంచసువచ్చెనటకుఁ హేలికసుషేణుండొగిన్.

వ. మఱియు నదియునుంగాక పేరెన్నికైన మహావానరు లచటికి
నరుదెంచినం గాంచి హర్షించి రాఘవుండును వారివారికిం
దగుతెఱఁగుల భూషణంబులును గట్నంబులును దోర
హత్తుగానిచ్చి హను మజ్జాంబవదాదులఁగరుణాసముద్రంబుల
నోలలాడించి బహునిధంబులమన్నించి బలంబుల నొక్రమ్మ
స్థలంబున విడియనియమించి సుగ్రీవాంగదుల సాకేతనగరం
బున నుంచె రాక్షసవానరబలంబులును రామునకు దేవత
లొసంగిన వరంబునంజేసి తృష్ణాశనంబులవలన నిరపేక్షులై
యుండిరి. అంత భరతశత్రుఘ్నులం గొలిచి కాంభోజదేశా
ధీశుం డగునీలుండును యవనపతియగుపృషధుండును సౌరా
ష్ట్ర నాయకుఁ డగుసంవరణుండును బర్బరనాథుం డగుప్రదీ
ప్తుండును కాశ్మీరరమణుం డగు భరతుండును మలయాళ
భర్తయగు త్రిభంగుండును నిషధాధీశ్వరుం డగుభీముం
డును, పాంచాలవరుం డగునీలకేశుండును విదర్భపాలుఁ
డగుసితాస్యుండును ద్రవిడభర్తయగు సుధేష్ణుండును
గౌళ కర్ణాట పులింద లాట మరాట కొంకణ కేరళమత్స్య
గాంధారరాజులును జతురంగబలంబులు గొలువ ద్వాదశా
క్షౌహిణులతోడ నయోధ్యానగరంబు డాసినవానిని
వేర్వేఱ నాదరించి తగినవిడుదల నుండఁబంచి తానును
మఱునాఁడు విద్వత్కవివసిష్ఠ సకలపురోహితభూసురానే

కాశీర్వాదంబు లెసంగ నుత్సవంబంది సూర్యసిద్ధాంతులచే
శుభముహూర్తంబు దెలిసి భేరీమృదంగ ఢక్కాపణవ
శంఖాదినినాదంబులు భోరునఁ గలంగ భరతాదిసోదరులును
కుశలవాదిపుత్రులును విజయాదిపౌత్రులును సుమంత్రాది
మంత్రులును విభీషణాదిరాక్షసులును, హానుమత్సుగ్రీవ
జాంబవదాదివానరభల్లూకప్రభువులును గొలువ సకలమనుజ
దనుజవనచరసేనామధ్యంబున కరుగుదెంచి, అఖిలశాఖామృ
గంబుల రావించి అయిదేసి వెల్వాలకు నొక్కొక్కరాజు
నేర్పరించి నిలుపవలె నని కుముద గవాక్ష నీల గవయ గంధ
మాధవ గోముఖ జ్యోతిర్ముఖ మైంద ద్వివిద పనస ఋషభ
శరభ నల గజ కేసరులను ముఖ్యవానరులకుఁ బదునేగురికిఁ
బట్టంబులు గట్టి వారికెల్ల యుద్ధసమయంబు దెలుప జాంబ
వంతుని నియోగించి యిందఱఁ గాపాడు మని హానుమంతునిం
బ్రతిష్ఠించి అమ్మహాసేనకు దండనాయకునిగా సుగ్రీవు నభి
షిక్తుంజేసి పట్టంబుగట్టి యువరాజపట్టంబున కంగదుం
బాటించి, అందఱు నొక్కపోఁజుగాఁజేసి అమ్మహాప్రాయాం
బునకుఁ జుట్టును రాక్షసద్వాదశాక్షౌహిణుల నుండ నాజ్ఞా
పించి సకలదేశాధిపచమూసముదయంబు నవలోకించి తద్బ
లంబు మూఁడు మొనలుగా నేర్పరించి యమ్మొనలకు
భరతశత్రుఘ్న లక్ష్మణుల నధిపతులుగా సమకట్టి వారికి బాస
టగాఁ బుత్రపౌత్రాదుల నిలిపి వారికిఁ దోడుగా నుత్తమ
తురంగసహస్రంబుల నేర్చి వానికిం బ్రాపుగా గంధదంతా
వళంబులంగోటగాఁబూన్చి వానికి సహాయంబుగా రథసముద
యంబును నిలిపి వానికిం గావలిగా భటసముపయంబుల

నియమించి వారలు వ్యర్థాధీనంబు గాకుండ దేవతల
ప్రార్థించి మఱియును. 80

క. మానవవానరదానవ
[1]సేనల నడిపింపనాసుషేణునిఁ దేజో
భానుని ధైర్యస్థైర్యని
ధానుని రావించి యతనిఁ దగ మన్నించెన్. 81

క. మన్నించి రాఘవేశ్వరుఁ
డున్నిదళంబులకుఁ దత్తదధినాథులకున్
ఎన్నఁ బతిత్వము మీఱఁగఁ
బన్నుగ సుర లలరఁ బట్టభద్రుం డయ్యెన్. 82

క. అప్పుడు సంతోషంబునఁ
గుప్పలు గొనఁగుసుమవృష్టిగురిసి సురలుం
జప్పుడుగ మొఱసె భేరులు
తప్పక కాహళులు శంఖతతులవి మ్రోసెన్. 83

*సీ. అమ్మహారవముచేసాకాశ మల్లాడె
బ్రహ్మాండ మటుపటపటినఁ బగిలె

---

1. సేనలకున్నాసుషేణు జేయుంబున సుస్థానంబున నారక్షకాఁ బూనిక మన్నించి నిఖిలపూజ్యునిఁజేసెన్.

*సీ. అమ్మహాబలముల కడలె బ్రహ్మాండంబు
తారలు డుల్లె విధాత వణఁకె
అమ్మహాభీకరమున కహీరాజు నోర్వక
తలవంచుకొనె రసాతలమునందు
అమ్మహాభీషణం బరసి సారఖకేతుఁడు
రజతాద్రిశృంగమ్మీరమున డాగె

నమ్మహాభరమున కహిరాజు నోర్వక
తలవంచుకొనె రసాతలమునందు
నమ్మహాభీషణం బరసి మై సగముగా
శివుఁడును జాలిఁ గృశింపఁ దొడఁగె
నమ్మహాధాటికి నఖిలదిగ్గజములు
మొనదప్పి యొకొక్కమూలదాఁగెఁ

గీ. గాల మరయుచు నుండెఁ బంకజభవుండు
తలఁకి యప్పుడు మృత్యువు తల్లడిల్లె
వారినిధులెల్లఁ బిండలివండులయ్యె
నస్తగిరిశృంగమున వ్రాలె నంత నినుఁడు. 81

సీ. శ్రీజానకీనాథ శిష్టప్రతీపాల
కరుణాకటాక్షవీక్షణ పరాకు
సకలలోకారాధ్య శాశ్వత సర్వజ్ఞ
కలుషఘ్నవీరరాఘవ పరాకు
దైత్యసంహార సుందరదేహ భక్తమం
దార తాటకవిధ్వంసన పరాకు
గాధేయనందన క్రతురక్షణాహార్య
శాపవిమోచన జయపరాకు

నమ్మహాధాటికి నఖిలదిగ్గజములు
మొదటికి నొకొక్కమూల వణఁగెఁ

గీ. యముఁడును వణంకెఁ బ్రళయకాలాగ్ని యడఁగెఁ
దూసె మృత్యువు వారిధుల్ ధూళిఁ గలసెఁ
బిడుగులు బొరంగె నచలముల్ భీతి నొందె
వింతలు చెలంగె నీబలువీటి వంత.

గీ. అనుచు బలములు చెలఁగి యెనసి గంతు
లిడుచు శతకంఠపురమున కెపుడు నడతు
మనుచు నుత్సాహమును బొంది యాత్మలోనఁ
జెలఁగియున్నట్టి యాబలసేనఁ జూచి. 85

సీ. ఊర్ధ్వేశ్వరుఁడును గాలోచితకృత్యముల్
సలిపి సంగరమహోత్సాహమునను
బంతంబుతో జాంబవంతుని రప్పించి
యా పెద్దవలనఁ బ్రతాపలంక
కరిగెడుమార్గంబు నమ్మార్గమునఁ గల
మహిమంబులును హానుమంతు తెఱఁగు
నతనిలావునఁ జతురబ్ధిలంఘన మొన
రింపవచ్చుటయును సొంపుమీఱఁ

గీ. దెలిసి యమ్మహామహావిడిదికిని బనిచి
దమరు నంతట సీతాగృహమున కేగి
యచటఁ దమ్ములు దానును నారగించ
విడయములుచేసి యసదృశవిభవములను. 86

వ. తదనంతరంబ తమగురుం డగువసిష్ఠుని రావించి అతండును తానును సహోదరులును బుత్రపౌత్రులును సీతయును గూడి శతకంఠునిఁ దృణీకరించు వనచరవ్యూహ మహిమంబులును సామగ్రియును రాక్షసబలపరాక్రమంబులును ఛప్పన్న దేశాధీశు లగువారి ప్రతాపంబులును వక్కాణించుచుండ నాసమయంబున సీతామహాదేవి తనజీవితేశ్వరుం డగురఘు నాయకునిఁపలుకులఁ గరుణారసంబు చిలుకఁ గడకంట నవలో కించి మృదుమధురవచనంబుల మెల్లన నిట్లనియె. 87

శా. ప్రాణవల్లభ మున్నఁ బంక్తికంధరుతోడ
బోరునప్పటి భవదీయ్భరిబాహు
బలపరాక్రమములు [1]బాణసంధానచా
తురియును దదుపసంహరణములును
రథగతిక్రమము సారథ్యచమత్కృతియును
నుత్తరప్రత్యుత్తరోన్నతియును
గదుచిత్ర మని చెప్పఁగా విని నేనాఁటఁ
గొలె మీరుయుద్ధంబు సలుపునపుడు

శా. చూడఁగాఁ గోరి మత్రోకరక్షోగణేంద్రుఁ
డెప్పు డుదయించునో యని యెదురుచూతుఁ
గామ్యమెల్లను ఫలియింపఁగలిగె నేఁడు
[2]మీజయముఁ గాంతు ననుఁ గొని యాఁడి కరుగు. 83

ఉ. ఫూని శతాస్యుఁడుఁ యమునిపోలిక మీరునుసంగరంబులో
నేనుఁగుతోడ నేనుఁగు మృగేంద్రముతోడ మృగేంద్రముఁ
దవో, గ్రానలముఁ దవానలము నద్రియు నద్రియుడాయు
నైవడిఁ, జేసలతోడఁ బోరెడివిశేషము చూచెద జిత్త
గింపవే. 89

ఉ. అనవరతంబు శోభనగృహంబునకుఁ మఘు మాచరించుతా
ఫునకును సద్వ్రతంబులకు బొందుగఁ జల్వెడిసీమకుఁ శ్రుతుల్
వినఁ జనుచోటికిఁ సకలవిశ్వభయప్రదయుద్ధభూమికిఁ
వనితలతోడఁగూడి చనవచ్చుకొలుంగవె ప్రాణనాయకా. 91

---

1. బాణసంధానంబుఁ జాతుర్యముఁ దదుపసంహరణము. 2. విజయ మునుగాంతు ననుఁగొని వెడలు మనికి.

చ. అన విని రాఘవుండు హృదయంబున నద్భుతమందియందియా
వనజదళాక్షి కీకలహవాంఛజనించుట కేమి హేతువో
వినుమని యెన్నఁడిట్టి యవివేకపుయాత్రకు సమ్మతింప ది
ట్లనుకొన నేల దైవకృతమంతయుఁ దప్పునె యెన్ని భంగులన్.

వ. అని యిట్లు డోలాయమానమానసుండై నిజాంగనం గాంచి తదీయశరీరసంజనిత తేజోవిశేషంబు మధ్యాహ్న మార్తాండ మండలంబును ధిక్కరించి సకలబ్రహ్మాండంబులు పిక్కటిల్లఁ దనకన్నుఁగవకు మిఱుమిట్లు గొలుపఁ దలయూఁచి యిట్టి సహాయంబున శతకంఠునిఁ బృణలీల సాధింపవచ్చు నని వెండియు జానకి నిజాకారంబు వీక్షించి లోకంబులఁ గలుగు రాజకుమారికాజనంబుల యట్లు భావించుచు మనుజవేషుండు గావున నమ్మహామహిమావిశేషంబులు లెలియ నలవిగాక భరతశత్రుఘ్నలక్ష్మణుల మొగంబులు చూచి వారును వసి ష్ఠుండును వినుచుండ సీతామహాదేవి కిట్లనియె. 92

సీ. చిలుకపల్కులు విని యలుకు కోమలివి దు
ర్వ్యవహారభటంబులు వినఁగఁ గలవె
ఎదు రెవ్వరాడిన మదిఁ గుందు సుగుణవు
ప్రత్యర్థిభాషలు పడఁగఁగలవె
వెన్నెలకాకకు వెఱచెడి యబల వ
జ్రాగ్రబాణాగ్నికి నోర్వఁగలవె
స్ఫటికంపుసోపానపంక్తుల నొంటివై
నిలలేవు రథమున్నె నిలువఁగలవె

గీ. వీల పలికితి వీబుద్ధి యెట్లు పుట్టెఁ
గలహగతు లేడ నీవేడ గమనమేడ

శతముఖునిఁ జంపి వానిదేశమునఁ గలుగు
వస్తువులు నీకుఁ గొనితెత్తు వలవ దనుడుగు. 93

సీ. ఆరూఢమధురవీణారవంబులుగావు
ప్రతిభటాభీలహుంకృతులుగాని
కళ్యాణసమయసత్కాంతాప్రజముగాదు
భయదరాక్షసకదంబములుగాని
కొలఁదివాసించు కుంకుమగంధమధికగాదు
మఱిరక్తజంబౌలమయముగాని
పర్యంకమల్లికాప్రసవమార్దముగాదు
[1]చండభల్లప్రపంచంబుగాని

గీ. తలఁప సుఖకేళిగాదు యుద్ధంబుగాని
మురియుటలుగావు ఘనమృత్యుముఖముగాని
నాతి మున్నిట్లు చని మోసపోతిఁగాదె
రాక కూడదు వికచనాళీకనయన. 94

సీ. నా విని తనమాట నాథుఁ డనుగ్రహిం
చుటయు లేకున్న నించుక తటంకి
బాష్పారుణితనేత్రపద్మయై మో మఱి
వాంచి యల్లన నేల వ్రాసికొనుచుఁ
బతిమోము చూచుచుఁ బటుకుచోపరిదివ్య
చేలాంచలముగండసీమనొత్తి
పలుకుదునో యని పలికినఁ బామ్మి
పలుకునో పలుకఁడో ననఁ

1. సమరభల్లప్రచండములుగా

గీ. భయము భక్తియు నుద్దండభండనప్ర
యాణవాంఛయుఁ దనహృదయమునఁ బెనఁగ
నావసిష్ఠుండు మఱిఁదులు నతిముదమున
వినఁగ గ్రమ్మఱఁ బలికె నవ్విభునితోడ.

గీ. ధరణినాయక వినవయ్య తావకీయ
మిహితభుజ పర్వతంబులమఱువునందు
నిలిచి చూచెదఁ బోరు మీనేర్పు నేను
సమరయాత్రకు భంగంబు సలుఁపఁదగునె. 96

వ. అని మఱియు ననేకప్రకారంబుల జనవరునిమనసు రంజిల్లం
జెసి పదంబులం బడిన లేవనెత్తి రఘువరుండు నిజగురుము
ఖావలోకనంబు గావించి యిందు కేయ్యది తేఱుంగన్నఁ
దత్సకలవిద్యాగరిష్ఠుం డగువసిష్ఠుండు నిజతపోమహిమంబు
వలన భూతభవిష్యద్వర్తమానప్రవర్తనంబుల తెఱుంగు
లెఱుంగుంగావున జానకీప్రభావంబు దెలిసి యమ్మహాశక్తివలన
శతకంఠునిమరణంబును రామునివిజయంబును నిశ్చయంబు
చేసి యేకాంతంబున నిట్లనియె. 97

గీ. రాము మీరామగోరెడి రాక కనుమ
తించి చనుమా వధూటి యే తెంచినపుడె
యమ్మహామూర్తివలన శతాస్యఁ డీల్గు
ముము చేకూఱు మీకును సత్యముగను. 98

ట్టున్నఁ దదీయదైత్యవరుఁ డాయజ్ఞాసనుం గూర్చి సా
గోరతపంబుచేసి మఱిబా గొప్పంగ మెప్పించి సా
రా బురుషప్రాయంబుచేఁ జావులే
వరం బాభీలతం గైకొనెన్. 99

ఉ. కాననభేద్యుఁడైన శతకంఠుఁడు జానకిచే నణంగునే
గాని మఱొండుశౌర్యములను గైకొనఁ డంగనచేతఁ జచ్చుటల్
మానవనాథ సిద్ధమది మావచనంబులు కల్లగావు సు [గున్.
మానలినాక్షిఁ దోడుకొని యాహవభూమికిఁ బోవు టొప్పఁ

సీ. *వేతల్లి దాసదాసీతతుల్ బ్రహ్మ
దాశివవిష్ణులుఁ దత్సతులును
పరఁగ నేవనిత నివాళిపళ్లెరములు
బంధురకైరవపద్మహితులు
వీయమ్మబోనపు టిండ్లనఁ జెలువొందుఁ
దలపోయఁగా సప్తజలనిధులును
వీమహేశక్తికి నెల్లబ్రహ్మాండంబు
లనవరతంబును నాటపట్టు

గీ. లొనర నేసతి యూర్పుల నుదయమైరి
మూఁడుమూర్తులు నీజగన్మూల మెద్ది
యప్పరంజ్యోతి సీతగా నాత్మఁ దలఁపు
కేవలాంగనగాఁ జూడ కీవు నృపతి. 101

వ. ఈపరమరహస్యంబు బాహ్యంబు గాకుండ నీచిత్తమందు
నునిచి సీతాసమేతుండవై యుద్ధంబున కరిగి శతకంఠునిం
బరిమార్చి గొబ్బున మరలి రమ్మని యాశీర్వదించి వెండియు
వసిష్ఠుం డిట్లనియె. 102

---

*సీ. ఏదేవదేవికి నేడేపజేవాది దేవతల్ దాసులు దివ్యశక్తి
యేకాంత కేకాంఁ కేకాన్త వేదాంత తత్త్వరహస్యంబు దనరఁ గలుగు
నేహ్మ కేకాక్ష రేక్షరతోరూప రూపపంచాక్షరి రూఢి నెసఁగు
నేళ్ళ కాసక్తి నీయబ్జభాండంబు నాటపట్టియయిండు నఖిలమునకు

గీ. అంత ఘల్లుని యెల్లి దినాంతమైనఁ
గమలమిత్రుఁడు గగనమధ్యమునఁ గదియ
జైత్రయాత్రకు నప్పుడే చనఁగవలయు
మనసు రంజిల్ల నేగుమీ జనవరేణ్య. 103

గీ. ఆర్తరక్షక యిట్టిమూహార్తమందుఁ
గదలి శతకంఠుఁ బరిమార్పుకదనమునను
అస్త్రశస్త్రాధిపతుల నీయాత్మఁ దలఁపు
సేనలెల్లను బురికొల్పుమానవేంద్ర. 104

వ. అనిన విని రామచంద్రుండును సాంద్రతరాశ్చర్యమాన
సుండై జానకీప్రయాణంబునకు సమ్మతించి సంభ్రమింపుచు
నుండె వసిష్ఠుండును గృహంబున కరిగెఁ దమ్ములును
మిత్రులును దమతమవిడుదులకుం జనిరి. రఘునాయ
కుండును సుఖనిద్రం జెందె నంత *నుషఃకాలంబున మంగళ
పాఠకు లరుదెంచి వీణానాదంబుల నింపుసొంపుగా భూపాల

గీ. *ఉదయకాలంబున ముదమొప్ప మంగళ పాఠకు లరుదెంచి భక్తిమీఱ
వేణువీణానాదవిమలస్వరంబులు గాంధారిమళహారిగౌళరాట
భూపాళసురటి కాంభోదినారాయణి మొదలైనరాగముల్ ముద మెలర్ప
వానిమిత్రంబులు వరుసనునయనముల్ కాలంబులసువ్వులు కదు ముదమున

గీ. ముఖ్యడోలావితానముల్ సఖ్య మలర,యాక దళరవసంపూర్ణయనముదాత్త
స్వరితప్రత్యయమందంత సరణి మధ్య,మమును సరిగమపధనిసామగరిగరిస
ఁంపె మటియయం నటతాళ మింపుమీఱ
ద్రిపుట యొకతాళి రూపవిస్తీర్ణములను.

శ. ఈరీతిని సంగీతము, నేరుపుగాఁ బాడి మిగుల నేర్పులుగలుగఁ
శ్రీరాముని మదిఁ దలఁచుచు, హేకాళముగాను సహితేంద్రులువిడఁగన్.

ద్వితీయాశ్వాసము

దేశాక్షీ దేవగాంధారి మలహరి నారాయణి వసంతాది రాగంబుల ననురాగంబుగావించి వానిమిత్రంబులు నయనంబులును కాలంబులును ఋషుముఖ డోలాదివితానంబులును లవుర సౌరవ రవంబులును మధుర మందర మధ్యమ తారకంబులును రాయిస్థాయిరవంబులును సరిగమపధనిసాది కళికోత్కళిక జంపె మట్టిమ ఆటతాళ ఏకతాళ త్రిపుట రూపక ముఖానేకతాళంబులును దెలిపి యిట్లనిరి. 105

సీ. సమరగుణోత్సాహ జయగుణసందోహ
మేఘుకోమలదేహ మేలుకొనుము

మునిజనవనచైత్ర వనరుహదళనేత్ర
మిత్రవంశపవిత్ర మేలుకొనుము

దళితశంకరచాప కలితజయాటోప
మృదుభాషణకలాప మేలుకొనుము

విततశుభాచార విమతరాడ్గజవార
మృగనాయకకిశోర మేలుకొనుము

గీ. †అనుచు రావణకుంభకర్ణాదిదైత్య
సంహృతి స్తవగీతముల్ సలుప నలరి
భానువంశుండు తనముఖపద్మ మలర
మేలుదేరంగ నొయ్యన మేలుకొనియె. 106

---

†అనుచు శ్రీరఘురాము పాదాంబుజములు
మదిని తలంచుచు గీతము ల్దద మెసంగ
బాడి రంతట రఘుముఖపద్మ మలర
మేలుదెఱంగుల.....

ఖా.ఈరీతిం దగమేలుకాంచి వసుధాధీశుండు కాలోచితా
చారంబుల్ గడతేర్చి భూసురనమస్కారంబులుంజేసి త
త్కారుణ్యంబున దీవనల్ గొనుచు సంగ్రామ ప్రయత్నంబునఁ
భూరిప్రస్ఫుటసత్కిరీట మచటం బూనె న్ముదం బొప్పఁగన్.

క. అన్నరవయనిశిరంబునఁ
జెన్నలరెఁ గిరీట మపుడు [1]జిగిమించుచుశోం
భన్నీలశైలశిఖరిని
పన్ని హితమహార్కఁబోలెఁ జర్చింపంగన్. 108

వ. *అదియునుగాక మఱియు ననేకచిత్రమణిభూషణపరంపరలు దివ్యాంబరంబులు ధరియించినం గనుంగొని సీతామహాదేవి తనపతివ్రతాధర్మంబే భూషణంబుగాని కొండొకయలంకారంబులు గలవే యని సమరప్రయాణప్రయత్నంబున నుండె నంత. 109

గీ. దేవ భూదేవతతులు నుతింప యాత్ర
కావసిష్ఠుండు నిది సమయం బనంగ

---

1. జిగిమించుచుఁ బూర్వోన్నతగిరిశిఖరంబున.

*చ. అదియనుగాకయన్న తగినట్టి విచిత్రసువర్ణకాంతి యి
మ్మొదవి వికార యీరమణి భూషణముల్ ధరించియన్న స
మ్మదమునఁ బూని సీత తనమానసమందుఁ బతివ్రతాగుణా
స్పదమని వేఱె భూషణముఁబట్టిఁ బనేమి యటంచు నుండఁగన్.

వ. అత్యంత మనోత్సాహంబున రణప్రయాణసమయంబున నుండె నంత.

గీ. సుఁలు భూసురు లత్యంతజృంభణమున
వినుతిసేయంగ నావసిష్ఠునిమతమున
సమయ మిదియని సకలసంభ్రమము లొలర.

బరఁగ రాక్షసలోకగర్భములు వగుల
నపుడు చఱపించె జైత్రప్రయాణభేరి. 110

మహాస్పర. అదరెక్క బ్రహ్మాండభాండం బరుదుగఁ జలనం
బందె సప్తాంబురాసుల్, చెదరె న్నక్షత్రపంక్తుల్ జిగిబిగిఁ
బరిమేష్ఠి న్భయం బందె నాత్మ, బెదరెక్క దిగ్గానదంతుల్
బిఱబిఱఁ దిరిగెక్క భీషణంబై కులాద్రుల్, వదలెం గాలుండు
జీవవ్రజములఁ గెడపఁ భాండమై భేరి మ్రోవన్. 111

క. తదనంతరమున రాఘవుఁ
డొదవినమోదమున శుభముహూర్తముతోడ
సుదతియుఁ దానును గడు నె
మ్మదిఁజేసెను దల్లులకు నమస్కరణంబుల్. 112

క. చేసినఁగొడుకును గోడలిఁ
గోసలరాజేంద్రతనయకుశలత మెఱయన్
భాసిల్లుచు దీవింపఁగ
నాసుదతుల వీడుకొని రయంబున వెడలెన్. 113

క. భరతశత్రుఘ్న లక్ష్మణు
లరుదుగ దీవింప వెడలి రగ్రజుతోడం
గరమొప్పఁ బుత్రపౌత్రులు
నరిగిరి రయమునఁ గనత్నురాధిపు లలరన్. 114

వ. ఇవ్విధంబునఁ బుత్రపౌత్రనిచయంబును సకలబంధునివహాం
బును దనతోడ నడువ నంతఃపురంబుదా నభిజిన్ముహూర్తం
బున వెడలి సుమంత్రాదిమంత్రుల నయోధ్యాపుర పరిపాల
నంబునకు నియోగించి పురమధ్యంబునం జనుసమయంబున.

సీ. శ్రీరస్తు భూపాలశేఖరా! యని సర్వ
గీర్వాణజనము లాశీర్వదింప
శుభమస్తు సౌజన్యచూడామణి యటంచు
విపవరములు దీవించుచుండ
నెలమి సమస్తగ్రహాదశస్థాన
ఫలమస్తునుచు జ్యోతిషులు చెలంగ
[1]నభ్యుదయపరంపరాభివృద్ధిగం గవీ
శ్వరులు గవిత్వలక్షణముం దెలుపం
తే. గాంతలభ్రంకషోజ్వలకలితభవ్య
హర్శ్యశరమాశ్యగ్రముల నెక్కి యలరుకొనుచు
నగుచు దూర్వాక్షతప్రసూనములుచల్లం
బూర్ణకుంభద్వయంబును బొడంగనుచును. 116

వ. ఇట్లరిగి 117

ఉ. హాటకకేతనంబును జయప్రదపాడశరత్నచక్రముల్
కోటివిమాగ్రఘంటికలు ఘూర్ణశరాసనబాణతూణముల్
పాటవమైనసారథియుం బ్రస్ఫుర వర్మభయంకరస్ఫుర
ద్ఘోటసమాస్త్రముం గలయకుంకితదివ్యరథంబుం గన్గొనెన్. 118

వ. కనుంగొని ఘంటికాపణవకాహళభేరిన్మృదంగవాద్యముల్
వనధిపరీతభూస్థలి నవక్రత నిండుచు బోరుగొల్వంగాం
దనగురుం డావసిష్ఠుండు ముదంబున మున్నె యనుగ్రహింపన
య్యినకులనాథుం డెక్కెం దనయింతియుం దాను సురాలి
మెచ్చంగన్. 119

---

1. విజయోస్తు సకలసద్విభవరాజబిడౌజ యనుచు సత్కవులు స్తుత్య
ములుచేయ.

గీ. రాజపరమేశ్వరుం డైనరాఘవునకు
భూజగన్మాత యైనట్టి భూమిజకును
దగనరుంధతిమురాకృతప్రసూన
మిచ్చి దీవించి యారతు లిచ్చె నపుడు. 120

గీ. రాజదేవేంద్రుడైనట్టి రాఘవుండు
రథమువిూదను జూపట్టి రమణితోడఁ
ద్రిపురములుగూల్చ నసదృశతేజమునకు
గౌరితోఁ గూడి చనెడి శ్రీకంఠుఁ డనఁగ! 121

వ. ఆసమయంబున. 122

శా. మేఘాభాంగుఁడుఁ కార్యవేది దళితామిత్రుండు యుద్ధ
క్రియా శ్లాఘాయుక్తుఁడు సత్కృపాకరుఁడు సౌజన్యుండు
బ్రహ్మాండభాం, డాఘాతప్రతిమానతీక్ష్ణతరోదగ్రదంష్ట్రాణుఁ
డాఖండితా, ఘాఘుం డాభరతుండు వేడ్క వెడలెఁ 123
హళిక ముదం బొప్పుఁగన్.

శా. సుత్రామప్రతిమానవైభవసుఖస్తోముండు భాస్వన్మహా, గా
త్రుం డాశుగపూర్ణతూణధరుఁ డుగ్రద్వేషిసంహారక, క్షాత్ర
ప్రాభవ్యుఁ డప్రతివ్యాయుఁడు సంగ్రామప్రచండుండు త, చ్ఛత్రు
ఘ్నుండును వేడుక న్వెడలె నిచ్చ రాముఁ డుప్పొంగఁగన్.

మ. ఘన మిట్టట్టుచలింప దిక్కరిచయంబుల్ మ్రొగ్గ కొక్కమ్మడిఁ
జలధివ్రాతము లింక భీషణధనుర్జ్యాఘోషగావించుచుం
బిడుగుల్ వోలినబాణముల్ గలిగి యాబీలప్రతాపంబుతో
వెడలెఁ గాలమృగాణుఁ డల్లనల్లన సురల్ వేడ్కఁ దరుంజూడఁగన్.

సీ. తమతండ్రి లట్టుల తమకంబు శౌర్యంబుఁ
గలిగి హరిల్లేడిఘనులు వీరు

వాల్మీకి దత్తదుర్వారబాణాక్షియ
శరధులు గలిగినజయములు వీరు
సీతావధూగర్భసింధుసంభవములై
మహిమీఁదఁ గనుపట్టు మణులు వీరు
శతకంఠవరచమూసముదయంబులఁ జంపఁ
దొడరినయట్టి మృత్యువులు వీరు
తే. చూడుఁడని నిర్జరులు కడుఁజోద్యమందఁ
దల్లిదండ్రులు ముదమందఁ దాముదంతి
యుగముపై నెక్కి యెడలి రత్యగ్ర లగుచుఁ
గుశుఁడు లవుఁడును రిపుగజాంకుశము లనఁగ. 126
గీ. తాత రాముండు ముదమందఁ దండ్రికుశుఁడు
గారవంబున సెలవులఁ బొంది నవ్య
డంబుగా నొక్కయుత్తమాశ్వంబు నెక్కి
వెడలె విజయుండు రౌద్రుఁడై మృడునికరణి. 127

వ. ఇవ్విధంబున రాజపరమేశ్వరుండును బరమేశ్వరకాంతా
స్మరణకారణశరీరప్రకాశుండును శరీరప్రకాశనిర్జితకోటి
సూర్యుండును సూరిజనస్తవభుజపరాక్రమవంతుండును శివ
సహస్రనామస్తోత్రపరాయణుండును వేదసాకోద్ధారతత్త్వ
జ్ఞుండును నిఖిల వేదాంతతత్త్వరహస్య ప్రవర్ధమానుండును
బ్రభుమంత్రోక్తాస్త్రహస్తయుక్తుండును మహోరస్కుం
డును నగు రామచంద్రుండు సాంద్రకళామహిమంబునఁ
బూర్ణమాచంద్రుని ధిక్కరించుచు సకలసన్నాహంబునఁ
బట్టణమధ్యంబునం గదలునప్పుడు కోమలమేఘుంబుకుఱంగట
భాస్వత్తటిల్లతయునుం బోలెఁ జెలంగుచున్న జానకీదేవి

నీటుంచి మించినమోదంబున నప్పారపురంధ్రీజనంబులు గుం
పులుగూడి యొండొరుల మొగంబులు గనుంగొనుచు నిట్లనిరి.

గీ. పొలఁతి కుచయుగళంబుతోఁ బోరుటకును
గాదె చక్కనిసౌవర్ణకలశతతులు
నొక్కలై చిక్కుపడి చాలఁ దుక్కుబట్టి
సుత్తెపెట్లకు లోనయ్యెఁ జోద్యముగను. 129

గీ. మధ్యమక్కేసరికిఁ దగుమధ్యమంబు
పిఱుఁదుపులినంబునకు గట్టిబిరుదుచూడఁ
బదములంబుజములకు నాస్పదము లగును
రామసౌందర్యవిభవాభిరామగాదె. 130

గీ. [1]లోచనభ్రూస్తనద్వయలోలమధ్య
కైతవములు వహించుచుఁ గలితసింహ
కుంభమిథునధనుర్మీనకులము లిపుడు
కన్యయందుండు టాశ్చర్యకరముగాదె. 131

వ. ఇట్లు పురసతు లభినుతింప రామభద్రుండు నిర్నిద్రసంభ్రమం
బునఁ బ్రొద్దుగ్రుంకునంతకు సాకేతపట్టణప్రాకారద్వారంబులు
గడచి కరదీపికాసహస్రంబులతో సకలరాక్షసవనచరమనుజ
సేనామధ్యంబున కరిగి యచట విభీషణకల్పితంబైన పటుకుటీ
రంబున విడిసె భరతశత్రుఘ్న లక్ష్మణులును కుశలవాదితన
యులును విజయాదిపుత్రులును దనచుట్టును విడిసిరి. వారి
కిం బ్రాపుగా ద్వావశాక్షౌహిణులతో దేశాధిపు లుండిరి.
వారికి రక్షకుండై సుగ్రీవుండు డెబ్బది రెండువెల్వలతోఁ బరి

1. లోచనద్వయకుచములు లోలమధుర.

వేష్టించి యుండె తద్బలంబునకు వలయాకారంబుగా విభీష
ణుండు తనసేనలతోఁ గాపయ్యె అన్నిబలంబులకు హను
మంతుఁ డాదరువై తద్బలంబునకు రసాతలంబును నక్షత్ర
మండలంబును మట్టి నాభీలంబుగా వాలంబు వెంచి వాటం
బుగాఁ గోటఁజేసి ద్వారప్రదేశంబున మృత్యువుం బోలి కడంగి
యుండె అఖిలజీవంబులును తమతమమనుకులఁ జేరె అవ్వేళ
భేరీమృదంగాదితూర్యఘోషంబులును బలసింహనాదంబు
లును సమస్తహయహేషారవంబులును గంధసింధురబృంహి
తధ్వానంబులును రథనేమినిస్వనస్వనంబులును భల్లూకఘుర్ఘుర
ధ్వనులును కార్ముకగుణటంకారంబులు బుంఖానుపుంఖంబులై
యొక్కపెట్టున నఖిలబ్రహ్మాండకోటరంబులు ఘుమఘుమాయ
మానంబులుగా నిండి విలయకాలంబున బడబానలముఖంబు
లకు నులికి మొఱపెట్టు సపారవంబుల ననుకరించె అది
ప్రళయసమయంబునుంబోలె విభీషణ ప్రగల్భంబై సంగ్రామ
వర్తనంబునుంబోలె శత్రుఘ్నప్రశస్తంబై నాట్యంబునుం
బోలె భరతకలితంబై పవిత్రస్థలంబునుంబోలెఁ గుశాభిరామం
బై భారతరణంబునుంబోలె విజయప్రసిద్ధకరంబై సరోవరం
బునుంబోలె నీల కుముదసంశోభితంబై శృంగారవనంబునుం
బోలెఁ బాటలపనసకంభాలంకారంబై అలకానగరంబునుం
బోలె సకలరాజసంచయంబై యుండె నంత. 132

సీ. బలువిడిఁదమ్ముల నలరించుచసికుండు
మూఁడుమూర్తులకును మూలదుంప
ఘనులచే నగ్నిముల్ గొనెడివహ్నుండు
నెట్టన దీప్తులపుట్టినిల్లు

ఎన్నంగ సమవర్తి గన్నజగత్కర్త
చక్రరక్షణములు సలుపురాజు
సతతప్రసన్నదీక్షాగుణాఢ్యకుండు
[1]విప్రనమస్కరణప్రియుండు
గీ. శ్రీరఘూద్వహునిజవంశకారణుండు
భూజనంబుల రక్షించుపుణ్యమూర్తి
నిరుపమధ్వాంతశుష్కవనీదవాగ్ని
యర్కుడుదయించె నరుణసంపర్కుడగుచు. 133

వ. అంతకుమున్నె రామముండు సంధ్యాదిక్రియలు దీర్చి గంధ
మాల్యాంబరాభరణంబులు ధరించి విభీషణసుగ్రీవాంగద
హనుమత్ప్రభృతుల రావించి వారివారికిం దగినకట్నంబు
లును భూషణంబులును ముదంబున నొసంగి యిగ్గార్యే ము
ముహూర్తంబున సేనల నడువ నియోగింపుం డనిసుషేణునీల
బిలిచి మన్నించి మూర్ధంబు నూప నియమించి తనతమ్ముల
నవలోకించి కుశలవవిజయులను మీరును సకలనృపతులం
గదలింపుం డనిన నమస్కరించి తమతమబలంబులకుం జాటింప
వారును గరవాల ముసల ముద్గరపట్టిస ప్రాస త్రిశూలగదా
పరిఘ భిండివాల కర్తరి కుఠారకఠోరధనుష్కాణంబులు
గైకొని నీల నల హర సంపాతివక్ర వక్రజిహ్వాస్యాలముఖి
ర కవదన ఏకపాద కుటిలకేశోలూఖ మహోగర్భ వికృత
పార్శ్వాదులగు కాతుసులును గవయ గంధమాదనగోముఖి
జ్యోతిర్ముఖ పనస నల నీలాంగద వేగదర్శి గవాక్ష మైంద
ద్వివిద జాంబవాది మహాకపినాయకులును నీల యవన

1. భూసురస్తోత్ర సత్కృతుండు.

పృథు సంవరణప్రదీప్త భరతత్రిభంగ భీమనీలకేశసుధేష్ణ
స్మితాస్యప్రముఖ నిఖిలదేశాధిపతులును గజహయాందోళన
స్యందన బృందంబుల నెక్కి తమతమవెంట చతురంగబలంబులు
గొలువ ఛత్రచామరాది నానాలాంఛనంబులు మెఱయ భేరీ
మృదంగశంఖపణవాద్యనేకవాద్యంబులు మొరయ నేలయీ.
నిన తెఱంగున భూమియందును వియత్తలంబునందును పర్వ
తంబులయందును తటాకంబులయందును దిక్కులయందును
బట్టు చాలక యెసుబది యోజనంబుల పొడవును నంతియవెడ
ల్పును గలిగి నిరంతరంబుగా నఖిలబలంబులు నడువం జొచ్చె
భరతశత్రుఘ్నలక్ష్మణకుశలవవిజయాదులను విభీషణసుగ్రీ
వాంగదులు నఱువదిసహస్రంబులతో రామచంద్రునిఁ బరి
వేష్టించి రంత. 134

సీ. ముఖమూర్ధ్వలోకాంతమునఁ గల యజువక్త్ర
మున నున్న చెలియతో ముచ్చటాడ
హస్తముల్ ప్రాక్పశ్చిమాచలంబులతోడ
నెయ్యంబుమీఱంగ వియ్యమంద
నాభీలవాగ్రమూర్ధ్వనమండల
సీమతో నందంద చెలిమిసేయ
శాతరోమావళుల్ సరభసలీల న
క్షత్రపంక్తులకు బెజ్జములుసేయఁ

గీ. బృథుశరీరంబు జగమునఁ బిక్కటిల్లఁ
దనదురవళికి మృత్యువు దల్లడిల్ల
హుంకరించినఁ బులగిరు లెలికిడఁగ
మించి హనుమత్ప్రభుఁడు డప్పు డేతెంచి నిలిచె. 135

గీ. భూరివాలంబు దలపోయ మేరు వయ్యె
భూరితారావళులు మొలపూస లయ్యెఁ
గమలినీనాయకుఁడు బొడ్డుగంటి యయ్యె
ననుచు రాఘవునకుఁ దోఁచె నట్టివేళ. 136

గీ. తోఁచినను దనచిత్తము తొంగలింప
గాడ్పుపట్టిని నిండారఁ గౌఁగిలించి
చెలఁగి సేనల నొకదరిచేర్పు నీవె
యనుచు నమ్మినవాఁడ ని న్ననిలతనయ. 137

గీ. అనుచు సీతయుఁ దాను నొయ్యనరథంబుఁ
గరుణ నెక్కినఁ గని తురంగముల విడిచి
దేవతలు పుష్పవృష్టిముల్ దివిరి కురియ
దనశిరోమధ్యమునఁ దాల్చెఁ దద్ర్భథంబు. 138

గీ. [1]మతియు శత్రుఘ్నభరతలక్ష్మణులుఁ గుశల
వాదిపుత్రులుఁ బౌత్రులు నర్కసుతుఁడు
నావిభీషణుఁడును మిత్ర లతనిభుజము
లందు వీపందునుండి రందంద నిలిచి. 139

ఉ. డంబుగ సేనలందఱు విడంబము మీఱఁగ రోమరోమ కూ
పంబుల నద్రిఁ జీమగమి వ్రాకినజాడ్పున నెక్కి నిక్కుచుం
బంబినవేడ్క నుండిరి శుభస్ఫుటభాషల సన్నుతించుచున్
అంబరచారులెల్లను జయంబుగ నిచ్చిరి దీవనల్ వెసన్. 140

వ. ఇట్లాభీలవాలగంభీరదోస్తంభవిజృంభమాణుండై హాసుమఁ
తుండు గొని చనిన భేరి మృదంగ కాహళ కఠోర భూరి
ఝాంకార బధిరీకృత బ్రహ్మాండకోటుండై రామునుండును

---

1. ఈగీతమునకే వేఱొక ప్రతిలో పదవ మున్నది.

గ్రహంబులలోనఁ బ్రకాశించు భాస్కరబింబంబునుంబోలె
సకలసేనలలోనం దేజరిల్లుచు రవి గ్రుంకునంతకుఁ దమసానదీ
తీరంబున విడిసి మఱునాఁ డచ్చట వీడ్కొని సుషేణుండు
ముందఱి నడవఁ గ్రమక్రమంబున మహార్ణవనంబులును దటా
కంబులును బర్వతంబులును దేశంబులునుం గడచి త్రిజగద్భ
యంకరంబుగా క్షీరసముద్రాభిముఖుండై రాఁ దొడంగెఁ.
అంత నక్కడఁ బ్రతాపలంకారమణుం డగుశతకంఠుండు
సకలపురోహితామాత్యబాంధవరాక్షసలోకంబు బలసీ
యుండ నిఖిలామరదిశారమణసముదయంబు గొలువ నభ్ర
కపఁసీఁహాసనంబునఁ బేరోలగం బుండుసమయంబున. 141

క. చారులు దిగనర్గళసం
చారులు నిజనాథహితవిచారులు స్వకులా
చారులు రయమునలు మీఱఁగఁ
నారయఁగా నేగుదెంచి రపు డయ్యెడకున్. 142

క. అరుదెంచి రాక్షసేంద్రుని
చరణాబులు గాంచి మ్రొక్కి చయ్యన నుచితం
బెఱిఁగి సభయెల్ల వినఁగను
నరగునఁ డా మిట్టు లనిరి శతముఖుతోడన్. 143

క. అయ్యా మీపంపున మే
మయ్యాతావులకు నేగి యచ్చటిపార్థల్
నెయ్యమున నరయుచుండఁగఁ
జయ్యన విపరీత మైనచందము వొడమెన్. 144

క. రావణునిఁ దునిమినట్టి ము
హావీరుం డగణితంబు లగుబలములతో

దేవతలు సంతసిల్లఁగ
మీఁపలనఁ బడివెడలె మేదిని యదరన్. 145

క. మున్నింటికపులఁ జెప్పఁగ
విన్నారము వానికన్న విస్తారముగా
నున్నవి బలము లొకండొకఁ
టన్నిజగంబులను మ్రింగు నలిగినఁ గణకన్. 146

క. పేరుకొని యిసుకనైనను
దారావళినైన వజ్రధారలనైనం
దోరముగ నెన్నఁదగుఁ గా
కారాముని బలము లెన్న నలవియె మాకున్. 147

క. అందునఁ బొదలుచు మారుత
నందనుఁ డనువాఁడు మేరునగమునుబోలెఁ
సందడిగఁ బెరిగిఁ సేనల
నందఱనెత్తుకొని మృత్యువైయిటవచ్చెన్. 148

క. చెప్పినదేవరమనసున
కిప్పలుకులఁ గోపమొదవు సే మెటులైనం
జెప్పకయుండుట తగ దిఁక
నప్పవనజు నెదురనోప రమరులునైనన్. 149

క. అటువంటివారె మీపై
నిటవచ్చెడి శూరులెల్ల నెవ్వరితోడం
గటకటఁ బోరఁగఁ దగు మీ
కెటువలె మదిఁ దోఁచు నొక్కొ యెఱుఁగము దేవా. 150

క. ఎవ్వరికిని గనఁబడకయె
యవ్వీరుల నరయుచుండ నపు డొకకపిఁ గాఁ

గ్రొవ్వున నార్చుచు నొకగిరి
జువ్వునఁ గబళించి నిలిచెఁ జూర్ణముగాఁగన్. 151

క. వానికి నికోఁటలు నీ
దానవులును దృణముగాఁగఁ గలఁచితి మెట్లో
కాని యశక్యపుఁ గార్యము
కానఁబడె నది తరింపఁగా నెత్తెఱఁగో. 152

క. ఉగ్రుండై యానేనకు
సుగ్రీవుం డనెడువాఁడు సొరిదిగ మిత్రో
విగ్రహముచేయఁ బొదలుచు
నుగ్రునికైవడిఁ బతిత్వమొప్పుగఁ బూనెన్. 153

ఉ. ఇట్టిబలంబుతోడఁ బరమేశ్వరుఁడైనను ధిక్కరించుచున్
నెట్టన రాఘవుం డనెడు నిష్ఠురవిక్రముఁ డెన్నిరీతులన్
గట్టుతుదం జెలంగు హరికైవడి నాహనుమంతుమీఁదటన్
గట్టిగ నెక్కి వచ్చె నవకంబుగఁ దమ్ములు దన్నుఁ గొల్వఁగన్.

ఉ. వారల లక్ష్మణుం డనెడివాఁడు ధనుర్గుణటంక్రియల్ మహో
దారతమిస్రమట్టి వివిధస్ఫుటభల్లపరంపరంబుతో
ఘోరతరాహవంబునను గూల్చు శతాస్యు నంటించు నన్నతో
సారెకుఁ జెప్పనొప్పఁ యమునిచందమునం గనుపట్టి నయ్యెడన్.

శా. శౌర్యప్రాభవ మేర్పడఁ భరతుఁడుఁ శత్రుఘ్నుఁడుఁ
మిమ్ములఁ, ధైర్యం బొప్ప నదల్చి మండుచు వివాదప్రోఢి
బాణాసనా, చార్యుల్ వీ రని దేవతల్ వొగడఁగా సంగ్రా
మముం జేయఁ చా, మార్యత్వంబులు పూని రా వొడఁగి
రత్యంతప్రతాపంబులన్. 156

ఉ. రామునిసందనుల్ పటుపరాక్రమవంతులు దేవదత్తసం
గ్రామజయజ్జు లుగ్రదిపుఖండనశీలు రనేకసాయక
స్తోమవిశాలతూణగణశోభితబాహులు తండ్రిఁ గొల్చుచుఁ
బ్రమిక వచ్చి రక్షుశలవాఖ్యులు దానవవంశవర్ధనా. 157

ఉ. భీషణశౌర్యుఁడై మనవిభీషణుఁడున్న ఱపుఁగొల్చి మిమ్ములఁ
దూషణచేయుచుం గణఁకతో ఁసురావళి తన్నుఁ గొల్వ దు
ర్భాషపలమర్మకర్మములు పాయక తెల్పుచు నంతకంతకుఁ
రోషము వెంచుచు స్వాలయరుద్రునికై వడివచ్చునందులన్.

చ. * అవి యట నుండని మ్మొకమహాద్భత మారఘురాము
ముందటఁ, నవజలదంబు చెంగటఁ గనంబడుతీఁగె మెఱుంగు
రంగునఁ, సవినయలీల నెన్నఁదగు జానకిపేరిట నొప్పుకాంత
దాఁ,దివిరి నిజేశుతోడ నరుదెంచుచు నున్నది రాక్షసేశ్వరా.

ఉ. ఆనునుఁగొప్పు నాసుమహితాస్య ధగద్ధగ లాక్రుతిద్వయం
బానఁగ నావెడందనయనాబ్జదళద్దళ లాసునాసికం
బానడు మావళిత్రయము నాకుచదేశనిగన్నిగక్రమం
బానడ లామిటారములు నౌర యొయారము దానికే తగున్.

వ. అని మతియు ననేకప్రకారంబుల నెఱింగింప, శతముఖుండును
గోపారుణితలోచనుండై తన కనుసన్నయొఱింగి పనులు
సలుపు దిక్కారమణుల నవలోకించి. 161

చ. *ఆదియనుగాక నొక్కటి మహాదద్భుతమై నరనాథుతోడ స
మ్మదమున దానవాళుల మదం బణఁగింప మహోత్సవంబుతో
నదితిసుతు ల్మ్నతింపఁగ ననఁతరకీర్తిచెలంగ జానకీ
కదనముఁ జూడవచ్చెఁ దనకాంతునిఁగూడి నిశాచరేశ్వరా.

సీ. పనిచెద రంభ మీపాలికి నన విని
బలభేదిఁ బొమ్మని సెలవుచేసెఁ
బచనంబుచేసితిఁ బాకయత్నము లెల్ల
నన నగ్నిఁ గనుసన్న నప్పు డనిచె
రావ దేమిటి యింత కావరమా యని
మొగిఁదిట్టి యమునిపై మొక్కలించె
సొంపారఁ దనమనసున నచ్చి నైరుతి
వరుణులఁ బొండని కరుణఁ బుచ్చెఁ

సీ. గొలువుకూటంబు లూడ్చితిఁ గోరిచూడఁ
బంపుఁ డన విని పవనునిఁ బనిచి రత్న
రాసు లంపిన నలకాధిరాజు మెచ్చి
నొనర నీశానునొకమూల నొదుఁగఁజేసి. 162

గీ. కొలువు చాలించి రాక్షసకులవరేణ్యఁ
డందఱను వారిదిక్కుల కనిచి లేచి
యంబికపురసౌధమధ్యసింహాసనమునఁ
బరఁగఁ గూర్చుండి పడవాళ్లఁ బనిచి యపుడు. 163

వ. తనప్రధానులం బిలువం బనుప వారలును దగినవాహనంబు లెక్కివచ్చి ద్వారప్రదేశంబున డిగ్గి దనుజవల్లభునకు వేర్వేరఁ బ్రణమిల్లి యుచితాసనంబులం గూర్చుండినం గని శతకంఠుం డిట్లనియె. 164

సీ. రాఘవుఁ డనుమహీరమణుండు నాతోడ
నాహవం బొనరింతు ననుచు ననుజ
తనుజబాంధవులును దరుచరనిచయంబు
మీఱి యింతింతను మేర లేక

వచ్చుచున్నాఁడట వారి నందఱిఁ దానె
హానుమంతుఁ డనుధీరుఁ డచటఁ దాల్చి
యరుదెంచు చున్న వాఁడట విభీషణుఁడును
మనమన్మములు దెల్పుకొనుచు నృపుని
గీ. ప్రజ రాక్షసచతురంగబలముతోడఁ
బూని యరుదెంచెనట యేమిబుద్ధి మనకుఁ
జెప్పుఁడు మీ చెప్పినట్లు నేఁ జేయువాఁడ
ముట్టివచ్చినకార్యంబు ముట్టుపడునె? 165

సీ. నావిని చిఱునవ్వు నవ్వుచు మంత్రులు
పలికిరి దానవభర్తతోడ
యుద్ధ మెవ్వరితోడ నొదవునో యనుచును
మామనసుల నెపు మలయుచుండుఁ
గాసిమ్ము మీకంపు గైకొని పట్టుక
నరవానరాదుల నలఁచివైచి
వంశహీను నమిత్రవాదిని నవ్విభీ
షణుఁ జంపి హానుమంతుఁ జక్కఁజేసి
గీ. రాఘవునిదేవి జానకీరమణి దెచ్చి
కాను కిత్తుము మీకు నక్కజముగాను
మ మ్మెఱుంగవె మృత్యువుఁ గ్రమ్మఁగలము
సంగరంబున కీత విచార మేల? 166

సీ. పెఱికి తెత్తుము మే శేషుభీకరదంష్ట్రలు
పుడిసిలింతుము మే మహాంబుధులనెల్ల
బెడఁచేతలోఁ జేతఁ బుడమియు నాకాశ
మడుతుము మే పొడిపొడి యగుచు రాల

భ్రింగివత్తుమె పోయి మృత్యువునై నను
గూలద్రొబ్బుదుమె దిక్కుంభితతుల
బంధించివత్తుమే పవనునిఁ జలమునఁ
బగులవ్రేతుమె కులపర్వతములు

గీ. తృణముమాత్రము రాముఁ తేజ మెంత
వారిసైన్యంబు లన నెంత వారి దెచ్చు
మారుతాత్మజుఁ డన నెంత పోరఁ గూల్పఁ
దమకు నిమిషంబు పట్టదు దానవేంద్ర. 167

వ. అని యిట్లైఅంగునఁ బ్రగల్భవచనంబుల దనుజేంద్రు నిమనసు
రంజిల్లంజేసి మఱియును బెక్కుచందంబుల గదలు సాఁచుచుఁ
బరిఘుంబులు ద్రిప్పుచు ముసలంబు లూచుచుఁ బరశువు
లెత్తుచుఁ దోమరంబులు సూపుచుఁ జాపంబులం గుణధ్వనులు
గావించుచు శరంబు లేర్చుచు మిన్నువగుల నార్చుచును నేక
రాక్షసులు సమరంబున కట్టాడుచు నిల్చిన నచ్చెరువంది
తొమ్మిదియగడ్తలు చక్కం జేయించి రసాతలంబు మొట్ట
జలంబు నింపించి సవప్రాకారంబులు సవరింప నియమించి సకల
ద్వారంబులఁ గార్చిచ్చులఁబోలినదానవులం బడికోట్ల నుంచి
మొగసాల నటువదిలక్షలతో నుండు మనిస్తూలకంఠుని
నియోగించి కిన్నరగంధర్వ సిద్ధవిద్యాధర గరుడ నిర్జరపన్న
గాదుల కభేద్యంబుగాఁ గావించి కొలువు చాలించి ప్రథా
నులం బిలిచి దానును తనతల్లి యగుచిత్రగంధిపాలికిం జని
తద్వృత్తాంతం బంతయు నివేదించి యిట్లనియెఁ. 168

ఉ. వచ్చెడివాఁడుమర్త్యుఁడట వానికిఁ దోడట కోటిబా ర్గొగి
వచ్చిచతుస్సముద్రము లవార్యత వాకట చాటి యీడకుం

జెచ్చెర నేగుదెంతురట సేనలఁ దామును ఘోరమైనకా
ర్చిచ్చుపయిం బడఁశలభసేన గడంగినయట్లు కాదటే. 169

చ. అదియునుగాక పంక్తిగళుఁడారఘురామునిదేవిఁ దెచ్చి తా
దుది సుఖవృత్తిలేక మఱి ద్రుంగె రఘూద్వహుఁ డిప్పుడుం
దగఁ,సుదతిని గూడివచ్చెనట చోద్యము గానటుగానవానిపై
ల్లదరఁగఁ జంపి సీతఁగొను దందఱు మెచ్చుఁగళాశ్వతంబుగన్.

చ. అన విని భీతినొంది తనయాత్మజుఁ గన్గొని చిత్రగంధి యి
ట్లను నకటా తనూభవ దురాత్ములకైవడి నిట్టివాక్యముల్
కనికర మింతలేక పలుకందగునా రఘురాముభార్య నీ
జననిసుమయ్య యన్యసతిచాడ్పునఁజూడకు మెన్నిభంగులన్.

ఉ. రాముఁడు మోక్షకర్తయలరాముని దేవిరమావధూటి యా
రాముఁ డెనంకిగాదె మనరావణముఖ్యనిశాటులెల్ల సం
గ్రామమునందుఁ గూలుట పరామరిసింపుము మర్త్యవేషుఁడై
భూమినిఁ బుట్టుఁగానిరఘుపుంగవుఁ డాదిని విష్ణుఁడే సుమీ.

ఉ. ఆదిని మత్స్యరూపమున నంబుధి సొచ్చియు సోమకాసుకు
న్మోది సుర ల్మునీంపఁగను ముఖ్యముగాఁ దనప్రాభవంబునన్
వేదవతీపురంబునఁ బ్రవీణత నుంచె జగత్ర్పసిద్ధిగన్. 173

వ. అని మఱియు ననేకవిధంబులనతం డవతారంబులు సలుపువిధం
బులును మహిమంబులును దక్కినప్రకారంబులును సీత యాది
పరంజ్యోతి యగుటయును దదీయసామర్థ్యంబును నెఱింగించి
వెండియు ని ట్లనియె. 174

గీ. ఘనుని రాముని మానవుగాఁ దలంప
వలవ దాతఁడు పూనినవార్ధ లెత

కోట లననెంత సీ పనుమాటలెంత
అతని కివియెల్ల నడ్డమే యక్కటకట. 175

గీ. వెలయునజు వరములకు గర్వింపవలవ
దట్టి బ్రహ్మను బుట్టించి నతఁడె యితఁడు
అట్లు కావునఁ నాదేవుఁ డలిగెనేని
పద్మజునియాఁపు లెందుకు పనికిరావు. 176

వ. అదియునుంగాక చరంబు లనుకూలంబులైనను నీవు విరించిని గోరునపుడు పురుషులచేఁ జావు లేకుండ నడిగితివిగాని సతులఁ దలంప నేరవైతివి అది యెప్పుడు నాహృదయంబునఁ దవిలి యుండు రాముఁడు సీతాసమేతుఁడై యరుదెంచుకారణం బేమొకో యెఱుఁగరాదు అయమ్మహామాయగాని సామాన్యమానవకామినిగాదు. ఇక్కలహంబు మాని యప్పురాణ పురుషుం డగురామచంద్రుని కెమరుగాఁ జని శరణుచొచ్చి బ్రతుకుట మహాకర్తవ్యం బని పెక్కుదెఱంగులం దెలుప రోగికిఁ బథ్యంబు రుచింపనితెఱంగున నమ్మాటలు చెవిసోఁకక చూత మెట్లయిన నేమి భయం బని దిగ్గన లేచి చని సమర ప్రయత్నంబున నుండె నంత [1]రామచంద్రుండును నక్షత్రనిచయంబులనడుమఁ జెలువమరు సంపూర్ణచంద్రుని ధిక్కరించుచు

---

1. ఈక్రిందిరీతిని పరిష్కృతిలో నున్నది. ద్వితీయాశ్వాసము ముగియ లేదు.

సీ. శ్రీరామచంద్రుండు సీతాసమేతుఁడై కమనీయతరనిశాకరునికరణి
సీనాసమేతుఁడై చెలువొప్పగా వచ్చె ననుచుఁ బార్వతికిని హరుఁడు చెప్ప
నమ్మహాదేవియ ప్రమథంబులు బొంది యటమోఁదివృత్తాంత మంతచెప్పి
మనినఁ జెప్పుఁ డొడంగె నఖిలవృత్తాంతంబు దాఁతాయణీప్రేరు దనరఁజూచి

సకలసేనామధ్యంబున రాఁదొడంగె ననివినిపింపఁ బార్వతీ
మహాదేవి యటమీఁదివృత్తాంతం బేమయ్యె ననినిజేశుం
డగు మహాదేవునింబ్రార్థించుచుండె నంత. 117

ఉ. శ్రీకరమూర్తి హరి నృపశేఖర నిర్జరబృందవందితా
ప్రాకటవైభవస్ఫుట శుభాకరమస్త్ర గుణాభిరామ శో
భాకరుణాంతరంగ భవభంజన కౌశిక యజ్ఞపాల యి
క్ష్వాకుకుల ప్రవర్ధన శివాధిపమిత్ర పవిత్ర భాస్కరా. 178

మాలిని. కుటిలదనుజజైత్రా గోపతిస్తోత్రపాత్రా
పటుతరవరగాత్రా భానువంశాభిమిత్రా
ఘటితనిగమసూత్రా గాఢవిద్యావిచిత్రా
భటకవినుతిపాత్రా పద్మినీపత్రనేత్రా. 179

గద్య. ఇది శ్రీమదేయకూర్తినివాస లక్ష్మీన్నసింహకరుణాకటాక్ష
సంప్రాప్త మహాకవిత్వ విద్యావిచారిణ సుసహితాంధ్రగీర్వాణ
భాషాప్రవీణ సంగీతలక్షణధురీణ సకలపిద్వన్మిత్రాత్రేయసగో
త్రపవిత్రధర్మనార్యపుత్ర సిద్ధాటిమహీసురరాజీవ్నవప్రవర్ధ
మానభాగధేయ సకలవృషవిధేయ వినయవిధేయ మర్దన
నామధేయప్రణీతంబైన సీతాపరిణయం బను మహాప్రబంధము
నందు ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

సీ. సకలకల్యాణగుణమూర్తి సాధువర్తి
వేదవేదాంతతత్త్వార్థవిమలహృదయ
రాఘవవ్యామి బలయుతు రమణిఁ గొలువ
వాయుజుని గూడి వచ్చెచు జచ్చినపుడు.

శ్రీరస్తు.

శతకంఠరామాయణము

తృతీయాశ్వాసము

*గీ. శ్రీకరణకార రాజ్యలక్ష్మీవిహార
హార గోహార హీర నీహారతార
తారకాధీశ తాప భూధర తుషార
సారకీర్తివిహార పోచమనృపాల.

*క. శ్రీరమణీయగుణాకర, కారుణ్యాభవాంబురాశికల్లోలధవ
శ్రీరంజితవరవైభవ, ధారణసత్కీర్తివిహార ధర్మనృపాలా.

వ. అవధరింపుము సీతారాములు చతుస్సముద్రంబులు గడచి లంకాపురంబు నకుం జని గోపురప్రాకారధర్మహర్మ్యనర్గంబుల నెట్లు సాధించి రెట్లు త్రైత్యునిం దునిమిరి తద్వృత్తాంతం బంతయుం సవిస్తరంబుగా వినిపింపు మని శాంకరీదేవికి శశాంకశేఖరుం డిట్లనియె.

ఉ. రాముఁడు సద్గుణాకరుఁడు రాక్షసలోకభయంకరుండుర్వీ
భూమిజతోడఁగూడి పటుభూరితరాక్రమశీలుఁడై బల
స్తోమము లందఱు న్వినఁగ కూరులు మీరలు సంగరంబులో
భీమపరాజయంబులకుఁ బిక్కటికయ్యిండుఁ డటుంచుఁ జెప్పుచున్.

వ. మఱియంతు సుగ్రీవాంగదహనుమంతజాంబవద్విభీషణులం గని దుర్గంబుల సాపరణంబుసేయుం డని నియోగించి వాలితనూజుం డైన యంగదు నవలోకించి యిట్లనియె.

గీ. దక్షిణద్వారమున...

వ. అవధరింపు మంతఁ బార్వతీదేవికి మహాదేవుం డిట్లనియె. అట్లు సకలగుణాభిరాముండును రమణీయఘనశ్యాముండును సా
మాదిశ్రుతసంపన్నుండును ఆపన్నజనకల్ప మహీజాతుండును మహీజాధినాథుండు నగురఘువల్లభుండు హనుమచ్ఛికా
మధ్యంబున సకలసేనాసమేతుండై వచ్చి వచ్చి. 2

మహాప్రగ్గ. కనియెఁ రామకీర్తీశాగ్రణి యచట మహోత్కంత
దీపింపఁ జంచ, ద్ఘనసర్వగ్రాహనక్రోగ్రకమఠవిలుఠద్గ్రాహపాఠీన
క్రల్లో, లనటచ్ఛేఫాలభాస్వల్లసదసితకలాహారరాజీవషండా,
త్కాన దుద్ధూతాస్య దృక్చక్రబకముఖుతా క్రాంతభద్ర్ 3
సముద్రక్.

గీ. అలరి యీరీతిఁ గనుఁగొని యసుజతనుజ
దనుజమనుజ వనచరసంతతులు గొల్వ
నఖిలవాద్యధ్వనుల్ మిన్ను నదరఁ జేయ
రాఘవుఁడు వచ్చె దుగ్ధాంబురాశికడకు. 4

వ. ఇట్లు రామభద్రుండు సుధాసముద్రతీరంబుఁ దోరంబుగాఁ
జేర మారుతనందనుండు సంతుష్టాంతరంగుండై తనచేతో
భాగంబున వీఁపునఁ జంకల భుజంబుల గరంబుల దేహంబున
నుండిన రాఘవసీతాదులను భరతశత్రుఘ్నులను లక్ష్మణ
విభీషణులను సుగ్రీవాంగదప్రముఖుల నందఱి డించి రఘు
వరునకుఁ బ్రదక్షిణంబు గావించి నమస్కరించి పురోభాగం
బునఁ గరంబులు మొగిడ్చి యున్న మరున్నందను నవలో
కించి తననయనంబులఁ గరుణారసహర్షంబులు దొరుఁగ సరస 5
మధురవచనంబుల నిట్లనియె.

గీ. అన్న పవనజ నీసుతోత్పన్న తంబు
పెంపుసొం పిక నెట్లు నుతింపవచ్చు
నే మొసంగిన దీతెడి నీఋణంబు
అనుచు దీవించె శుభదవాక్యముల నపుడు. 6

సీ. సీతయుఁ దనవిభుచెవిసోక హనుమంతు
నెలమిమై వీక్షించి యిట్లు లనియె
నవ్వేళ రావణుం డట్లు వనంబునఁ
గఠినదైత్యస్త్రీలఁ గాపువెట్టి
బాధగావింప మ్మాతఁబాయునట్టి దుఃఖ
ఖంబున వ్రాలి దేహంబు మఱచి
ప్రాణంబులెల్ల వెల్వడుసమయంబున
నరుదెంచి రామజయంబుఁ జెప్పి

గీ. జీవములు నిల్పి రక్కసుఠీవిఁ జెఱచి
పతినిఁ గూర్చెద ననిచాలఁ బ్రతినచేసి
మరలఁ జని నాయకునకు నే మనుటఁజెప్పి
యభిబంధించి సకలసైన్యములఁదెచ్చి. 7

గీ. శత్రువులనెల్లఁ జంపించి జనవరేణ్యు
చే విభీషణుఁ గరుణింపఁజేసి పిడప
నన్ను నావిభుఁ గూర్చితివన్న యెచటఁ
గన్న నీవంటిబంధుండు గలఁడె మాకు. 8

చ. అన విని మోదమంది మరుదాత్మజుఁ డార్యవరేణ్య ధరాసుతం
గనుఁగొని యేఁగుదెంచి పదపీఠమఁ గాదె తరింపఁ జెల్లభారముల్
వినుతికి నెంతవాఁడ నచలేకని మర్కటుఁడన్ మహాత్మ మీ
యనుమతిఁజేసి యొట్టిపనులైన ను సాధ్యముగాక తక్కునే. 9

ఉ. ఎల్లనిలింపవర్గములు నెల్లనిళాటులు నెల్లరాజులున్
ఎల్లవనేచరుల్ పొగడ నెల్లమునీంద్రులు సంతసిల్లఁగా
నల్లన మీరుచూడఁ జతురబ్ధుల వాలమునాఁచి యందుపైఁ
బెల్లుగ సేనలెల్ల నడిపింతుఁ దలంకకు రాఘవేశ్వరా. 10

చ. అన విని రాముఁ డిట్లనియె నద్భుతసంభ్రమముల్ పెనంగఁగా
ననిలజ నీవు గల్గ నులుకందఁగ నేటికి నెల్లశూరులన్
ఘనముగఁ జేప్ప మొక్కదరి గ్రక్కున నవ్వలికార్య మెంగనే
నొనరఁగఁ జక్కఁబెట్టెద మదుగ్రశరంబుల నాహవంబునన్.

ఉ. ఈవనధుల్ తరింపఁ జను నెల్ల కపిఱంగుల నందుమీఁదటన్
దేవమునీంద్రులున్ ధరణిదేవతలున్ జయసిద్ధిగా వెసన్
దీవనలీయ దైత్యుని వధించెద మానులనెల్లఁ బ్రోచెదన్
దేవబుధప్రియాత్మునకుఁ దీరనికార్యము లెవ్వి చెప్పుమా.

ఉ. ఎవ్వఁడు విప్రవర్గముల కెగ్గొనరించు నతం డిహాంబునన్
దవ్వగుఁ జేయుకార్యము వృథా యగు మోక్షఫలంబు
దూర మా, నెవ్వఁడు విప్రవర్గమున కెగ్గొనరింపఁ డతం
డిహాంబునన్, మవ్వముగా సుఖించును గ్రమంబున మోక్ష
ఫలంబులుం గనున్. 13

సీ. పరధనాపేక్షకుఁ బొలుపొందినవాఁడు
బరభామినీక్రీడఁ బరఁగువాఁడు
విప్రుల వధియింప వెఱపునొందనివాఁడు
స్వర్ణాపహరణంబు సలుపువాఁడు
గురుదారగమనంబు గోరిచేనెడివాఁడు
భ్రూణహత్యలనెల్లఁ బొందువాఁడు

దేవతాద్రోహంబు దేరి చేసెడివాఁడు
దగవున లంచంబు దట్టువాఁడు
గీ. వివిధక్రీడలసుఖమున వెలయువాఁడు
మిత్రులను గూడి శత్రుల మేలువాఁడు
సకలవిధముల నశియించి జమునిపాలి
కరిగి నగకాబ్ధిలో మున్ది యూర్తినొందు. 14

ఉ. కాన మహీసురావలి నకారణ మీశతకంఠుఁ డేఁచునుం
గాన జయంబులేదు మృతిగల్గుట సిద్ధమె యెన్ని భంగులఁ
మానినిజనాభిపోక్తి గరిమ న్మన కెప్పుడుఁ గల్గుఁ గావునఁ
దానసచేసి యుద్ధమునఁ దప్పదు గెల్పుహనూమదాహ్వయా.

గీ. నీకుఁ దక్కఁగ నీవార్ధి నెగసి గడువ
నెవ్వరికిఁ జెల్లునో యాంజనేయ వినుము
ఘనుఁడ వీ వుండ మాపరాక్రమము నెగడె
నమితగుణవంత హనుమంత యక్షయాంత. 16

గీ. జాగుసేయకు మిఁక సురల్ సన్నుతింపఁ
బనుపు బలములనెల్ల శుభస్థ శీఘ్ర
మనెడివాక్యము నిజ మని యాత్మ నిలుపు
ప్రతిన చేపట్టి కీర్తులు వడయు మనఘ. 17

మ. అనినఁ జువ్వున మిన్నుముట్టి ధృతిమై సందంద లంఘించి చ
య్యన రామాంఘ్రియుగంబునంబడితదీయాజ్ఞావిశేషంబునం
దనపై నిర్జరు లంచలుం గుసుమముల్ దట్టంబుగాఁ గుర్వ
నొయ్యన నార్చెఁ రవిపుత్రముఖ్యకపు లాహా యంచు
దీవింపఁగన్.
13

శా. దేహం బభ్రము సోఁకఁ బెంచి సితవార్ధిఁ డాసిసైన్యావళుల్
హూహూకారముసేయ రాఘవుఁడు దా నానందముంబొంద ను
త్సాహం బొప్పఁగ భూరివాల మపు డుద్దామప్రతాపంబునఁ
బాహుల్ ద్రిప్పుచుఁ జూఁచె దుగ్ధనిధిపైఁ బ్రత్యర్థి లుల్కన్
వెసన్. 19

చ. ఖివ్విధంబున బలవంతుం డగుహానుమంతుండు దిగంతవిశ్రాంత
యశస్సాంద్రుండైక్యతాంతునిపోలిక నంతకంతకుఁ బంతంబున
ధిక్కరించుచుఁ దనవాలంబు యోజనశతద్వయంబు పొడ
వును నేబది యోజనంబుల వెడల్పును గలుగ నిక్కించి కల
శాబ్ధిపైఁ బఱపి బ్రహ్మేంద్రులు గరుడ గంధర్వ యక్ష
రాక్షస కిన్నర కింపురుష సిద్ధ విద్యాధరబృందంబు లందంద
నవలోకించుచు నక్కజంబుగాఁ బెక్కువిధంబులనుతింప గదా
హస్తుండై మేరునగంబుచందంబునఁ ద త్తీరంబునఁ దోరంబుగాఁ
గదలక నిల్చి చెలంగుచు నెల్లదళంబులఁ గదలుం డని పెద్ద
యెలుంగునఁ బలుక రామభద్రుఁడును మహాశ్చర్యంబున
సితమొగంబును లక్ష్మణుదిక్కును జూచుచు ననేకవిధంబుల
వినుతించుచుండ సుగ్రీవాంగదజాంబవత్సుషేణాదులు ముం
దఱఁ దోఁకపై వీఁకనడువఁ బుడమిఱేఁడును జానకీపతియుండై
పుత్రపౌత్రసహోదరనిచయంబు పరివేష్టించి యరుదేర జయ
జయధ్వనులతోఁ జనుచుండె వెనుకొని సకలదళంబులు రాఁ
దొడఁగె నాసమయంబున. 20

సీ. వనధిలోపల గుభుల్లనఁ గొంద ఱుజకి యొ
య్యనఁ జని రటు చల్లులాడుకొనుచు

గగనభాగమున నొక్కటఁ గొంద ఱిరిగిరి
మేటివేల్పులచేత మెప్పుఁగొనుచుఁ
గుప్పించి డాఁటఁగాఁ గోరి కొందలు పెల్లు
లంఘింపఁదొడఁగిరి లఘువు మెఱసి
పవనజువాలంబుపైఁ గొందఱే గిరి
పెక్కుచందంబుల నిక్కుకొనుచు

గీ. రథములును గంధకరులుఁ దురంగతతులుఁ
బొంక మెప్పుఁగ నేఁగె నిశ్శంకతోడ
నతనిఁ బొగడుచు నందంద నాడుకొనుచు
నడువఁజొచ్చిరి కొంద ఱందముగ నపుడు. 21

గీ. సీత కవ్వేళ రాముండు చెయ్యి సాఁచి
ఘనరుషగ్రాహకర్కటకచ్ఛపములఁ
జూపుకొనుచును వేడ్కతో సుమఁడి లాండ
జాలి నిష్ఠురకలకలం బచట వినుచు. 22

శా. ఈరీతిం గపిసైన్యముల్ గొలువఁగా నింపొందుసీతావధూ
టీరత్నంబును దమ్ములుం దనయులుఁ కేవిం ముదం బందఁగా
శ్రీరాముఁడు ప్రసవాస్త్రవిక్రమమునఁ క్షీరాబ్ధి డాఁ టవ్వలఁ
ధీరోదాత్తత నిల్చె నిర్జరతతుల్ దీవింపఁగాఁ జెచ్చెరన్. 23

ఉ. చేరి వానరోత్తములు చేరిరి జాంబవదాదిముఖ్యులుం
బెరిరె విభీషణుండుఁ దననేనలతోఁ సకలక్షితీంద్రులుం
జేరిరి ఘోటకంబులును సింధుశబ్దుండములుఁ రథంబులుం
జేరె యరుత్సుతుం డొకఁడు చిక్కఁ సమస్తదళంబు లచ్చటన్.

మత్తకోకిల. మారుతాత్మజుఁ డిట్టిరీతి సమస్తసేనల నొయ్యనఁ
భూరివాలముమీఁదఁ బంపి యపూర్వవిక్రమశీలుఁడై

ధీరతం దనతోఁక మెల్లనఁదీసి పువ్వులవాన బృం
దారకుల్ గురియింప నిల్చె ముదంబు నెకొనఁగ నత్తఱిక్.25

చ. రఘుపతి తన్నుఁజూడ్కఁగఁ బరాక్రమ మాయ వించు ధీరసా
రఘునశరీరుఁ డైనకపిరాయఁడు చేయున నున్నకొండపై
లఘుగతి నెక్కి నిక్కి కుతలంబు వడంకఁగ నార్చి దోర్బల
ప్రకటితకీర్తిశాలి యని భానుజముఖ్యులు నన్నుతింపఁగన్.

చ. నగుమొగమెత్తి భానునిఁ జెనంకఁగ దొంకఁగదల్చి బాహా
వుల్, దగజల్పించి యంఘ్రిలుచితస్థితిఁ గూడఁగఁబెట్టి జొవ్వు
నఁగ, నగము వణంకఁ దూఁగి వదనంబు బిగించుచు రామ
చంద్ర భూరిగుణుఁ దలంచి దాఁటె బలుఱెక్కల నొప్పు
సురాద్రికైవడిన్. 27

చ. అపుడు సమస్తలోకములు నల్లలనాడె భయంబు పెంపుచే
నపుడు మహానిలంబు జగమంతయు నిండఁ దలంచి చూడఁగా
నపుడు పయోనిధుల్ గలఁగె నల్లన దేవత లాశ్చర్యమునుం
దపుడె యణంగె నంచు ముదమందుచు నుండిరి మాటిమాటికిన్. 28

ఉ. పావనియట్ట వనేచరులు ప్రస్తుతిచేయుచుఁ జన్నెదురొక్క
నఁ, బావిరి నేగుదెంచి తనవల్లభుఁ డైనరఘూద్వహుఁడ్
ధృతి, గ్రావకులేంద్రుఁ జూచి పొసఁగం బ్రణమిల్లి కరాబ్జ
యుగ్మమునఁ, బ్రీతిగ ఫాలమందున ఘటింపఁగఁ జేయుచు నిల్చె
ముందటిన్. 29

ఉ. అంతట రాముఁడుం బటుపరాక్రమ ముబ్బుగఁ జూచి [1]యా
హనూ,మంతుని శాంతునిఁ బ్రసన్నమనీషయుఁ బుణ్యవంతునిన్

1. యమ్మహాశాంతుని నిషయాంతకుని సద్గుణవంతుని శౌర్యవంతునిన్.

నిఁక, వింతగఁ గౌఁగిలించి కడువేడుక దీవన లిచ్చి వాఁటికిం
బంతముతోడ నిల్చెఁ దనపజ్జను సీత చెలంగుచుండఁగన్. 30
*వ. ఇవ్విధంబున రఘుకులేంద్రుండు సకలసేనాసమేతుండై నాఁటి
కచ్చట నిల్చి మఱునాఁడు ఘృతసముద్రంబును మూఁడవ
నాఁడు దధినిధియును నాలుగవనాఁడు సురాంభోనిధియును
గ్రమక్రమంబున హానుమదాభీలవిశాలవాలంబుపైఁ గడచి
జానకియుం దానును బవనసుతునిశిరోమధ్యంబున రథంబుపైఁ
దేజరిల్లుచుఁ బ్రతాపలంకాలంకార ప్రాకార ద్వారకవాటపరి
ఘూచమత్కారభర్మహర్మ్యశ్రీప్రాసాదగోపుర ఖాతకుంభ కుంభ
గంభీరవారణ రథతురంగభటబృందంబులం గలవిశేషంబులు
నక్కజంబుగాఁ బెక్కుచందంబుల నవలోకించుచుఁ జను

---

* ఈవచనములోఁ గొంతభాగము పరిషత్పుస్తకములో నీ సీసమున్నది.

సీ. ఈగతిఁగనినకులేంద్రుఁడు సకలసే
నాసమేతంబుగా నచట నిలిచి
మఱునాఁడు దానును మారుతపుత్రుని
శిరమున రథమ్మువైఁ జేలువ మెఱసి
ఘృతసముద్రము దాఁటె ఘూర్ణిల్ల జగములు
దధిసముద్రము దాఁటె ధరణి దిరుగ
సురసముద్రము దాఁటె సురలు సన్నుతిసేయ
వలనొప్ప హానుమంతువాలమనను

గీ. సీతయుఁను దాను రణకేళిసేమ వెలయఁ
దనర వేంచేసె నపుడు ప్రతాపలంక
గోపురద్వారప్రాకారగోప్యహర్మ్య
భర్మరథగజబృందమున్ బేర్మిఁ దలఁచి.

ప్రుడు సకలదిక్కులయందును బిక్కటిల్లుచు భూనభో
ముధ్వంబున నిరంతరంబుగా నిండి బలంబు లరుదెంచి శత
కంఠునిపురంబు డాసి కాహళమృదంగఢక్కాముఖభవావిధ
తూర్యనాదంబులు బోరుకలుగ మనుజదనుజశాఖామృగ
వాహినీసమూహంబులతో రఘునాయకుండు విడిసె బలంబు
లునుం దగినయెడల నుండిరి విభీషణసుగ్రీవాంగదముఖ్యులు
రాముసిచేరువ నుండిరి భరత శత్రుఘ్నలక్ష్మణకుశలవవిజ
యాదులు సేనాసమేతంబుగా సీతం బరివేష్టించి రాముసిం
గొలిచియుండిరి రఘువరుండును బట్టణంబు నెట్టన మట్టడి
వేయ నూహించి విభీషణసుగ్రీవాంగదజాంబవన్నరున్నంద 31
నానుజానుమతంబున.[1]

గీ. దక్షిణద్వారమున నీవు దక్షిణేశు
కరణి వానరబల మసంఖ్యంబు గొలువ
మెండుకొని పట్టు వదలక యుండు మనుచు
నంగదునిఁ బంపె నప్పు డత్యద్భుతముగ. 32

గీ. వివిధభంగులఁ బడమటిగవనియందుఁ
గ్రూరభల్లూకములు నూఱుకోట్లు గొలువ
నప్రమత్తుఁడవై యుండు మనుచు జాంబ
వంతు నటఁ బంపెఁ బటుబలవంతముగను. 33

గీ. ఋగచరోత్తము లరయ నూఱర్బుదములు
నేర్పుతోడుత మిముఁ గొల్వఁ దూర్పు దెసకుఁ
జనుఁడు మీ రని గోముఖపనసవృషభ
శరభులను బంపె సంగరోత్సాహమునను. 34

---

1. పరిషత్పుస్తకములో నిక్కడకు రెండవయాశ్వాసము పూర్తియైనది.

గీ. అంత మిగిలినసైన్యంబు నల్లనొక్క
మూఁక గావించి వారి నిమ్ముల నొసంగి
కదలు మనుచును శత్రుల్ కళవళింప
ను త్తరంబున సుగ్రీవు నునిచె నపుడు. 35

చ. వరుస విభీషణుం గొలిచివచ్చినదైత్యులఁ గొమ్మకొమ్మ కొ
క్కరిఁ బురికొల్పి వారలను గావఁ బ్రధానులఁజూపి యెల్ల భూ
వరనివహంబులం బిలిచి వాహిను లల్పములైనచోట మీ
రరయుచు నుండుఁడీ యనుచు నల్లనఁ దా నియమించె
నెఁచఁగన్. 36

ఉ. అందఱి నన్నిదిక్కుల రయంబుగ నేర్పఱుపం గణంకతో
గొంద ఱగస్త్య లూపఱ్ఱచును గొందఱు కొమ్మలు కూల
వ్రేయుచుం, గొందఱుఁ దత్కవాటములఁ గుంజరయూథము
రీతిఁ ద్రోయుచుం, గొందఱు గర్భముల్ వగులఁ గ్రొవ్వున
నార్పుచు నుండి రత్తఱిన్. 37

సీ. ఆసమయంబున నవనీశుఁ డగురామ
చంద్రుఁ డల్లన విభీషణునిఁ జూచి
యమ్మహాకుశలుని యనుమతిఁ గైకొని
మంతుకెక్కినహనుమంతుఁ బిలిచి
సేనల మమ్మును జేర్చితి విచట నీ
కృప నెల్లపనులు దిగ్విజయమయ్యె
నిటమీఁదికార్య మే నెన్ని భంగులనైన
ఘటియింపఁ జేయుదుఁ గాండములను

గీ. గాన నింతట నాశతకంఠుబుద్ధి
యెట్టిరూపున మెలఁగునో యెఱుఁగరాదు

రాయబారంబు తరుచరరాజ నీవు
[1]పోయినచ్చుటఁ గార్యంబు పొసఁగు ననుచు. 38

గీ. ఎల్లి పుష్కమి యాత్రకు నిది జయంబు
రమణ నీపేరఁ జంద్రతారాబలములు
గలిగియున్నవి చని శీఘ్రకంటఁ జూచి
మమ్ము నెఱిఁగించి చయ్యన రమ్ము పొమ్ము. 39

గీ. వనజసంభవుఁ డొసఁగినవరములకును
ముది మదింపకు మనిపల్కు మటకే మదించి
పోర నాచేత దగ్గులై పోయినట్టి
దశముఖానేకదైత్యులఁ దలఁపు మనుము. 40

గీ. లీలఁ బురుషులచేఁ జావు లేకయుండ
బ్రహ్మ గోరితి ననివాఁడు బలికెనేని
మించి యిచటికి నే నరుదెంచినట్టి
నాక తలపోయుమను మయ్య యోకపింద్ర. 41

*గీ. వెఱచెనేనియు నిప్పుడే శరణుచొచ్చి
మనుట మేలని యెఱిఁగింపు వనచరేశ
శరణుచొచ్చినవెనుక నాధరణిసురలఁ
జేయుదుండగములు మదిఁ జేర్ప నను ము. 42

---

1. ధీరతను జని యంతయుఁ దెలుపవలదె.

*వ. ఆదియంచుంగాక నీలంక నిశ్శంకబిరుదాంకంబుగా సాధించి వీకేతనంబు ధరాతలంబునం గూల్చి సకలసేనాసమేతుండనై సాకేతనగరంబునకుం జని సకలదిగ్విజయంబుగా సురగరుడయక్షకిన్నరగంధర్వసిద్ధవిద్యాధరామరేంద్రులచే మెప్పు గైకొని విజయంబు నొందెద మని చెప్పుము.

క. చను మని పంచిన నలరుచు
హానుమంతుఁడు రిపుక్ష్మాంతుఁ డనుపమవిద్యా
ధనవంతుఁడు బలవంతుఁడు
జనవల్లభుచరణపంకజములకు నెఱఁగెన్. 43

వ. ఇవ్విధంబున నమస్కరించిన నమ్మహోత్సుండు దీవింప నచట వీడ్కొని తా నరిగెడిమార్గంబున నున్నసుగ్రీవున కెఱింగించి అనుపవచ్చినవిభీషణు నునిచి సకలవానరదానవమానవనిచయంబులు జయజయధ్వనులు గావింప నరిగి ద్వారంబులం బలసియున్నమహోదానవులఁ బరికించుచు నదృశ్యశరీరుండై నవప్రాకారంబులు గడచి తనమహోకారంబుఁ గొందలు గని పఱిచెడివిధంబుఁ జూచి నవ్వుచు నరయవచ్చినవారల హుంకరించుచుం జనిచని పట్టణంబు వీక్షించునప్పుడు. 44

*గీ. అలరు నప్పారిరమ్యహార్మ్యశ్రేణి
కుంభకుంభప్రజంబులఁ గొమరుమిగులు
ప్రకటజాంబూనదాంభోజముకుళములను
సరసమగునట్టి మానససరసిఁబోలె. 45

---

*సీ. మహనీయతరహేమమంటపప్రాకారసౌదామినీరత్నశాలలందు
వజ్రము ల్దాపినవదుస చిత్తరువులు వ్రాసినకుడ్యము ల్వన్నెమీఱఁ
బవడంపుఁగంబొలు ప్రభవించు నెఱఁట్టు లలితమైనట్టివిలాసములును
సరసంపుమాణిక్యసంఘమ ల్గట్టినసారమా ముత్యాలచందువములు
గీ. నింపుమీఱంగఁ బటికంపు పెంపుసొంపు
సంపదల మీఱు పండిళ్లసరసవింత
సంతసము మీఱ నుండుశ్రీమంతి దనర
నాత్మగనె నంత నాంజనియాత్మజుండు.

ఆ ఇట్టిపట్టణంబు నింద్రునికై వడి
నేలుచుండ కీతఁ డేల క్రొవ్వి
[1]ఘనతకలుగుటకును వినయంబు భూషణ
మదియు లేమి జన్మహానిగాదె. 46

వ. అని యగ్గించుచు మఱియును జనిచని మరకతనీలప్రవాళ
మౌక్తికవైడూర్యపుష్యరాగాదర్శనేకరత్నఖచితాభ్రంకషసిం
హాసనంబున నూఱుతలలు నిన్నూఱుకరంబులును మిన్ను
ముట్టినపొడవును గలిగి గరుడగంధర్వసిద్ధవిద్యాధరకిన్న
కింపురుషదేవదానవోరగాష్టదిక్కారణశిరశ్శోభితం బగు
తలాటంబుఁ గాలం ద్రొక్కి నిక్కుచుఁ జెలులు వట్టిన దేవభూ
దేవదోషాసముదయంబులు కన్నుల నశ్రువు లొలుక
నులుకుచుం దగినపనులు సలుపఁ బ్రథానులుం దానును గొలు
వున్న శతముఖు నవలోకించి మహాద్భుతంబునొంది రావణునకు
నితనికి నసేకాంతరాంతరం బని తలపోయుచు నవార్యధైర్య
గాంభీర్యధుర్యుండై డాసి తదీయసింహాసనంబునకుఁ బురో
భాగంబునఁ దనవామలంబు దివిసోఁకఁ బెంచి వీకం జుట్టి తద
గ్రంబున నమ్మహాదానవేంద్రునికంఱుఁ బొడువుగాఁ గూర్చుం
డిన నతని దారుణాకారంబు శత్రుకంఠుండు గాంచి యాశ్చ
ర్యంబును భయంబును నభిమానంబును గోపంబును బరి
ణామంగఁ జింతించి యమ్మహావీరున కిట్లనియె. 47

శా. ఏరా యోరివనేచరాధమ భయం బింతైనను న్లేక ప్రా
కారంబుల్ వెసఁ దాఁటు కొల్లు మఱి వీకందాఁటి దుర్భిషణా

---

1. ధైర్యమేలచేసె వసుధేశుతో వీఁడు, బ్రతుకఁ జేరఁడయ్యెఁ బాపకర్మ.

కారం బొప్పఁగవచ్చుఁ బెట్లు తగ నల్కఁ నచ్చి నాముందటఁ
ధీరత్వంబున నిల్చుఁ బెట్టు లివి చింతింపఁ మహాశ్చర్యముల్.
1శా. ఎవ్వాఁ డంపిన నెట్టువచ్చితివి నీ వెవ్వాఁడ వెవ్వానికిఁ
బువ్వంబై యుదయించినాఁడ విట కేమూర్ధంబున న్వచ్చితీ
వెవ్వం డింతటిరూ పొసంగె మఱి పేరేమంద్రు విన్పింపరా
యిప్పోటం గలదానవుల్ గడు నిరుఁ హింసింతు రిట్లుండినన్.
ఉ. ఎవ్వానిఁగొల్తు వాతఁ డన నెవ్వఁడుదోర్బలమొప్పయుద్ధమం
దెవ్వని గెల్చె నింకతఁడు నెక్కడ కిక్కడ కేగుదెంచెనో
జువ్వున మత్పితాపములు చూడఁగ నూరకె నిన్నుఁబంపెనో
యిస్వీధ మెల్లఁ జెప్పఁగదరా దివిఁ జూచెద వింతగర్వమా.
వ. అనినవినిమహాకారుం డగుమరుత్కుమారుండు నిశ్శంక
నీరాతంకమనఃపంకజుండై ప్రతాపలంకారమణుం డగుశత
ముఖునిం జూచియుఁ జూడనివిధంబున నిరాకరించుచు
నిట్లనియె. 51

గీ. ఓరిదనుజాధమాఁడ వినరోరి రాము
నప్రతిద్వంద్వశౌర్య నాహవవినోదుఁ
బరమధార్మికు జానకీప్రాణనాథుఁ
ద్రిభువనాధీశు నధికులు దెలుప వినవె. 52

సీ. పదిరెండు నేఁడుల బాలత్వమునసనుండి
తాటకిఁ గూల్చినధరణివిభుఁడు
కౌశికుయజ్ఞంబు గావించి గౌతమ
సతిశాప మణఁచినశాంతమూ ర్తి

---

1. ఈశార్దూలమునకు పరిషత్పత్రికలో నీయర్థమేకల యీషద్భేదమైన యుత్పలమాల కలదు.

త్రిపురాంతకునివిల్లు దెంచినబలుమేటి
జానకిం బరిణయం బైనఘనుఁడు
ముదముతోఁ బరశురామునిగర్వ మణఁచిన
దశరథరాజనందనుఁ డితండు
గీ. సత్యశీలుండు సద్గుణశాంతమూర్తి
నీలవర్ణుండు త్రిభువనపాలకుండు
శిష్టజనపాలదుష్టసంశిక్షకర్త
రమ్యతరవర్తి జానకీరామమూర్తి. 51

సీ. చిత్రకూటాద్రిని సేవించి శరణన్నఁ
గాకాసురునితప్పు గాచినాఁడు
పటువిరాధుని జంపి భద్రాద్రి పసియించి
ఖరదూషణాదులగర్వ మడఁచి
శబరిని రక్షించి చనుదెంచి ఋష్యమూ
కాద్రిని నున్నట్టిభద్రమూర్తి
వనచరేంద్రుం డైనవాలితమ్మునితోడ
సరసంబు గావించె సరస మెసఁగ
గీ. సతనికిం బ్రీతి యగునట్లు లాబలాఢ్యుఁ
డైనవాలిని నొక్కమ్మునందుఁ గూల్చి
కలితసుగ్రీవుఁ బట్టంబు గట్టినాఁడు
విభుఁడు దశరథరాజభూవిభుఁడు నీచ! 54

సీ. ఎఱుఁగవే రావణుశిరములు పదియును
ధరణిపైఁ గూల్చుప్రతాపమహిమ

[1]యెఱుఁగవే కలనిలో నలఘుబలోదీర్ణ
నకుఁంభకర్ణ గీటణఁచువిధము
తలఁపవే యింద్రజిద్వారుణా ద్రినిఁ గూల్చు
భూరిదోర్దండదంభోళిఘనత
దెలియవే లంకకుఁ దివిరి విభీషణుఁ
బట్టంబు గట్టినపటువివేకి

గీ. నట్టిశాత్రవసంహారుఁ డాఁశ్రీవ్య
హుండె మాస్వామి యతనికి నూడిగములు
సేయుచుందుము నే మొదల్ చేసి పెక్కు
వనచరులము మహీసుధావనచరులము. 55

క. నాతండ్రి వాయుదేవుఁడు
నాతల్లి దలంప నంజనాదేవి మదా
ఖ్యాతంబు హనుమఁ డందురు
భూతలపతిఁ గొల్తు జయముఁ బొందెడికొఱకై. 56

*సీ. ఏలిక పనిబూని యేలంక కరుగుచోఁ
గంధి దాఁటితి నొక్కకాల్వకరణి

---

1. ఎఱుఁగవే ముందు సంగరమందు బలుఁ డైనకుంభకర్ణుని నేలఁ గూల్చు విధము.

*సీ. కమలాప్తబింబంబుఁ గబళింపగాఁ గోరి మత్స్యావల్లభురూపుమాపినాఁడ
శ్రీరాముసాజ్ఞచేఁ జెన్నొందఁ లంకకుఁ దనరంగ వారిధి దాఁటినాఁడ
వనమెల్లఁ బెరికి రావణుతనూభవుఁ డైనయక్షు శిక్షాప్తి నలరినాఁడ
దశకంఠపురమెల్ల దగ్ధంబు గావించి యసులచేఁ గీర్తి నందినాఁడ

గీ. వినర నాసాటి యెవరు నీవీటిలోన
వన్ను గెలువంగ గలరె నీ కున్నబలము

వసమెల్లఁ బెఱకి రావణుకుమారుని నక్షు
ధాత్రిఁ గూల్చితిఁ దృణమాత్రముగను
దశకంఠపుర మెల్ల దగ్ధంబుచేసితి
దివిజు లోహో యని ధృతి నుతింపఁ
బట్టవచ్చినవారిఁ బట్టపురాజునై
పెలుచ దండించితిఁ బెకఁ్కగతుల

గీ. మరలివచ్చుచు లంకిణియురము ద్రొక్కి
జలధి లంఘించి జానకిజయముఁ జెప్పి
నట్టికూరుండ నిప్పుడు నట్ల నిన్నుఁ
జూచి పోవచ్చినాఁడరా నీచహృదయ. 57

ఉ. వంచనలేక మోచికొని వచ్చితి సేనలనెల్ల వేగ దాఁ
టించితి నాల్గువార్ధులును తీవిగ వాలముమీఁద వాఁడె యే
లించె రఘూద్వహుండు తనదేవియుఁ దానును నిన్నుఁ
జంపఁగా, నెంచఁగ నీకు దిక్కు ధర నెవ్వఁడు చూడు
మిఁకోరి దుర్మతీ. 58

చ. అనవిని యప్పు డిట్లనె శతాస్యుఁ డిదేమిర యోరిమూఢ నే
మనఁ జనదంచునున్నఁ బలుమాటును రాముఁడు గీముఁ
డంచు న, మ్మనుజకులాధముక్ వినుతి మాఱొక్కని చేసెద
విట్లు వాఁడుచే, సినపని నాభటుం డొకఁడునేయు నిమేషము
లోనఁ జూచినన్.

[1]సీ. క్షుద్రమానవుఁ జెప్పి సుకృతాత్ముఁ డనుచును
బెక్కులు వలికెము వెఱ్ఱికోఁతి

లోన వారలఁ జూపరా దానవాధ
మా మదించకు రణమున మడియుఁగలవు.

1. ఈ సీసపద్యమునకు సమానార్థమైనసీసమే పరిష్కృతిలోఁ గలదు.

యెట్టిథార్మ్మికుఁడురా యింతినిఁ దాటక
నణఁచి పిన్నపుడె స్త్రీహత్యఁజేసె
నోకప్రాతవిలు వంచి వికలంబు గావించి
యిల మహాదేవున కెగ్గుచేసె
నాతికై నిష్కారణంబుగా నవ్వాలిఁ
బడనేసె నత్యంతపాప మెంచ

గీ. నట్టికాంతాజనాంతకు నట్టిశైల
జాధిపద్రోహి నట్టిమహాఘచిత్తుఁ
జెప్ప నేమున్న దికనీవు చేరినట్టి
వార్త విన్పింపఁగదరోరి వదరు లేల. 10

*సీ. అనవిని మది నాగ్రహం బంది శతకంఠు
తోడ నిట్లనె మరుత్సుతుఁడు గదిసి
యాదిదేవుని దేవతారాధ్యు ననఘాత్మ
శ్రీరాఘవుని నిందచేసితేని
యాయువు ద్రుంగు నీ కనుమాన మికలేదు
దిఙిజులు చెలఁగి నిందింతు రికను
అంతంబునకు రావణాసురుఁడును రాము
నిటువలె దూషించి యిలను గూలెఁ

గీ. గాన నీకును నెడ లేదు కాల మికను
నరవరునిచేత నీమరణంబు నిజము

---

*ఉ. వేగిర మేల నాకు నృపవీరుఁడు చెప్పు మటన్న సీతులక్
ష్మీగుణహీన చెప్పెదను నోరిమితో విను రామమూర్తి తా
న్వేగులవారిపల్లఁ దగ నీపరిభవపుమార్గ మంతయున్
దాఁ గనుఁగొంచు నన్నుఁ గని తత్పురి కేగు మటంచుఁ బెట్టినన్.

దురితవర్తివి దేవతాద్రోహి వరయ
నిన్నుఁ గనుఁగొన్న దోషంబు నిష్కృతాత్మ. 61

ఉ. నీ వెటు వోయెదింక మతి నేర్పున నీ కెటోఁగింప నేల సీ
తావిభుఁ డెల్లసేనల ముదంబున మట్టడిప్రేయఁ బంచి న
న్నీవిధితోడ నీహృదయమెల్ల నెటోంగియు వేగరమ్ము నే
నావలికార్య మెల్ల విశిఖావళిఁ జక్కగఁజేతు బొమ్మనెన్. 62

గీ. పురుషవర్ణంబుచేఁ జావుఁ బొరయకుండ
వరముఁ జేకొంటి ననెడికావరము వలదు
మించి జానకితోడ నేతెంచినట్టి
రాక తలపోయు మనిచెప్పె రామవిభుఁడు. 63

గీ. ఎన్నివిధములు నిను వధియించికాని
పురికి నరుగము కావునఁ బొసఁగఁ దనకు
నమరభోగంబు లన్నియు ననుభవించు
మనుచు నీతోడ నెటోఁగింపు మనియె నృపతి. 64

వ. అదియునుగాక బంధుమిత్రుల నాదరించుచు నాశ్రితులకు
నిల్లు చూటి లిచ్చుచుఁ బుత్రపౌత్రుల నలవరించుచు నరుచి
పరిహారంబుగా భుజించుచు నిష్కూఁడుదినంబులు సుఖియింపు
మని యెటోంగింపు మనియె వెనుక నెడ గలుగనేర దెన్ని
భంగులఁ దనప్రాణంబు లటచేత నునిచి సంగరంబున కరుగు
దెమ్మని పలికె పిదపఁ గరుణాసముద్రుండు గావున నేరాఁ
గమటం బిలిచి శతముఖుండును సంగరంబునకు భయంబు
నొంది శరణుచొచ్చెనేని కాతు నని యెటోంగింపు మనియె.
అ ట్లెఱింగిన నీవు చేసిన గో బ్రాహ్మణమునులబాధలు తీవి
యించెదఁ జెప్పు మని పంచిన వచ్చితి. ఇచ్చట నిన్నుఁ బురి

కొల్పుతుచ్ఛరాక్షసుల నమ్మకుము. అతం డాదినారాయణ మూర్తిగాని నరుండు గాఁడు. ఇన్నియు విచారించి వైరంబు విసర్జించి శరణుచొచ్చి బ్రతుకుము. ఆది సహింపకయున్న యుద్ధంబున కరుగుదెమ్ము పురుషులచేఁ జావు లేదని తలఁచితి వేని రామచంద్రునివెంట జానకీదేవి చనుదెంచుటెల్ల భవన్నాశనంబునకుఁ గారణంబు. తదీయప్రభావంబు దెలిసెద ననితలంతువేని మీతల్లిఁ జిత్రగంధి నడుగుము. అమ్మహాదేవి చేత నీవు త్రుంగుట సిద్ధంబని యనేకప్రకారంబులఁ బలికిన నులికిపడి ప్రళయకాలాగ్నిచండంబున మండుచు నూఱు మొగంబులు నుడివెట్టుచు హనుమంతునిఁ జంప నిశ్చయించి దూతధర్మంబు విచారించి యవ్వేళకు నదరుడిగి యాస్థానంబునం గల మహాదానవు లద్భుతంబున వినుచుండ నిట్లనియె.

శా. ఓరీమర్కట మద్భుజాబలము పెం పూనంగ శంకించుచున్
బీరంబెల్లను వీడి భృత్యులగతిన్ బృందారకుల్ గొల్వ నా
హారార్థ్యండగుమర్త్యఁజెప్పుచు భయంబందంద బుట్టించి నీ
వారూఢిన్ బహుభాష లాడెద వహో ప్రాణంబులే యొల్లవో.

సీ. వేర్చి పైఁబడఁబూని పెరిఁగి నల్దిక్కుల
నడరెడుకార్చిచ్చు నుడుపనేర్తు
సమయంబువచ్చిన ఝంఝానిలమునైన
నెఱి మెదలఁగనీక నిలుపనేర్తు
నాహవంబున జయం బనుకూలముగ మంత్ర
సిద్ధిజపంబులు సేయనేర్తుఁ
గదువేడ్క రథములఁ గరితురంగంబుల
నడిపింపనేర్తు నర్ణవముమీఁద

గీ. నిన్నియునుగాక పరమేష్ఠి యిచ్చినట్టి
వరము లున్నవి జమునైన సరకుసేయ
నట్టియసమానబలశాలినైన నన్ను
జానకీరాము లేదిరింపఁ జాలఁగలరె. 67

వ. అదియునుంగాక. 63

కం. మద్భీమతరనామమహానీయమంత్రంబు
సకలభూతగ్రహోచ్చాటనంబు
మద్బాహుదండంబు మత్తారి నృపకుమా
రాచలాభీలవజ్రాయుధంబు
మచ్చండకోపంబు మానిత బ్రహ్మాండ
భాండంబులకునెల్లఁ బ్రళయకరము
మున్మందహాసము మనసిజకమలభ
వామరావళికెల్ల నమృతవృష్టి

గీ. సకలలోకంబులకు నేనె చక్రవర్తి
నట్టి నాయుద్ధతికి నిల్చి యధముఁడైన
జనవరుండును నబ లగుజానకియును
దురము గెల్చెద రనుట యద్భుతము గాదె. 69

ఉ. ఇన్నియుఁ జెప్పనేల విను మీక్షణమందున నిన్నుఁ జంపి రే
పున్నతవృత్తి నేఁగి నృపు నుక్కణఁగించి తదీయకోమలిం
జొన్నసుగంధిఁ దెచ్చి బహుభోగపరంపరఁ దేలుచుఁ సుఖం
బెన్నఁగఁ గందు ధైర్యులు భళీయని సన్నుతిచేయ వానరా.

ఉ. చిక్కితి వెందుఁ బోయెదవు చేకొని మ్రింగెద నిన్ను రామునిఁ
దిక్కఁక నేది నీ కనుచుఁ దీవ్రరయంబున నాగ్రహించుచుం

బెక్కునిశాటకోటులను బిల్చి పనేచరుఁ ద్రుంపుఁ డన్న వా
రుక్కున నేగుదెంచి పటుహుంకృతిసేయుచురాఁగ నుగ్రుఁడై.
ఉ. ఓరిశతాస్య నే నోకఁడ నూరక చిక్కితి నంచుఁ బట్టుఁగాఁ
గోరితిచూడుచూడుమని గొబ్బున రాముఁదలంచివాయువ్యు
సారెకుఁ జీరి వాలము విశాలముగా రవిసోఁకఁ బెంచి దు
ర్భారశరీరుఁడై పెరిఁగె భగ్గున మంటలు నోరఁ బుట్టుఁగన్. 72
చ. [1]వెఅచిరి కొంద అత్తఱిని వీనిమహాకృతిఁ జూచి కొందఱుం
బఅచిరి సందుసందులను బల్విడి కొందఱు భీతిఁ బోవలే
కఅచిరి కొంద అప్పుడు శతాస్యమముం గరుణింపు మంచుఁ బె
ల్లఅచిరి యిట్టిరీతిఁ గడునాకుల మొందిరి దానవుల్ వెసన్.
క. శతముఖుఁడును హనుమంతుని
మతమంతయుఁ జూచి భయము మల్లడిగొనఁ గా
మతి నడలుచుండెఁ దక్కిన
హితులును నిర్విణ్ణులైరి హృదయము లులుకన్. 74
మ. హనుమంతుం డపు డుగ్రుఁడై దనుజలోకాధీశ్వరుఁ డాసిక్రో
వ్వున న ట్టబట్టుఁగఁ బూని తిప్పుడు మదం బువ్విళ్లూ నీకేల యం
చును ఘోరాశనిఁబోలుముష్టిహతిచే స్రుక్కంగ నద్దానవేం
ద్రుని నేలంబడఁ గూలఁగాఁ బొడిచె రుద్రుంబోలి లీలాకృతిన్.
గీ. ఇట్లు పొడిచినఁ బడి తలలెల్ల బగిలి
యబ్బురంబుగ నెత్తురు లుబ్బిపాటి
నపుడు మూర్ఛిల్లె నతనిసింహాసనంబుఁ
జూర్ణముగఁ దన్నె నమరులు చోద్యమంద. 76

---

1. ఈపద్యమునకే వేరుమాటలతోఁ బద్యమున్నది.

గీ. తన్ని యంతటఁ బోక యద్దనుజవరుని
ద్రొక్కి యున్నతలాటంబు దుస్సి తివిచి
యెపునను గొని యెప్పటిరూపుతోడ
నచట వీడొక్కని రఘుపతి నాత్మఁ దలఁచె. 77

వ. ఇత్తెఱంగున రఘునందనచరణారవిందమకరందబిందుపరంపరా
స్వాదనానందేందిందిరుండై మరున్నందనుండు తనకునెదిరిన
దైత్యులం బరిమార్చుచు సింహనాదంబు సేయుచుఁ గపి
సేనాభిముఖుండై వచ్చి పురోభాగంబున సకలదళంబులతో
నున్నసుగ్రీవునిం గాంచి యతనికిఁ దదవృత్తాంతంబుఁజెప్పి
సంభాషణలుగైకొని అచట వీడొక్కని సకలకపినాయకులు
దన్నెదురొక్కని గాఢాలింగనంబు గావించి పెక్కుదెఱంగుల
నభినందింప రయంబున నరుదెంచి అనుజత్రయపుత్రపౌత్రపరి
వేష్టితుండై జానకియుం దానును దనరాక కెదురుచూచుచున్న
రఘువరుం గాంచి వందనంబులు గావించి అనేకవిధంబుల
సన్నుతించి ప్రతాపలంకాపురికిఁ దా నరుగుట మొదలుగా
శతకంఠునితలలు పగులఁ బొడుచుట తుదయునుంగా
నంతయు నెఱిఁగించి రేపు లగ్గకునెలవు దయచేయవలయు
ననిన హర్షించి యక్కునం జేర్చి సీతయుం దానును బవ
ళంగుల దీవించుచుండె నంత నక్కడ. 78

క. దనుజేంద్రుఁ డంతకంటెను
మునుపడఁ దనమూర్ఛ దెలిసి మునుకొని సింహా
సనమును బొడియగుటకు మఱి
తనదుతలాటంబుఁ బోవ దానికి నడలెక్. 79

క. అడలి తనయిరు గెలంకుల
నడలుచుఁ గనుపట్టుబలునిశాటుల హితులం
గడుమంత్రుల నొగిమొగములు
ముడివడఁగాఁ జూచి భయదముగ నిట్లనియెన్. 80

క. ఓయి సచివేంద్రులారా
మాయురె యిపు డొక్కకోఁతిమాత్రమె యిట్టుల్
చేయఁగ నిందఱు నేమియుఁ
జేయఁగ లేరైతి రేమిసేయుదుఁ జెప్పుఁడా. 81

క. ఏలాగు నమ్ముదును మీ
రీలాగునఁ బిఱుకు లగుచు నిట్లుండఁగ నే
నేలాగు రాముఁ దునుముదు
నేలాగున బంటులుగను నేలుదు మిమ్మున్. 82

క. అని మనమునఁ గోపంబును
ఘనతరశోకంబుఁ బెనఁగఁగాఁ జింతాంభో
ధిని మునుఁగుచున్నదనుజేం
ద్రునిఁ గనుఁగొని యిట్లు లనిరి తూర్ణస్ఫురణన్. 83

క. ఏ మప్పుడ యేమఱుచో
నామర్కటుఁ డేఁగె గాక యటుచూడుము త
ద్గ్రామునిఁ జంపి మఱాతని
కోమలిఁ గొనివచ్చి నీకు గొబ్బున నిత్తున్. 84

*క. మాయట్టిమంత్రు లుండఁగ
నీయదవద యేల నీకు నిప్పుడె మమ్ముం

---

*క. మావంటిబంటు లుండఁగ, నీవేల యధైర్యమొంద నిప్పుడు మమ్ముక్
భావించి పంపు రణమున, సేవిధముగ గెల్చి రాము నిలఁ గూల్తు మొగిన్.

బాయక పంపుము యుద్ధము
చేయుదు మెడపకను నీదుచిత్తము రాఁగన్. 85

†క. వనజజుఁ డొసఁగినవరముల
ఘనత విచారింపవలదె కడిసిన నీకున్
వనచరులన నరవరులన
వినుతృణమాత్రంబుగాదె వివరింపంగన్. 86

క. సురలెల్లనీకు బెఱిచుచు
సొరిదిగ నేవింతు రనఁగ సురలు పనుపఁగా
నరుదెంచుబేలరామని
సరకుంగాఁ గొనఁగఁ దగునె సంగరధుర్యా. 87

క. దనుజేశ నీవు గడఁగినఁ
గనుఁగొనఁగా మృత్యువైనఁ గళవళపడు న
వ్వనచరులును గినచరులును
మనుజుఁడు గినుజుండు నిన్ను మార్కొనఁగలరే. 88

క. అని మంత్రులు బహుభంగులఁ
దనమదిఁ బురికొల్ప నసురధవుఁడు మహారో
షనయనమనస్కుఁడై య
ద్దనుజుల మన్నించి చనియెఁ దల్లియొదుటికిన్. 89

క. చని తల్లికి సాష్టాంగం
బొనరింపఁగఁ జూచి పుత్రు నొయ్యన విలస
ద్ఘనగాత్రుని నుతమిత్రునిఁ
గనుఁగొని దీవించి చిత్రగం ధిట్లనియెన్. 90

---

†క. సరసిజగర్భుఁ డొసంగిన, వరములు గలుగంగ నీకు వానరులును నా
నరు లనఁగ నెంతవారలు, పరికింపఁగఁ దృణము గాదె భండన మందున్.

గీ. అన్న నీమొగ మదియేమి విన్న నగుచు
నున్న దిప్పు డీవెన్నఁడు నుల్లమునకు
వంతఁ జెందవు నేఁ డిది వింత వొడమె
నేమి యొఱఁగింపు నాతోడ నెద్ది యైన. 91

సీ. అలిగెనో యుష్మదహంకారములు చూచి
యుగ్రుఁడై యిపుడు మృత్యుంజయుండు
మునుల నేఁచితి వని వనజసంభవుఁ డొండె
శపియించెనో కడుసాహసమునఁ
గింకరుల్ దానును శంక లేక కృతాంతుఁ
డురువడి దండె త్తెనో కడంగి
వరశరణాగతవజ్రపంజరుఁ డగు
రాముఁ డేతెంచెనో భీమముగను

గీ. వీఁక నెఱఁగింపు విన్నయం దాఁక నాకుఁ
గడుపులోపలఁ జెయివెట్టి కలఁచినట్టు
లున్న దిప్పుడు నీమోము విన్నదనము
గన్నయప్పటినుండి యక్కజముగాను. 92

సీ. అనవిని యాశతానసుఁడు దల్లికి హాను
మంతుండు వచ్చినమార్గములును
వచ్చి రామునిఁ జెప్పి వాదించు తెఱఁగును
వాదించి కణఁగించువైఖరియును
బట్టంగ వైతుల్యలఁ బంపువెట్టుటయును
బంపువెట్టినవారిఁ బదరుటయును
డంబుగాఁ దనదురూపంబు చూపుటయును
జూపి తన్నొగిఁ బొడుచుటయుఁ బొడిచి

గీ. తనదుసింహాసనము గూలఁ దన్నుటయును
బూని బిరుదుతలాటంబు వోవుటయును
మఱలి వనచరుఁ డేఁగినమహిమములును
జెప్పినను విని తల్లి మూర్ఛిల్లి తెలిసి. 93

గీ. అన్న శతముఖ మీతండ్రి యద్భుతంపు
వార్త నారదుచే విని వచ్చి మున్ను
నా కెటేంగింప నెఱుఁగుదు నీకు నట్టి
గోప్యమంతయు నెఱిఁగింతుఁ గోరి వినుము. 94

వ. జ్యోతిష్మయ మగునొకమహాశక్తి చతుర్దశభువననాయకయై
ప్రవర్తించుచుండి తనరూపం బగునట్టి *యోంకారస్వరూ
పంబున బ్రహ్మవిష్ణుమహేశ్వరుల నుదయింపఁజేసి జన్మ
పోషణలయకారులం గన్ని నియోగించి వారలకు సుఖంబులు
గఱపు మని తనకళల చే మువ్వురు కన్నియలం బుట్టించి అందు
శారద యనుచెలి నజునకు, లక్ష్మి యనుతరుణి నచ్యుతునకు,
గౌరి యనునారి శివునకు దయచేసి ప్రపంచంబు నడుపుచు
నందుఁ దనపూర్ణకళ యగులక్ష్మినిం బిలిచి యతిరహస్యంబుగా
నిట్లనియె. త్రేతాయుగంబున నీదుభర్త యగువిష్ణుండు
రాముండై రావణువధార్థంబునకు నటింపఁగలఁడు తత్కా
లంబున నీవు జనకునకు నుదయించి జానకీనామంబున రాము

---

* ఓంకారస్వరూపంబున విరాట్పురుషుం డగుమహారుద్రుం బుట్టించె
నారుద్రునివలన ముఖంబున బ్రహ్మయు భుజంబువలన విష్ణువును శిరంబువలన
నీశ్వరుఁడు వక్షంబువలన వానరాదులును నాభివలన నక్ష్వినీదేవతలును జాను
వ్రలవలన యక్షకిన్నర గంధర్వాదులును ఊరువులవలన నూర్వశీమేనకాదు
లును పాదంబులవలన మంగళపాఠకులను .....బుట్టించి. మొ.

నితో మెలంగఁగలవు. రావణుమరణానంతరంబున శతముఖుఁ డనునొక్కరాక్షసవరుండు పుట్టి పురుషులచేఁ జావులేకుండ బ్రహ్మచే వరంబులు గొని తరుణులం దృణీకరించు తన్నిమిత్తం బున రాముని వెంట నీవు చని యతనికి శక్యంబు గానిసమ యంబున శస్త్రాస్త్రంబులు ధరియించి యుద్ధంబుచేయుము అట్టి యెడ నేవచ్చి నీయందు నావహించి నీచేత శతముఖునిం జంపించెదఁ జను మని పంచిన భవన్నాశనంబునకుఁగారణంబగు చు సీత యన నుదయించినయది యని మఱియు నిట్లనియె. 95

సీ. సృష్టిపై విష్ణుండు దుష్టనిగ్రహమున
కై రాముఁడై పుట్టె నమరు లలర
వలనొప్ప నవ్విష్ణువక్షస్థలంబునఁ
జెన్నొందుశ్రీదేవి సీత యయ్యె
సరవి నాతఁడు పూనుశంఖచక్రంబులు
భరతశత్రుఘ్నులై పరఁగి రిప్ప
డాశేషుఁడుపర్యంకమై యుండు శేషుండు
సౌమిత్రి యన మించె జగమునందుఁ

గీ. గాన రాముండు మనుజుండు గాఁడు చూడ
నతనిఁ గొలిచెడుకపులెల్ల నమరవరులు
గాని శాఖామృగంబులు గావు నీవు
వారితోడుత వైరంబు వలవ దుడుగు. 96

గీ. బ్రహ్మదేవునిచేతను బడసినట్టి
వరముమాత్రన గర్వింపవలవ దట్టి
బ్రహ్మ నీతండె పుట్టించెఁ బరఁగఁ గాన
మించి తనతండ్రిపూన్కిఁ దప్పించఁగలఁడె. 97

గీ. కాన రాఘవు నెదుర శక్యంబుగాదు
తవిలి వారలపై విరోధంబు మాని
శరణు చొరుము దురాత్ములజాడఁ బోకు
జగతి బెబ్బులిపైఁ గోలఁ జాఁపఁ దగునె. 98

సీ. అని రామవిక్రమం బతనితమ్ములలాగు
తనయులవిధమును దరుణిసీత
మహిమంబులును హనుమంతు తెఱంగును
సుగ్రీవఘనతఁ దత్సతులగతియు
బలములచలమును గెలువరాకుంటయుఁ
బెలుచ విభీషణు భేదములును
దమనిజశక్తియు ధర్మసంఘటనయుఁ
బొడియుఁ గీర్తిసంపాదనమును

గీ. దెలిపియును బుజ్జగించియుఁ బలువిధముల
మనసుఁ గలఁచియు నీతి గా దనియు భయము
లొదవఁజేసియు బహుగతి నూఱడింప
నాగ్రహించుచు నుడుగక యసుర వలికె. 99

ఉ. రాముఁడు విష్ణుఁ డంచును బరాక్రముఁ డంచును నెన్నఁ
జొచ్చి తా, రాముఁడు విష్ణుఁడైనఁ దనరామసు రావణుఁ
డుగ్రశరూరుఁడై, ప్రేమను గొంచుఁబోవఁగ నభేద్యశరంబు
లఁ గూల్వరాదె యా, రాముసిచాపనైపుణి పరాక్రమముం
గనవచ్చె నిందులన్. 100

చ. అదియునుగాక నాఁడును నరాధముఁడుం బటువిక్రమంబు
లిం, పొదవఁ గనంగఁ జాలఁడె యపూర్వశరావళిఁ జేతఁ
బూన నే, పొదవెనె యాశరంబులును బూన సమర్థుఁడు-

గాఁడు వాని నా, పదమునఁ ద్రొక్కి సేనలను భస్మము
సేయుదుఁ జిత్రమాత్రమున్. 101

చ. చొనుపఁగ విష్ణుఁ డేడ మనుజుం డన నేడ మృషోక్తిచేత నా
మనసు కరంగఁ బల్కినను మర్త్యునకై భయమంద నేర్తునే
యనుపమయుద్ధమందు సుర లౌ నని మెచ్చు నృపాలుఁ జంపి
యా, తనితరుణీలలామను సతంబుగఁ గైకొను దెల్లకాలమున్.

[1]చ. అనుచుఁ బ్రధానులన్ దొరల నాప్తుల మంత్రుల నక్క
డక్కడ, ఘనముగ నుంచి మించి పటుకాండపరంపర లేర్చి
సాహసం, బునఁ జతురంగముల్ బలసి పొంగుచు నుండఁగ
రాముఁ దల్చుచుం, గనలుచు నుండె దండి శతకంఠుఁడు చండ
తరాగ్నికైవడిన్. 103

శా. రాముండుం బటుభేరికాహళమహారావంబు మ్రోయంగ ను
ద్దామస్థైర్యగుణాభిరాముఁ డగుచుం దర్పించి సైన్యంబులన్
వేమాఱుం బురికొల్పి సారెకును మార్కొనాదముల్ పెల్లుగా
భూమిం బిక్కటిలంగఁజేసి దినరాట్పుత్రాదులం బిల్చుచున్.

శా. లగ్గల్‌వట్టుఁడు పొండు పొం డని మహోల్లాసంబునం బంప
వా, రగ్గాఢధ్వని మెండుగావినిమహోగ్రాకారులై కొమ్ములున్
నుగ్గుల్ సేయుచు నయ్యగడ్డలును మిన్నుల్ ముట్టఁగాఁ
బూడ్చుచున్, లగ్గల్‌వట్టిరి దేవసంఘములు చాలం బొంగి
దీవింపఁగన్. 105

---

1 వ. అనిదిగ్గన లేచి తల్లికి నమస్కరించి రత్నశాలకుం జని సుఖా
సీనుం డైయుండె నప్పుడు. చ. వినయముతోఁ బ్రధానులను విశ్రుతమంత్రుల
నెక్కడెక్కడన్.

తృతీయాశ్వాసము

చ. జడిగొని పర్వతంబులుఁ గుజంబులు దెచ్చి కణంగి కోటలం
బొడిపొడిచేసి యందుఁగల భూరినిశాచరకోటులఁ ధరం
బడఁ బిడికిళ్లచే నడఁచి బాణపరంపర నుగ్గుచేసి బ
ల్వడిని వనేచరుల్ దనుజవీరులతోఁ ననిసేయఁ బూనుచున్.

వ. మఱియు ననేకప్రకారంబుల సకలకపివరులును లగ్గ యగ్గలం
బుగాఁ బట్టుచుండ వారితోడనే విభీషణుసైన్యంబులు పన
చరభల్లూకశార్దూలరూపంబులం దలపడిరి మనుజబలంబు
లును బట్టణప్రాసాదతోరణకుడ్యాదుల నమోఘబాణంబులం
బఱపి నేలం గలుపుచు నుండిరి. శతకంఠనిబలంబులు నింతిం
తని గణుతింప నలవి గాకుండఁ గదిసి పూర్వపశ్చిమసముద్రం
బులతెఱంగునఁ గోలాహలంబుసేయుచుఁ బిడికిళ్లంబొడుచుచు
గదల నడఁచుచుఁ గఠినపదంబులం దన్నుచు దీర్ఘదంతంబులం
గఱచుచు మోఁచేతులఁ దాటించుచు బలువిడింబులఁ బెనం
గుచు గజంబులకుంభస్థలంబులు వగుల మోదుచు హాయం
బులం బడ్రచ్చుచు రథంబులు భగ్నంబులు గావించుచు
రథికులం గూల్చుచు సారథులం ద్రుంచుచు భటుల నందఱం
ద్రెంచుచు నపారయుద్ధంబు గావింప వనచరభల్లూకశార్దూల
మనుజబలంబు లెల్లవిఱిగి పాఱి క్రమ్మఱం బురికొని పైత్యాల
మోదం గదిసి గదలు ద్రుంచియు ముసలంబులు పొడి
గావించియుఁ జాపఁబులు విఱిచియు నఱిచేతులం జఱిచియు
గళంబులు ద్రొక్కియు నింగికిమ్మట్ట నిక్కియు నఖంబులం
జీరియుఁ గుంభికుంభంబులం బగులఁబొడిచియు నలుకలు
మీఱఁగియుఁ బ్రతిపక్షులం దఱిమియు వాలంబుల మెఱిమియు
ముష్టిఘాతులం గ్రుమ్మియు వాలగోపుఁబులఁ జిమ్మియు గుఱ్ఱిం

బుల నదిమియు గుంజరంబులఁ ద్రుంచియు రథంబుల నుగ్గు
చేసియు రథికులం ద్రోచియు సారథులం జంపియు శరంబులఁ
ద్రెంచియుఁ బెక్కుచందంబుల నుక్కుమెజసి యక్కపివీరులు
పోర వారలంగని హర్షించి రామలక్ష్మణభరతశత్రుఘ్నులును
దనుజులపై నందంద నలిగి యాగ్నేయసాయకంబులు
పఱపినఁ గూలునేనుంగులును నేనుంగులతోడనే వ్రాలు
హయంబులును హయంబులతోడనే పాడియగురథంబులును
రథంబులతోడనే మడియురథికులును రథికులం గని పాఱలు
సారథులును సారథులదురవస్థలఁ జూచి తలంకుభటులును
విఱుగువింట్లును నుఱు ముగుశరంబులును బఱవియ లగుగద
లును దునియలై పడినముసలంబులును భిన్నంబు లగుపట్టి
సంబులును నుగ్గు లగుప్రాసంబులును దుత్తుమురు లైన
శూలంబులును బడినభిండివాలంబులును దన్ను కొనెడిదైత్యు
లును జచ్చిన వారిదాపునఁ జచ్చినయట్లు కదలకయుండుచాటు
సులును గతజీవు లైనదనుజులును జొత్తుపలవలె నెత్తుటం
జొత్తిల్లునిశాచరులును నవయవంబు లేర్పడక తునిసిన నక్తం
చరులును శోణితప్రవాహంబులును ప్రవాహంబుల నీఁదు
లాడు భూతబేతాళ శాకినీఢాకినీ గణంబులును గలిగి
యైదహోరాత్రంబులు చరణతలఘట్టనోద్ధూతధరాపరాగం
బుచేఁ ద్రికాలంబులును సూర్యచంద్రికాజాలంబులు నేరుపఱు
పరాకుండఁ బోరి కపులు సింహనాదంబులుచేసిన దేవతలును
పుష్పవర్షంబు గురియించి యభ్రతలంబున నిల్చి యాశ్చర్యంబు
నొందుచుఁ జూచుచుండిరి బ్రహ్మదేవుండును బ్రళయసమ
యంబు గాఁబోలు నని కాలంబు లెక్కించుచునుండె. ఏమును

రజతపర్వతగహ్వారంబున నీతోడం గదలకయుంటి నని చెప్పినఁ బార్వతీదేవి మహాశ్చర్యమానసయై యటమీఁద నక్కలహాం బేమయ్యె నది వినిపింపు మన వినుపించుచుండె నంత. 107

క. హాతశేషు లైనదానవు
లతిరయమునఁ గడుభయాత్ములై నల్దిశలఁ
గతిచెడి యఱచుచుఁ బాఱిరి
మతి సంతసమంది కపులు మలయుచు నార్వన్. 103

క. గిటగిట మనుచును నెత్తుట
దొటదొప్పగ దోఁగి యపుడు తొట్రువడంగాఁ
గటకట యనుచును గుండెలు
తటతట నదరంగ వివిధదైన్యము లొదవన్. 103

సీ. [1]అదె వచ్చె నగచరు లిదె డాసి రనుచును
గడుశరీరంబులు గంప మొంద
నల్లదే కొల్లగా భల్లూకతతి మించి
పొంచియున్నా రంచుఁ బోక మఱలి
మేదినీధరములుఁ బాదపంబులుఁ దమ
మీఁద వచ్చె నటంచు మెలఁగి తొలఁగి
యెందుఁ బోవుద మింక నేది దిక్కని తమ
చేష్టలు దటిగి మూర్ఛిల్లి తెలిసి

గీ. పుడమిమీఁదను జదికిలఁబడుచు నప్ప
టికిని లేచుచు నుఱుకుచు రీవి మెఱసి

---

1. మాఱుమాటలతో నిదియే వేఱొక ప్రతిలోఁ గొంత గలదు.

కొలువులోపలఁ గూర్చున్నఘోరవిపత
లుంఠనప్రాభవుని శతకంఠుఁ గనిరి. 110

శా. ఇమ్మూడిక్కున శతకంఠుఁ గాంచి మదిలో నేడ్పున భయంబుం
దగం, గ్రమ్మన సాగిలిమ్రొక్కి యక్కపులరాకల్ మల్లివీక్షుం
చుచున, దిమ్ముం జేకొని పిల్చినం బలుక కెంతే ఖిన్నులై
సారెకుం, దమ్ముం గావు మటంచు నిల్చినను దద్దైత్యేంద్రుఁ
డాశ్చర్యుఁడై. 111

[1]గీ. ఓరి దానవులార మీ కుల్లములను
వగవ నేటికి నే నుండ వలవ దుడుగుఁ
డేమివృత్తాంత మంతయు నెఱుఁగఁ జెప్పు
డిప్పుడే చని విదలింతు నెల్లరిపుల. 112

గీ. అనుచుఁ బలుమఱు నుడువఁగా నపుడు కొంత
మాట పొం దెఱిఁగియును నేమఱిక యతని
కభిముఖంబులతో నిల్చి యఖిలమంత్రి
వరులు విన నిట్లు పలికిరి వానితోడ. 113

సీ. దనుజేంద్ర మేము మీపనుపునఁ జని లగ్గ
పట్టిన వనచరప్రకరములును
బెక్కువిధంబుల నుక్కునఁ బోరాడి
నెఱి తప్పి మఱిచాల నేలఁ బఱచి
వెండియుఁ బురికొని విపులవాలంబులఁ
జుట్టియు ముట్టియు నెట్టుకొనుచుఁ
గఱచియుఁ జఱచియుఁ గఱినశైలంబుల
నడఁచియుఁ బొడిచియు నలుక మేఱసి

---

1. మాఱుమాటలతో నిదియే వేఱొకప్రతిలోఁ గొంత గలదు.

గీ. యుండునంతటఁ బ్రళయకాలుండువోలె
రాఘవుం డగ్ని బాణపరంపరలను
గప్పినను మనస్సైన్యంబు గలఁగి తలఁగి
పాఱఁగా లేక దగ్ధులై పడిరి యచట. 114

సీ. స్తనితభాషుఁడు చచ్చె శార్దూలవదనుండు
మడిసె రక్తాక్షుఁడు మహినిఁ గూలె
గతజీవుఁ డయ్యెఁ బింగళనేత్రుఁ డవనిపైఁ
గూలె నగ్నిముఖుండుఁ గుంజరాంగుఁ
డీల్గెఁ గరాళుండు నిలఁ గ్రుంకెఁ గపిలదం
తుఁడు చచ్చె శ్యేనుండు పుడమిఁ గలిసెఁ
జిత్రుండుఁ గర్కశగాత్రుండు మొదలైన
బంటులు పీనుఁగుపెంటలైరి

గీ. యేము గొందఱి మిటకు నీకెఱుఁగఁ జెప్పఁ
జాలునకుఁ దప్పి రాఁగ నీజాడఁ గంటి
మసురవిలయంబు సమకూఁతె నకట మీకు
నేమి చెప్పుదు దుర్వార్త లేము నొడివి. 115

చ. అన విని యట్టహాసము రయంబునఁ దా నొనరించి నేతఁదోఁ
గినయనలంబుచాడ్పునను గెంటక మండి సమస్తలోకముల్
మునుకొని మ్రింగఁటూను పెనుమృత్యువురీతిని హుంకరించు
చుం,దనదుప్రథానులఁ హితులఁ దప్పకకన్గొని వారి కిట్లనెన్.

ఉ. వింటిరె మంత్రులార మనవీటినిశాటులఁ బంపి క్రోఁతులం
గంటక మొప్పఁ జంపి నృపకాంతుని రావణుని నేలఁ గల్పి నా
కంటక మెల్లఁ బాపి కలకంఠినిఁ బల్లవపాణి జానకిఁ
వెంటనె తోడితెం డనుచు వేగన పంపిన శౌర్యసింహులై. 117

చ. మడిసిరి దైత్యులంచు దనమంత్రులు మానవవానరావళిన్
విడుచుచుఁ జెప్పవచ్చి రిఁక వీరల నే మనువాఁడ నిప్పుడే
తడయక పోయి రాఘవునిఁ దమ్ములతోడుతఁ జంపి క్రోతులం
బొడ వడఁగించి వత్తు నిఁక బూమెలుగాదె బలంబుఁ బంపినన్.

చ. కదలుఁడు నాసహాయమున గంధగజాశ్వరథాదు లేర్పడన్
వదలక శత్రులం దునిమి వత్తము వచ్చి ధరాసుతామణిన్
గొదకొని తెత్త మిట్టిరియెడఁ గోతుబు గీతులు నాకు నడ్డమే
కదనమునం దెదిర్చినను గండలుచేతు సురేంద్రుఁడైననున్.

చ. అన విని మంత్రులెల్లఁ బటుహాంకృతిమీఱఁగ లేచి నిల్చియో
దనుజవరేణ్య నీ వనుపఁ దారొక్కొన రాముఁ డనంగ నెంత పె
ల్లనలమునైన మ్రింగెదము యాజిని మృత్యువునైన నోర్తుమ
వ్వానచరు లేమి లెక్క జయవర్ధన ఘోరతరారిమర్దనా. 120

సీ. భండనవేది యేర్పఱిచి మతోక్థాగ్ని
దరికొల్పి పటుశర స్తంభమునను
బరఁగ విభీషణుఁ బశువుగ బంధించి
కపిసమిధల నవకముగ వేల్చి
చెలఁగుచు నసిపత్ర స్రుక్స్రువంబుల నేర్చి
రక్త మాజ్యంబుగా రమణచేసి
తనయసహోదరతతులతో రామునిఁ
బూర్ణాహుతిగ వేల్చి భూరిజలధి

గీ. నవభృథస్నానములుచేసి యలరుసోమ
యాజివై యుండు మీవు మే మపుడు హోత
లనఁ జెలంగుదు మీయుద్ధ మనుమఖంబు
చేసిననుగాని త్రిజగత్ప్రసిద్ధి గాదు. 121

మ. అనీయిక్కైవడి మంత్రులాడఁగఁ దదీయాలాపముల్ మొం
దుగా, విని తైత్యేంద్రుఁడు మిన్నుముట్టి సకలోర్వీభాగముం
గంపిలఁ, మనుజేంద్రుం దృణలీలఁ ద్రుంతు నని దుర్హార్దంబునం
దల్చెనెందు నొగిం జచ్చెడివారి కన్యజనవృత్తుల్ గానఁగా
వచ్చునే. 122

మ. మఱియుం బెక్కువిధంబులం గనలుచుఁ మత్తేభముం బోలె
మై, మఱిచెం బ్రోద్ధతుఁడై నిలింపతతి పల్మాఱుఁ భయం
బందఁగా, శిరముల్ నూఱేటి దివ్యసన్మకుటముల్ చెన్మొం
దఁగాఁ బూని భా,సురమూర్తాండశతంబురీతి ముఖముల్
సొంపార భాసిల్లఁగన్. 123

ఉ. ఆరయ నింద్రపావకయమాసురపశ్చిమరాణ్మరున్మహో
దారకుబేరముఖ్యభయదస్ఫుటఘోరతరంబు గండపెం
డేరము వామపాదమున ఠీవిగఁ బెట్టి కరంబు లన్నిటఁ
భోరున నస్త్రశస్త్రములు పూని రణంబున కుత్సహించుచున్.

చ. దనుజులు నూఱుకోట్లు తను దట్టముగాఁ గొలువంగ దివ్యకే
తనమణిచక్రపీఠశశిసుధాకరవద్విధాతపత్రవే
గనయసహస్రచిత్రతురగప్రకటాసమసూతఘుంటికా
స్వనయుతవిస్ఫురద్రథము చయ్యన నెక్కెఁ జగంబు కంపిలన్.

సీ. శతయోజనోన్నతి శతశిరస్సులమీఁదఁ
గన్పట్టుకేతనకాంతి దనర
భుజము లిన్నూటిపైఁ బొలుపొందుభుజకీర్తి
లరసి విద్యుత్కాంతు లమర దిశల
ముత్యాలపేరులు ముంగిళ్ల నల్లాడఁ
జామీకరచ్ఛాయ ఛత్ర మలర

విలసితమాణిక్యవిద్రుమస్థాపిత
హారము లక్కంతమునందు నమర
గీ. వెడలె నాయుద్ధకళ్యాణవేదిఁ జూడ
వేల్పుమూకలు నంబరవీథియందు
వెఱగు నందంగ దానవవిభుఁడు భానువంశజుని జూడ విజయుఁడై వచ్చినపుడు. 126

ఉ. అప్పుడు వారిధుల్ గలఁగె నష్టదిగంతమదేభయూథముం
దెప్పిరలేక మూర్ఛిలె మది న్భయమందుచు లచ్చి విష్ణునిఁ
గుప్పునఁ గౌఁగిలించె నదిగో మనపాలిటిమృత్యు వందఱుం
జప్పరిసేయవచ్చె నని చయ్యన డాఁగిరి దేవసంఘముల్. 127

చ. పదువురుమంత్రులుఁ యములభంగిని దండము లుగ్రచిత్తులై
వదలక పూని భేరులరవంబులు మిన్నులు ముట్టి గంధదం
తిదశకరాజి నెక్కి నలుదిక్కులు ప్రయ్యలుగాఁగ నార్చుచుం
బొదలుచు నాశతాననుని భోరునఁ గొల్చిరి తేజరిల్లుచున్.

చ. హరి రఘురాముఁ డంచును రమామణి జానకి యంచు వానరుల్, సురవరు లంచు గెల్పు లిఁక జొప్పడ వంచు రణంబు సేయకే, మరలు మటంచుఁ దల్లి పలుమాఱును దూతలఁ బంప నాత్మలో, నిరుపమవిక్రమస్ఫురణ నెట్టుకొనన్ వినఁడయ్యె నన్నటికిన్. 129

క. నానాముఖముల నటఁ చెడి
సేనాధ్యమునఁ జంద్రశేఖరుమాడ్కిన్
మానుగ శిరాలము భుజమునఁ
బూనుక రణకాంక్ష వెడలె భువనము వణఁకన్. 130

సీ. ఆవేళఁ గంకగృధ్రావళి పురివిచ్చి
యాడఁగాఁ దొడఁగె శతాస్థిమీఁదఁ
గరము నెత్తురువాన గురిసె సేనలమీఁదఁ
బిడుగులు వడఁ జొచ్చెఁ బుడమి వణఁక
వఱిడు లంతంతకు వాపోయెఁ దలలెత్తి
వెసఁ గొన్నిగొడుగులు విఱిగిపడియె
నెదురుగా నేతెంచె నేపుమీఁ బెసుగాలి
ముసువేది తురగముల్ మెల్ల విఱిగె

గీ. గడువిలాపించి యొఱలె నాకాశవాణి
చెలఁగి యడ్డంబుగా వచ్చెఁ జెవులపోతు
మఱియు ముందట నొకమహామలినమైన
[1]విధవరా లేఁడ్చెఁ బోయినవిభునిఁ దలఁచి. 131

మ. అవియెల్ల న్వోసఁ గాంచియుఁ వికృతకోపావేశుఁడై వూని
శాంతివిధుల్ దా నొనరించి మానసమునఁ ధీరాత్ముఁడై భేరి
కా, వివిధానేకమృదంగనాదము మహోర్వీం బిక్కటిల్లంగ
భైరవమూర్తి ప్రతిబింబమై తరుచర వ్రాతంబులఁ డగ్గఱెన్.

శా. ఈరీతిం గడు డగ్గఱం గపులు వైత్యేంద్రు వీలోకించి గం
భీరంబుల్ విడి హస్తకీలితధరాభృత్పాదపశ్రేణి ని
స్సారం బొప్పఁగ వైచి దానవమహాసైన్యంబు పెల్లార్వఁగా
మేరల్ దప్పివణంకుచుం బఱచిరెమ్మెల్ దూలి యాడాడకున్.

సీ. శతకంఠుఁ డనువాఁడు చనుదెంచె మనమీఁదఁ
బాతిపోవుద మె యీపాటిమనము

---

1. విధవ యెదురయ్యె సాధ్వివిభుని కంత.

దానవేంద్రుఁడు వాఁడె తర్లివచ్చెను రండు
వనచరులార యీవలికి నేఁడు
రాక్షసేశుఁడు మహారణము సేయఁగవచ్చె
జరుగుద మిఁక లెంక జాగు వలదు
కర్బురధ్వఁ డదె కాకతో నేతెంచెఁ
గదలుద మిటనుండి వదలి మనము

గీ. అనుచు భీతిల్లి తమలోన నాడుకొనుచు
సైన్యములు నక్కడక్కడ జరిగి విఱిగి
తిరిగి తోఁపక యెంతయుఁ దెలివి తప్పి
రూపములు మాఱి రంత విరూపు లగుచు. 134

సీ. గిరిగవ్వారముల కేగిరి మోహారంబులు
విడిచి కొందఱు కపు లడరుకొనుచు
రూపముల్ డాఁచి విరూపముల్ గైకొని
వ్రాలిరి కొందఱు వసుధమీఁద
దండముల్ గాని యుద్దండముల్ పనికిరా
వని కొంద ఱసురుల వినుతిఁ జనిరి
రామచంద్రుండె పరామరిసించు న
టంచు నల్గున శర ణనిరి కొంద

గీ. ఱెట్టితెఱఁగున వానరు లెల్లదిశలఁ
బఱవ వారలఁ గనుఁగొని భానుసుతుఁడు
వాగలకు రాముఁ గేల నొయ్యారముగను
జూపి యిట్లనె సైన్యముల్ చోద్యపడఁగ. 135

క. పాఱకుఁడీ భీతిల్లుచుఁ
దారకుఁడీ రిపులఁ జూచి దైత్యులనెల్లం

తృతీయాశ్వాసము

బోరాడఁగలము రణమున
శ్రీరాముఁడు గలుగ మనకుఁ జింతేమిటికిన్. 136

సీ. ఈరఘునాయకుం డినవంశరత్నంబు
జగదేకవీరుండు శౌర్యఘనుఁడు
వరశరణాగతవ్రజపంజరుఁడు దా
నవసంహారుఁడు ధరానాయకుండు
జానకీహృదయరంజనచరిత్రుఁడు పవి
త్రుఁడు వికచాబ్జనేత్రుఁడు కృపాత్తుఁ
డీశతకంఠుని నిప్పుడే తృణలీల
మడియించుచున్నాఁడు మనకు నితఁడు

గీ. దాపుఁ బ్రాపును దల్లియుఁ దండ్రి యగుచు
నుండ మీకేల భీతిల్ల యుఱుకుచుండ
రండు రండు రయంబున రాముకడకు
ననుచు మఱలించెఁ దనదుసైన్యములనెల్ల. 137

మ. మఱలింపం గపిసైన్యముల్ గిరివరశ్రేష్ఠవ్రజంబుల్ మహా
కరయుగ్మంబులఁ బూని పెల్లుగ జగత్కంపంబుగా నార్చి
యో, ధరణీనాయక మమ్ముఁ బంపు మసురక్ష్మాత్రిస్థలిం
గూల్చి మీ, చరణంబుల్ గనుఁగొందు మంచును రణోత్సా
హంబునం బల్కుచున్. 138

క. శరణయ్య భక్తవత్సల
శరణయ్య మహానుభావ జానకిరమణా
శరణయ్య దానవాంతక
శరణయ్యా రామచంద్ర సద్గుణసాంద్రా. 139

వ. అని యిట్లు నుతియించినసుగ్రీవునిం గని సంతోషభరితమాన
సుండై తత్సైన్యంబు నవలోకించి మఱియును. 140

శా. రామున్డుఁ ముదమంది వచ్చెడిమహారక్షోగణాధీశ్వరో
ద్దామప్రాభవముఁ శతవ్యయవిదోర్దండప్రచండత్వముఁ
మోమున్ నూఱును దస్ముఖప్రకరసంభూతానలజ్వాలలుఁ
వేమాఱుం గని కోపముఁ భయము నావిర్భూతమై చూచు
చున్. 141

చ. నరనాథుండు విభీషణుం బిలిచి యన్నా యీమహాకారుఁ డీ
శ్వరుఁడో చండకృతాంతుఁడో యనలుఁడో చర్చింపఁగా
మృత్యువో, ధరపై నెవ్వఁడు వీఁడు వీనిఁ గని చిత్తం బంత
యుఁ భీతిలెం, గరమొప్ప న్వానుపింపుమా యొఱిఁగెదఁ
గర్వంబు పోకార్చెదన్. 142

*మ. అనినఁ దేవ మహానుభావ విను వీఁ డాభీలతఁ ధైర్యశౌ
ర్యనయుండైన శతాననుండు బహుమాయావర్తనుండస్మదీ
యనితాంతాప్తుఁడు వీని యుద్ధమునఁ బోరాడంగశక్యంబుగా
దు నరేశాగ్రణి యెట్లొకాని వరరాద్ధుర్వారుఁ డీతండిలన్.

---

*సీ. సర్వగీర్వాణప్రసన్నతరణభీమ విన్నవించెద మీకు విమలముగను
ఇతఁ డీశ్వరుండు గాఁ డిసవంశవర్ధన వినుకృతాంతుఁడు గాఁడు విమలముగను
గాలమృత్యువు గాదు కమనీయవంశయంబుజపత్రనేత్ర సత్పుణ్యగాత్ర
ఘనతరమాయవర్తనుఁడు దౌర్జన్యుండు దానవాధీశ శతాననుండు
గీ. రణమునను వీని గెలువంగరాదు విబుధ
వరులకునునైనఁ దలఁపంగ వానిఁ దునుమ
నెట్టు మనకు నుపాయంబు నెసఁగు నిపుడు
రమ్యగుణసాంద్రదశరథ రామచంద్ర.
వ. మఱియును విన్నవిం.

ఉ. దనుజాధీశునియంగమందుఁ గలరక్తం బింత యిద్ధాత్రిపై
నొనరంగాఁ బడెనేని నూర్వ్యరుశతాస్యుల్ సంభవంబై రణం
బున కష్టాడుదు రిందు కేమి తెఱఁగో పోరాడ నెట్లోర్తురో
వనచారుల్ వనజాతజాతువరగర్వం బెట్లు నాశిల్లునో. 144

గీ. ఇతనిచేతను మనబలం బెల్లఁ ద్రుంగు
నితని గెలువంగఁ జొప్పడ దెవ్వరికిని
సుర్వీఁ బురుషుల కితఁ డజేయుండుగాన
నెట్లుజయమందుమో మన కెఱుఁగ రాదు. 145

ఉ. అని మఱియుఁ బెక్కుచందంబుల విభీషణుండు శతకంఠుని
ప్రకారంబు లెఱిఁగించి నృపవరా యుద్ధంబు సేయునెడ
నద్ధానవేంద్రునిపై నాగ్నేయబాణంబు లేమఱక యేయు
చుండుము దానంజేసి రక్తబిందువులు ధరం బడనేరవు అంచు
వలన ననేకశతకంఠోద్భవంబు మిథ్య యగునని యెఱిఁగించి
తత్తత్ప్రధానులమహిమంబు లెఱిఁగించి వారివారికిఁ దగిన
శూరుల నేర్పరించి యింక నాలస్యంబు దగదనుచుం జెప్పి
హనుమంతుని వీక్షించి మహోత్సాయిష్టిసమయంబున నెట్లైనం
గెలుపు సమకూఱుం జేయు మవియునుంగాక నాపైని దానవుం
డెప్పుడు విగ్రహించుచు నుండుఁ గావున నన్ను నేమఱక
కాపాడు మనిన నొడంబడి రామునిసాన్నిధ్యంబున వాలంబు
ద్రిప్పుచునుండె భరత శత్రుఘ్న లక్ష్మణ కుశ లవ విజయ
సుగ్రీవాంగదులును మిన్నువగుల నార్చుచుఁ బరివేష్టించి
యుండిరి రాముండును ధనుర్గుణటంకారరవంబుల దిశలఁ
బగిలించుచు నమోఘశరంబు లేర్పఱించుచు సీత కభయంబు
దెలుపుచు లక్ష్మణుం బురికొల్పుచు ననేకవిధంబుల విజృంభిం

చుచు నుండె అంత నుభయబలంబులుం దలపడి శరవర్షంబులు గురియించుచు శైలంబులు ఱువ్వుచుఁ బొదపంబుల నడఁచుచు మోఁకాళ్లఁ బొడుచుచుఁ బిడికిళ్ల గ్రుద్దుచు వాలంబులం జుట్టి త్రిప్పుచు వృక్షమూలంబుల ప్రేయుచు నిట్టిరీతి బహుగతులం బోరఁ జొచ్చిన దేవగంధర్వవిద్యాధరగరుడ కిన్నరకింపురుషాదు లభ్రతలంబున నిల్చి యమ్మహాకలకలం బాకర్ణించుచుఁ జూచుచుఁ బరమాశ్చర్యంబు నొందుచుండిరి. బ్రహ్మదేవుండును మనంబున వగచి యిట్టివరంబు లేల యొసంగితి వద్దురాత్మునిచే నఖిలకపినరరాక్షసప్రళయంబు సమకూఱుచున్నయది యని యింద్రాదు లెగ్గింప విన్ననై యుండెఁ బ్రళయకాలావసానంబుననొందవుసకలభువనసంహారంబుననుకరించి యుభయకటకంబులయందును బీభత్సంబై యుండెనంత.

సీ. ఈపాటిమాంసంబు లెన్నఁడు లేవని
యేచి యుప్పొంగుపిశాచములును
బాటించి దాఁటించి మేఁటియై యాడకా
డకుఁ దాండవము లాడుఢాకినులును
ఢాకినీగణముల డాసి మెదడు ద్రావి
యోకిలించుచుఁ జనుశాకినులును
శాకినీకులముల దీకొని నెత్తుట
నోలలాడి చనుభేతాళతతులుఁ

గీ. గదిసి పురివిచ్చియాడెడికాకములును
గేరి కాకుల గమకించుగృధ్రములును
గలిగి కావిరి దిశలెల్లఁ గప్పి దివము
సంధ్యయును రేయుఁ దెలియ నశక్యమయ్యె. 147

గీ. భూరితరఘోరరక్తంబు పొంగి భువిని
వఱిదలై పాఱె నామడ వనరు దప్పి
వృక్షమూలాగ్రములు గప్పి వీఁగె నంత
సురలు మునులును గడుమహాచోద్య మంద. 143

శా. ఆరీతిం దమసైన్యముల్ ధరణిపై నందందఁ గూలంగఁ దా
గ్రూరక్రోధమనస్కుఁడై దివిజు లాఘోషింపఁ గాలానలా
కారం బొప్పఁగ దీర్ఘజిహ్వుఁ డురుసంగ్రామంబు గావించుచో
నారూఢిం గపిసేనపైఁ గవిసె నుద్యత్ప్రాభవం బేర్పడన్.

చ. కవిసిన నుగ్రరాక్షసునిఁ గన్గొని రాముననుగ్రహంబునన్
వివిధశరంబు లేయుచును వేగమునన్ బరితుం డొగి న్మహో
గ్రవిశిఖమానిశాచరుఁడు గ్రక్కున నేసినదాని నొంచి భై
రవరవ మేర్పడం గణఁగి రాక్షసుఁ గన్గొని యప్పు డిట్లనెన్.

ఉ. ఓరి నిశాచరుండ విను ముగ్రరణంబున నిల్చి నేర్పుతోఁ
బోరుము చూచెదన్ యమునిప్రోలికి నిన్నును బంపెద
న్మహో, దారశిలీముఖంబుల హతంబుగఁ జేసి వసేచరావళిం
జేరి ముదంబు నెక్కొనఁగఁ జేతు నిమేషములోన నిచ్చటన్.

చ. అన విని దీర్ఘజిహ్వుఁడు దురాగ్రహుఁడై భరతుఁ ధనుర్గుణ
స్వనబధిరీకృతాఖిలదిశావలయుం గని యోరి చూడరా
మనుజకులాధిపాధమ సమర్థనకుఁ బహూభాష లేలరా
కనదసిధారచేఁ గదిసి కండలుచేయుదు నిన్నుఁ జూడరా.152

చ. పడిన నినుం గనుంగొని నృపాలుఁడు రాముఁడు వచ్చెనేని య
ప్పుడమినిఁ గూల్తు నందులకుఁ బోర విభీషణుఁ డడ్డలైనేని బ
ల్వీడి మెడఁ ద్రొక్కి చంపెద నవీనబలంబున వానిపైయజం
డుడుగక వచ్చెనేని తగ నుక్కణఁగించెద నొక్క వ్రేల్మిడిన్.

ఉ. నావిని రాఘవానుజుఁడు నవ్వుచు నొక్కయమోఘబాణ
మా, దేవత లెల్ల దీవెనలు తీవ్రముదంబున నిచ్చి మెచ్చఁగా
వావిరి నారిఁ బూని బలవర్ధనుఁడై తగ నిండఁదీసి యా
రావముమీఱ నేసె బవరంబున వైత్యనిజిహ్వ ద్రెవ్వఁగన్.

శా. జిహ్వానష్టమునొంది బానవుఁడు కస్తిం దోఁగి యుగ్రక్రియా
రంభుండై ప్రళయాగ్నికైవడినివై రంబొప్పఁగా మండుచుఁ
సింహాధ్వానముచేసి యబ్భరతుపై శీఘ్రంబునం జండరా
ద్రాహ్వాస్త్రం బొగి నేయఁబూనిన నతం డాభీలశౌర్యంబునన్.

శా. ఆటోపప్రబలప్రతాపచటులోగ్రాకారుఁ డౌచున్నిరా
ఘూటాగ్నేయశరంబునం దను మహీకాంతుండు మెచ్చంగన
క్తాటాధీశునిహస్తముల్ దునిమె ధైర్యప్రౌఢిమఁ వేల్పులుఁ
సూటిక సన్నుతిసేయ వానరబలస్తోమంబు పెల్లార్వఁగన్.

ఉ. నాలికయుం గరంబులుఁ దృణంబులరీతి నణంగఁ బావక
జ్వాలలు చూపులం దొఱఁగ జయ్యన మండుచు నట్టహాసమా
భీలతఁ జేయుచుఁ భరతుఁ బెల్లుగ మ్రింగెద నంచు మృత్యు
వుం, బోలి మహోగ్రతం గవిసి పోరె వనేచరు లెల్ల భీతిలన్.

ఉ. అరకపు లేంద్రుఁడుఁ దనుజు నల్లనఁ జూచి యమోఘవృత్తి
మైఁ, గరకశభల్ల మొక్కటి ముఖంబున మంటలు గ్రమ్మఁ
బూనుచో, మారొకాని యార్చి యేసినను మత్తనిశాచరు
మస్తకం బొగిం, బేరొకాని త్రుంచి నేలఁ బడ బిట్టుగఁద్రోచె
భయప్రదంబుగన్.

ఆ. అట్లు భండనమున నవనిపైఁ బడుదీర్ఘ
జిహ్వాపాటుఁ జూచి శిఖిముఖుండు

కణఁగి విలయకాలకాలభైరవుఁబోలి
బలిమి మెఱసి కవిసె భరతుమీఁద. 150

ఆ. అన్నమీఁదఁ గవియునట్టిదుర్జాత్తునిఁ
జూచి బలము లెల్లఁ జోద్యమంద
శత్రుభీష్ముఁడైన శత్రుఘ్నుఁ డొగినేసె
నర్ధచంద్రబాణ మతనిమీఁద. 160

ఆ. శిఖిముఖుండు దాని జీర్ణంబు గావించి
యతనిమీఁదఁ బఱపె నైంద్రశరము
దాని నడుమఁ ద్రుంచి దైత్యారిపై నురగాస్త్ర
మేసె దనుజసేన లెల్ల నులుక. 161

మ. సరగ న్గారుడబాణ మేసి యురగాస్త్రం బుచ్చిపోఁజేసి యీ
శ్వరబాణత్రయ మూఁచి దుర్దమునక శత్రుఘ్నుపైనేయనా
శరముల్ దేహము గాఁడి సొమ్మసిలి గర్జాతర్జనల్ మీఱఁగా
నరుదారం గుపితాత్ముఁడై ప్రళయకాలాభీలతం బొంగుచున్.

మ. నరనాథానుజుఁ డంత నుగ్రుఁడగుచు న్నా రాయణాస్త్రంబు
విం,టరయం బొప్పుఁగఁబూని నిర్జరులు మింటఁ సన్నుతింపంగ
న,బ్బుర మేపారఁగ నార్చి వేయ నది యాభూమంతఁబ న్నిండి
వి,స్ఫురదగ్నిప్రకరంబు లీనుచు రిపుక్షోభంబు గావించుచున్.

మ. చనుదేరఁ భువనంబు లెల్ల నదరెఁక సప్తాచలంబుల్ భయం
బున నందంద వణంకె నింకె సకలాంభోధుల్ గతుల్ దప్పి ర
య్యినచంద్రుల్ వెసమ్రొగ్గె దిగ్గజచయం బేపారఁ గాలాగ్ని
చ,య్యన నావిర్భవమయ్యెఁ దచ్చటులదివ్యాస్త్రప్రయోగం
బునన్. 164

గీ. అమ్మహాకాండ మీఁటించి యసురవరుఁడు
శిఁపు వణఁకుచు నటు మొఱపెట్టుచుండ
వచ్చి విచ్చులు గురియుచు వానిశిరము
ధరణిఁ బడఁద్రోచె వైత్యులు తల్లడిల్ల. 165

గీ. శిఖిముఖుఁడు గూలుటకు వానిసఖుఁడు కినుక
నుగ్రుఁడై స్థూలకంఠుఁ డత్యుగ్రశూల
మపుడు హస్తంబునను బూని యమరు లడల
రూఢిఁ బోరాడఁ గవిసె శత్రుఘ్నుమీఁద. 166

సీ. స్థూలకంఠునిబాహుశూలంబు వీక్షించి
లక్ష్మణుం డతనిపై లావు మెఱసి
యడ్డంబు వచ్చి సాయకపరంపర లేయ
నసుర మహారోషనుండి కినిసి
యాలంబులోఁ గూలు మని శూల మపు డేసె
నేసిన భువనంబు లెల్ల వడఁకె
భూనభోమధ్య మద్భుతముగా ననలంబు
నిండె భయం బండె నృపవరుండు

గీ. నప్పు డెడఁజొచ్చి హనుమంతుఁ డాత్రిశూల
మెల్ల సైనికు లలరంగ నేపు మెఱసి
పద్మజాండంబు పటుపటుఁ బగుల నార్చి
విపులబలధుర్యుఁడై పట్టి విఱిచివైచె 167

గీ. వరుస నమృతంబు గురిసిరి వాయుసుతుని
మీఁద నమరులు ధీవించె మేదినీశుఁ
డపుడు సౌమిత్రి సంభ్రమం బంది మాకుఁ
బ్రాణబంధుండ వగు దని ప్రస్తుతించె. 168

గీ. వెండియును లక్ష్మణుఁడు మహోద్ధండుఁ డగుచుఁ
గౌశికుఁడు దన కిచ్చినకాండ మొకటి
వింట సంధించి వెల్లార్చి విపులరోష
మొదవ నాస్థూలకంఠుని నుర్విఁ గూల్చె. 169

గీ. స్థూలకంఠుఁడు గూలినఁ జూచి కుపితుఁ
డగుచు యోజనహస్తుఁ డాహవమునందు
మెఱయ సౌమిత్రి నొగిఁ బట్టి మెదలకుండ
నతనిచేతులు దెగవేసె నక్కుశుండు. 170

గీ. హస్తములు పోవ యోజనహస్తుఁ డపుడు
కుశుని మ్రింగెద ననిమహాకోప మెసఁగ
దివిరి వక్త్రంబు దెఱచి యేతేర నతఁడు
సరసతూణీరముగఁజేసె శరచయముల. 171

గీ. మించి వెండియు శరములఁ ద్రుంచి వైచి
యఖిలవానరసేన లందంద నార్వఁ
దనదుచాపంబునను మహోద్ధండశరముఁ
దొడిగి యోజనహస్తునిఁ బుడమిఁ గూల్చె. 172

చ. కనలుచు నక్కుశాహ్వయునిఁ గాంచి దురాగ్రహుఁ డౌచు
దుర్ముఖుం, డనియెడువాఁ డిటోరి మనుజాధిపనంద నన్నుఁ
జూడరా, తునిమెద నిన్ను నిట్టి యని తోరముగా నరుదేర
వానిఁ గన్గొని లఘుఁ డుగ్రుఁడై పఱపె ఘోరశరంబులు
చిత్రవైఖరిన్. 173

ఉ. అప్పటిబాణముల్ నడుమ నన్నియుఁ ద్రుంచి లవాఖ్యు
మీఁదటఁ, గుప్పున నగ్నిసాయకము గ్రారతసేసిన దాని
లీలతో, నప్పుడు వారుణాస్త్రమున నట్టి యణంచి నిలింపు

లెల్ల బా, గొప్ప జయధ్వనుల్ సలుప నుగ్రశిలీముఖ
మొక్కఁ టేర్చుచున్. 174

వ. అద్దానవునిహా స్తంబులుఁ జరణంబులు ఖండించి పిదప లీలమై
వానిమ స్తకంబును ఖండించె వానిమరణంబు గనుంగొని
ణోపతాపంబులు మీఱ శూర్పకర్ణుండును రక్తాక్షుండును
పింగళాక్షుండును గజోదరుండును త్రిముఖుఁడును గదిసి
యొక్కఁ పెట్టునఁ గుశలవులం జంపంబూనిన నెఱింగి వార
మహోగ్రంబులు సూచి రాఘవుండు ప్రళయకాలాంతకు
పగిది హుంకరించుచు నందఱకు నన్ని సాయకంబులు బఱపి
తలలు ద్రుంచె నంత. 175

చ. పదువురుమంత్రులు న్న ృపులపాలును భృత్యులపాలునైనఁ
దా, నదవదనొంది రోఁజుచు శతాస్యుఁడు మృత్యువుఁబోలి
నిక్కుఁచుం, బ్రదరపరంపరల్ కడునభస్థలముఁ భువియుఁ
మహానలా, స్పదముగ నిండఁ జేసె బహుభంగుల వానరులెల్లఁ
గూలఁగన్. 176

వ. [మఱియును బిఱుతివియక నూఱుబాణంబుల నంగదుం
గూల్చి యిన్నూఱుశరంబుల సుగ్రీవు నొంచి యేనూఱు శిలీ
ముఖంబుల భల్లూకపతిని మూర్ఛిల్లఁజేసి అఖిలవానరులను
క్షణమాత్రంబునం జమరివైచి క్రమ్మఱి దేశాధీశులం గదిసి
కొందఱఁ బదతలంబున హతంబు గావించి యందఱి నొక్కఁ
పెట్టునఁ దనవక్త్రగహ్వారంబులం జొనిపి మఱియును హత

[ ] ఈమధ్యభాగము పరిష్కృతిలో నిసిసపద్యమున్నది.

సీ. నూఱుకరంబుల నూఱుబాణంబుల వాలిపుత్రునిఁ గూల్చి వసుధమీఁద
నిన్నూఱుచేతుల నిన్నూఱుశరముల సుగ్రీవ నొప్పించె సురలు బెగడ

శేషు లగుమనుజవనచరబలంబులఁ బోకార్చి] విభీషణునవలో
కించి వీనికతంబున రావణకుంభకర్ణమేఘనాదప్రముఖానేక
దానవప్రళయంబు సమకూఱెఁ గులద్రోహి యైనవీనిం దెగ
టార్చెద నని బ్రహ్మాస్త్రంబు సంధించి సకలలోకంబులు దల్లడిల్ల
నార్చి వేర్చి యేసిన నది విలయానలకీలాకరాళంబును
మృత్యుంజయఫాలనేత్రసంభూతమహోగ్రంబును వీరభద్ర
కోపంబును కాలభైరవోగ్రంబును గూడ నైక్యంబు నొందిన
విధంబునం జనుదెంచెనొక్కొ యని గరుడగంధర్వకిన్నర
కింపురుషసిద్ధవిద్యాధరామరలోకంబులు హాహాకారంబులు
సేయఁ జిచ్ఛులు గురియుచు వచ్చి విభీషణు నవయవంబులు
బంధించి నేలం బడఁద్రోచె నంతియకాని రాఘవుకరుణా
కటాక్షప్రభావామృతసంసిక్తశరీరుం డగుటంజేసి చంపనోప
దయ్యె అవ్విభీషణుసైన్యంబులు నాడాడం బఱచి డాఁగె
వెండియు నమ్మహాదానవుండు కుశలవవిజయభరతశత్రుఘ్ను
లక్ష్మణులతోడంగూడ రాముని వధియింపం బూని యొక్క
పెట్టున ధనుశ్శతంబులు ధరించి బాణసహస్రంబుల హాను
మంతుని వివశుఁగావించి శరవర్షంబు గురియుచు నట్టహాసంబు

నేనూఱుశరముల నెసఁగ భల్లూకనాథునిఁ గూల్చి నుర్విపై దొరలియాడ
వానరబృందంబు మానుగాఁ జక్కాడి క్రమ్మఱి నృపతుల గదిసి మెఱసి

గీ. అన్యనృపతుల బడబాగ్నియందు వేల్చి
కోరి కొందఱి నొకమాఱు నోరు దెఱచి
మ్రింగె హతశేషులైనవా రంగమెల్ల
నెక్కి చక్కాడె నంతట నుక్కు మెఱసి.

నేయుచు నరుదేర [సీతామహాదేవి యతని భీషణగమన ప్రకారంబు నిడీకించి తనయాదిమహామహిమం బాకర్షించి శతకంఠునికిం దప్ప నెవ్వరికిం గానరాకుండఁ గనుపట్టిన శత ముఖుండును నరవరునిఁ జంపెద ననియార్చుచు డాసి పుత్రో భాగంబున నున్నజానకిం గనుంగొను] నవసరంబున నవబ్రహ్మ లును పదునొకొండురుద్రులును పన్నిద్దఱుసూర్యులును త్రైతాగ్నులును ముప్పదిమూఁడుకోట్లదేవతలును గనఁబడిన భయంబంది యిది నాపాలిటిమృత్యువుగాని యూఁడుదాని మాత్రంబు గా దని నిశ్చయించి తా నరుదేరఁ దనతెల్లి రణయాత్రకు ననుగ్రహంబు నేయకుండుటకును క్రమంబున దుర్నిమిత్తంబులు కనఁబడుటకును సంగ రంబునఁ దనప్రధానులు బలంబుతోఁగూడ భస్మంబు నొందుటకును జిత్తంబు వికలంబైన నేఁటికి యుద్ధంబు నేయం దగదు తోపు చనుదెంచి సహోదరసహితంబుగా రాముని దెగటార్చెద నని ప్రతాపలంక కరిగె రామచంద్రుండును విషణ్ణహృదయుండై విభీషణు బ్రహ్మాస్త్రబంధవిమోచనంబుగా

[సీ. సీతామహాదేవి చెన్నొంద నాశతాననుఁ విభీషణముగ నొనరఁ జూచి
తనయాదిరూపంబుఁ దగఁ దాల్చి శతకంఠునకుఁ దప్ప నేరికిఁ బ్రకటముగను
గానరాకుండినఁ బూని యాపైత్యునిఁ జంపంగ నోపును క్షణముఁ గొన
ననుఁగొనియుండఁ దానపుడు దానవభర్త నవనిజాధిపు గూల్తు ననుచు మదిని
గీ. మచ్చరమునొంది రాముని మటియుం డాసి
కిన్క చూపుచు రాముని వెన్క నున్న
జానకిం జూచి యిది మహాశక్తి యనుచు
మదిని భీతిల్లి యంతటఁ గదలి నిలిచె.] పరిషత్సారము.

బ్రహ్మాస్త్రంబు లుచ్చరించుచు మూర్ఛిల్లినకపులం దనహస్త
స్పర్శచే నలవరించుచుఁ దమనిమిత్తంబునకై వచ్చినదేశాధిపు
లం గని వగచుచు దెప్పు మగిడి దనుజుం డరుదెంచునెట్లొకో
యని చింతించుచు సీతకు సంగరచాతుర్యంబులు దెలుపుచు
హానుమంతుని వినుతించుచు నుండె నని మహాదేవ్రం డెఱిం
గించిన విని పార్వతీదేవి శిరఃకంపంబుచేసి మహోత్సా శతకం
టుండు మఱునాఁ డరుదెంచి నృపులతో నెట్లు పోరె సీత
యేరీతి నతని హతంబుచేసె నెఱింగించి సంతుష్టం గావింపు
మనిన నటమీఁదివృత్తాంతంబు పురహరుం డద్రిజకు విని
పింప వినఁదొడంగె నంత. 177

శ్లో. కదనామరవరతనయా
సదమలచారిత్ర రాజసన్నుతగాత్రా
మదననిభరూప సంతత
మదశాత్రవహరణ పోచమక్షోరమణా. 178

పరిషత్ప్రీతిల్గో—

ఉ. శ్రీరమణీయవైభవవిశేషగుణాకర యర్థిలోకమం
దార యశోవిశాల వరతార ఘటీర హిమాద్రి కాశసి
శారదనీరదస్ఫురవిశాలమరాళ తుషారహీరక
ర్పూరనిభస్ఫుటస్ఫురణ ఘూరిజితవ్రత రెడ్డిభూవరా.

మాలిని. సరసగుణవిశేషా సాధుసంశీలభాషా
దురితవిపినఘోషా దూరజైత్రప్రదోషా
నిరుపమబుధతోషా నిర్మలారూఢవేషా
పరమపురుషతోషా భావజాకారవేషా.

భవప్రభూతకల్మషాదిభంజనానవీనకీ
ర్తివరమహర్షసాయకాజుభాయకా
అవక్రవిక్రమాబుధావనాత్యుపక్రమా
రవిప్రకాశపోచమస్థిరాకృపాకరా.

గద్యము. ఇది శ్రీమదేయకూర్తినివాసలక్ష్మీనృసింహాకరుణా కటాక్షసంప్రాప్త మహాకవిత్వవిద్యాపారీణ సుమహితాంధ్ర గీర్వాణ భాషాప్రవీణ సంగీతలక్షణధురీణ సకలవిద్వన్మిత్రా త్రేయసగోత్రపవిత్ర ధర్మనార్యపుత్ర నిఖిల మహీసురాశీ ర్వాద ప్రవర్ధమాన భాగధేయ సకలనృపవిధేయ వినయ విధేయ మర్దననామధేయ ప్రణీతంబైన సీతావిజయం బను మహాప్రబంధంబునందు తృతీయాశ్వాసము.

శ్రీరస్తు

శతకంఠరామాయణము

చతుర్థాశ్వాసము

క. శ్రీనీలకంఠసేవక
దానకళాకర్ణమానధనసంభరణా
దీనసురద్రుమ సన్నుత
మానవధవవితతి పోచమక్ష్మాధిపతీ. 1

వ. అవధరింపు మత్తెఱింగునఁ బార్వతీదేవికి మహాదేవుండు విని పించుచు వెండియు నిట్లనియె అట్లుశతకంఠుండు ప్రతాపలంక కరిగి కలహావృత్తాంతంబును సీతామహిమంబును తనపరాభవంబును దనతల్లికి వినిపింప నమ్మానినియును జింతించి తనయునకిట్లనియె. 2

గీ. వలదు వల దని పలుకఁగాఁ జలము మెఱసి
యనికి నరిగితి వటు నీవు చనినపిదపఁ
గలఁగి యావంతనొందుచుఁ గన్ను మూసి
యొక్కకలఁ గంటి నది విను నిక్కముగను. 3

గీ. రాముఁ డసునాతఁ డాదినారాయణుండు
తొడరి నిల్చిన నాతనితోడ నీవు
కణఁగి యెదిరింప శక్యంబు గాదు వినుము
ల్లివచనంబుఁ బాలింప ధర్మ మండ్రు.

వ. అదియునుంగాక. 5

సీ. పురుషులచే వీఁడు పాలియకుండఁగఁ దొల్లి
వనజజుఁ డొసఁగినవరము లెల్ల
నిలిపెద నిలిపి యే నేర్పునన్నైన నా
దిమశక్తిఁ బూని ప్రార్థించి యప్ప
రంజ్యోతివలన నీరాక్షసుఁ బరిమార్తు
నని లోకమాత నొయ్యనఁ దలంచెఁ
దలఁచిన నయ్యమ్మ ఫలువిధంబుల రాము
చే విల్లునమ్ములు చేరి తివిసి

గీ. తానె కైకొని ఘోరయుద్ధంబుచేసి
యాహవంబున నీతల లవనిఁ గూల్చె
డాసి యడలిరి నాదుకోడండ్రు వినుము
ఇట్లు కలఁగంటి నీకమీఁద నెట్లొకాని. 6

సీ. వీఁగన్నకలసత్య మింతయేకాని త
ప్పఁగనేర దెల్లింటిబవరమునను
సీతామహాదేవి శితశరంబులచేతఁ
బడునప్పుడైనను దలఁచు బుద్ధి
నీసేన లన్నియు నిమిషమాత్రంబున
ధరఁ గూలునపు డైనఁ దలఁచు బుద్ధి
పటువిశిఖంబుల బలువిడి నీతలల్
దండించునపుడైనఁ దలఁచు బుద్ధి

గీ. యొక్కకపిమాత్రఁ డిచ్చట నుక్కుమెఱిసి
రూఢిఁ బిడికిటఁ గదిసి నీయొమ్ముఁ బొడిచి

నీదుసింహాసనము గూల నిలిచి తన్ని
యరిగె నదియైనఁ దలఁప వేమందు నిన్ను. 7

1సీ. మర్కటాలికి వశమా సముద్రంబులు
నాలుగు దాఁట నేనాఁటనైన
నరులకు శక్యమా నవ్వుచు నీలంక
యగ్గలంబుగఁ బెనులగ్గపట్ట
భవదీయదానవాపారబలంబుల
నలవియే పరులకు నవనిఁ గూల్ప
సురసంఘములనెల్ల చెఱలువట్టిననిన్ను
నెదరింపఁ దరమె యటెవ్వరికిని

గీ. గాన రాముండు విష్ణుండు గాఁ దలంపు
నెలఁత సీతను మాయగా నిశ్చయింపు
హానుమఁ డీశ్వరుఁ డని బుద్ధియందు నిలుపు
మనుము శర ణని రఘురాముమఱువు చొరుము. 8

గీ. భానుకులవర్ధనుం డాదిపరమపురుషు
చరణములమీఁద సాష్టాంగ మెరఁగి భక్తి
నిరపరాధిని ననుఁ గావు నీవె దిక్కు
పరఁగ గను మన రామభూవరుఁడు నిన్ను. 9

సీ. అలవిభీషణుఁ గాచినట్టిశౌర్యంబునఁ
గాకాసురునితప్పు గాచురీతిఁ
బొసఁగ నెంగిలిపండ్లు భుజియించి శబరిని
గరుణ రక్షించినకైవడిగను

---

1. మాటలభేదమునతో నీయర్థమే ప్రత్యంతరమునఁ గలదు.

జాపత్రాయై యున్న తాపసిదేవికి
శాపంబు వాపినసరణి ధరణిఁ
దాటకఁ దెగటార్చి తపసియజ్ఞము గాచి
కరుణతో మానులఁ గాచినట్లు

గీ. లఖిలసురమునిబృందంబు నౌ ననంగ
శ్రితజనాధారు శాత్రవజితవజీరుఁ
గోటిసూర్యప్రతీకాశుఁ గుజననాశు
సిద్ధ మని నమ్ము నిన్ను రక్షించుఁ బుత్ర. 10

క. పుత్రా నామాటలు విను
సుత్రామాదు లొగి నిన్ను సొంపు దలిర్పం
బాత్రునిగా నుతియింతురు
శాత్రవజిత యింతకన్న సమయము గలదే. 11

వ. అని మఱియు ననేకవిధంబుల భయంబు పుట్టించినం గనలి తోఁకద్రొక్కి నభుజంగంబు తెఱుంగున దండతాడితం బైనకం ఠీరవంబుచందంబున ఆజ్ఞాహతం బైన ప్రళయాగ్నిమాడ్కి మండి మిట్టిపడి మొగంబులు ముడివెట్టుక కన్నులనిప్పులులఁ దల్లివి యని యిమ్మాటలకు సహించితింగాక యొండొరులైనం దెగఁజూడనే. 'స్త్రీబుద్ధిఃప్రళయాంతకీ' యనుసామెత నిజ మయ్యెఁ నీబుద్ధి వినియెడువెఱ్ఱియును గలఁడే యని యచటు వీడ్కొని ప్రళయప్రచండమహోద్దండసప్తార్చి విధంబునఁ గ్రాలుచుఁ బటహోదిరవంబుల బ్రహ్మాండంబు ఘూర్ణిల్ల మఱు నాఁడు సూర్యోదయకాలంబున రథంబుపై నెక్కి కొంత చిక్కనైశ్యంబులం గొని విలయ కాలాంతకువిధంబునఁ గదలి రాఁదొడఁగె నంత నిక్కడ. 12

ఉ. అడ్డము వచ్చి తల్లి తనయాత్మజునిం గని ప్రేమమీఱఁగా
గడ్డము వట్టి నామనవి గైకొని యిప్పుడు వద్దు రామతో
జడ్డుతనంబు మాను సరసంబున నీవును సంధిచేసి నీ
బిడ్డల నన్నుఁ గోడలిని బెంచుము శాశ్వతకీర్తి వర్ధిలన్. 13

వ. అనినఁ దల్లిం జూచి బొమలు ముడివెట్టి పెద్దకాలంబున నిట్టి
బుద్ధి వొడమి మతిచెడియున్న నీతో నాకు భాషణం బేల
అంతశ్శత్రువులతోడ సంధి గావింపు మని పలుకవచ్చిన నిన్ను
సహించితిఁ గాని నాప్రాణంబులు నాకు రుచికరంబులు గావే
ని న్ననఁ బనియేమి విడువు మని కరంబున నదల్చి సకలబల
సంపన్నుండై యరుగుదెంచుచున్న నంత నిక్కడ. 14

*గీ. రామచంద్రుండు నలసుమిత్రాతనూజుఁ
బ్రేమతోడుతఁ జూచి విభీషణార్క-
తనయపవనజజాంబవత్ప్రభృతి తరుచ
రేంద్ర లెల్లను వినుచుండ నిట్టు లనియె. 15

ఉ. నిన్న శతాస్యుఁ డిచ్చటికి నిక్కుచు వచ్చి యనేకసేనలం
బన్నగ సంహరించి మనపైఁ జనుదెంచిన వానియుగ్రతం
గన్నులఁ బాఱఁ జూచి యొకకైవడి నుంటిమిగాని వానితో
నున్నతవృత్తిఁ బోరుటకు నోపఁగనైతిమి నీచవర్తనన్. 16

ఉ. ఎంతటివానికైన నొకయెక్కుడుదాడిని నొక్కవేళలఁ
వింతగ బుద్ధి చంచరిలు విశ్వములో నటుగాన దైత్యుఁడ

*గీ. రామచంద్రుండు సౌమిత్రి రవితనూజు
రావణానుజుఁ బవనజు రమణజాంబ
వంత తరుచరమానవవరులఁ జూచి
యిట్టులనె వారు వినుచుండ నింపెలర్వ.

త్యంతరణోత్సవంబున రయంబున వాఁ డొగివచ్చె వానితో
నైంతయుఁ బోరఁగాపలయు నెల్లసురావళి సంతసిల్లఁగన్. 17

ఉ. వా విని లక్ష్మణుం డనియె నవ్వుచు నీగతిఁ బల క్కనేల నా
లావును దైత్యలావును బరాభరిసించెదుగాక దివ్యబా
ణావళి నద్దురాత్ముని రయంబునఁ గూల్చెద లేనినాఁటికిఁ
వావిరివానిచేత నిల వ్రాలెదఁగాక తలంక నేర్తునే. 18

సీ. అనులక్ష్మణునిమాట కనుకూలముగ భర
తుండు శత్రుఘ్నుండు దండ నిలిచి
చూడుమీ దేవ మాసుమహితవిక్రమం
బని చాపములు పూని రాక్షణంబ
కుశలవు లిద్దఱు ఘోరయుద్ధమునేయ
నట్లాడఁగాఁ జొచ్చి రలముకొనుచు
సుగ్రీవుఁ డారామఁ జూచి సేనలతోడఁ
దలఁకక నిలిచె నంతకునిరీతి

గీ. నంత హనుమంతుఁ డప్పు డత్యంతశౌర్య
వంతుఁడై మిన్నుముట్టుచు వచ్చి రామఁ
గంజదళనేత్రు నీ కేల కళవళింప
నాళతాస్యునిఁ దృణలీల నవనిఁ గూల్తు. 19

గీ. అనుచు సన్నద్ధ లగుచు శంఖాద్యనేక
తూర్యనాదంబు లందంద దొడిఁబడంగ
రథము లెక్కి రి తమమనోరథము లెక్కు
భాతి నార్చుచు శత్రుగర్భములు వగుల. 20

సీ. రాముండు చటులవిక్రమశీలుఁడై వేగ
హనుమంతుభుజములయందు నిలిచి

జానకీదేవిఁ బశ్చాద్భాగమునఁ బొందు
గా నిల్పి భేరులు ఘనత మెరయఁ
గడు ధనుర్గుణవిటంకాగమంబ్ దిక్కులు
జగతిఁ బిక్కటిలంగఁ జలుపుకొనుచుఁ
బవనజుమఱుఁగునఁ బరఁగ విభీషణుఁ
బొంచియుండఁగ నియమించి మించి

గీ. భైవసంఘుంబు జయజయధ్వనులు సేయఁ
గపులు పెల్లార్వ బ్రహ్మాండఘటము వగులఁ
గెరలి శతకంధరుని విలోకించుకొనుచు
ధరణిజకుఁ జూపుచును బ్రమోదమున నుండె. 21

ఉ. అంత శతాననుండు విలయాంతకుకైవడి హుంకరించుచుం
బంతముతోడ వచ్చి పటుబాణపరంపరచేఁ గపీంద్రులఁ
వింతగఁ గూల్చ వారలును వృక్షమహీధరసంఘముల్ వెసఁ
వంత ఘటింప వైచినను వాఁ డవి చూర్ణముచేసె వ్రేల్మిడిన్.

చ. మఱియును మూఁడుబాణముల మైందుని గీటణఁగించియు గ్రతఁ, శరనవకంబుచే శరభుఁ జయ్యనఁ గూల్చి పదింట నీలునిఁ, ధరఁ బడనేసి గోముఖునిఁ దప్పక యేడిట సంహరించితా, నరుదుగఁ బద్మాకొంటను గవాక్షుని మూర్ఛిలఁజేసి వెండియున్.

23

సీ. దశకద్వయంబునఁ దారకుఁ బడనేసి
మొనసి జ్యోతిర్ముఖు మువ్వదింటఁ
దిరిగి ఖండించి యాద్వివిదువి నలువది
శితవిశిఖంబుల హతునిఁ జేసె

నిషుపరంపరలచే ఋషభుని వెసఁ ద్రుంచి
గవయుని డెబ్బదికాండములను
జక్కఁగావించి పెంపెక్కుచు నొకనూఱు
శరముల నంగదుఁ జమరి వే చి
గీ. జాంబవంతుని మున్నూఱుసాయకముల
నురవడిని గ్రుచ్చి ధాత్రిపై నొరఁగఁజేసి
గంధమాదనముఖమహాకపుల వేయి
మార్గణంబులు పరఁగించి మద మణంచి. 24
గీ. పరఁగ నార్చుచు నిన్నూఱుబాహులందు
నస్త్రశస్త్రాళి ధరియించి యమరు లడలఁ
గడఁగి రాముని వెదకుచుఁ గదలిరాఁగ
నప్పు డెడఁజొచ్చి సుగ్రీవుఁ డడ్డుపడియె. 25
మ. వడివాలంబున వానిచేతు లణఁగం బంధింపఁగాఁ బూనియ
ప్పుడ మెల్లక వణఁకంగ నార్చుచు బలస్ఫూర్తిం జనుండేక నే
ర్పడ నద్దానవచక్రవర్తి కినుకం బాటించి సుగ్రీవునిం
బడఁగూలక వెసఁ దన్నె రాఘవమహీపాలుండు చింతింపఁగన్. 26
ఉ. రాముఁడు నవ్విభీషణుఁడు రాముని తమ్ములుఁ బుత్రులున్మహా
జామణియుక్త మరుత్సుతుఁడు సంగరవీథినిఁ దక్క వానర
స్తోమములు న్న రావళియుఁ జూర్ణములై రి వెలుంగుచిచ్ఛపై
నాము నెదిర్చి చచ్చుశలభావళికైవడి నొక్కపెట్టునన్. 27
ఉ. వెండియు నాశతానసుఁడు వేగమ రాముని పైరథంబు ను
ద్దండతఁ దోల సారథినిఁ దప్పక తిట్టుచు హుంకరించుచుం
గాండపరంపరల్ ధరణిఁగప్పుచుగుండెలు ప్రయ్యనార్చుచున్
దండిగరాఁగ లక్ష్మణుఁడు దైత్యునిపై నెదిరెక్కమహోగ్రుఁడై.

చ. ఎదిరిన రాఘవానుజునియేపును రూపును బాణతూణముల్
సదమలశౌర్యముఁ విమలచాపమునుం గని యొక్కతీఱ
ప్రదరము వింటఁ బూని యలపద్మభవాండము ద్రయ్య నా
ర్చుచో, వదలక రోషభీషణవివాదము మీఱఁగ నప్పు
డిటనెన్. 29

గీ. పాతేపొ మ్రోరి యెట్టకైన బవనమందు
నెదిరి మద్బాణములకు సహింపఁగలవె
యిట్టి చంపెద నినుఁ జలపట్టి యింత
నందనుని మ్రుగ్గి తల్లి యొన్నఁటికిఁ గాంచు! 30

సీ. వీఁడిరా లంకపై నేగి దశాస్యుని
ధాత్రిపైఁ గూల్చుప్రతాపఘనుఁడు
వీఁడిరా బాణంబు లేర్చి యార్చుచుఁ గుంభ
కర్ణునిఁ జంపువిక్రమధురీణుఁ
డేఁడిరా కోపోగ్రహృదయుఁడై యని నగ్ని
వర్ణునిఁ జంపినవరబలుండు
వీఁడిరా మున్ను మహేశ్వరచాపంబు
భిన్నంబు గావించుభీమశౌర్యుఁ

గీ. డతనిపైఁగాని నాదుసాయకము లేయ
శరధిఁ జొచ్చినఁ దలచూప వెఱచియున్నఁ
గొమ్మ మఱువున దాఁగినఁ గోరి విప్రుఁ
డైన గిరిసున్నఁ బోనీయ కవనిఁ గూల్తు. 31

చ. అన విని యోరిదుర్మతి వృథావచనంబులు పల్కనేల లా
వున నెదిరించి నిల్వుము మహోగ్రశరంబులచేత నీతలల్
గనియలునేతుఁ జూడు సురకాంతుని వజ్రినిఁ గెల్చుమేఘనా

దునిఁ దృణలీలఁ జిత్రముగఁ ద్రుంచు నెఱుంగవె యూజి
ప్రేల్మిడిక్. 32

చ. అని చటులోగ్ర బాణముల నాశతకంఠుని నేసె నేసినం
గనలుచు నాశరాగ్ని లధికంబుగఁగాల్పఁదొడంగె నందుకుఁ
మనమున నాగ్రహించి గరిమఁ వరుణాస్త్రము లేసి తచ్ఛరా
గ్నిని శమియింపఁ జేయుచు ననేకశిలీముఖసంచయంబులన్.

ఉ. నేలయు నింగియుఁ దిశలు నిండఁగనేయఁ దదాశుగానల
జ్వాలలు చుట్టుముట్టుకొని చయ్యన నయ్యరదంబు దగ్ధమై
కూలఁగఁజేసెఁ జేసిన నకుంఠితశౌర్యమనస్కుఁడై కడుఁ
నేలకు డిగ్గఁగా నుఱికి నిల్చి కురించె మహాస్త్రవర్షముల్. 34

చ. అవి నడుమఁ హతంబుగ రయంబునఁజేసి సుమిత్రపట్టివి
ల్లవికళలీల నొక్కచటులాస్త్రమునం దునియించి యొక్కటఁ
వివశునిఁజేయ మూర్ఛిలివివేకముదూలఁగ వ్రాలి వెండియుం
బ్రవిమలవృత్తిమోఁ దెలిసి బాణపరంపర లేర్పఁజొంచుచున్. 35

ఉ. వేఱొకవిల్లుపూని యొకవింతరథంబున నిల్చి వేగ బృం
దారకు లుత్సహింప నలదానవసేనలు చంచలింప దు
ర్వారపరాక్రమస్ఫురణ రాముఁడు చూచి ప్రియంబునొందఁ
ఘోరమణిఁ రథంబుఁ బటుచూర్ణముఁజేసెజగంబుగంపిలన్. 36

ఉ. అందుకు దానవుండు విలయానలము న్బలె మండి వేఱొక
స్యందన మెక్కి చాపములు చయ్యనఁనూఁటొగిఁ బూనియార్చి
సంక్రందనముఖ్యదేవతలు కన్గొని భీతిలుచుండఁ గోపముం
గ్రందుకొనంగ నూఁటువిశిఖంబుల లక్ష్మణు గ్రుచ్చెఁజెచ్చెరన్.

గీ. లక్ష్మణుని గాఁడి మఱియును లఘుతరముగ
ధరణి వెసఁ దూఁటి యలరసాతలము సోఁకి

మురలఁ జనుదెంచి శతకంఠు మహితతూణి
మధ్యమున నిల్చె దైత్యులు మలసి యార్వ. 38

గీ. వెండియును శతకంఠుఁ డుగ్గండుఁ డగుచు
శక్తివైచిన సౌమిత్రి జలదరింప
వచ్చి విలుఁ ద్రుంచి దేహాంబు సొచ్చి చింప
వ్రాలె నక్షదంబుపై నప్పు డాలమునను. 39

గీ. ఈ మహోదార లక్ష్మణ యకట యంచు
సీతయును రాముఁడును శోకసింధువునను
*దేలి రది చూచి భరతుండు దివిరి యాశ
తాస్యుపై నేసె వివిధసాయకము లపుడు. 40

పరివత్పతిలోనున్నది.—

*మునిఁగి తేలుచు నాజి నిర్మోహు లగుచు
నెన్నఁ డెడఁబాయవైతి నాకన్ను నెమర.

సీ. ఈదుఃఖవారాశి నెట్లోర్తుఁ దమ్ముఁడా నను జూడు లెమ్ము మానవవరీర
నాతోడుసీడ హా నామనోరక్షసిద్ధి నిను బాసి నిమిసంబు నిలువఁజాల
మోమెత్తి చూడవా మోహనాకార నీవదినెపై నీభక్తి వదలినావ
రణభూమిపై నీవు రాణింపఁజాలక శరణిపైఁ బటునిద్ర దాల్చినావ
గీ. యకట పైవచ్చినట్టి నాయాపదలను
నీవ భరియించుచుండెవ ఋచటనైన
గాని యిఁకమాకు దిక్కేది కరుణమాలి
తోలఁగఁ దగునా మహావీర తోయజాక్ష
దైవతరుభూజ హా సుమిత్రాత్మజాత.

క. విలపించుచున్నయన్నను, బలుకుల భరతుండు ధైర్యప్రాభవుఁ డగుచుం
బులకించి చూచి యిట్లనె, తలఁపఁగ నీ విట్టులుండఁ దగునా సుగుణా.

ఉ. వీసిన నుగ్రుఁడౌచు దనుజేంద్రుఁడు నబ్భరతావ్యాయుక్తరణో
ల్లాసునిఁ జూచి చూడు మదె లక్ష్మణుపాలికి నిన్నుఁ బంపెదఁ
భాసురసాయకంబులను భగ్నముసేయుదు నంచుఁ బేర్చి పె
ల్లేసె సహస్ర బాణములు చెచ్చుగ దిక్కులు పిక్కటిల్లఁగన్.

క. ఆయస్ములు తృణలీలల
వేయస్ములఁ ద్రుంచి వైచి వేగన వైత్యుం
గాయస్ము పగిలి పెక్కులుఁ
గాయస్ములు గనఁబడంగఁ గాండము లేసెన్. 42

క. వెండియును దోడఁదోడనె
కాండపరంపరలు దొడిగి కరములఁ గలకో

వ. అత్యంతరణోత్సవవిలాసభాసమానుండై యన్న నూరార్చి కదుసంభ్రమంబున జనకపుత్రినిం గాంచి నీమహాగుణశక్తత్వంబు సకలసురాసురులకు సర్వమహర్షులకు నగోచరంబు నీవంటిమహావీరపత్నివ్రతగలుగ సకలమహాభాగ్యాతంబు లడఁగు నీవెగ్గించిన మహాదారిద్ర్యంబు లొందు నీమహాకరుణారసంబున నానందంబు నుండు సర్వసంపత్కరంబై యుండు నిట్టిగుణసంపత్తి నీయందుఁ గలుగ నీదుర్విచారంబులు వలువకు వధూవరులు మిారిద్దఱు మన్మల నాదరించి నామనోభీష్టంబు లీడేర్చి ధైర్యశౌర్యగాంభీర్యంబులం జెంది సర్వప్రయత్నంబుల రణంబున కరుగు మని పలుక నప్పుడు రఘుపుంగవునకు నమస్కరించి వెడలి శతాస్యుం గనుంగొని యనేకసాయకవర్షంబులు గురిపించిన.

ఉ. అప్పుడు నుగ్రుఁడై కదలి యాదనుజేంద్రుఁడు లక్ష్మణాగ్రజుం
దప్పక చూచి లక్ష్మణుని దారిని నిన్నును వేగఁ బుత్తు మే
లొప్పఁగ నాశరంబులను నోరి దురాత్ముఁడ నిన్నుఁ గూల్తురా
యిప్పుడు చూడు మంచు భయు వెత్తుచుఁ దా వెస నేసె బాణముల్.

దండములు నూఱు ప్రయ్యెఁగ
దండిగ బిట్టిసె సకలదనుజులు పఱవన్. 43

క. ఆతనిశోణితకణములు
భూతలమునఁ బడకయుండ భువనము నిండన్
ఖ్యాతిగ వహ్నిశరముల
చేతను బ్రభవింప బెదరఁజేసె జగములన్. 44

చ. అవి గని గుండి దానవకులాధిపుఁ డొండుశరాసనంబుఁజ
వివిధశిలీముఖంబులను వేగన పూని యమోఘవృత్తిమై
భువి వణకంగ నార్చి రఘుపుంగవుఁ డద్భుతమందఁ దద్రథం
బవిరళలీల దగ్ధముగ నప్పుడు చేసె మహోగ్రచిత్తుఁడై. 45

చ. మఱియును వేయిబాణములు మార్కొనియేసి శరాసనంబున
చ్చెరుపుగఁ ద్రుంచి సూతుని నశింపఁగఁజేసి మదించి తోడనే
సురవరులెల్ల నుల్కఁ బటుశూలము కేల నమర్చి యోరి యీ
సురుచిరధారచేతఁ బటుచూర్ణముగాక తలంగి పాఱరా. 46

చ. అరి వెస నార్చివైవ జగమంతయుఁ గంపమునొందె వార్ధులున్
సరగఁ గలంగె మిట్టిపడె శైలములన్నియు రామచంద్రుఁడున్
వెఱవెఱనొందె లోకములు వింతగఁ గావిరి గప్పె చంద్రభా
స్కరు లటు శ్రోవదప్పి రతిచంచలవైఖరిఁ దద్భయంబునన్. 47

సీ. ఈరీతి నవి ప్రళయ నేపుమై నవ్వుల
వానలఁ నిగిడించె దానిమీఁద
నవి త్రుంచి శూల మత్యంతభయంబునఁ
జటులమై యరుదేర శక్తి వైచె
నది త్రుంచి మండుచు నది రాఁగ మదిలోనఁ
గలఁకక నిశితకుంతలము వైచె

నదిత్రుంచి వెండియు గదకొని యేతేరఁ
బూని కఠారిని బొడిచె భరతుఁ
గీ. డక్కఠారిని నణఁగించి చక్కఁగదియ
నుగ్రుఁడై ముష్టిఁ బొడువంగ నుక్కుమెఱసి
యడియుఁ గైకొనకాశూల మెవిరి యవయ
వములు భేదించి లీలమై వసుధఁ గూల్చె. 48

సీ. హా తమ్ముఁడా యని భూతలాధీశుండు
సీతతో నడలి నిశ్చేష్టుఁ డయ్యె
నలవిభీషణుఁడును హనుమంతుఁడును బాష్ప
నివహనిర్గతర క్తనేత్రు లైరి
చిక్కినదానవసేన లన్నియు మిన్ను
పగుల నార్చిరి మేటిమగలరీతి
నింక నెవ్వఁడు దన్ను నెదురునో యని శత
కంఠుఁ డుండెను రణోత్కంఠుఁ డగుచు
గీ. నంత శత్రుఘ్నుఁ డంతకాలాగ్ని వోలె
మలసి తనకన్నుగవఁ బెనుమంట లెగయ
మెఱసి చిచ్చులవానలు గురిసికొనుచు
సరభసంబున దానవేశ్వరునిఁ గదిసె. 49

చ. కదిసిన వానియుగ్రమును గర్వమునుబ్బునుశౌర్యధైర్యములో
కదనమహోత్సవంబును వికాసము హాసముఁ జూచి దానవుం
డదనమహాగ్నికల్పవిశిఖావళిఁ జాపములందుఁ బూని యా
త్రిదశులు తల్లడిల్ల నతితీవ్రత నేసె రఘూద్వహానుజున్. 50

ఉ. ఏసిన యమ్ములం దునియనేసి ధనుర్గుణటంక్రియల్ మహో
ల్లాసత నిండ సంగరవిలాసమునన్ రిపువీఁద నుగ్రుఁడై

భాసురసాయకాళి బహుభంగుల నేసి శకాస్యు నంచుచే
వాసిగఁ జిక్కుపాటు లొదవంగఁ జెసంగెఁ బురారికైవడిన్.

సీ. ఇట్టివేళనె త్రుంతు నీక వీని నని డాసి
నారాయణాస్త్ర మున్నతిని మోడిగి
యోరిదానవ చూడరోరి యీశరమున
లవణాసురుఁడు మున్ను లావు మాలెఁ
బాతిపో మ్మోరి యీబాణంబుచే మళ్లి
బ్రతికి పోఁగలవె యేర్పఁడగ నీవు
ఇది తరించెడివెఱి విప్పుడే యూహింపు
మని యార్చి ప్రేసిన నవని వణఁకె

గీ. వారినిధులెల్లఁ బిండలీవండులయ్యె
దిగజంబులు నటునిటుఁ దిరిగి పడియె
దారుణాగ్నులు భూనభోంతరము నిండె
శతగళుండును దానిపై శరము లేసె. 52

ఉ. వానిని నెల్లఁ ద్రుంచి సువర్ణము లుత్పపుంద డాసి య
ద్దానవలోకనాయకుని దారుణభాసురపుస్తకాగ్రసం
స్థానకిరీటసంఘములు ధాత్రిపయిం బడఁద్రోచి వెండియుఁ
వానిశ రాసనంబులు రవంబులు మీఱఁగఁ ద్రుంచె నొక్కటన్.

ఉ అంతియకాని యాజలరుహాసనుఁ డిచ్చినజీవనం బదీ
యాంతమునొందఁజేయఁ బగదయ్యె బలాఢ్యులుచేతఁబట్టినన్
ఎంతటివాఁడు పోరిన నదెక్కడ నెక్కు ధరాతలంబుపై
నెంతయు భేదకార్యమున నెమ్మెలుదూలినఁదూలుఁగాకొగిన్.

గీ. అట్లు భంజించి నారాయణాస్త్ర మపుడు
మరలి వచ్చుచు శతకంయమహితరథము

ఘనులు దివిజులు జయజయధ్వనులు సేయ
దగ్ధముఁగఁజేసి పొదిలోనఁ దరలకుండె. 55

గీ. అందు కత్యంతకుపితుఁడై యసురవరుఁడు
నూఱుకరములఁ బటుగదల్ నూఱుపూని
యార్చి వైచిన నన్నియు నతిరయమున
వచ్చి శత్రుఘ్నుఁ దాఁకె భూవరుఁడు వగవ. 56

గీ. [1]అట్లు సకలగదాతాడితాంగుఁ డగుచుఁ
దూలి వణఁకుచు నెత్తుటఁ దొప్పదోఁగి
మెదలఁగాలేక శల్యముల్ వదలి యపుడు
రథముపై వ్రాలె హా రామ రామ యనుచు. 57

గీ. ఇట్లు మువ్వురు తమ్ములు నిలను గూలఁ
గాంచి రామునుఁడు మది లయకాలుగతిని
యాశతాస్యునిఁ బరిమార్ప నపుడు తలఁచె
నంతలోఁ గుశుఁ డసురకు నడ్డుపడియె. 58

ఆ. [2]పడినవానియలుక పాటించి దానవ
భర్త కినిసి యైదు బాణములను
బూని యేసె వాని భూపాలతనయుండు
దొడరి చేసె నపుడు తునియలుగను. 59

ఉ. వెండియు నన్ని శాచరుఁడు వింతగ నక్కుశుమీఁద నల్కలై
గాండపరంపరంబులను గప్పిన నయ్యెడఁ జూచి యాలవుం

---

1. ఇట్లుదాఁకిన శత్రుఘ్నుఁ డిలను నెందు.
2. అడ్డుకొన్నదాని కలిగి దానవభర్త, కినిసి పంచబాణములను బూసి
యేయఁదొడఁగె వాని వీరాధివీరుఁడు, తొడరివేసె నిట్లు తునియలుగను.

డండజబాహరీతి దనుజావలినెల్లను ద్రుంచి భండనో
ద్దండతరాశుగంబులను దానవనాయకు గ్రుచ్చుఁ జెచ్చెరన్.

చ. 1శిశుపు లటంచునుంటి ననుఁ జేకొని మ్రింగఁగఁ బూనివచ్చున
ప్పశుపతియుగ్మమో విలయభైరవయుగ్మమొ మృత్యుయు
గ్మమో, యశనులయట్లు దాఁకి వివిధాస్త్రము లేసి రటంచు
విస్ఫుర, ద్విశిఖము లేసె నేసిన నవిం బొడిచేసి కుశుండు వెం
డియున్. 61

ఉ. క్రమ్మటి నగ్నికల్ప మగుకాండశతంబుశరాసనంబునఁ
సమ్మదవృత్తిఁ బూని నృపచంద్రుఁడు రాముఁడు సత్యశీలుఁడై
యిమ్మహిఁ మించనేని దనుజేంద్రునిహస్తశతవ్యయంబు వై
రమ్మునఁ ద్రుంచుఁగా కని తిరమ్ముగ నార్చుచు నేసెఁజెచ్చెరన్.

చ. ధరణి వడంకె వార్ధిఘులు తల్లడమందెఁ గులాద్రు లెల్ల ది
క్కరులును మ్రొగ్గెనంతశతకంఠుఁడు చూచియమోఘవృత్తిమై
శరనిచయంబు లేసె నతిసాహసలీలల హుంకరించుచున్. 63

చ. దనుజుఁ డొనర్చు బాణమును దత్క్షణమందునఁద్రుంచివై చుచున్
ఘన మనలంబు లోకమున గ్రక్కున నిండి తదీయహస్తమం
క్షిని విదళించెఁ దోడనె యొకిర్చి లవుం డనలాస్త్రసంఘముల్
కనలుచు నేసి రక్తములు గాఅకయుండ నొనర్చె వ్రేల్మిడిన్.

---

1. చూపులఁ జిన్న వాఁడటని చుల్కనఁ జూచిరి మ్రింగ మాని యీ
పాపఁడు శూలియో విపులభైరవుఁడో ఘనమృత్యుకో మహా
తాపసమూర్తియో మిగులఁ దాఁ గొని యస్త్రశతంబులేయ నే
నేపునఁ ద్రుంచివైతు నని యేసినఁ జూర్ణముచేసె నాశఁడున్.

చ. కరములు వ్రాలినఁ దనుజకాంతుఁడు బ్రహ్మాఁదలంచె నంతటం
గరములు వెండియు న్మొలచె గ్రక్కున మెల్చినవెంటనే ధను
ర్ధరుఁడన మించి యుగ్రతరఘోరశరంబులు పావకార్చి లే
ర్పఱుపుచు నేసె నేసినను బాలుఱు మార్కొలనొంది రంచులన్.

చ. మఱియును శబ్దభేదు లగుమార్గణసంఘములన్ ధరాసుతా
వరభుజయుగ్మమేయ నిరువంకలగాఁడి మహోద్భతంబుగా
నరవరుఁడున్ మనంబున ఘనంబుగఁ గంపిలుచుండ దేవతల్
హరహరయంచుఁ జూడ విగతాయువ్రజ వెసఁజేసెఁ గ్రక్కునన్.

మ. తనపుత్రుల్ తనతమ్ములున్ దనుజుచే ధాత్రీస్థలిం గూలినం
దననేత్రంబుల నశ్రువుల్ చెదరఁ జిత్తం బండలన్ మండుచున్
ఘనతన్ వాయుజుమీఁదనెక్కి తనవెన్కన్ సీత శోభిల్లఁగా
దనుజాధీశుని డాసె నెల్లసురబృందంబుల్ విలోకింపఁగాన్.

మ. దనుజేంద్రుండును డాసె రామునిమహోద్దండప్రతాపంబునన్
వనధుల్ పిండలివండులయ్యె నచలవ్రాతంబులుం దూలెఁ జ
య్యన ధాత్రీస్థలి గ్రుంగె దిక్కరిసమూహంబుల్ పెరన్ మ్రొగ్గెఁ, గ్ర
క్కున బుట్టెన్ ధర నొక్కయాత్మ యజుఁడుం గాలంబు
లెన్నెన్ మదిన్.

68

సీ. వీఁడా మహోద్దండవీరప్రతాపుని
దశకంధరునితలల్ దరిగినాఁడు
వీఁడా సుధానిద్రవిభవంబు గలకుంభ
కర్ణుని దెగటార్చెఁ గన్నవాఁడు
వీఁడా మహారణవిక్రమధైర్యులు
మారీచుబాహుల మాపినాఁడు

వీఁడా మహోద్దండవిపులప్రభావుని
నతికాయు నాజిలో నణఁచినాఁడు

గీ. అనఁగ వింటినిగాని యీయవనిపతిని
నెన్నఁడును జూచి యెఱుఁగను నితని నేఁడు
చూడఁగంటిని నాకోర్కి వీఁడె నహహా
బలుశరంబులఁ దెగటార్తు బ్రాభవమున. 69

ఉ. రెండుపయోధులో తలఁప రెండుకులాద్రులొ రెండుచిచ్ఛి
లో, రెండుమదించునేనుఁగులొ రెండుమృగేంద్రములో
యటంచు నిం, ద్రుండును రుద్రుఁడుఁ వరసరోజభవుండును
గూడి యద్భుతా, ఖండమనస్కులై దివినిఁ గన్గొనుచుండిరి
మాటిమాటికిన్. 70

వ. ఈక్రమంబునఁ జాపవిద్యాగురుం డగు రఘువరుండఁను,
త్రిలోకకంటకుం డగు శతకంఠుండును మహాయుద్ధసన్నద్ధులై
కదిసిన మేఘనగంబునుంబోలె హనుమంతుం డట్టిసమయం
బునఁ దనవాలంబు రామచంద్రునిముందట నడ్డంబుగా నిలుప
నది దనుజవరుం డేయు శరంబులకు గుఱి యనఁ జెలంగె
విభీషణుండును మానవదానవనాయకులు పెనంగునెడ
రామునిశరంబులచే నసురరక్తంబు చెదరి క్రిందఁబడకుండ
నడుమ నడుమ నాగ్నేయవాయవ్యాస్త్రంబు లేనెవ నని
పావని మఱువున నిల్చి యుద్ధసన్నద్ధుండయ్యె అంత విలయ
సమయమహానలకీలాకరాళంబుచాడ్పున నూఱుమొగంబుల
మంట లొదవ ననేకసాయకంబులు నృపవరునిపైఁ బ్రయో
గింప నవియెల్లను హనుమదాభీల విశాలవాలవజ్రపర్వతంబు
సోఁకి తునియలయ్యె నంత. 71

ము. పటుకోదండము వంచి రాముఁ డమరుల్ భాసిల్లి దీవింప వి
స్ఫు ర్తి నాచము లూని యార్చి యల రథో నాథుపై నేయ
నా, చటులాస్త్రంబులు నింగిముట్టి తగ నార్చ్యంబుగా నాటి
యొ,క్కఁట నన్నిం బటుచూర్ణమయ్యె దనుజాంగప్రాభవం
బే మొకో. 72

సీ. ఒక్కదివ్యాస్త్ర మత్యుగ్రశరాసనం
బునఁ బూని రఘురాముఁ డొనరనేయ
నది భటుచకు నైదు హాయమున కిరువది
కరికిఁ బంధురగతిఁ గలితశతము
సారథి కిన్నూఱు చక్రంబులకు వేయి
పొబుపారు కేతనంబునకు లక్ష
ధ్వజకున కఱువదిలక్షలు నై భూమి
యంతయు నిండ నత్యంతశీఘ్ర

గీ. మింతవట్టును దనుజేంద్రుఁ డంతవేగ
నడుమనే త్రుంచి కుపితుఁడై పుడమి వణఁక
రాముపై నేయు బాణపరంపరలును
దత్క్షణంబున వాలంబు దాఁకి విఱుగు. 73

ఉ. వెండియు దానవేశ్వరుఁడు వింట్లోకనూఱు కరంబులందును
ద్దండతఁ బూని సాయకశతంబు దిశల్ వణకంగ నార్చి యు
గ్రుండయి రాముమీఁదఁ బురికొల్పి రయంబున నేసె నేసినఁ
దండిగ లోకమెల్ల వివిధస్థితి నిండె మహోగ్ర మెల్లుగన్. 74

శా. అక్కాండంబులు కొన్ని వాయుజమహాగ్రాభీలవాలం
బొగిం, జక్కఁం దాఁకి హతంబునొందె మఱికొంకం గొన్ని
భూపాలకుం, బ్రక్కల్ ప్రయ్యలఁగ దూఁటిపాటె నతివైరం

బొప్పుగాఁ గొన్ని పెం, పెక్కఁట వచ్చి విభీషణుం దగిలె
దేవేంద్రుఁడు లీక్షింపఁగన్. 75

శా. రామత్రూధిపుఁ డందుకుఁ బది మహోగ్రం బొప్పుగాఁ
గర్కశో, ద్దామాభీలశరంబు లేర్చి గుణముఁ దరోద్ధతిఁ
మీటి సం,గ్రామం బందుల రాముఁ డుండవలె లేకఁ దానవుం
డుంటకు, నేమం బొప్పుగ సిద్ధమొందవలె వర్ణింపంగ రెం
డుండునే. 76

మ. అనుచుఁ బింట నమర్చి యార్చి నిజబాహాశక్తి నుంకించి చ
య్యనఁ బెల్లేసినఁ దచ్ఛిలీముఖము లత్యంతప్రచండాకృతిఁ
దనుజాధీశునిగాడి యవ్వల వినోదం బొప్పుగాఁ దూఱి వే
గన యచ్చేరువ నున్నకొండపగులంగాఁ దాఁక ముగ్రంబుగన్.

శా. అంతఁ మారుతిచెంత నిల్చి పటుకోపాయత్తుఁడై బింట న
త్యంతోగ్రానలబాణముల్ దొడిగియాఁపై తెవ్వేంద్రరక్తం బిలం
బంతం బొప్పుఁ దొరంగకుండఁ బఱపెఁ బ్రహ్లాదు లాశ్చ
ర్యులై, వింతం జూడఁగ నవ్విభీషణుఁడు హృద్వీథిఁ ముదం
బందుచున్. 78

శా. దానంజేసి స్వదేహరక్త మిలమీఁదం జెందకున్నఁ హరి
స్థానం బొప్పుగనట్టహాస మొదవఁ దర్పంబుమై నార్చుచుఁ
మానంబుల్ చెదరంగఁ దిట్టుచును దుర్హార్దంబునఁ హాపరా
ధీనా యోరివిభీషణా తుసిమొఱఁ దిక్కాది వీక్షింపరా. 79

మ. అని పెల్లార్చి సయుంత్రకంబుగ మహోవ్యచ్ఛక్తి సంధించి య
ద్దనుజాధీశకులాపరాధు నిలమీఁదం గూల్చి రమ్మంచు వై
చిన నంతంతకుఁ జిచ్చు లీనుకొనుచుఁ శీఘ్రంబునం బోయి గ్ర

కుఁన బంధించె విభీషణుఁ సురవరుల్ ఘూోషింపఁగాఁ
జెచ్చెరన్. 80

సీ. అది చూచి రాఘవుం డనలాస్త్రములు వైచెఁ
గంటకుం డగుశతకంఠమీఁద
నవి ద్రుంచి దానవుం డైంద్రాస్త్రములు వైచె
నవి ద్రుంచి నృపుఁడేసె నహిశరములు
నవి ద్రుంచి వాయుబాణావళి దనుజుఁ డే
సిన నవి ద్రుంచి యజ్ఞనవరుండు
నారాచతతు లేసె నగుచు నద్దానవ
భర్త రథంబెల్ల భస్మముగను

గీ. విరథుఁడై యంత నేలొక్కయరద మెక్కి
పృథివి వణఁకంగ విండ్లెక్కు వెట్టిఁబూను
నతనిచాపంబులును విశిఖాలివలన
ఖండములుచేసె భండనోద్దండుఁ డగుచు. 81

సీ. చాపముల్ పోయినఁ గోపగించి శతాస్యుఁ
డురవడి మండుచు నున్నయట్టి
శూలంబు కరమునఁ జోద్యంబుగాఁ బూని
బ్రహ్మాండమంతయుఁ బగుల నార్చి
కనలుచు జనవల్లభునిఁ జంపు మని యేసె
నేసినజలనిధు లెల్ల నింకెఁ
గులగిరు లదరె దిక్కులు ప్రయ్యలగుచుండె
నింద్రాదు లద్భుతహృదయులైరి

గీ. యంత నదిడాసి విలయకాలాగ్నిరీతి
మండుచునురాఁగ నాహానుమంతుఁ డపుడు

వాల మల్లార్చి వచ్చెడిశూల ముగ్ర
వృత్తి వెసఁబట్టి నడిమికి విఱుచుచుండె. ౫౬.

సీ. హనుమంతుఁ డందుచే నదవదపడుచుండ
నిది సమయము రాము నిలనుగూల్ప
ననియెయొక్కగదతోడ నడిచె తీవ్రుని దాని
తాఁకున కొక్కింత తల్లడిల్లి
మనుజవల్లభుఁ డాత్తఁ గనలుచు నర్ధచం
ద్రాస్త్రశతంబు శరాసనమున
సంధించి దేవతాసముదయంబులభ్రీ
యెనర నాపైఁ గల్గియుండెనేని

గీ. వానిహస్తంబులును దలల్ వసుధఁ గూలుఁ
గాక యని వైచె దైత్యుండు గళవళింప
నమరు లద్భుతమంది హాహా యనంగ
ఖండమై కూలెఁ దలలును గరశతమును. ౫౭.

సీ. కూలి క్రమ్మఱఁ దొంటిపోలిక మొలచెను
గరములుఁ దలలు నక్కజముగాఁగ
నాశతాస్యునిరక్త మవనిపైఁ దొరఁగిన
మొనసి నూర్వురు శతముఖులుపుట్టి
యొక్కడుఁ జూచిన నక్కడ నటువంటి
వికృతదైత్యులు వెల్లివిరిసియుండ
నన్ని దిక్కులఁ బోర నందుకు రఘురాముఁ
డందరఁ బోరుచు నడలుచుండ

గీ. నంత హనుమంతుఁ డాశూల మపుడు ద్రుంచి
సీత నెక్కడఁ దగులునో శితశరమ్ము

లచుచు వాలమ్ము చుట్టిరా దిగిచియుండె
సగచు సుగ లుబ్బగా మేరునగముగీతి. 84

ఉ. రావణకుంభకర్ణుల శరంబులఁ గూల్చితి నంచు మమ్ము దు
ర్భావమునం బెరంగ వెసఁ బొల్పడి లేమల కేగువాఁడ వీ
వేవిధినైన నిన్నుఁ దునియించి భవ త్తనుమాంసఖండముల్
వావిరిమై భుజింతు మిఁక వార్థులు సొచ్చినఁ బోవనిత్తుమే. 85

గీ. కొంద లేట్లని లిట్టుచుఁ గొంద అలిగి
సాయకంబులఁ గప్పుచు శౌర్యమహిమ
చూపు మనుచును నెక్కుడఁ జూచినను శౌ
ర్యాస్యమయమయ్యె నట సుర లకట యనఁగ. 86

గీ. అపుడు నిర్విణ్ణుఁడై చాప మచట వైచి
చేతులాడక మిగుల నిశ్చేష్టుఁ డగుచు
నవ్విభీషణు నీక్షింప నతఁడు శక్తి
బద్ధుఁడై యున్నఁ బవనజుఁ బాఱఁ జూచి. 87

శా. ఏచందంబున గెల్చువాఁడ నిఁక నే నేలాగునం ద్రుంతు నీ
నీచాత్ముం డెచటుం గనుంగొనినఁ దానేయున్న వాఁ డేగతిన్
భూచక్రంబున నెల్లెఱింగు మునులం బోషింప నేలాగునన్
నాచేతన్ మనఁగోరువారు నెప మొందన్ హేతువయ్యెంగదా.

వ. అని యనేకప్రకారంబుల విచారింప సారఘుపుంగవుని గనుం
గొని యూరకుండ నేయుండు నిర్విణ్ణుఁడై యూరకుండె సకలబల
క్షీణంబై సమసమము మరలి వారిచతుష్టయంబు నెట్లు గడ
తము పుత్రపౌత్రానుజవియోగంబున కెట్లు నిలుతుము
ఈదుర్వ్యాప్తి మూముగ్గు రమ్మల కేమని వినిపింతు నీపరము
పతితుం డైనవిభీషుని సర్వశస్త్రాస్త్రంబులవలన సంహరింపం

జాలక బలయుణంబైయుంటి నింక నేది యుపాయం బసిన
మారుతనందనుండు రామచంద్రుని పరాజయంబునకుం
జితించి యూరకుండె నప్పుడు మగనివగపుఁ గనుంగొని సీతా
మహాదేవి తనయాదిమరూపమహిమాసామర్థ్యంబు తలపోసి
తనచేత నంతయు సాధ్యం బగుట సిద్ధంబుగాఁ దెలిసి కరం
బులు మొగిడ్చి రఘుకులసుధార్ణవసంపూర్ణిమాచంద్ర మది
యప్రాణనాథ రఘునాథ భవన్మహిమంబునఁ గొంతసేపు నేను
మీచేతివిల్లును బాణంబులును బూని రిపులతోడఁ బోరెద
నాఁడు దాన నని యాగ్రహంబు నేయం దగ దిట్టిసమయం
బున మీకు నలయిక దీఱుదనుకను దివిరి వివిధవిశిఖపరంపర
లచేఁ బెనంగెద నావిన్నపం బాకర్ణింపు మని పెక్కుచందం
బులఁ బ్రార్థింప రామభద్రుండును దనమనంబున నద్భుతంబు
నొంది మున్న దనతోడ వసిష్ఠుం డెఱిఁగించుటయును
జానకి తన్ను నెలవు దయచేయు మని వేఁడుటయును మొదట
విరించిఁ గోరునెడ స్త్రీలఁ దలఁపకుండుటయు ననేకప్రకా
రంబులఁదలపోసి దనుజుండు మడియుట సిద్ధం బని మనంబునం
దోఁచిన నలరి బాణాసన బాణతూణీరంబులు దీవించి యొసఁ
గిన నవ్వేళ నవ్వీమలాంగియును బరంజ్యోతిస్వరూపంబు
గైకొని హనుమంతునిభుజంబుపై మిన్నుముట్టి నిలిచి తన
మహాతేజంబు భూనభోంతరాళంబు పరిపూర్ణంబుగా నిండ
మహోద్దండకోదండం బెక్కిడి సకలబ్రహ్మాండభాండంబులు
ఘూర్ణిల్ల గుణటంకారంబులు గావించి తనమహామాయ
నాకర్షించిన నది పొడచూపిన నీవు దనుజుని రక్తబిందుపగం
పరలు ధరం దొరంగక యుండనెవ్వరికి నదృశ్యంబవై నాలుక

యేటు చూచిన యోజనంబు నేలఁ బఱపియుండు మని నియో
గించిన ఘోషవుం డాశ్చర్యమానసుండై చూచుచుండ
నమోఘబాణపరంపర నిగుడించి శతముఖుల నందఱి నొక్క
దిక్కునకు వాయవ్యాస్త్రంబులం ద్రోయుచు మహోద్దండ
ప్రచండభండనంబు గావించిన నద్దానవనాయకనిచయంబును
దదీయతేజోవిశేషంబువలనఁ జేతులాడక చూచికొనుచుండి
రాసమయంబున. 89

గీ. విల్లు జళిపించి కర్కశభల్లశతము
పూని దేవతలెల్ల నద్భుతమునొందఁ
బద్మజాండంబు పటపటఁ బగుల నార్చి
యొలమిఁ దనపతి వినుచుండ నిట్టు లనియె. 90

[1]గీ. మూఁడుమూర్తులకును నేనె మూలదుంప
నగుదు నేని శ్రుతుల్ సత్య మగునయేని
పుడమి నిజశతకంఠుఁ డొక్కఁడును చక్క
నున్న శతముఖహీనమై యుండుఁగాక. 91

---

[1]గీ. మూఁడుమూర్తుల మొదటి యామూర్తినేని
వేదములు నిక్కమైన నీవిపులపృథ్వి
నిజమ యగునేని నా దగునెమ్మిశరము
లను శతాస్యుండు ధరఁ గ్రుంగ నచుచ నేసె.

గీ. అక్షరంబు మహోగ్రానలాంకకరణి
ధరణి బగబగ మంటలు దిరుగఁ బెరుఁగఁ
జిచ్చుపెచ్చున మిసిమిచ్చు విచ్చలవిడి
చాదుకొనె బాణదావాగ్ని నాశతాస్యు.

గీ. అనుచు వైచిన నందఱి నాక్షణంబ
నీఱుగావింప మాయమై పోరు మాని
చనిరి వెండియు డానవచక్రవర్తి
కీత్పై నేసె నుద్దండశితశరములు. 92

గీ. ఖవ్విధంబునఁ దనచక్ర మిలను దొరఁగి
యందుఁ బుట్టినశతముఖు లణఁగ నందు
వలన నిది మాయ గాఁబోలు వనితయైన
నిట్టిలేఱుగునఁ బోదురే బెట్టిదముగ. 93

గీ. అనుచుఁ గ్రమ్మఱి జానకి నరయుచుండ
విష్ణుఁడును బ్రహ్మయును నలవిశ్వపతియు
విలయపావకుఁడును మహావిధియుఁ గానఁ
బడిన నదిచూచి మది భయపడియె నసుర. 94

గీ. అటులు వచ్చినబాణాగ్ని కాఁగలేక
నీరుగావింప మాయమై పోరు మాని
చనిరి తమతమయిండ్లకు సైఁపలేక
బ్రదికియుండిన సౌఖ్యము ల్పడయవచ్చు.

వ. అనుచు రాక్షసేంద్రుని వీన బాణాగ్నిజ్వాలలు గ్రమ్ముకొని జుమ్మని వచ్చు
చున్నయవి భరింప నెవ్వ రోపుదురు ఇతనికిం దగుఁగాక యని విడిచిరి
యప్పుడు తదగ్నిజ్వాలామాలికల కెదురువడి తిరిగి వెలుఁగు నొక్కవారు
ణాస్త్రంబు బాధించి వేసినఁ దదగ్నిచలువం బొందినమీఁదటఁ దా నొక్క
రుండై యాదానవచక్రవర్తి జనకజం గాంచి యుద్దండశరవర్షధారలు గురి
పించిన.

శరవర్షధార లన్నిటిఁ, బరిమారిచె నొక్కబాణబడబాగ్నిమహా
త్వరితగతి యైనబాణము, కరమున సంధించి వేసె కతకంఠునిమీఁదన్. (?)

ఉ. రామునిపేరిబాణముల రాక్షసనాయకుమీఁద నార్చి యా
రామ చెలంగి వైచిన నరాతిభయంకరమై కణంకతో
వేమఱుఁ బోయి దానవునివిం డ్లొగిఁ ద్రుంచి కిరీటపంక్తులక్
భీమము మీఱ డుల్చి సరిపెట్టుఁ దదీయశరీరతేజమున్. 95

ఉ. ఎచ్చటఁ జూడ నచ్చటనె యెమ్మిని మృత్యువుఁ బోలి సీత దా
మచ్చర మెప్ప నిల్చి తనుమార్గణపంక్తుల నొంపఁ బూనఁ దా
నచ్చెరువంది యాహరిహరాదులకైన వశంబు గాదుగాఁ
జొచ్చెర నిమ్మహామహిమచేఁ దనకుఁ మరణంబు చొప్పడున్. 96

చ. అనుచు రథంబుపై నిలువ నద్దనుజాధిపుమీఁద నల్కపై
ననలశిలీముఖంబులు సహస్రశతంబులు వైచె వైచినఁ
దనుజుఁడు సొమ్మసిల్లి యరదంబున మూర్ఛిలి వ్రాలె వ్రాలినఁ
గనుఁగొని సూతుఁడుఁ రథము గ్రక్కునఁదోలె రణంబు
పాయఁగన్. 97

వ. శ్రీరామచంద్రుండు సీతామహత్త్వంబు గనుంగొని తన
మనంబున. 98

సీ. పుష్పంబు లఱచేతఁ బూననేరనిచెలి
యిషుపరంపరఁ బూన నెట్లు నేర్చెఁ
జిల్కపల్కులకు బిట్టులుకొనుచి యిల
యెల్ల భీతిల నార్వ నెట్లునేర్చె
నేఁ దక్క నన్యుల నీఱింపనేరని
యింతి నేనలఁ గూల్ప నెట్లునేర్చె
విసవిస నడుఁగంగ నసియాడుకొమ్మ నేఁ
డెడసి యుద్ధముసేయ నెట్లునేర్చె

గీ. ననుచు రాఘవుఁ డద్భుతహర్ష వార్ధి
నోలలాడుచు హనుమంతువాలమహిమ
వినుతిసేయుచు నాతనివీఁపుమీఁద
నుండె జానకిపైఁ బ్రేమ నిండుకొనఁగ.

99

ఉ. అంతట దానవుండును రయంబున మూర్ఛిల్లుఁ దేజిసారథిఁ
వింతగఁ జూచి యోరి పరవీరులు నవ్వ రథంబుఁ దెత్తురే
యెంతటివారలైనఁ బరమేష్ఠి యొసంగిన యవ్వరంబుచే
నింతయు న జ్జెనంకఁగలరే మహిఁ గూలుదు రింతెకాకొగిన్.

చ. అన విని సూతుఁ డిట్లనియె నక్కట నాథుఁడు దండలేనిచో
ఘనవిశిఖంబులన్ మనల గ్రక్కున శల్యము లుచ్చిపాఱఁగాఁ
గనలుచు నేయుజానకిని గాంచి సుకల్ విసుతింప నట్టిచో
దనుజకులాధినాయక రథంబు మఱల్పక యుంట ధర్మమే.

102

వ. అదియునుంగాక.

చ. వెఱచినయట్టివేళ మఱవించుగఁ గైదువు చక్కఁ బూనఁగా
మఱచినయట్టివేళఁ బలుమాఱు నరాతికి వెన్నుఁ జూపుచుం
బఱచినయట్టివేళ నగుబాటు ఘటింపఁగఁ జేరి పూరిఁ దాఁ
గఱచినవేళలందు నెడగల్గ రథంబు మఱల్చు టొప్పగున్.

చ. అనుడు తదీయనీతివచనాలికి నుత్సవమంది వానికిఁ
ఘనత ననేకవస్తువులు గ్రక్కున మక్కువ నిచ్చి నేఁటి కా
జనకజతోడఁ బోరుటకు శక్యముగా దటుగాన రేపు స
య్యన నరుదెంచి రాముని శరావళిచే నణఁగింతు వేగనన్.

ఉ. భోరునఁ బోవనిమ్ము మనభూరిరథంబు గృహాంబు చేరఁగా
నారఘురాముదేవి విను మల్లదె చంపఁగఁ బూనివచ్చె నా

క్రూరశిలీముఖంబు లలకోమలిపైఁ బని నేయ వెట్లుగాఁ
గారణమున్న దోయనుచుఁగుందుచు నేగెశతాస్యుఁ డింటికిన్.

ఖా. ఆరీతిఁ శతకంధరుండు దనగేహం బొప్పుగాఁ జేరి యూ
కారం బెల్లను జూచి భీతి నతిదుఃఖప్రాప్తుఁడై మీఱి సీం
పారఁ జానకి మృత్యువై దగుమహోగ్రాగ్నేయ బాణంబునఁ
వైరం బొప్పఁగ వైచెనో యనుచు గర్వం బెల్లఁదూలెఁ వెసన్.

వ. మఱియు ననేకమార్గంబుల జానకి దివ్యతేజోమహిమంబును శరంబులవేగంబును బాణసంధానచాతుర్యంబును ఉప సంహారచమత్కృతియును నుగ్గడించుచు నెక్కడఁ గనుఁ గొన్న నక్కడఁ బరంజ్యోతిస్వరూపం బగుసీత గనఁబడిన భీతిల్లుచుఁ దనకు నింక మరణంబు సిద్ధం బని నిశ్చయించుచు నెజ్జపయిం బొరలుచుండుతనయుని విలోకించి తల్లి యగు చిత్రగంధి డగ్గఱి తనకరంబునఁ బత్రాత్రంబు నివిరి రక్తస్పష్ట నిమ్మోన్నత్తంబులై యపరిమితశరంబులు నాటి యుండు వీఱిగియున్నఁ గనుంగొని విలపించి యిట్లనియె. [అయ్యా నెయ్యంబున నేఁబలుకువచనంబులు వీనులం జొరనియ్యక యింతచేసికొంటివి. ఆయమ్మ యొక్కఁడ నలుగు నక్కడ నిర్మూ

[ ] ఈమధ్యభాగము సీసముగా నున్నది.

సీ. రామునితోఁ సంగరంబున శ్రీవు పోవద్దని చెప్పిన బుద్ధిలేక
వైరంబు గావించి వసుమతీశునితోడఁ గలహంబుచేసి తకారణముగ
నామహావిభుదేవి యాదిపరంజ్యోతి నిఖిలజగన్మాత నిర్మలాంగి
యొక్కఁడ నల్గిన నక్కడ నిర్మూల మైపోవు నెక్కడ నేపుమీఱి

సీ. నెక్కడైనను గరుణింప నక్కజముగ, సిరులు ఐశ్వర్యాలు నామహాసీతవలన
బ్రహ్మరుద్రామరేంద్రులు భాసురముగఁ, దగఁబ్రకాశింపనేరరు దానవేంద్ర.

లంబగు. ఎక్కడఁ గరుణించిన నక్కడఁ గళ్యాణపరంపరాభి
వృద్ధియగు. అప్పనంజ్యోతిమాయకు బ్రహ్మరుద్రేంద్రులు
లోనెకాని వెలియై ప్రకాశింపనేరరు] భూనభశ్శైలసముద్రా
ద్యపారస్థావరంబులును మృగాండజోరగపిపీలికాద్యసంఖ్య
జంగమంబులును గలుగు బ్రహ్మాండంబులు నూఱుకోట్లు
పుట్టుచు గిట్టుచు నమ్మహాశక్తియందు నటించు. ఆదిమధ్యావిల
యంబులు నమ్మహామహిమంబునకుఁ గనఁబడవు. నీకు మొదట
విరించి పురుషులచేఁ జావులేకుండ వరంబు లొసంగునపుడు
దేవతలు గినిసి యిట్టినిరంబు లొసంగిన నద్దానవుండు లోకం
బుల బాధపెట్టు నింతపత్నులత నీకుం దగదనిదూఱిన నతండు
లజ్జించి శతముఖుండు పురుషులం బడవెనెకాని తరుణులఁ
జదలంపఁ డటుగాన మిమ్మును గోబ్రాహ్మణుల నెప్పుడు చెనంకు
నప్పుడే జానకీదేవి తనకొంటిదివ్యరూపంబున వధించు నిందు
లకు సందియంబు లేదని పలికె నదిగావున సీతయుఁ జిద్రూపం
బగుమాయగాని సామాన్యకన్యకగాదు. ఇట్టిచందంబున
నమ్మగువచే భవన్నాశంబు సత్యంబు నమ్ముము. ఆసురలును
విరించి పల్కినపల్కులకు నానందహృదయులై రసుండిరి. ఇట్టి
యమ్మహాశక్తి నెదురం జని చరణారవిందంబుల కెరఁగి నమ
స్కరించి మమ్మును బుత్రమిత్రకళత్రములను మనుపంజాచెద
వేని సీతారాములకు శరణుచొచ్చి తలిదండ్రులు మీరు
మీరు దప్ప మాకు నితరులు లేరు రక్షింపు మనిపలికి సకల
భోగంబులం దేలుచు బ్రతుకు మని పెక్కుచందంబులఁ బలి
కిన నప్పలుకులు మాలుకులచందంబునఁ గర్ణరంధ్రంబులు
సోకిన నులికిపడి తల్లితో నిట్లనియె. 107

సీ. ఏ నల్గినచూచిన నినుఁడు బెట్టిదముగాఁ
బూని యెండలుగాయఁ బొదలఁ దొడఁగు
వలసినప్పుడెకాని మలసి యెచ్చటనైన
జెలరేఁగి యనలంబు మెలఁగ నేర్చు
నాకు భృత్యులరీతి నాకులందఱుఁ గసు
సన్నలఁ బనులెల్లఁ జరుపుచుండు
రఖిలజీవుల నేర్చుయముఁడు నాముందఁ
గోలకాఁడైయుండు వేళయెఱిఁగి

గీ. మృత్యువున కేను మృత్యువై మెఱయుచుండు
మతియు నాయందుఁగల మహామహిమఁ జెప్పి
నైన జొప్పడ దట్టి నరాధముండు
నతివయను గెల్వఁగలరె యే నణఁతుఁగాఁ. 108

గీ. రేపు చని శాత్రవులనెల్ల నేపు మాపి
వత్తుఁగా కొండువార్తలు వలవ దుడుగు
మీ యటంచును దనతల్లి నింటి కనిచి
నెలఁతయును చాను నారేయి నిద్రచెంగె. 109

సీ. అక్కడ రఘురాముఁ డనుజులుఁ దనగూటు
సొరిదిఁ గూలినఁ జూచి శోకమంది
యేమని చనఁజేర్తు నింటికి వీరల
నెచ్చోటఁ బొడఁగందు నెప్పటట్లు
కుశుఁ డెన్నఁటికి నన్నుఁ గొమరొప్ప వీక్షించి
వేడుకఁ బ్రతిభాష లాడుచుండ
లవుఁ డెన్నటికిఁ గల్గు లక్షణవంతుండఁ
బొలుఁడు నామీఁదఁ బ్రాణపదము

చతుర్థాశ్వాసము

గీ. అనుచు నొఱంగ సీత నాయకునిఁ జూచి
యేడసోదరు లధికుల కేడ సుతులు
రణగతులు మాని యిట్లొఱలంగఁ దగునె
అనఘ సంసారములు మాయ లనఁగ వినవె. 110

సీ. *అనుచుఁ దానును రాముఁ డాహానుమంతుండు
నవ్విభీషణుకడ కరిగి యతఁడు

---

*సీ. అనెడుసీతను జూచి యారామచంద్రుఁడు
పుత్ర మోహాముచేతఁ బొదలి వొదలి
హా తమ్ములార యాహా పుత్రవరులార,
రారోయి ననుఁ జూడ రాజసమున
మనతల్లులకు నేమి మనసారఁ జెప్పుదు
నేలాగు తాళుదు నేమిచేతు
దిక్కునెవ్వరు లేరు నొక్కఁడ నైయుంట
దిక్కుగాఁ జూడరో దిక్కులందు

గీ. క్షణము మిమఁబాసి నేఁదాళఁజాల నహహా
సంభ్రమమమిోహమో తోడ సాగరములు
నాల్గు నవలీలఁ జనుదెంచినాఁడ నిపుడు
నొంటినై యుంటి ననుఁ జూడుఁ డంచు నడలె.

గీ. తగదు శ్రీరామచంద్ర సద్ధైర్యధుర్య
కార్యగాంభీర్యములు మాని సంగరమున
జాలివడ సాహసంబునఁ జేలు టొప్పె
ననుచుఁ దెల్పిన ధైర్యంబు నందుకొనుచు.

వ. మఱియుఁ గొండొకసేపు విచారించి ధైర్యోత్తగతప్రాభవుఁడై తన్మనంబున
జానకి ధైర్యస్థితగతులు గనుంగొనుచుండె నప్పుడు.

మము నమ్మివచ్చి యిమ్మాడిక్ నిబద్ధుఁడై
యున్నాఁడు రక్షింపకున్న దోష
మని శక్తి శరమున నలుకమై ఖండించి
మొనసి యాతఁడు చెండుమూర్ఛఁ దెలిపెఁ
దెలిపిన నతఁడును ధీరాత్ముఁడై లేచి
వారికోమలపదవారిజములఁ

గీ. బడిన దీవించి యతనితోఁ బ్రథనభూమి
చూడవలె నని దివటీలు సారిదిఁ బూని
కపులఁ జూచుచు నంతంతఁ గదలుచుండఁ
బరఁగ భల్లూకపతి గానఁబడియె నచట. 111

సీ. ఆతని డాసి రామానుమతంబునఁ
బవనజుఁ డల్లనఁ బలుకరించె
జాంబవంతుఁడ నన్ను సరవిమై నెఱుఁగుదే
యోపుదే లేచి రానొక్క దెసకు
నావిని మారుతనందనుం డీతఁడు
గాఁబోలు నని ధృతి కలిగి తెలిసి
హానుమంత రమ్ము రామావనీనాథుంపు
పరిణామమునఁ దనభామతోడ

గీ. నున్న వాఁడె విభీషణుఁ డున్న వాఁడె
బ్రతికియున్నాఁడె పవనజ భానుసుతుఁడు
పరమబంధుండ వగు నీవు పలుకరించి
నపుడె బ్రతికితి నీకృపఁ గపివరేణ్య. 112

సీ. కన్నులశరములు గాఁడి యొక్కింతయుఁ
దెఱువ శక్యముగావు తెలివిపడవు

పీనులు వినరావు వివశత్వ మొదవెడు
దేహాంబు మరణసందేహమునను
లోలమై పలుక నాలుక రాదు నోటను
దడిలేదు లేచినం బడుదు మరలఁ
గావున శరములు గాఁడియున్నవి మేన
నన్నియుఁ దివియుమా యన్న యనిన
గీ. రాముఁ డన్నియుఁ దీసి కరంబులందు
దేహ మెల్లను నివిరి చింతింపనేల
నేను రాముఁడ నన లేచి నృపునిపాద
వనజములమీఁద నందంద వ్రాలి తెలిసె. 113

వ. మఱియుం బరికించుచుఁ జనియెడుసమయంబున. 114

సీ. కొండలవలె నేలఁ గూలినమదగజ
ఘనకదంబములు మేఘములుగాఁగ
మోఁకాలిబంటితో నేకమై యాడాడఁ
గనుపట్టు మెదడు పంకంబుగాఁగ
నలుగులతాఁకున నిలఁబడుమాంసఖం
డములు దామిండ్రగోపములుగాఁగ
బలువిడి నెడనెడఁ బాఱెడిరక్తంబు
లంబుప్లుతప్రవాహంబుగాఁగ
గీ. వాహినులగుంపు శరముల వానగాఁగ
మొన లహంకృతు లవి యుబ్బుములుసు గాఁగ
వర్షకాలంబుచాపున వారికన్ను
గవలకును దోఁచె నప్పు డక్కజముగాను. 115

ఉ. అంతటఁ దెల్లవాఁడె విలయాంతకుఁ కైవడి నాశతాస్త్రుఁడ
త్యంతపరాక్రమంబున మహోగ్రహుఁ డౌచు రథంబుమీఁదని
శ్చింతగ నెక్కి బాణములు చేకొని దుశ్శకునంబు లట్టిచో
నంతకు నంతకుం బొడమ నన్నియుఁ గైకొనకున్న నంతటన్.

ఉ. ప్రొద్దున లేచి తల్లి తనప్రోలికి వచ్చి కుమారరత్నమా
ముద్దులుగూర్చి ప్రేమమున మోమును వీక్షణచేసి నేఁటికిఁ
వద్దుర మాను దుశ్శకునవారము పుట్టె నటంచుఁ జెప్పఁగాఁ
బెద్దయెలుంగు నెత్తి భువిఁ బెల్లుగ నార్చి తొలంగఁ ద్రోచినన్.

వ. అంతట నడ్డంబు వడి యతనిభార్య యగుయయాతి కుమారుం
డగునీలకేతనుం దోడ్కొనివచ్చి నీతల్లి చిత్రగంధిబుద్ధులకు
సహింపఁజాలక తొలఁగం ద్రోచితి విదియేమికారణం బొక్కో
యని తననాథుపాదంబుల కొరఁగి నీకుమారుం డగునీలకేత
నుండు వచ్చియున్నాఁడు ననున్నం గృపఁజూచి నామాట
లాలించి యిప్పుడు రణయాత్రకు సమయంబుగాదు మానుమ
ని చెప్పిన వినంజాలక తనయుని గాఁకవించి రామునిం
జయించి జానకీసహితంబుగా నేతెఁతు నందాఁక నీలంక
నిశ్శంకంబుగా నుండు మని చెప్పినఁ గుమారుం డామాట
లకు సందేహంబు నొంది యోయి రామచంద్రుండు సర్వ
దేవాసురులకు నజేయుండు అదియునుంగాక పూర్వంబున
రావణాంతం బెఱుంగవె! నీవెంత! దుష్టవరంబు వేఁడినంగాని
నీకు నజేయుండుగాని నీచే రణమరణావస్థనొందఁడు. ఇతని
సతి మహావీరపతివ్రతాచారిణి. కళ్యాణి యగుసీతామహా
దేవిచే నశింపంగలవాఁడవు. ఇది పూర్వంబున మీతల్లిచే
వింటిని నాఁటనుండి నీదురాచారంబు లెవ్వరిం జీరునో యని

చింతించుచుంటి నదినిమిత్తంబున సీతారాములు చనుదెంచి సమస్తసేనలం బరిమార్చిరి. నీవొక్కఁడవు నిమ్మహాస్త్రంబు జయింపలేవు. రణయాత్ర మాని మమ్మాదరించి సకలభోగంబులం దేలు మని చెప్పిన విని యోరీ! పితృద్రోహంబునకుం బాలుపడి దురాలాపంబు లెల్లాడ నోరాడె నని కుమారునిం గదిసి కోపారుణితలోచనుండై యయాతిని నెడఁద్రోచి కుమారు నదలించి సకలశరంబులుం గైకొని వచ్చె నిచ్చట.

ఉ. వచ్చినదైత్యుఁ జూచి నృపవర్యుఁడు తన్మదిలోనఁగుంది యా
చిచ్చులమంటకైవడిని జేరెను వీనిపరాక్రమంబుకున్
సచ్చరితంబు భాగ్య మది సంఘటనం బెపుడైనఁ గల్గునో
విచ్చలవీఁగి వీని రణవీథిని నెట్టులు గూల్చు సీతయున్. 119

వ. అని సీతం జూచి మధురవచనరచనాలాలిత్యంబును నవలో
కించుచు నుండె నంత దానవేంద్రుండు బాణపరంపరాభివృద్ధి
యొనర్చి విజృంభీఁగి రణోత్సాహియై జానకిం గదిసి మెఱసె.

ఉ. సీతయు విల్లు నమ్ములును జేకొని రాఘవు నాజ్ఞఁ బూని వి
ఖ్యాతపరాక్రమంబున మహాహవదీక్ష వహించి యామరు
జ్జాతుభుజంబుల న్నిలిచె జానకిచెంతను రామచంద్రుఁడుం
బ్రీతిదలిర్ప నుండెను విభీషణుఁడుం జనె వారిపాంతకున్.

చ. అపుడు సమస్తలోకములు నచ్చెరు వందెఁ గృశించె దానవుం
డపుడు పయోనిధుల్ గలఁగె నప్పుడు పర్వతముల్ చలించె
నా, రవమునిమృత్యు వచ్చుటఁ బరామరిసించుచు నుండె బ్రహ్మ
యుం, గుపితమనస్కుఁడయ్యె నదిగో విలయం బని మాటి
మాటికిన్. 122

ఉ. సరసుపర్వులు సకలచారణులు వరకిన్న రేంద్రగం
ధర్వులు సిద్ధసాధ్యులు ముదంబున నభ్రమునుండి వారిదో
ర్ధర్వము బాణనైపుణియు గాఢతరప్రతిభాపలుల్ దయా
ఖర్వమనస్కులై నిలిచి కన్గొనుచుండిరి యద్భుతంబుగన్.

ఉ. జానకి వారిఁ జూచి దనుజప్రభుఁ ద్రుంపఁ దృణంబు నాకు ని
ద్ధానవనాథుతోడ వివిధస్థితిఁ బోరఁగఁ జూడఁగోరి ఖ
స్థానమున న్నిలింపులు విశాలత నల్లదె యున్నవారు నే
బూని తదీయచిత్తములు పొంగఁగఁ బోరెవఁ జిత్రవైఖరిన్.

చ. అని శరసంఘమేయ దనుజాధిపుఁ డన్నిశిలీముఖంబులం
దునియఁగ నేసి వాయుజునివష్టత కాగ్రహవృత్తిఁ జూచి యీ
వనచరుఁ జంపినన్ మనుజవల్లభుఁడున్ సతియు న్నశింతు రో
య్యన నిజమంచు నిష్ఠురమహాస్త్రము లేర్చి శరాసనంబునన్.

ఉ. ఇగ్గతి బాణముల్ దొడిగి యెమ్మెదలిర్పఁగ నార్చుచున్ సుధా
భుగ్నణమెల్ల నద్భుతమునొందుచుఁ జూడఁగనేసె నేసినన్
దిగ్గున సీత చూచి యతితీవ్రశరంబుల వానినెల్లఁ బా
నగ్గలమైనకోపమున నల్లనఁ ద్రెవ్వఁగ నేసె నుగ్రతన్. 126

ఉ. అందులకున్ మహాద్భుతమునందుచు ఖాతశిలీముఖంబులం
గ్రందుకొనంగ జానకిని గ్రక్కున నేసిన నెల్ల దేవతా
బృందము లుత్సహింప నతిభీషణబాణవరంపరంబుచే [గన్.
ముందుగఁ ద్రుంచెఁదచ్ఛరసమూహములన్ రఘురాముఁడుబ్బఁ

చ. అవియసుగాక ఘోరవిశిఖావళి వింట నమర్చి యార్చి వే
ర్చి వికృతవైత్యనాయకుకిరీటములుం బటుచాపముల్ కడున్
భువిఁ బడనేసి చండతరభోగిశరంబుల వానితేజ ము
గ్రవిధి నణంగఁజేసె నతిగాఢతరప్రతిశౌర్యకోపయై. 123

ఉ. చాపములుం గిరీటములుఁ జాలశరీరవిశాలతేజముఁ
దీపును బోయినఁ రఘుకులేంద్రునిదేవిపయిఁ మహోహా
టోపగదాచయంబును గడుఁ వడి నువ్విన నగ్గదాళి ను
ద్దీపితసాయకంబుల ధృతిం బొడిచేసె సురల్ నుతింపఁగన్.129

వ. మఱియు దర్పంబున. 130

ఉ. అంతటిలోన సీత విలయానలకీలయపోలె నాత్మలో
నెంతయు రోషమెత్తి దనుజేంద్రశిరంబులు గూలుఁగావుతఁ
వింతగ నంచు నేసె నొకవిష్ణుశరంబున నేయ నెల్లరా
క్రాంతములందుఁ బిక్కటిల నగ్నిపరంపర లీనుచుఁ వడిన్.

చ. చని శితకంధరుం దలలు చయ్యనఁ ద్రుంచి తదీయహస్తముల్
తునియలు చేసివచ్చి నటుతోడనె తచ్ఛిరముల్ కరంబులుఁ
ఘనతరలీల మొల్చి నవిగాంచి ధరాసుత వెండియుఁ రయం
బునఁ బడనేసె నప్పటికి బోరున మొల్చెను మస్తహస్తముల్.

ఉ. ఎప్పుడు విల్లుఁ బూనుకొకొ యెప్పుడు నికుంచు నెక్కు
పెట్టునో, యెప్పుడు తూణమందునొకొ యెప్పుడు బాణము
లేర్పరించునో, యెప్పుడు పూనునో శిరము లెప్పుడు ద్రుం
చునో యెప్పు డాతలల్, గుప్పున మొల్చునో యనుచుఁ
గోరి సురల్ గనుచుండి రద్భివిన్. 133

క. నక్తంచరలోకేంద్రుని
శక్తము నిలమీఁదటను దొరంగకయుండఁ
యుక్తముగ నపుడు మాయా
శక్తి వెసం ద్రావుచుండెఁ జయ్యన నడుమన్. 134

క. ఇవ్విధమునఁ బోరాడఁగ
నవ్విమలశరీరి జనకజాత్మజఁ జూడఁ

మవ్వముగ నజుఁడు రుద్రుఁడు
నవ్వుచు దివిసుఁడి రఘుడు రమణులతోడన్. 135

ఉ. అప్పటికిన్ ధరాసుత రయంబున దానవనాథమస్తముల్,
గుప్పునఁ గూలనేసె నవి గొబ్బున వెండియు మొల్చె
మొల్చినం, దప్పక మళ్లఁ దాఁ దునిమె దాకొని క్రమ్మఱి
మొల్చెఁ దా మఱిం, జప్పుడు గాకయుండ శితసాయక
ధాటినిఁ గూల్చెఁ జెచ్చెరన్. 136

ఉ. ఖండలు నేయగా మొలవఁగాఁ దలకాయలు తండతండమై
కొండలరీతిఁ బ్రోవులయి కోరి మఱిన్ దివిసోఁకి యిమ్మహీ
మండల మెల్ల నిండిన రమామణి జానకి చూచి యద్భుతా
ఖండవిచారియైయపుడు కాండము లేయక మానియాత్మలోన్. 137

చ. శిరములు ద్రుంచి వేసరితిఁ జేకొని చండతరాస్త్రకోటిచేఁ
గరములు ద్రుంచి వేసరితి కాండములున్ సరిపోయె దానవే
శ్వరుఁ డిలఁ గూలుటల్ మఱొకజాడలు చొప్పడ వేమి చోద్యమో,
వరములసత్త్వమొక్కొ గెలువన్ వశమే మియుఁ గా దిఁ కెట్లొకో. 138

చ. అని దనుజేంద్రుఁ డేసెడిశరావళికిన్ హనుమంతువాల మొ
య్యన నరికట్టుచేసి మనుజాధిపురాముని బలక్రించుచుం
దనమహిమంబు దివ్యులు ముదంబున సన్నుతిసేయఁ జుండఁగా
మనమునఁ జింతనొందఁగ రమాధవసీతను గాంచి మాడకున్.

ఉ. హారవరాహిరాజతుహినాచలతారకశైలమల్లికా
శారదనీరదస్ఫురితచందనకుందనిభప్రభాంగుఁ డా
నారదసంయమీంద్రుఁడు మనంబునఁ బొంగుచు సీతపాలికిన్
ధీరదయార్ద్రవృత్తిఁజను దెంచెరఘూద్వహుఁడుత్సహింపఁగన్.

ఉ. సీతకు లోకమాతకు విశేషదయారసపోషితాశ్రిత
వ్రాతకు ధీసమేతకు శివస్తవపూతగుణోసుశౌర్యవి
ఖ్యాతకు భీతభీతకు మహాతనుభాపరిభూతఖండఖ
ద్యోతకునున్న మస్కరణమొయ్యనఁ జేయుచుఁ డాసెఁ డాసినన్.

ఉ. రాముఁడు సమ్మునీంద్రునకు రాజితబుద్ధి నమస్కరించి మీ
రేమికతంబు నిచ్చటికి నెచ్చగుమచ్చిక నేగుదెంచిరి
ద్దామపరాక్రమంబొదవ దైత్యుఁడుపోరఁగఁజొచ్చెఘోరసం
గ్రామము మించె నిల్వనెడగల్గదు యేమటుచెప్పు మొప్పుగన్.

చ. అనవిని మౌని గోప్యముగ నారఘురాముని తోడ డాసి యి
ట్లను నకటా శతాస్యుని శరావళిచే నని నెంతపోరినం
దనరఁగ నేలఁ గూలునె వృథాశ్రమ మింతియొకాక వీని గో
బ్బునఁ దునియింపఁగా నుపమ బోరునఁజెప్పెదఁ జిత్తగింపుమా.

గీ. వీని నాభినిజుట్టురాఁ బూని యల వి
శల్యసంజీవకరణులు తుల్యముగను
గలిగియున్నవి తవ్వస్తుఘనతఁ జేసి
తలలుఁ గరములుఁ దెగియును మొలవఁదొడఁగె. 14½

గీ. బలిమి నటుగాన నాగ్నేయబాణమేసి
తత్తదుగ్రౌషధులనెల్ల దగ్ధములుగఁ
జేసి బ్రహ్మాస్త్రమున నొండె వేసిగల్గు
శక్తిచే నొండె దైత్యుని సంహరింపు. 15

గీ. నెలఁత పోరంగ నుండుట నెప మటుంచుఁ
దలఁపకుము సీతచేఁగాని దైత్యుఁ డణఁగఁ
డిట్టిగోప్యంబు జానకి కెఱుఁగఁ జెపుము
భామచేఁ గూల మున్ను శాపంబు గలదు. 16

సీ. అది యెటువలె నన్న నతిశీఘ్రవృత్తిమై
నెఱిఁగింతు వినుము మహీతలేశ
తనప్రథానులు గొల్వ నై తేఁ ద్రుఁ డఖిలది
క్కులు గెల్వ నరిగె నుక్కునను దొల్లి
యరిగి సమస్తామరాదుల స్రుక్కించి
మరలివచ్చుచుఁ గణ్వమానివనముఁ
జొచ్చి కలంచుచో శోధించి యమ్మునీ
కూరిమిపట్టినిఁ గోరి చూచి

గీ. పొలఁతిచక్కఁదనమున కద్భుతము నొంది
మదనచలితాంగుఁడై తాను మదినిఁ గలఁగి
యంతకంతకు విభ్రమాయత్తుఁ డగుచుఁ
జెలఁగి విమలాంగి యనుదానిఁ జేరి పలికె. 147

సీ. వనట నొందఁగనేల వరసౌధములఁ గల్గు
తూఁగుటుయ్యలలందుఁ దూఁగరాదె
కందమూలము లేల కడుఘృతప్లుతముగా
మించుదేరఁగ భుజియించరాదె
సారచీరె లివేల సారమాణిక్యంపుఁ
బట్టుపుట్టంబులు గట్టరాదె
నేలవ్రాలగనేల పూలపాన్పులపయి
లీల నాతోఁ బవ్వళింపరాదె

గీ. యేల ననుఁ జూడ వీవనం బేల యిట్టి
జోలె కాఁడైన తిరిపపుజోగి యేల
యఖిలలోకంబులకుఁ బతినైనననున్నుఁ
గదిసి వర్తింపఁ జెల్లదే కమలనయన. 148

[1]సీ. అన విని విమలాంగి యడలుచు నోరిదై
క్రౌర్యధమ యిట్టివాక్యములు దగునె
పరసతీజనము లఁ బరధనంబులకుఁ దా
నాశించువారికి నాయు వణఁగు
గురుధర్మహానిదై నరకంబు సిద్ధించుఁ
జేసినపుణ్యముల్ చెడుఁ దలంప
మాతండ్రి కణ్వుఁ డీమాటలు వినెనేని
కది సిటు భస్మంబుగా శపించు

గీ. నోరి కావరమునఁ బరనారిఁ జెనఁకి
మడిసిపోయిన కుజనులమాట వినవె
పొమ్ము పొ మ్మింటి కిండు హితమ్ముగాక
తరుణితో నేలయిట్టిమదంబు కుమతి. 149

వ. అని మఱియుం జతురోపాయంబుల ధర్మంబు దెలిపియు, మర్మంబు గలంచియు వెఱపించియుఁ బొటిగాదనియుం జెప్పి యతనితమకంబునకు భయం బంది నలువిక్కులు బరికించుచు నుండ నుద్దండుం డగుశితముఖుండు గదిసి, సకలైశ్వర్యహీనుండగుపేదతపసిం జెప్పి వెఱపించినం దలంకుమనే యని మదనకదనమునకు నొచవిన తహతహలఁ బలిమిమైఁ బైఁబడి పెనంగి శితముఖంబులఁ జుంబనంబులు గావించి యత్యంత ప్రయాసంబుగాఁ గూడిన నది సద్యోగర్భమై బాలకుం గని యమ్మహాదనుజునిదేహంబు తనపయింబడుటంజేసి తద్భరంబున శరీరంబు విడిచెఁ దదనంతరంబొకణ్వుండు సమిధల

---

1. దీని కీమాఱుమాటలతో నీయర్థముగలపద్యములు రెండు ప్రక్షేపకర ములలో నున్నది.

నిమిత్తంబున నరణ్యంబునకుఁ జనినవాఁడై తనపట్టి యొంటి
నున్న చను పయంబున వచ్చి యచ్చోట విహరించుచున్న శత
ముఖునిం గని భయంబునొంది పర్ణశాల కరుదెంచి అందు
శిశు వావు రని యొఱిలం గనుంగొని యవ్వల శవంబై పడి
యున్న కన్యవలోకించి *శ్లోకించుచు దనతపోమహాత్త్వం
బున నంతయుం దెలిసి కోపంబున శతకంఠునిం జేరి ఓరి!
యిట్లు దుర్మదంబున నరుదెంచి నా పెంపుమీఱకూఁతు నిత్తెఱం
గున మానభంగంబు గావించి ప్రాణంబులుం గొనియున్న
వాఁడవు గాన నింతిచే నిట్లునీతలలు తునియలై మరణంబు
నొందఁ గల వని శపించె అంత శతముఖుండు నేడచేడియలని
తనపురంబున కరిగె. అదియునుంగాక పరమేష్ఠిని వరంబులు

---

* తనమనంబున.

సీ. ననుఁజూడవే తల్లి నామద్దురత్నమా నామందిరము నెవ్వ రోమువారు
పువ్వసంఘాతంబుఁ బొల్పుమీఱఁగ మాకుఁజెఱిఁగొప్ప నెవ్వరు తెచ్చువారు
స్నానసంధ్యలయందుజపతపంబులయందు నుపచారముల నెవ్వరొసఁగువారు
దేవతార్చనవేళఁ బావనంబుగ నిష్టవస్తువు నెవ్వరు ఁదందునారు

గీ. అతిథి కభ్యాగతికిఁ బూజ లందువారు
నెవరు దిక్కగు నీవని నిచట నంచు
నోరఁగాఁ దనపట్టితనువుపై నోర్మి లేక
మూర్ఛఁజెందెను ఖుత్రిపై మోహమునకు.

వ. మఱియుఁ గొంతసేపునకు దెలిసి లేచి సొలసి ధైర్యం గలసి యత్యంత దుఃఖసాగరంబునం దేలి కొండొక సేపునకు స్థైర్యం బవలంబించుకొని యా ప్రేత శరీరంబు దహించి విహితక్రమంబునఁ దిలోదకంబు లిడి శుచిర్భూతుఁడై క్రమ్మఱఁ బర్ణశాలకుం జని కొంతవిచారంబునొందిన.

వేఁడునప్పుడు స్త్రీలచేతఁ జావు లేకుండ నడుగఁడయ్యె నిప్పుడు తచ్ఛాపం బనుకూలంబయె ఁ గార్తవీ
ర్యోతి యగుజానకిచే నవశ్యంబును గూలు నాలంబునకుం
నీదేమిం బురికొల్పు మని హితోపదేశంబుచేసి యంతర్ధానంబు
నొందె రామచంద్రుండును బరమాశ్చర్యచిత్తుండై సీతకుఁ
దద్వృత్తాంతంబంతయు నెఱిఁగించి యింక జాగుసేయక దను
జునిం బరిమార్పు మని పురికొల్పిన నలరి భేరీమృదంగతూ
ర్యాది నానావిధంబు లగువాద్యంబులు వినోదంబులుగా
నఖిలభువనంబులును నిండ నుద్దండప్రచండభుజాదండంబునఁ
గోదండంబంది యనలకల్పకాండపరంపర లేర్చి హాయంబులం
గూల్చి సారథిని వ్రాల్చి కేతనంబులు పొడిచేసి చక్రంబులు
విక్రమంబున ఖండించి పలుక లలుకమై ప్రక్కలు గావించి
మఱియును. 150

గీ. భండనోద్దండదండవేదండతుండ
చండకిరణప్రభాభాసమండలమున
గండుమీఱి శరంబులు గప్పుచున్న ఁ
జేతులాడక యసుర నిశ్చేష్టుఁడయ్యె. 151

వ. మఱియు ననేకప్రకారంబుల జానకీప్రభావంబు గని శతా
స్యుండు తనప్రభావం బాత్మలో నూహించి యేను సకల
సుర గరుడోర గయక్ష కిన్నర గంధర్వ సిద్ధవిద్యాధరామ
రేంద్రులకు నసాధ్యుండనై తిఁ గాని యీవిపరీతం బెన్నఁడు
నెఱుంగనైతి నీవీరవనితచే మరణంబు నాకు నొంచవలసెఁ
గాని విరించివరంబులు వృథాస్థూలంబయ్యె నవియునుం
గాక యీవనప్రాదుర్భావంబున నిఖిలదిశలం జని నాకెదిరిం

చినశత్రులందునిమి మిత్రుల నాదరించి సకలమహోత్సాహం
భరంబున కరుదెంచుసమయంబునఁ గణ్వావనంబున
కరుగుదెంచి కామాంధత్వంబున మునిపుత్రికతో విహరించిన
...తాపసుండు...ఇంతిచే మరణంబు నొందఁగలవాఁడవని
శపించె నని ప్రథాని సుబుద్ధితో నని జానకిదెసం జూచి
యివ్విధంబున నాదిమశక్తియైన దీనిచేత మరణంబుగలుగుట
మహాపుణ్యలోకంబు గల దని ధైర్యం బవలంబించి యెదు
రొక్కనె నంత. 152

చ. బలువిడిఁ గరకశక్రకచభల్లశతం బరివోసి వానిచే
తులుఁ దలలుక్ ధరాస్థలిని దోడనె గూల్చి శరీరమెల్ల వ్ర
క్కలుగ నొనర్చి యార్చినను గర్వముదూలి వశంబుగాక చం
చలముననున్నఁగాంచియలజానకియుగ్రత మిన్నుముట్టుచున్.

మ. అనలాస్త్రం బరివోసి యేసె నది హాహాకార మొప్పంగఁ జ
య్యన జీవంబులు సంహరించుచు మహాశ్చర్యంబుగా వానినా
భినిఁ దామముండు మహౌషధీలతలు నాభీలంబుగాఁ గాల్చి గో
బ్బున భస్మంబుగఁజేసివచ్చెను సురల్ భూషింపఁగాఁ జెచ్చెరన్.

శా. బ్రహ్మాస్త్రం బరివోసి దిక్కటము లభ్రంబుక్ వెస న్నిండఁగన్
బ్రహ్మాండంబు వణంక నద్రులు చలింపంగా విరుల్ మీఱి నా
బ్రహ్మేంద్రాదులు దల్లడిల్ల శివుఁ డోపంజాల నంచుం బర
బ్రహ్మంబుక్ వినుతింప సీత బలశుంభద్వృత్తిమైనార్చుచున్.

గీ. అవనిపై నే పతివ్రత నైతినేని
యరయ రాముండు ధర్మాత్ముఁ డయ్యెనేని
వేదములు సత్యమగునేని వీఁడు నిమ్మ
హాస్త్రమున దగ్ధుఁ డగుఁగాక యనుచు నేసె. 156

గీ. అప్పు డాదివ్యసాయక మతిరయమునఁ
జిచ్చు లీనుచుఁ జని వానిచేతు లెల్లఁ
ద్రుంచి యొకతలచిక్కఁ దుందుడుకు మెఱసి
కడమతల లెల్లఁ దృణలీలఁ బుడమిఁ గూల్చె. 157

వ. మఱియును శక్తివైవ నది మండుచు శిఖిత నేగి డేహా మ
బ్బురముగఁ జించి యున్నతల బోరునఁ గూల్చిన ద్రుంగి య
మ్మహా, సురవరుఁడు గ్రవజ్రమునఁ జోద్యముగాఁ బడుగొండ
వోలె ని, ధనఁ బడెఁ దద్భరంబునకుఁ దల్లడమంది షణేంద్రుఁ
డత్తటిన్. 158

సీ. అప్పుడు గురియించి రమరులు కుసుమంబు
లప్పుడు విమలంబు లయ్యె దిశలు
నప్పుడు తగనాడి రప్సరాంగన లెల్ల
నప్పుడు రవిచంద్రు లలరుచుండి
రప్పుడుచేసె సింహాధ్వాన మాసీత
యప్పుడు రాముండు హర్ష మొందె
నప్పుడు నారదాద్యఖిలతాపసులును
జనుదెంచి రచటికి సంభ్రమముల

గీ. జానకీదేవియును రాముచరణములకు
నొరఁగె నొరఁగిన నక్కున నొనరఁ జేర్చి
నీకతంబున వైరంబు నేఁడువాసెఁ
గంటిఁ గీర్తి లటంచు నక్కడఁ జెలంగె. 159

గీ. పరమకల్యాణి శాంభవీ పద్మనేత్ర
నీప్రకాపంబు సత్కీర్తి నెగడఁదరమె

యనుచు నుతియించె సురవరు లొనసంగఁ
గడుముదంబునఁ బరమేష్ఠి పుడమిసుతను. 160

ఉ. శంకలు మాని యబ్జజుఁడు జానకిపాలికి నేగుదెంచుచోఁ
బొంకముగా నుతించి మఱిబోరున నొక్కవరంబు వేఁడుమో
పంకజనేత్ర యన్నఁ దనభర్త యనుజ్ఞనుజేసి వారితో
నుంకువమీఱి నిట్లనియె నుల్లమునఁ ముదమందుచుఁ బెసన్.

క. మాకొఱకు నఖిలనృపతులు
పాకొని సైన్యములువచ్చి దైత్యనిచేతం
బ్రాకటముగఁ బడి రిటు మీ
రేకంబుగ వారినెల్ల నిండు ముదమునన్. 162

ఉ. వారల నిచ్చి వెండియును వారిజనేత్రనుఁ గోరుమన్న గం
భీరతఁ బొంగి వానరవిభీషణసైనికులఁ ముఱిందులఁ
వారకపుత్రపౌత్రులను వైశమునఁ బ్రతికింపుఁ డంచు వి
స్తారమృదూక్తి వేఁడినను జయ్యన నిచ్చిరి దేవసంఘముల్.

చ. సకలధరాధినాథులును సైన్యములుఁ భరతాదిసోదరుల్
సకలకుమారకుల్ దనుజసంఘములుం బటువిక్రమోజ్వల
ప్రకటశరీరులై మసిన బాగుగ దేవతలెల్ల వారిపై
సుకరముగాఁ గరించిరతిచోద్యముగానమృతంపువర్షముల్.[1]

గీ. అంత హతశేషు లైనవా రాశతాస్య
మరణ మెఱిఁగింప మూర్ఛిల్లి మహిని వ్రాలి
తెలిసి యాచిత్రగంధి యొత్తిలి విలాప
మెదవఁ గోడండ్రు తనవెంట నొలుల వెడలి. 165

---

1. దీనికిని బైమూఁడుపద్యములకును వచనము గలదు.

చతుర్థాశ్వాస.

గీ. కదన మంతయుఁ జూచుచుఁ గదలివచ్చి
తలఁటు దివిసోఁకఁగా బడి వెలయుకొండ
వలెను గూలినతనయు నవార్యలోక
కంటకుం డైనయాశతకంఠుఁ గనియె. 166

వ. కని యనేకప్రకారంబులఁ గోడండ్రును దానును సతని
పయింబడి మోదుకొనుచు నేలలు దడుపుచుఁ దమకు
దిక్కీది యనుచు సీతను దూఱుచు బొప్పంబులు రాల్పుచు
విలపించి మఱియును బుత్రశోకంబును దరింపఁజాలక
యొప్పును శిరంబును మోదుకొనుచుఁ జిత్రగంధి యిట్లనియె.

సీ. సురవర్గములనెల్లఁ జెఱలువట్టిన నీమ
హోజ్జ దా నెచ్చట నణఁగెఁ దండ్రి
దిక్కరిఘటముల ప్రక్కలుగావించు
నీభుజాబలము యేనీటఁ గలసె
మొగమెత్తి కనుఁగొని ముక్కంటినైనను
వెఱపించులావు నేవీటఁ బోయె
నీతపంబునకు విధాతృఁ డిచ్చినయట్టి
వరములమహిమ యేవఱిదఁ గలసె

గీ. వెలయ రాఘవుఁ డాదిమవిష్ణుఁ డంటి
సుదతి జానకి యప్పరంజ్యోతి యంటి
గపులు సుర లంటి జయములు గలుగవంటి
నకట విననేరవైతి వేమందుఁ దనయ. 168

గీ. రాఘవుని జంపి జానకీరమణి కీవు
తలఁతు వెప్పుడు మదిని వైధవ్య మొదవ

నది మృషావాదమై నీనిజాంగనలకు
నహహ వైధవ్య మొదవె నటంచు మతీయు. 169

ఉ. రా యనుఁ బోకుమంటిఁ గదరా యను ని న్నిఁకఁ బాసి
యోర్వలే,రా యను భీతదవ్యయకరా యను మ మ్మిటు
బాధపెట్టితే, రా యను నీతనూజుఁ గనరా యను నెక్కడఁ
గందురా కుమా,రా యను నల్గనేల వినరా యను భీత
కంధరా యనున్. 170

వ. ఇట్లు విలపించుచున్నదనుజసతి యయాతి పతికళేబరంబున
వ్రాలి సోలి మూర్ఛిల్లి మెల్లనఁ దెలిసి హా ప్రాణనాథ ! హా
శతాస్య ! హా బలపరాక్రమ ! చెడితి ధూళిఁ గలిసితి నీకుమా
రునిఁ జూడవేమి నాతోఁ బలుకవేమి లెమ్ము లెమ్మని కరంబుల
శరీరస్పర్శచేయుచు మొమ్ము గ్రుద్దుకొనుచు సీతనుజూచి పురు
షుల వధియింపంబూని నీవిట్టిజన్మంబు నొందితివి పాపాత్ము
రాల వదియునుంగాక యిట్టిసాహసురాలవు కాకుంటివేని
నానాథుండు నిష్కారణంబున వహ్నికుండంబునం బ్రవేశిం
పంబెట్టిన యప్రమాణవర్తినివి మనబుద్ధులు ప్రళయాంత
గంబులని లోకంబునఁ బ్రశస్తంబయ్యె నిన్ననఁ బనియేమి
నాఫలంబు నే నిట్టిదురవస్థఁ బొందితి ననుచు సంతాపించి
మతీయును. 171

ఉ. మాయను మోసపెట్టితివి మాయురె నీ కిది ధర్మమానె రా
మాయను నయ్యె నాదుఫలమా యనుదానవలోకసార్వభౌ
మాయను డాయ వింతచలమా యను నేఁటికిఁ జేసి తింత భా
మాయను దుర్లభంబులను మాయను బాపురె దైవమా
యనున్. 172

గీ. అనుచు నొఱిలంగ వారల ననునయించి
రాముఁ డిట్లనె నేల విలాపమొంద
నాహవంబున నెచట జయాపజయము
లందఱికుఁగల విహాము నిత్యంబు గాదు. 173

వ. చిత్రగంధిం జూచి. 174

క. కులవృద్ధవు గుణవృద్ధవు
నెలకొని విలపింపఁదగునె నిసుబోటులకున్
తలులకు సద్ధర్మ్మ ణులకు
గులకుల మని యేడ్వఁదగునె గుణధీరులకున్. 175

గీ. ఎవ్వఁ డనిలోన నాతోడ నిట్లుపోరె
నెవ్వఁ డనిలోన మాచేత నిట్లుగూలెఁ
జెల్లు నితనికి రణమున విల్లుపూన
నరయ నెన్నిటనైనఁ గృతార్థుఁ డితఁడు. 176

గీ. రావణునికన్న వీఁడు పరాక్రముండె
యెఱుఁగవా రాముబాణాగ్ని ధరణిఁ గూలెఁ
బార్థివులతోడ నెదిరింపఁ బాటిగాదు
ఎంత బలవంతుఁ డీబలవంతు నెదుర. 177

వ. అనుచు విభీషణుండు పలికినఁ జిత్రగంధి దుఃఖావేశంబున
నిట్లనియె. 178

చ. వినుము చలంబుపట్టి నృపవీరుని ప్రాపునఁ జేరి నీకులం
బును దగఁ బోవఁజేసిన యపూజ్యుఁడవై తగియుండి మమ్ములం
దునియలు చేయఁజేసితివి దోషమె నీవును నీకుమారులున్
వినయముతోడ నుండఁ బదివేలుసుమీ వినవో విభీషణా.

ని నిఁ బలుచు నప్పు డుండ
హనుమదాఖ్యుండు చనుదెంచి యచటివారిఁ
దోడుకొనిపోయి దుఃఖంబు దొలఁగఁజేసె
జానకీపతి యావిభీషణునిఁ జూచి. 180

ప. ఈశతాస్యునకుఁ బరలోక క్రియలు చేయింపుము. 181

గీ. అని విభీషణుఁ బంపించి యగ్నివిధులు
సలుప నియమించి తీరినసమయమందు
నాశతాస్యునితనయు మహాగుణాఢ్యు
నీలకేతనుఁ డనువాని నృపుఁడు కృపను. 182

గీ. డంబుగా నప్పరికిని బట్టంబు గట్టి
పెక్కుభంగుల దీవించి ప్రేమ నిగుడ
రమణ నగణితతూర్యనాదములు మ్రోయ
ఖీతివరుం డరుదెంచె దేవతలకడకు. 183

చ. సురలును మానులుఁ నృపులు శోభిల దీవన లిచ్చిమెచ్చుచో
నరిగిరి రాముఁడుం బటుకయంబున మారుతిఁ జూచి క్రమ్మఱి
శరధులు దాఁటఁజేయు మని చయ్యనవేఁడిన వాయుజుండుచె
చ్చెరఁ దనతోఁకపై నడపె సేనల నందఱి నొక్కపెట్టునన్.

ఉ. తమ్ములుఁ దాను సీతయును దానవమానవవానరాళియున్
సమ్మదలీల నశ్వములఁ జారుమదేభరథాదులింపుమై
గ్రమ్ముకొనంగ నెక్కి శతకంఠమహోగ్రవధాప్రకారముల్
పేర్మిగ నుగ్గడించుచు విభీషణభానుజు లుత్సహింపఁగన్. 185

ఉ. మానవనాయకుండును గ్రమంబున సేనలు గొల్వఁదా నయో
ధ్యానగరంబుఁజేరి తనతల్లులఁ గాంచి నమస్కరించి య

జ్ఞానకిచేయుపౌరుషము సర్వముఁ జె
ల్లో నని సన్నుతింప ముదమార విభీ

చ. పెనఁగితి వాలమందునను బెక్కువిధంబులఁ జాలఁజాల నా
మనసునవచ్చె నీదు మహిమావిజయంబు లటంచు మెచ్చి స
త్కనకవిభూషణాంబరనికాయ మొసంగి ముదంబుమీఱ నం
పిన ధనసేనతోడుత విభీషణుఁడుం జనె నంత నత్తఱిన్.

చ. రవితనయాంగదాదులను రమ్మని కౌఁగిటఁజేర్చి మీకృపా
ప్రవిమలదృష్టిచేసి నగుబాటు ఘటింపకయుండ దైత్యనిఁ
భువి నడఁగింపఁగాఁగలిగెఁ బోరున నంచు నమూల్యవస్తువుల్
సవినయవృత్తిమైనొసఁగి చయ్యనఁ బంపెదయామనస్కుఁడై.

చ. సకలధరాధినాథులను సంభ్రమ మొప్పఁగఁ బిల్చి సూనృత
ప్రకటతరోక్తులఁ వివిధభంగుల నాదరణంబుచేసి వా
రక సెలవిచ్చిన న్నృపులు రామునకుం దగమ్రొక్కి తామురు
ప్పక బలమెల్లఁ గొల్వఁగ నపారరణక్రియ లుగ్గడించుచున్.

చ. పిదప మరుత్సుతుఁ సమరభీషణు నీతిగుణౌఘభాషణుఁ
సదమలభూషణుం బిలిచి సారెకుఁ గౌఁగిటఁజేర్చి ప్రీతి దు
ష్కదనధురీణ! శత్రుమదఖండన! నీమహిమంబుచేఁ జుమీ
యదవద వాసి దైత్యుని శరావళిచే నణఁగించి మించుటల్.

ఉ. నీమదిలోనినోరికలు నిక్కమెఱుంగుదు నెన్నిభంగులఁ
నేమముగా నొనర్తు నది నే నిఁక నమ్ము మటంచు సీతయుఁ
రాముఁడు నిచ్చెఁగోరు కలపరంపరలుఁ మణిభూ
వేమఱువాయుజుండుసువివేకముమీఱఁగవై

బలుమాఱును దీవన లంది గంధమా
ల్యదును దమ్ములుమంత్రులు బంధుమిత్రులున్
ఘనముగ నుత్సాహాంప నతిగౌరవ మొప్పఁగ రాజ్యభార మొ
య్యన వెసఁ దీర్పుచుండెఁ గరుణాయుతసాంద్రమనస్కుఁడై
తగన్.

192

ఉ. ఎవ్వారు నీకథం జదివి యిమ్ముగ వ్రాఁతురు ధర్మబుద్ధిమై
నెవ్వారు విందు రట్టిసువివేకులకుఁ రఘునాథుఁ డిచ్చు నా
మవ్వపుభోగభాగ్యములు మానిత్రసౌఖ్యము లిష్టసంపదల్
నివ్వటిలం బ్రియంబులుకు నీరజసంభవసన్నిభాయువుల్. 193

వ. అని యివ్విధంబున శంకరుం డెఱింగించిన శాంకరిదేవి మహా
ద్భుతంబు నొంది మహాత్మా ! యిట్టిచమత్కారకథావిధానం
బెన్నండును విని యెఱుంగను నేఁడు శ్రవణానందంబుగా
వినఁగలిగెఁ గృతార్థురాలనైతి ననని యానందించుచుంటె
నంత.

194

ఉ. శ్రీరమణీయవైభవ ! విశేషగుణాకర ! దీనలోకమం
దార ! గభీర ! ధీర ! సముదార ! సుకీర్తివిహార ! శత్రుసం
హార ! యఘుప్రహార ! సదయాచుశరీర ! సుధాకరప్రభా
కార ! లసద్విచార ! జయకారణ ! పోచమరెడ్డిభూవరా !.

మాలిని. ప్రవిమలగుణహారా ! బంధురాఘూఘుదూరా !
వివిధశుభవిచారా ! విశ్రుతాచార ! ధీరా !
గాసూరా ! గర్వదుర్వారదూరా !
శరీరా ! పోచమశ్రీవిహారా !. 196

ర్వాద
ధేయ ప్రణీతంబై స
నందు సర్వంబును చతుర్థ

సీతావిజయం బను శత

స మా ప్త

శ్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1954.

	...	0	
	...	4	
	...	5	
ల్ల విరచితము	...	1	
	...	6	0
నిరవిలాసము	...	0	8
ు ు టూగసారము, ద్విపది	...	0	8
రాధికాసాంత్వనము, క్రొత్తకూర్పు	...	1	8
రామరాజీయము	...	0	12
రామాభ్యుదయము	...	2	8
రుక్మిణీకల్యాణము, సటీక	...	0	10
రుక్మిణీపరిణయము	...	0	12
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము	...	1	
లంకావిజయము (రావణదమ్మీయము) సటీక	...	2	
వసిష్ఠజనకసంవాదము	...	0	12
వామనపురాణము	...	5	0
వాసిష్ఠరామాయణము, ద్విపద	...	1	4
విజయవిలాసము	...	1	8
డిట్టో టీకాతాత్పర్యము	...	3	8

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

పోస్టుబాక్సు 1372, మద్రాసు

ఆంధ్రభాషార్ణవము
ఆంధ్రచంద్రాలోకము, సా
ఉత్తరరామాయణము, చక్ర
ఉత్తరహరివంశము
కవికంఠోక్తి
కవిజనాశ్రయము
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి ...
కవిరాజమనోరంజనము ...
కవిజనరంజనము ...
కవిగజాంకుశము ...
కాశీఖండము ...
కృష్ణదండకము ...
కృష్ణరాయవిజయము ...
కిన్నరీవిజయము - అదిభూడిసోమనాథరావు ...
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) ...
" డిటో గట్టుప్రభువుకృతము ...
" భవము, నన్నెచోడకృతము ...
" మోక్షము, సటీక ...

		1	
		2	
	...	2	
	...	0	
మంత్రి	...	4	
	...	0	
నకృతము	...	0	12
(భాగవతముగూర్చినది)	...	0	12
ము, సటీక (కావ్యాలంకారసంగ్రహము)		3	0
ము, సటీక	...	0	12
ద, చక్రపురి రాఘవాచార్యప్రణీతము,	...	0	12
ండు	...	2	4
మాయణము, తిక్కనప్రణీతము	...	2	8
ము, ఎఱ్ఱాప్రగడది	...	2	8
నారాయణకవిది	...	2	8
కటనాథరాజకవికృతము	...	2	8
	...	0	4

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
292, ఎస్ప్లనేడ్, -

೩೩೮

Check List

Book Number	PV01B309	Date	27-6-2018
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	manisha	Cutting By	manisha
Scanned By	pradhyu	Pages	225